

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

శ్రీకాకుళం : fb.com/vaartha

PUBLISHED FROM SRIKAKULAM, VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM

11-11-2022 శుక్రవారం సంపుటి : 28 సంచిక : 281, పేజీలు : 10+6 వెల : 6.50


**160 మందితో బిజెపి గుజరాత్ అభ్యర్థుల జాబితా**

**బాణాసంచా ఫ్యాక్టరీలో పేలుడు, ఐదుగురు మృతి**

13లో

## ● ఢిల్లీ లిక్కర్ స్కాం

# మరో ఇద్దరు అరెస్ట్



### శరత్‌చంద్రారెడ్డి కీలక సూత్రధారి

### వారం రోజుల కస్టడీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు10:** ఢిల్లీ మద్యం కుంభకోణం వ్యవహారంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) దూకుడు పెంచింది. మద్యం వ్యాపారంతో సంబంధం ఉన్న మరో ఇద్దరిని అరెస్ట్ చేసింది. తెలుగు రాష్ట్రాలకు చెందిన శరత్ చంద్రారెడ్డి, మద్యం వ్యాపారి వినయ్‌బాబును అరెస్ట్ చేసినట్లు ఈడీ వర్గాలు వెల్లడించాయి. ఈ ఇద్దరికి రూ.కోట్ల విలువైన మద్యం వ్యాపారం ఉందని ఈడీ పేర్కొంది. ఢిల్లీ మద్యం పాలసీకి అనుగుణంగా ఈఎండీలు చెల్లించినట్లు శరత్‌పై అభియోగాలున్నాయి. శరత్ చంద్రారెడ్డి అరబిందో గ్రూపులోని కంపెనీలకు,ట్రైడెంట్ లైఫ్ సైన్సెస్ సంస్థలోనూ డైరెక్టర్‌గా ఉన్నారు. మద్యం కుంభకోణం కేసులో ట్రైడెంట్ లైఫ్ సైన్సెస్‌ను ఎఫ్ఆర్ఐలో గతంలో సిబిఐ ఎఫ్ఆర్ఐలో చేర్చింది. ఈ వ్యవహారంలో మనీలాండరింగ్ ఆరోపణలపై ఈడీ దర్యాప్తు చేస్తోంది. దీనిలో భాగంగా సెప్టెంబర్ 21,22,23 తేదీల్లో ఢిల్లీలో శరత్ చంద్రారెడ్డిని ఈడీ అధికారులు ప్రశ్నిస్తున్నారు. ఢిల్లీ లిక్కర్ పాలసీకి అనుగుణంగా ఈఎండీలను శరత్ చెల్లించారు.

ఈ క్రమంలోనే ఆయన్ను విచారించిన ఈడీ... గురువారం ఢిల్లీలో అరెస్ట్ చేసింది. ఈ కేసులోనే గతంలో హైదరాబాద్‌కు చెందిన రాబిన్ డిస్ట్రిబ్యూషన్ ఎల్ఎల్‌పీ డైరెక్టర్ బోయినపల్లి అభిషేక్‌ను సిబిఐ అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. శరత్ చంద్రారెడ్డి, వినయ్‌బాబులను ఈడీ అధికారులు ఢిల్లీ లోని రౌస్ అవెన్యూ ప్రత్యేక ≫2

# గ్రామీణ సహకారం మరింత పటిష్టం

### ● పారదర్శకంగా సహకార సంఘాల నిర్వహణ ● సంస్థల్లో కంప్యూటీకరణ, ఇంటర్నెట్ ● మల్టీపర్పస్ కేంద్రాలకు రూ. 12 వేల కోట్లు ● 49 శాతం మండలాలకు డిసిసిబి నెట్‌వర్క్ సదుపాయం : సిఎం జగన్



**విజయవాడ.నవంబరు10,ప్రభాతవార్తప్రతినిధి:** రైతులకు సహకార వ్యవస్థ ఆర్థికంగా వెన్నుదన్ను నిలవాలన్న సిఎం జగన్మోహనరెడ్డి ఆదేశాలకు అనుగుణంగా ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల నుంచి జిల్లా కేంద్ర సహకార బ్యాంకుల వరకు అనేక నూతన మార్పులు చోటుచేసుకుంటున్నాయి. సీఎం జగన్ మార్గదర్శనంలో గ్రామీణ సహకార వ్యవస్ద పటిష్టానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక కార్యచరణ పెట్టింది.నష్టాల బాటలో ఉన్న సహకార సంఘాలను ఆర్థికంగాపరిపుష్టం చేస్తోంది. ఇప్పటికే గ్రామీణ సహకార వ్యవస్దల్లో పలు సంస్కరణలను తీసుకుని వచ్చింది.వాణిజ్య బ్యాంకుల తరహాలో సహకార బ్యాంకింగ్ రంగంలో కంప్యూటీకరణతో పాటుగా పూర్తి స్థాయిలో ఇంటర్నెట్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకుని వస్తోంది. నిర్వీర్యంగా మారిన గ్రామీణ సహకార వ్యవస్థకు పూర్వవైభవాన్ని తీసుకుని వచ్చే దిశలో ప్రభుత్వం చర్యలు చేపట్టింది. వ్యవసాయం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు అత్యంత ప్రాధాన్యత కూడుకున్నదని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి భావిస్తున్నారు.

ఈ క్రమంలో పెట్టుబడి అవసరాలతో పాటుగా ఆర్థికంగా సమృద్ధి సాధించే దిశలో సహకార వ్యవస్థను తీర్చిదిద్దుతుంది.సహకార వ్యవస్ద,ఏపీ సమాచార, పౌరసంబంధాల వర్గాల సమాచారాన్ని అనసరించి సిఎం జగన్మోహనరెడ్డి అధికారులకు సహకార సంఘాలకు సంబంధించి పలు మార్గదర్శకాలు జారీ చేసారు.సహకార వ్యవస్దకు సంబంధించి సిఎం జగన్ అధికారుల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకుంటున్నారు.సహకార సంఘాలు పంట రుణాలకు మాత్రమే పరిమితయ్యే స్దితి నుంచి అన్ని రకాల అడ్వాన్సులు ఇచ్చే దిశకు తీసుకుని రావాల న్నారు. సహకార వ్యవస్ద పటిష్టంగా ఉంటే గ్రామీణ ఆర్థిక వ్యవస్ద పటిష్టంగా ఉంటుందన్నారు. ఆ దిశలో ఆయన అధికారులకు కీలకాదేశాలు ఇచ్చారు.

కోపరేటివ్ వ్యవస్థలో చోటు చేసుకున్న అవినీతి, అలసత్వం వంటి పరిస్దితుల్లో పూర్తి మార్పును తీసుకుని వచ్చే దిశలో ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు.గత ప్రభుత్వాలు తమ ప్రయోజనాల కోసం సహకార వ్యవస్దను బలహీన పర్చిందన్నారు. మన ప్రభుత్వం ఈ వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకుని వస్తోంది.ఆప్కాబ్‌ను రైతులకు అత్యంత ప్రయోజనం కలిగించే దిశలో పటిష్టం చేయాలన్నారు. లాభాలల్లో ఉన్న జిల్లా సహకార బ్యాంకులు అనుసరిస్తున్న విధానాలపై నష్టాల్లో వున్న డిసిసిబిలకు అవగాహన కలిగించాలన్నారు. బ్యాంకింగ్ రంగంపై రైతులనుంచి వచ్చే ఫిర్యాదులు, సలహాలు, సూచనలు కుడా స్వీకరించి దానిపై తగిన విధంగా చర్యలను తీసుకోవాలని సీఎం జగన్మోహనరెడ్డి అన్నారు.

ఆర్బీకెల్లో కియోస్క్‌లను సమర్ధవంతంగా వాడుకోవాలన్నారు. బ్యాంకింగ్ కార్యకలపాల్లోను క్లియోస్కల ద్వారా అప్‌లోడ్ చేసే సదుపాయంకుడా ఉండాలన్నారు. రైతులకు సంబంధించి డాక్యుమెంట్లును కియోస్కల ద్వారా అఫ్‌లోడ్ చేసే సదుపాయంకుడా ఉండాలన్నారు.అందుకు అనుగుణంగా కియోస్క్‌ల్లో మార్పులు, చేర్పులు చేయాలన్నారు, వ్యవసాయ అనుబంధ రంగాల్లో విప్లవాత్మక మార్పు దిశగా ప్రభుత్వం తీసుకు ≫2

## కడియద్దలో భారీ విస్ఫోటం

### బాణాసంచా తయారీ కేంద్రంలో భారీ పేలుడు

### నలుగురు మృతి, పలువురికి తీవ్ర గాయాలు

**తాడేపల్లిగూడెం,నవంబరు 10,ప్రభాతవార్త:** పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం మండలం కడియద్ద గ్రామంలో గురువారం రాత్రి భారీ విస్ఫోటనం సంభవించింది. అన్నవరం అనే వ్యక్తికి చెందిన బాణసంచా తయారీ కేంద్రంలో ఈ భారీ విస్ఫోటనం సంభవించింది. ఈ ప్రమాదంలో నలుగురు చనిపోగా, మరి కొందరు తీవ్రంగా గాయపడినట్లు ప్రాథమిక సమాచారం. మృతులు, గాయపడిన వారు ఎంతమంది అనేది పూర్తిగా తెలియరాలేదు. ఈ పేలుడు థాటికి కడియద్ద గ్రామానికి సుమారు పది కిలో మీటర్ల దూరంలో ఉన్న తాడేపల్లిగూడెం పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీ, ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతాల్లో భూమి స్వల్పంగా కంపించిందంటున్నారు. ఘటనా స్థలంలో పెద్ద ఎత్తున చెలరేగిన మంటలను రెండు ఫైర్ ఇంజిన్లతో అగ్ని మాపక సిబ్బంది అదుపు చేస్తున్నారు. చెలరేగుతున్న మంటలు, భారీ శబ్దాలతో జనం భయభ్రాంతులకు గురవుతున్నారు. గాయపడిన వారిని తాడేపల్లిగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించారు. అయితే భారీ విస్ఫోటనం జరిగిన ప్రదేశానికి చేరుకునేందుకు మార్గం ≫15

# ప్రధాని పర్యటనకు భారీ ఏర్పాట్లు



ఏర్పాట్లను పరిశీలిస్తున్న విజయసాయి రెడ్డి తదితరులు

### మూడు లక్షల మందితో బహిరంగ సభ

### రూ.15 వేల కోట్ల ప్రాజెక్టుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు

### ఏర్పాట్లను పరిశీలించిన విజయసాయిరెడ్డి, మంత్రి గుడివాడ అమర్‌నాథ్, వైవి సుబ్బారెడ్డి

**విశాఖపట్నం, నవంబరు 10, ప్రభాతవార్త :** రెండు రోజుల పర్యటన నిమిత్తం విశాఖకు వస్తున్న ప్రధాని నరేంద్రమోడీకి రాష్ట్ర ప్రభుత్వం తరపున ఘన స్వాగతం పలకడంతో పాటు, ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో 12వ తేదీన మూడు లక్షల మందితో ప్రధాని బహిరంగ సభ నిర్వహించనున్నామని పార్లమెంటరీ పార్టీ నాయకులు, రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ప్రధాని పర్యటన ఏర్పాట్లను, ఉమ్మడి విశాఖ జిల్లా వైఎస్సార్‌సీపీ ప్రాంతీయ సమన్వయకర్త, టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌తో కలిసి గురువారం సాయంత్రం పరిశీలించారు. అనంతరం విలేకర్లతో విజయసాయిరెడ్డి మాట్లాడుతూ, విశాఖ, అనకాపల్లి జిల్లాలో నుంచి ప్రధాని సభకు రెండు లక్షల మంది హాజరవుతారన్నారు. శ్రీకుకాళం, విజయనగరం, ఎఎస్ఆర్ జిల్లాల నుంచి సుమారు లక్ష మంది జనం హాజరు కానున్నారని చెప్పారు. సుమారు 30 ఎకరాల ప్రాంగణంలో ప్రధాని సభా కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా 15వేల కోట్ల రూపాయల విలువైన వివిధ ప్రాజెక్టులను ప్రధాని జాతికి అంకితం చేస్తారని తెలియజేశారు. ఈ ప్రాజెక్టులు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి, రాష్ట్ర ప్రజల ప్రయోజనాలకు ఎంతగానో ఉపయోగపడతాయని విజయసాయిరెడ్డి చెప్పారు. ఇది రాజకీయ సభ, ఎన్నికల సభ కాదని విజయసాయిరెడ్డి స్పష్టంచేశారు. ఎపి అభివృద్ధికి ప్రధాని మోడీ, ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కలిసి కృషిచేస్తున్నారని వివరించారు. విశాఖ రైల్వే జోన్ విషయమై ప్రధానితో చర్చించనున్నామని విలేకర్ల అడిగిన ప్రశ్నకు విజయసాయిరెడ్డి సమాధానం చెప్పారు.

భోగాపురం ఎయిర్‌పోర్టుకు శంకుస్థాపన చేసే అంశాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లామని, దీనిపై నిర్ణయం తీసుకోవడానికి సమయం చాలకపోవడంతో, ప్రధాని ప్రస్తుత పర్యటనలో ఈ కార్యక్రమం లేదన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణను నిరసిస్తూ కార్మికులు చేస్తున్న ఆందోళనను విలేకర్లు విజయసాయిరెడ్డికి దృష్టికి తీసుకురాగా, విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణను తమ పార్టీ ముందు నుంచి వ్యతిరేకిస్తోందని, ప్రయివేటీకరణను నిరసిస్తూ ముందుగా పాదయాత్ర చేసింది తామేనని విజయసాయిరెడ్డి గుర్తుచేశారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటకీరణ అంశాన్ని మాకన్నా.. బిజెపి వాళ్లని అడిగితే బాగుంటుందని విజయసాయిరెడ్డి సూచించారు. స్టీల్‌ప్లాంట్‌లో రాష్ట్ర ప్రభుత్వానికి ఒక రూపాయి వాటా కూడా లేదని, ఇది పూర్తిగా కేంద్ర ≫2



## ప్రధాని పర్యటన వివరాలు ఇవీ..

**విశాఖపట్నం, నవంబరు 10, ప్రభాతవార్త :** ప్రధాని మోడీ శుక్రవారం సాయంత్రం విశాఖకు రానున్నారు. ప్రధాని విశాఖ పర్యటన నేపథ్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. దాదాపు ఏడు వేల మంది పోలీసులతో కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపట్టారు. బాంబ్ స్క్వాడ్ బృందాలతో నగరాన్ని జల్లెడపడుతున్నారు. వీఐపీల నుంచి సామాన్య ప్రజల వరకు ప్రధాని పర్యటనలో పాల్గొనేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. విశాఖపర్యటనలో ప్రధాని మోడీ పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకు స్థాపన చేయనున్నారు. ≫2

## ప్రజలను దోచుకుంటున్న సర్కార్

### మంగళగిరిలో లోకేష్


**మంగళగిరి, నవంబరు10, ప్రభాతవార్త :** రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం కుడి చేత్తో పది రూపాయలు ఇచ్చి ఏడమ చేత్తో వందరూపాయాలు కొట్టేస్తుందని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. మంగళగిరి నియోజకవర్గ పరిధిలోని తాడేపల్లి పట్టణం ప్రకాష్‌నగర్‌లో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాదుడే బాదుడు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ గెలిచిన వెంటనే కొండ ప్రాంతాల్లో నివసిస్తున్న వారికి ఇళ్ళ పట్టాలు ఇస్తామని హామి ఇచ్చి ఆర్కే ప్రజల్ని మోసం చేశారని అన్నారు. నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని ఇంటి పన్ను, చెత్తపన్ను కరెంట్ చార్జీలు, ఆర్టీసీ చార్జీలు విపరీతంగా పెంచి ప్రజల్నిల దారుణంగా దోచుకుంటున్నారని లోకేష్ ఆగ్రహం వ్యక్తంచేశారు. బాదుడే బాదుడు కార్యక్రమంలో భాగంగా నారా లోకేష్ తాడేపల్లి ప్రకాష్‌నగర్‌లో ఇంటింటికీ వెళ్ళి ప్రజల సమస్యలు నేరుగా అడిగితెలుసుకున్నారు. ఇటీవల మరణించిన టిడిపి కార్యకర్తల ఇళ్ళకు వెళ్ళి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనారోగ్యంతో బాధపడుతున్న కార్యకర్తలను పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కార్పొరేషన్ వాటర్ అర్ధరాత్రి పూట ఇస్తున్నారని ఆసమయంలో నీళ్ల పట్టుకో ≫2

## శబరిమలైకి ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, నవంబరు 10 ప్రభాతవార్త:** ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి శభరిమలై వెళ్లే శ్రీఅయ్యప్ప స్వామి భక్తుల సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్-కొల్లాం- సికింద్రాబాద్- కొట్టయాం-సికింద్రాబాద్‌ల మధ్య ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లురైల్వే వర్గాలు తెలిపాయి.

సికింద్రాబాద్ నుంచి కొల్లాం వెళ్లే నెంబర్07117 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈనెల 20, డిసెంబర్ 04, 18, జనవరి 08 తేదీల్లో ప్రతి ఆదివారం సాయంత్రం 4:00 గంటలకు సికింద్రాబాద్ నుంచి బయల్దేరి సోమవారం రాత్రి 11:00 గంటలకు కొల్లాం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కొల్లాం నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్07118 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈనెల 22, డిసెంబర్ 06, 20, జనవరి 10 తేదీల్లో కొల్లాం నుంచి ప్రతి మంగళవారం తెల్లవారు జామున 2:30 గంటలకు బయల్దేరి బుధవారం ఉదయం 9:05 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. ఈ రైళ్ల మార్గం మధ్యలో కాచిగూడ, షాద్‌నగర్, జడ్చర్ల, మహబూబ్ నగర్, వనపర్తిరోడ్, గద్వాల, కర్నూలు, ద్రోణాచలం (డోన్), గుత్తి, తాడిపత్రి, ఎర్రగుంట్ల, కమలాపురం, కడప, రాజంపేట కోడూరు, రేణిగుంట, కాట్పాడి, జోలారుపేట, సేలం, ఈరోడ్, తిరుప్పూర్,కోయంబత్తూరు, పాల్ఘాట్, త్రిశూల్, అలువ, ఎర్నాకులం, కొట్టాయం, చంగన్‌చెర్రి, తిరువళ్ల, ≫2

# ప్రధాని మోడీతో భేటీ కానున్న పవన్!



**విజయవాడ,నవంబరు10,ప్రభాతవార్తప్రతినిధి:** భారత ప్రధాని నరేంద్రమోడీ పర్యటనల్లో ఆసక్తి పరిణామాలు చోటు చేసుకునే అవకాశాలు కన్పిస్తున్నాయి. ఈనెల 11,12 తేదిల్లో నరేంద్రమోడీ విశాఖలోను, పరిసర ప్రాంతాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొననున్నారు.ఆయనతో కలసి అభివృద్ధి సిఎం జగన్‌కు పలు శంకుస్థాపనల్లో పాల్గొంటారన్నది అధికారిక సమాచారం.ఈ నేపథ్యంలో జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కుడా రేపు విశాఖ వెళ్తున్నట్లు ఆ పార్టీ వర్గాల సమాచారం. ఆయనతో ప్రధాని మోడీ అధికారికంగా ప్రత్యేకంగా భేటీ అవుతున్నారు.ఈ విషయాన్ని బిజెపి,జెఎస్‌పి నేతలు స్పష్టంగానే చెబుతున్నారు.పవన్‌తో మోడీ తాజా పరిణామాలపై చర్చించే అవకాశం ఉందంటున్నారు.మరో వైపు కేంద్రం అనుసరిస్తున్న విధానాలపై తీవ్రంగా విరుచుకుపడుతున్న విపక్షాలతో పవన్ అంటకాగేందుకు చేస్తున్న ప్రయత్నాలను మోడీ ప్రశ్నించే అవకాశం ఉందంటూ కొందరు వ్యాఖ్యానిస్తున్నారు.

విశాఖ స్టీల్‌ప్లాంట్ విషయంలో ఈ మధ్య పవన్ ఘాటైన వ్యాఖ్యలను చేసారు. అంతేకాకుండా విశాఖ పరిణామాలనంతరం ఆయన బిజెపి నాయకులపైన వ్యంగ్యాస్త్రాలు సారించారు.ఈ అంశాలు పార్టీతో ఆయనకున్న మైత్రీ బంధంపైన పవన్‌కు ప్రధాని మార్గ నిర్దేశనం చేసే అవకాశం ఉందంటున్నారు. ప్రధానిరాక సందర్భంగా భారతీయ జనతా పార్టీ నిర్వహించే భారీ ర్యాలీలో పవన్ పాల్గొంటారని ప్రచారం జరుగు తున్నా ఈ విషయంపై స్పష్టత రావాల్సివుంది. పవన్ విశాఖ పర్యటన మాత్రం ఖరారైందని జెఎస్‌పి వర్గాలు అధికారికంగానే వెల్లడించాయి. పవన్ హైదరాబాద్ బేగంపేట విమానాశ్రయం శుక్రవారం ఉదయం ప్రత్యేక విమానంలో బయలుదేరి విశాఖ పట్టణం చేరుకుంటారు.రెండు రోజులపాటు విశాఖలో పర్యటిస్తారని జెఎస్‌పి వర్గాలు చెబుతున్నాయి.



అటవీ అమరవీరులకు నివాళులు అర్పిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

# ఎకో టూరిజం అభివృద్ధి

### అటవీ సంరక్షణ అందరి బాధ్యత

### అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో మంత్రి పెద్దిరెడ్డి

**తిరుపతి ప్రెస్‌క్లబ్,నవంబరు 10 ప్రభాతవార్త:** అటవీ సంరక్షణ అనేది కేవలం అటవీ శాఖది మాత్రమే కాదని,అది ప్రతి ఒక్క పౌరుడి బాధ్యత అని రాష్ట్ర అటవీ,పర్యావరణ,విద్యుత్,భూగర్భ,గనుల శాఖా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. గురువారం అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని తిరుపతిలోని ఎస్వీ జూపార్కు ఎదురుగా సంస్మరణ సభ జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రి పెద్దిరెడ్డి విధి నిర్వహణలో ప్రాణ త్యాగాలు చేసిన అటవీ అమరవీరులకు పుష్పగుచ్ఛాలు సమర్పించి, రెండు నిమిషాల పాటు మౌనం పాటించి నివాళులు అర్పించారు.కార్యక్రమంలో భాగంగా కొంతమంది అటవీ అధికారులకు ఆయుధాలను ఆయన చేతులమీదుగా అందచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పూర్వ కాలం నుండి ఎంతో మంది అటవీ సంపదను దోచుకుంటుంటే,ఆ సంపదను రక్షించే పనిలో అటవీ శాఖ సిబ్బంది నిమగ్నమై ఉన్నారని తెలిపారు.

అటవీ సిబ్బంది ఎదుర్కొంటున్న కష్టాలను తెలుసుకున్న దివంగత వైఎస్.రాజశేఖర్‌రెడ్డి సిఎంగా ఉన్న సమయంలో తాను అటవీ శాఖా మంత్రిగా అధికారులకు 360 కొత్త వాహనాలను అందించడం జరిగిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఎర్ర చందనం అధికంగా ఉన్న 24 డివిజన్ల అధికారులకు గన్‌మ్యాన్‌లను అందించా ≫2

**పూరీ ఆలయానికి నడచి వెళ్లిన రాష్ట్రపతి** 13లో



గురువారం కేంద్ర హోంమంత్రి అమిత్‌షా హిమాచల్ ప్రదేశ్‌లోని గురుద్వారాను సందర్శించిన దృశ్యం

# మరో ఇద్దరు అరెస్ట్

>> కోర్టుకు తీసుకెళ్లారు. మధ్యహ్నం రెండు గంటల తర్వాత న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచారు. ఇద్దరినీ 14 రోజుల కస్టడీకి ఇవ్వాలని న్యాయమూర్తిని ఈడీ తరఫు న్యాయవాది కోరారు. అయితే వారం రోజుల పాటు ఈడీ కస్టడీకి కోర్టు అనుమతించింది. ఇరు పక్షాల వాదనలు విన్న స్పెషల్ సిబిఐ కోర్టు ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. కేసు తదుపరి విచారణను 17వ తేదీకి వాయిదా వేసింది. ఇరువురి నిందితులను వారి భార్యలు కలిసేందుకు కోర్టు అనుమతించింది. సాయంత్రం 5 గంటల నుంచి 6 గంటల మధ్య కుటుంబ సభ్యులు వారిని కలవవచ్చని స్పష్టం చేసింది.

కాగా, ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో శరత్ చంద్రారెడ్డిని కీలక సూత్రదారిగా పేర్కొన్నట్లు ఈడీ అధికారులు తెలిపారు. ఢిల్లీ లిక్కర్ మార్కెట్‌లో 30శాతం తన గుప్పిట్లో పెట్టుకున్నారని,బినామీ కంపెనీల ద్వారా నిబంధనలకు విరుద్ధంగా 9 రిటైల్ జోన్స్‌ను శరత్‌రెడ్డి పొందారని కస్టడీ రిపోర్ట్‌లో ఈడీ పేర్కొంది, శరత్‌చంద్రారెడ్డి ఆధ్వర్యంలో సౌత్ గ్రూప్ ఏర్పాటు చేశారని ఈడీ స్పష్టం చేసింది. సౌత్ గ్రూప్ ద్వారా రూ.100 కోట్లు, వినయ్ నాయర్ ద్వారా రూ.100 కోట్లు ముడుపులు చెల్లించారని,శరత్‌చంద్రారెడ్డికి చెందిన 3 కంపెనీల ద్వారా ఇప్పటి వరకు రూ.64.35 కోట్లు అక్రమంగా సంపాదించారని ఈడీ తెలిపింది. రూ.60 కోట్లు ఇండో స్పిరిట్స్ కంపెనీకి తరలించాలని ఈడీ వెల్లడించింది. ప్రొసీడ్స్ ఆఫ్ క్రైమ్ క్లియర్‌గా కనిపిస్తున్నందునే ఆయనను కస్టడీకి ఇవ్వాలని కోరుతున్నామని కోర్టుకు విన్నవించారు.

**ఇడీ అధికారులు ఉద్యోగుల్ని వేధిస్తున్నారు**

కేసుకు సంబంధించిన వాదనలు వినిపించిన శరత్‌చంద్రారెడ్డి తరఫు లాయర్... లిక్కర్ స్కామ్‌లో ట్రైడెంట్,ఆర్గోనామిక్స్,అవంతిక కంపెనీల పాత్ర ఉందని ఈడీ ఆరోపిస్తోందని అన్నారు. వాటిపై శరత్‌రెడ్డి కంట్రోల్ ఉన్న విషయాన్ని సదరు కంపెనీ ఉద్యోగులు చెప్పారని ఈడీ పేర్కొన్న విషయాన్ని కోర్టుకు తెలిపారు. శరత్ వద్ద పనిచేసే ఉద్యోగి విచారణకు వెళ్లి వచ్చిన తర్వాత అతని వినికిడి శక్తి దెబ్బతిందని,దీన్ని బట్టి స్టేట్‌మెంట్స్ ఎలా రికార్డు చేస్తున్నారో అర్థం చేసుకోవచ్చని అన్నారు.

కేసు విషయంలో ఈడీ ప్రొసీజర్ ఫాలో కావడం లేదన్న లాయర్... శరత్‌చంద్రారెడ్డి కంపెనీ ఉద్యోగులను ఈడీ అధికారులు వేధిస్తున్నందున చాలా మంది ఉద్యోగాలు వదిలి వెళ్తున్నారని కోర్టుకు చెప్పారు. శరత్‌రెడ్డి కంపెనీ ఉద్యోగిని గాయపరిచారంటూ ఆయన తరఫు లాయర్ చేస్తున్న ఆరోపణల్లో ఎలాంటి నిజం లేదని చెప్పారు. శరత్‌రెడ్డి అరెస్ట్ అనంతరం ఈ అంశాన్ని తెరపైకి తేవడం వెనుక అంతర్యం ఏంటని ఈడీ ఈరఫు న్యాయవాది ప్రశ్నించారు.

# గ్రామీణ సహకారం మరింత పటిష్టం

>>వస్తున్న సంస్కరణల్లో భాగంగా మల్టీ పర్పస్ సెంటర్ల నిర్మాణంపైన సిఎం జగన్ మాట్లాడుతూ గిడ్డంగుల నిర్మాణం వేగవంతంగా జరుగుతుందన్నారు. నిర్దిష్ట వ్యవధిలో నిర్మాణాల పూర్తికి కార్యచరణ ప్రణాళికను రూపొందించాలన్నారు.ప్రతి ఆర్బీకే పరిధిలోను మల్టీపర్పస్ సెంటర్లు ఏర్పాటు కావాలన్నారు. వీటిలో గిడ్డంగులు, డ్రైయింగ్ యార్డులు, కోల్డురూమ్‌లు, పంటల స్థిరీకరణ కేంద్రాలు,ఇతర వ్యవసాయ పరికరాలు, సామాగ్రి ఉండాలన్నారు.పాలవెల్లువ కార్యక్రమం రైతాంగ ప్రయోజనానికి ఉద్దేశించిందన్నారు.వ్యవసాయంలో అంతర్భాగంగానే పాడిపరిశ్రమను గుర్తించాలన్నారు. సహకార బ్యాంకింగ్ రంగాల్లోను, సంఘాల్లోను పాతుకుని పోయిన అవినీతిని పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేయాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశించారు.సహకార వ్యవస్థను బలోపేతం చేసి,సమర్థవంతంగా నడపడానికి యాజమాన్య విధానాల్లో ఎన్‌ఏబీఎస్ ఓఎన్ఎస్ సిఫార్సులకు అనుగుణంగా చర్యలను చేపడతామని తెలిపారు.సమగ్రమైన బ్యాంకు సేవల కోసం ఆప్కాబ్, డిసిసిబిలనుంచి పీఏసీఎస్‌ల వరకు కంప్యూటీకరణ చేయాలన్నారు.మల్టీ పర్పస్ కేంద్రాల్లో నిర్దేశిత సేవల కోసం రూ.12వేలకోట్లు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు.సహకార రంగం పునర్ వ్యవస్థీకరణపైన,పాలవెల్లువ,రైతుభరోసా కేంద్రాల పరిధిలో మల్టీపర్పస్ కేంద్రాలపై సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులకు కీలక ఆదేశాలు ఇచ్చారు.నిర్వీర్యదశలో. కడప, కర్నూలు, అనంతపురం, ఏలూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకుల వ్యవహారంలో గతంలో లైసెన్స్‌లు కుడా రద్దయ్యే అవకాశం ఉందని అధికారులు ఇచ్చిన సమాచారాన్ని అనుగుణంగా వాటి పూర్వ అభివృద్ధి జరుగుతున్న కృషిని గురించి సీఎం జగన్ అధికారులను ఆరా తీసారు.గతంలో సహకార వ్యవస్థపై సీఎం జగన్ సంబంధిత అధికారులతో నిర్వహించిన సమావేశంలో 45శాతం పీఏసీఎస్‌లు పూర్తిగా నష్టాల్లో ఉన్నాయని సీఎం జగన్‌కు వారు వివరించారు..49శాతం మండలాలకు డిసిసిబి బ్రాంచ్ నెట్‌వర్కు అనుసంధానం లేకుండా పోయిందని స్పష్టం చేసారు.తక్కువగా రుణాలు ఇవ్వడంతో పాటు మోసాలు అధికంగా జరుగుతున్నాయని అధికారులు సీఎం జగన్‌కు ఆ సందర్భంగా వివరించారు.

సహకార బ్యాంకులు కేవలం పంట రుణాలకే వెల్లడవుతున్నట్లు చెప్పారు.సాంకేతిక పరిజ్ఞానాన్ని సైతం వినియోగించుకోవడం లేదని స్పష్టం చేసారు.ఈ దశలో సీఎం జగన్మోహనరెడ్డి జోక్యం చేసుకుని గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో అత్యంత కీలకమైన సహకార రంగ వ్యవస్థ ఇంత దారుణమైన స్థితిలో ఉండటం సరికాదన్నారు,.ఈ వ్యవస్థను పరిపుష్టం చేసి,సహకార వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకుని వచ్చే దిశలో ప్రభుత్వం అడుగులు వేసో_ందన్నారు.ఇందుకు వీలుగా పీఏసీఎస్‌ల్లో క్రెడిట్ సేవలతో పాటుగా నాన్ క్రెడిట్ సేవలుకుడా విస్తరించాలన్నారు. పీఏసీఎస్ నెట్ వర్కును మరింతగా విస్తరించాలన్నారు.ఇందుకు అనుగుణంగా మార్గాన్వేషణ జరగాల్సి వుందన్నారు.ఆప్కాబ్, జిల్లా కేంద్ర సహకార బ్యాంకుల బోర్డుల్లో నిపుణులైన వారిని నియమించాలన్నారు. ఇందుకు అనుగుణంగా ప్రతిపాదనలు చేయాలన్నారు.ఇందులో భాగంగా ప్రతి మూడు రైతు భరోసా కేంద్రాలకు ఒక పీఏసీఎస్ ఉండేలా చూడాలన్నారు. వ్యవసాయం, బ్యాంకింగ్, ఆర్థిక,అకౌంటెన్సీల్లో నిపుణులైన వారిని బోర్డుల్లోకి తీసుకుని రావాలని ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి సూచించారు.బోర్డుల్లో మూడింట ఒక వంతు మందిని డైరెక్టర్లుగా నియమించాలని సూచించారు.

బోర్డులో సగం మంది ప్రతి రెండున్నర సంవత్సరాలకు విరమించేలా ఏపీపీఎస్ యాక్ట్‌కు సవరణ తీసుకుని రావాలన్నారు. పీఏసీఎస్‌ల్లో కుడా మూడింట ఒక వంతు మంది వృత్తినిపుణులును తీసుకుని రావాలన్నారు. తదనుగుణంగా వచ్చిన సిఫార్సులన్నింటిని ఆమోదిస్తున్నట్లు వెల్లడించారు. ఇందుకు అనుగుణంగా చట్ట సవరణకు అనుమతినిస్తున్నట్లు సీఎం జగన్ వెల్లడించారు.

# అభివృద్ధి

>> మన్నారు.రాష్ట్రంలో 1939 నుండి నేటి వరకు 23 మంది అటవీ అధికారులు,సిబ్బంది విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోవడం బాధాకరమన్నారు.

అందులో అత్యధిక శాతం మన జిల్లాకు చెందిన వారు ఉన్నారని,ఎర్ర చందనం కాపాడుకునే బాధ్యతలో వారు అసువులు బాసారని, విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన వారి కుటుంబాలకు అండగా ఉంటామన్నారు. రాష్ట్రంలోని రాజమండ్రికి చెందిన ఐఎఫ్ఎస్ అధికారి పి.శ్రీనివాస్ 1991లో కర్ణాటకలోని చమరాజనగర్‌లో విధులు నిర్వహిస్తూ నవంబర్ 10న గంధపు చెక్కల స్మగ్లర్ వీరప్పన్ చేతిలో అసువులు బాసారని,అప్పటి నుండి ఆరోజును అటవీ అమరవీరుల సంస్మరణ దినంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోందన్నారు. రాష్ట్రంలో ఉన్న 1.62 లక్షల చదరపు కి.మీ ప్రాంతంలో 37 వేల 392 చదరపు కి.మీకు పైగా అటవీ ప్రాంతం విస్తరించి ఉందని,ప్రస్తుతం 22.94 శాతం మాత్రమే ఉందని,అటవీ విస్తరణను మరింతగా పెంచేందుకు సిఎం జగన్ కృషి చేస్తున్నారని తెలిపారు.

ఇందులో భాగంగా తాను పంచాయితీరాజ్ మంత్రిగా ఉండి అవెన్యూ ప్లాంటేషన్ చేశామని, ఫారెస్ట్ నర్సరీ అభివృద్ధి చేయడం,అటవీ జంతువుల సంరక్షణతో పాటు,ఆదాయార్జనపై కూడా దృష్టి పెట్టి ఇప్పటికే ఎకె టూరిజంను అందుబాటులోకి తెస్తున్నామన్నారు.



సిఎం జగన్‌ను తమ సంప్రదాయంలో సన్మానిస్తున్న ఎంపీ మాధవ్, మాదాసి కురవ, మాదారి కురవ కులాల నాయకులు

# సిఎంను సన్మానించిన కురవనేతలు

**విజయవాడ,నవంబరు10,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డిని హిందూపురం లోక్‌సభ నియోజకవర్గ సభ్యుడు గోరంట్ల మాధవ్ గురువారం కలుసుకున్నారు. ప్రభుత్వం మాదాసి కురవ,మాదారి కురవ కులాలకు ఇచ్చే కుల ధృవీకరణ పత్రాలను గతంలో ఆర్డీవోలు ఇచ్చేవారు. ఈ మ్యాండెట్‌ను మారుస్తూ ఈ ధృవీకరణ పత్రాలను ఇచ్చే అధీకృత అధికారాన్ని మండల తహశీల్దార్లుకు ఇస్తూ ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది.ఈ నేపథ్యంలో మాదాసి కురవ, మాదారి కురవకులాల సంఘం నాయకులతో కలిసి ఎంపీ గోరంట్ల మాధవ్ సీఎం జగన్‌ను ఆయన మజిలీ కార్యాలయంలో కలుసుకున్నారు.తమ సామాజిక వర్గాల వారికి కల్పించిన నూతన సదుపాయం పట్ల సిఎం జగన్‌కు మాధవ్ ధన్యవాదాలు తెలిపారు. అనంతరం మాదాసి కురవ,మాదారి కురవ కులాల నాయకులు తమ సంప్రదాయ ప్రకారం కంబలి కప్పి ముఖ్యమంత్రి జగన్‌ను సన్మానించారు. తమ సామాజికవర్గానికి ఎదురవుతున్న పలు సమస్యలువారు సిఎంకు వివరించారు.

తమ వర్గాలను అణచివేయాలనే ప్రయత్నిస్తున్న ఘటనలను వివరించారు. సీఎం జగన్ అండ లేకుంటే తమకు ఆయా వర్గాలు ఇబ్బందులు కలిగించేవనే అభిప్రాయం వ్యక్తం చేసారు. సిఎం జగన్ వారి సమస్యల పట్ల సానుకూలరీతిలో స్పందించారు.తమ ప్రభుత్వం బిసిలకు ఎన్నటికి అండగా ఉంటుందని సీఎం జగన్ వారికి స్పష్టం చేసారు.

# దోచుకుంటున్న సర్కార్

>> వడానికి అనేక ఇబ్బందులు పడుతున్నాం అంటూ నారా లోకేష్‌వద్ద మహిళలు ఆవేదన వ్యక్తంచేశారు.స్థానిక ఎమ్మెల్యే గెలిచిన వెంటనే కొండ ప్రాంతాల్లో నివసిస్తున్న వారికి ఇళ్ళ పట్టాలు ఇస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చి మోసం చేశారని తమ బాధను స్థానిక ప్రజలు నారా లోకేష్‌వద్ద వ్యక్తంచేశారు.తాగునీరు,డ్రైనేజీ,రోడ్డు సమస్యల గురించి ఎ న్నిసార్లు వేడుకున్నా అధికారులు స్పందించడం లేదంటూ స్థానికుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అర్ధరాత్రి నీళ్ళు ఇవ్వడం వలన మహిళలు అనేక ఇబ్బందులు పడుతున్నారు.పైగా కలుషితమైన నీరు వస్తుందని స్థానికుల చెబుతున్నారు.ఈ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్ళి సమస్య పరిష్కారానికి కృషిచేస్తాను అని లోకేష్ హామీ ఇచ్చారు.

# భారత్ జోడో యాత్రలో రాహుల్ వెంట నడిచిన ఎన్‌సిపి నేతలు

**నాందేడ్:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర ప్రస్తుతం మహారాష్ట్రలో కొనసాగుతోంది. నాలుగోరోజు నాందేడ్ జిల్లాలో సాగిన యాత్రలో ఎన్‌సిపి నేతలు జయంత్‌పాటిల్, ఎంపి సుప్రియాసూలే రాహుల్‌తో కలిసి యాత్రలో సాగారు. కాంగ్రెస్ నేతలపైకి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌ని ఉసిగొల్పి నియంత్రించాలని చూస్తున్నారని, భయపడబోమని రాహుల్ అన్నారు. బిజెపి అధికారం చేపట్టిన తర్వాత పార్లమెంట్ లోపల, బయటా ప్రతిపక్షాల గొంతు నొక్కేస్తుందని రాహుల్ ఆరోపించారు.

**వారం - వర్జ్యం**

**11-11-2022 శుక్రవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, కార్తిక మాసం, కృష్ణ పక్షం, కార్తి విశాఖ

తదియ సా.05-49; మృగశిర ఉ.06-00

వర్జ్యం ఉ.10-00 ల 11-44

రా.కా.ఉ.10-30-12.00

యమగండం మ.3-00 ల 4-30 వ

దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ

మ.12-24 ల 1-12 వ

**వార్తాఫలం**

**మేషం:** వృత్తి విద్యా కోర్సుల పట్ల ఆసక్తి ఏర్పడుతుంది. ప్రయాణ సూచన.

**వృషభం:** ఆకస్మిక సంఘటనలు జరిగినా ధైర్యంతో ఎదుర్కొంటారు.

**మిథునం:** శుభ కార్యాలకు హాజరవుతారు. వృథా ఖర్చులను నియంత్రిస్తారు.

**కర్కాటకం:** వాక్చాతుర్యంతో ముఖ్యమైన పనులు చక్కబెట్టుకుంటారు.

**సింహం:** వ్యతిరేకతలు ఎదురైనా ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తి చేస్తారు.

**కన్య:** వివాదాలకు దూరంగా వుండడం మంచిది. కోర్టు వ్యవహారాలు సానుకూలం.

**తుల:** చిరు వ్యాపారులకు పెట్టుబడులు లాభిస్తాయి. కుటుంబంలో మనస్పర్థలు.

**వృశ్చికం:** ఆరోగ్య సమస్యలుంటాయి. క్రయ-విక్రయాలు సామాన్యం.

**ధనుస్సు:** శారీరక, మానసిక అలసటకు లోనవుతారు. వ్యాపారులకు పోటీ అధికం.

**మకరం:** ప్రభుత్వ సంబంధమైన పనులు వాయిదా. సంతానాభివృద్ధి సంతృప్తికరం.

**కుంభం:** స్త్రీలకు ఆరోగ్య సమస్యలు. ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**మీనం:** వృద్ధుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తారు. విదేశీ ప్రయాణ సూచనలున్నాయి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# వివరాలు ఇవీ..

>>శుక్రవారం సాయంత్రం 7.25 గంటలకు మోడీ విశాఖ చేరుకోను న్నారు. షీలానగర్ నుంచి ఐటీఐ వరకు రోడ్ షోలో పాల్గొనే అవకాశముంది. అనంతరం ఐఎన్ఎస్ చోళాలో బసచేస్తారు. శనివారం ఉదయం ఏయూ ఇంజ నీరింగ్ కాలేజీ మైదానంలో భారీ బహిరంగ సభలో పాల్గొననున్నారు. ఇదే వేదికపై నుంచి రూ.15,233 కోట్లు విలువైన తొమ్మిది ప్రాజెక్టులకు వర్చువల్‌గా శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. ఇందుకు సంబంధించి అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. రూ.7,614 కోట్లు విలువైన ఐదు ప్రాజెక్టులకు ప్రధాని శంకుస్థాపన చేయనున్నారు. మరో రూ.7,619 కోట్లతో పూర్తి చేసిన నాలుగు ప్రాజెక్టులకు ప్రధాని మోడీ ప్రారంభించి జాతికి అంకితం చేయనున్నారు.

# భారీ ఏర్పాట్లు

>>ప్రభుత్వానికి చెందిందని, అందువలన దీనిపై పూర్తి హక్కులు కేంద్రానికి వుంటాయని, ఈ విషయాన్ని వారిని అడగాలని విజయసాయిరెడ్డి విలేకర్లకు సూచించారు. కాగా, 15 వేల కోట్ల రూపాయల ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయడం ప్రధాని హోదాకు సరిపోదని టిడిపి నాయకులు పేర్కొన్న విషయాన్ని విలేకర్లు విజయసాయిరెడ్డి దృష్టికి తీసుకురాగా, ఐదు లక్షల కోట్ల రూపాయల అక్రమార్జన చేసిన చంద్రబాబు నాయుడుకి 15 వేల కోట్లు రూపాయలు తక్కువగానే కనిపిస్తాయని విమర్శించారు. ప్రధాని సభ ప్రాంగణంలో ఉన్న చెట్లను తొలగించామని వస్తున్న విమర్శలపై విజయసాయిరెడ్డి సమాధానమిస్తూ.. చట్ట విరుద్ధంగా తామేమీ చేయలేదని ఆయన స్పష్టంచేశారు. ఈ పర్యటనలో కలెక్టర్ మల్లికార్జున, ఎంపీ సత్యనారాయణ, నెడ్ క్యాప్ ఛైర్మన్ కెకె రాజు, మేయర్ హరి వెంకట కుమారి, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, ఎమ్మెల్యే నాగిరెడ్డి, బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ సుధాకర్, రాష్ట్ర బ్యూటీఫికేషన్ కార్పొరేషన్ ఛైర్మన్ నర్తు రామారావు, జిల్లా కలెక్టర్ మల్లికార్జున, జీవీఎంసీ కమిషనర్ రాజాబాబు, పోలీసు శాఖ ఉన్నతాధికారులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# ప్రత్యేక రైళ్లు

>> చెంగనూరు, మవెలికెర, కాయకులం, సంస్థాన్‌కోట, రైల్వే స్టేషన్‌లలో నలుస్తాయి. అలాగే సికింద్రాబాద్ నుంచి కొల్లాం వెళ్లే నెంబర్ 07121 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సికింద్రాబాద్ నుంచి ఈ నెల 27 డిసెంబర్ 11, 25, జనవరి 03, 15 తేదీల్లోప్రతి ఆదివారం మధ్యాహ్నం 2:40 గంటలకు సికింద్రాబాద్ నుంచి బయల్దేరి, సోమవారం రాత్రి 11:00 గంటలకు కొల్లాం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కొల్లాం నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 07122 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈనెల 29, డిసెంబర్ 13, 27, జనవరి 03, 17 తేదీల్లో ప్రతి మంగళవారం మధ్యాహ్నం 2:30 గంటలకు కొల్లాం నుంచి బయల్దేరి బుధవారం ఉదయం 10 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. అలాగే సికింద్రాబాద్ నుంచి కొల్లాం వెళ్లే నెంబర్ 07123 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 21, 28 తేదీల్లో ప్రతి సోమవారం మధ్యాహ్నం 2:30గంటలకు సికింద్రాబాద్ నుంచి బయల్దేరి, మంగళవారం రాత్రి 11:50 గంటలకు కొల్లాం చేరుకుటుంది. తిరుగు ప్రయాణంలో కొల్లాం నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 07124 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈనెల 23, 30 తేదీల్లో ప్రతి బుధవారం మధ్యాహ్నం 2:30 గంటలకు కొల్లాం నుంచి బయల్దేరి గురువారం ఉదయం 11:00 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. మార్గ మధ్యంలో ఈ మద్యలో ఈరైళ్లు చెర్లపల్లి, భువనగిరి, జనగాం, ఖాజీ పేట, వరంగల్లు, మహబూబాబాద్, దర్నకల్, ఖమ్మం, మధిర, విజయవాడ, తెనాలి, బాపట్ల, చీరాల, ఒంగోలు, కావలి, నెల్లూరు, గూడూరు, రేణిగుంట, కాట్పాడి, జోలార్‌పేట, సేలం, ఈరోడ్, తిరుప్పూర్, కోయంబత్తూరు, పాల్ఘాట్, త్రిశూర్, అలువ ఎర్నాకులం, కొట్టాయం, చెంగనచెర్రి, తిరువల్ల, చెంగనూరు, మవెలికెర, కాయకులం, సంస్థానం కోట రైల్వే స్టేషన్‌లలోనిలుస్తాయి. సికింద్రాబాద్ నుంచి కొట్టాయం వెళ్లే నెంబర్ 07125 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈనెల 20, 27 తేదీల్లో సికింద్రాబాద్ నుంచి ప్రతి ఆదివారం సాయంత్రం 6:50 గంటలకు సికింద్రాబాద్ నుంచి బయల్దేరి సోమవారం రాత్రి 9:00 గంటలకు కొట్టాయం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కిట్టాయం నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 07126 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈనెల 21, 18 తేదీల్లో సోమవారం రాత్రి 11:00 గంటలకు కొట్టయాం నుంచి బయల్దేరి, బుధవారం తెల్లవారు జామున 4:00 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంది. మార్గ మధ్యలో ఈ రైళ్లు చెర్లపల్లి, నల్గొండ, మిర్యాలగూడనడికూడి పిడుగురాళ్ల, సత్తెనపల్లి, గుటూరు, తెనాలి బాపట్ల, చీరాల, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట, కాట్పాడి, జోలారుపేట, సేలం, ఈరోడ్, తిరుప్పూర్, కోయంబత్తూరు, పాల్ఘాట్, త్రిశూర్, అలువ, ఎర్నాకులం రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి.

**కరోనా సమాచారం**

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు 63.90కోట్లు

మరణాలు-66.10 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 1016

మరణాలు - 3

**తెలంగాణలో**

తాజా కేసులు- 30

మృతులు -0

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:10/11/22

DAY - SINGAM SERIES Dr No:160
1st Prize Rs.100000/- 172347
2nd Prize Rs.7000/- 21160
3rd Prize Rs.3500/-
00100 12585 16457 20322 45762
57127 61795 71025 71240 95103
4th Prize Rs.200/-
1091 1468 2329 3654 4406 4443 6820
7477 9593 9941
5th Prize Rs.100/-
1835 2303 2540 4335 4664 6007 7325
7643 8171 8590
6th Prize Rs.50/-
0040 1935 4184 5835 6868 7742 9322
0063 2025 4495 6005 6971 7759 9334
0106 2039 4537 6023 6995 7775 9537
0168 2050 4538 6144 7067 7787 9587
0191 2386 4821 6228 7096 7828 9610
0403 2848 4893 6268 7098 7923 9654
0532 2856 4988 6272 7134 8003 9661
0629 3003 5036 6319 7149 8156 9735
0963 3024 5101 6401 7311 8247 9919
1168 3129 5626 6405 7355 8815 9939
1294 3172 5668 6443 7427 8915
1343 3327 5699 6540 7545 9000
1467 3454 5719 6591 7548 9006
1676 3517 5727 6760 7639 9130
1843 3519 5734 6786 7725 9140

DAY - KUIL SERIES Dr No:160
1st Prize Rs.100000/- 797468
2nd Prize Rs.7000/- 10469
3rd Prize Rs.3500/-
23130 28430 49396 64436 77943
81397 90089 92634 93152 97187
4th Prize Rs.200/-
0491 0612 1140 2308 3390 3546 6234
7267 7664 8210
5th Prize Rs.100/-
0935 1737 3087 3439 4978 5148 5522
7520 7535 8790
6th Prize Rs.50/-
0011 1663 2752 4313 5884 7200 8805
0176 1898 2890 4600 5893 7333 8830
0340 1994 3158 4722 5934 7556 8851
0353 2013 3244 4768 5993 7729 8919
0463 2016 3296 4911 6053 7755 9136
0547 2131 3431 4980 6097 7798 9409
0549 2160 3531 5023 6135 7982 9470
0641 2163 3542 5042 6300 8147 9604
0725 2341 3886 5173 6345 8207 9810
0751 2505 4057 5279 6657 8213 9812
0784 2527 4130 5445 6754 8413
0865 2662 4168 5446 6755 8480
0941 2669 4213 5504 7014 8561
1046 2687 4220 5625 7025 8650
1645 2732 4250 5665 7163 8764

ROSA DEER PLATINUM THURSDAY
DrawDate on:10/11/22

DAY - ROSA SERIES Dr No:160
1st Prize Rs.100000/- 243873
2nd Prize Rs.7000/- 23396
3rd Prize Rs.3500/-
09829 12800 26430 30045 43852
48759 62323 64751 78987 85103
4th Prize Rs.200/-
0148 0450 2034 2590 2976 3523 5669
6085 6183 9608
5th Prize Rs.100/-
0961 2970 3443 3918 4853 5422 5927
9017 9489 9759
6th Prize Rs.50/-
0301 1393 2948 4408 6397 7612 9170
0433 1533 3101 4556 6404 7640 9309
0489 1728 3108 4649 6497 7785 9350
0671 2056 3220 4720 6499 7906 9390
0678 2246 3257 4869 6516 7929 9648
0763 2297 3459 5196 6577 7957 9690
0804 2303 3592 5320 6652 8006 9717
0959 2347 3606 5369 6761 8090 9726
0986 2351 3636 5459 6806 8447 9734
1159 2364 3940 5633 6971 8754 9872
1179 2365 3998 5842 7017 8823
1240 2583 4115 5988 7120 8824
1268 2618 4133 6000 7144 8832
1281 2733 4141 6046 7168 8872
1372 2815 4269 6282 7263 8882

DAY - DEER SERIES Dr No:160
1st Prize Rs.100000/- 742396
2nd Prize Rs.7000/- 24118
3rd Prize Rs.3500/-
13493 15010 18958 23971 46911
61720 79709 83979 84212 89753
4th Prize Rs.200/-
2139 2219 2601 3054 4016 4484 5022
6515 7408 8838
5th Prize Rs.100/-
0371 1036 2623 2942 3746 3792 5550
6698 6990 9419
6th Prize Rs.50/-
0063 1928 3007 4284 6675 7938 9373
0124 1960 3072 4545 6804 7994 9413
0192 2003 3193 4796 7102 8267 9462
0298 2010 3291 4959 7152 8293 9476
0436 2167 3433 5160 7186 8312 9478
0460 2182 3552 5305 7369 8490 9657
0518 2250 3629 5315 7459 8491 9747
0576 2295 3645 5350 7496 8494 9815
0886 2336 3723 5609 7511 8582 9846
0894 2378 3790 5615 7632 8794 9939
0915 2442 3842 5655 7693 8827
0981 2489 3878 5731 7778 8985
1069 2649 3890 5790 7811 9026
1189 2734 4152 6056 7828 9144
1343 2968 4190 6356 7936 9171

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:10/11/22

DAY - THANGAM SERIES Dr No:160
1st Prize Rs.100000/- 567423
2nd Prize Rs.7000/- 54003
3rd Prize Rs.3500/-
01210 12307 13276 26128 26990
36326 38539 43285 59968 67668
4th Prize Rs.200/-
1766 3665 3737 4536 4611 5479 6952
8690 9572 9747
5th Prize Rs.100/-
0040 0181 0373 1598 2220 4522 6955
7234 7677 9275
6th Prize Rs.50/-
0098 1725 2968 4442 5708 7159 8692
0241 1751 3151 4505 5724 7286 8747
0255 1919 3420 4507 5850 7328 8829
0317 1924 3425 4726 5882 7732 8848
0386 1938 3478 4813 5943 7783 8865
0454 1982 3485 4844 5957 7896 9038
0679 2010 3596 4853 6210 7989 9157
0818 2273 3715 4880 6249 8003 9297
1071 2388 3789 4907 6265 8109 9499
1092 2454 3923 5149 6381 8197 9634
1175 2505 3988 5164 6538 8221
1177 2595 4111 5316 6703 8330
1266 2695 4213 5577 6834 8479
1526 2703 4318 5601 6926 8617
1695 2915 4378 5669 7021 8652

DAY - VAIRAM SERIES Dr No:19
1st Prize Rs.50000/- 386742
2nd Prize Rs.7000/- 23016
3rd Prize Rs.3500/-
09339 12100 17174 25262 31484
47962 70447 77869 86011 92360
4th Prize Rs.200/-
0502 1881 2981 6177 6277 6356 6534
7312 7877 9704
5th Prize Rs.100/-
0426 1439 2671 3107 3773 4511 5258
7624 8568 8601
6th Prize Rs.50/-
0330 2052 3596 5471 6799 7469 9358
0456 2064 3599 5509 6829 7496 9382
0457 2128 3672 5558 6854 7526 9387
0512 2168 3901 5665 6887 7844 9446
0663 2333 3909 5713 6930 8204 9496
0695 2372 3916 5812 7041 8215 9535
0800 2412 3966 5845 7102 8322 9613
1146 2428 4186 5970 7142 8384 9672
1150 2707 4596 6038 7163 8469 9701
1368 2754 4846 6095 7207 8562 9711
1397 2918 4853 6118 7210 8581
1535 3119 5194 6358 7247 8693
1664 3220 5311 6517 7269 9037
1846 3246 5364 6518 7395 9087
1901 3529 5393 6792 7446 9289

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:10/11/22

DAY - NALLANERAM SERIES Dr No:160
1st Prize Rs.50000/- 643308
2nd Prize Rs.7000/- 08172
3rd Prize Rs.3500/-
01869 23482 41496 44211 50053
57418 64851 73518 87803 89336
4th Prize Rs.200/-
0750 4865 5003 5908 7884 8299 8951
9042 9447 9914
5th Prize Rs.100/-
1287 1329 1478 2229 2555 2594 6821
9408 9847 9995
6th Prize Rs.50/-
0039 1899 3829 4911 6326 7763 9285
0204 2163 4076 4955 6403 7857 9324
0223 2494 4084 5038 6451 7954 9339
0308 2678 4096 5048 6597 7984 9592
0337 2773 4097 5098 6615 7991 9693
0737 2810 4150 5153 6808 8101 9713
1104 2867 4203 5240 6875 8226 9761
1193 2929 4412 5247 6999 8298 9926
1219 2954 4432 5465 7119 8398 9960
1365 3079 4453 5784 7215 8443 9984
1467 3139 4658 5822 7224 8528
1475 3394 4680 5946 7301 8624
1505 3432 4735 6051 7333 8723
1594 3631 4746 6144 7417 9092
1884 3635 4841 6263 7668 9148

DAY - MANI SERIES Dr No:19
1st Prize Rs.50000/- 822519
2nd Prize Rs.7000/- 02123
3rd Prize Rs.3500/-
12633 36035 46451 46669 53619
54320 57445 63200 73510 93037
4th Prize Rs.200/-
0380 0688 0694 0987 1862 2281 3265
4611 9002 9250
5th Prize Rs.100/-
0335 0795 4298 5228 7188 7735 7981
8575 8842 9643
6th Prize Rs.50/-
0041 1721 3087 4132 5376 7508 8993
0077 1904 3161 4196 5413 7559 9173
0161 1907 3225 4271 5880 7659 9369
0399 1923 3304 4309 5902 7802 9562
0471 1979 3450 4562 6186 8133 9713
0524 2045 3466 4589 6204 8173 9718
1038 2046 3528 4771 6250 8200 9795
1421 2084 3533 4835 6343 8221 9840
1427 2366 3599 4948 6552 8227 9977
1432 2524 3629 5050 6794 8323 9988
1433 2650 3654 5112 6820 8473
1470 2717 3745 5185 7337 8474
1497 2725 3821 5231 7340 8503
1532 2889 4014 5256 7380 8856
1681 2961 4080 5372 7428 8967

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:10/11/22

DAY - KUMARAN SERIES Dr No:160
1st Prize Rs.50000/- 825147
2nd Prize Rs.7000/- 48920
3rd Prize Rs.3500/-
10905 16232 17723 22980 52894
59426 83533 92893 96127 99858
4th Prize Rs.200/-
2617 3201 3672 4133 4139 4571 6737
6797 8651 9672
5th Prize Rs.100/-
0743 1397 1764 1807 3625 3747 4273
5442 8997 9887
6th Prize Rs.50/-
0024 1721 3499 4973 6438 7732 8501
0109 1818 3567 5027 6476 7781 8656
0516 1847 3813 5081 6591 7894 8695
0567 1983 4070 5174 6806 7906 8718
0608 2054 4124 5195 6887 7934 8937
0622 2113 4159 5340 6920 7948 9193
0731 2436 4243 5347 6951 7976 9492
0813 2465 4248 5436 7127 8039 9730
0840 2801 4323 5448 7171 8055 9740
1233 2839 4500 5601 7242 8072 9747
1280 2967 4684 5835 7305 8190
1420 2969 4727 5991 7373 8250
1480 3243 4735 6263 7383 8271
1513 3302 4831 6389 7534 8358
1661 3485 4891 6403 7659 8361

DAY - VISHNU SERIES Dr No:160
1st Prize Rs.50000/- 336427
2nd Prize Rs.7000/- 68607
3rd Prize Rs.3500/-
10831 19216 20466 32146 50630
56939 62918 82598 93728 98951
4th Prize Rs.200/-
0770 1236 2177 3138 3946 4550 6866
7723 8410 8608
5th Prize Rs.100/-
0375 0621 1213 2251 6235 7480 7551
9101 9201 9711
6th Prize Rs.50/-
0606 2277 4042 5532 7111 8293 9157
0622 2324 4046 5550 7183 8408 9170
0969 2411 4188 5653 7363 8575 9220
1058 2865 4235 5679 7479 8609 9230
1254 2889 4343 5839 7549 8662 9258
1451 3030 4375 5905 7602 8672 9567
1501 3226 4392 5954 7675 8792 9710
1506 3358 4483 6110 7744 8880 9803
1618 3450 4535 6203 7937 8908 9818
1642 3498 4627 6406 8003 8968 9939
1748 3642 4681 6467 8055 8989
1783 3745 4932 6572 8072 9006
1905 3809 5002 6605 8110 9023
1979 3829 5115 6809 8149 9026
2145 3955 5219 6926 8283 9058

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:10/11/22

SWARNALAXMI SERIES Dr No:160
1st Prize Rs.50000/- 241529
2nd Prize Rs.7000/- 63740
3rd Prize Rs.3500/-
17316 28237 28739 39407 41135
52301 63247 74547 85622 96705
4th Prize Rs.200/-
0749 2668 3448 4084 5399 5981 6646
7453 7767 8831
5th Prize Rs.100/-
1044 2481 3107 3183 3569 4664 5321
5651 7547 8733
6th Prize Rs.50/-
0033 1660 2486 4553 5895 6822 8369
0040 1692 2507 4617 6163 6840 8452
0115 1724 2535 4639 6187 7312 8632
0293 1750 2574 4717 6337 7485 8723
0525 1773 2826 4858 6379 7523 8843
0825 1774 2863 4938 6385 7631 8978
0891 1839 3005 5060 6407 7754 9076
0951 1904 3130 5200 6502 7783 9667
0966 1905 3576 5269 6505 7863 9793
1070 1925 3702 5329 6592 7866 9815
1072 2036 3833 5447 6610 7886
1116 2043 3995 5607 6612 7935
1405 2210 4218 5664 6739 8158
1446 2241 4313 5728 6749 8202
1593 2430 4346 5880 6819 8351

DAY - LION SERIES Dr No:19
1st Prize Rs.50000/- 816635
2nd Prize Rs.7000/- 73136
3rd Prize Rs.3500/-
16331 27377 38528 38743 49560
51124 62388 73949 84989 95434
4th Prize Rs.200/-
1165 3148 3224 4212 5252 7058 8006
8385 9023 9057
5th Prize Rs.100/-
3004 4198 4329 6065 6243 6896 7572
7763 8125 8418
6th Prize Rs.50/-
0152 1881 3294 4343 6265 7347 8705
0201 1915 3385 4520 6425 7427 8727
0328 2079 3410 4658 6447 7766 8783
0461 2081 3450 4818 6457 7782 8843
0603 2136 3451 5010 6762 7805 8971
0639 2168 3480 5017 6832 7985 9084
0653 2269 3545 5146 6835 8063 9234
0693 2300 3692 5150 6840 8080 9321
0734 2535 3695 5335 6915 8086 9500
0885 2622 3992 5435 6985 8355 9732
0933 2653 4026 5606 7051 8361
1541 2740 4039 5764 7128 8423
1543 3035 4113 5949 7219 8620
1664 3094 4160 6117 7228 8629
1810 3137 4323 6218 7313 8675

11-11Pg3exHMNWJQER:Layout 1 11/11/22 12:42 AM Page 1



# పునర్వినియోగ రాకెట్ల తయారీకి మలి అడుగు



ఇస్రో సిద్ధం చేసిన ఆర్ఎల్‌వీఎల్‌వీఎక్స్

**శ్రీహరికోట (తడ), నవంబరు 10 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ పునర్వినియోగ రాకెట్ల తయారీకి మలి అడుగు వేస్తోంది. ఒకసారి ప్రయోగించిన రాకెట్‌లోని పరికరాలు సేకరించి మళ్లీ మరో రాకెట్‌ను తయారు చేసుకోవడానికి ఈ ప్రయోగం ఉపయోగపడుతుందని నమ్ముతున్నారు. రాకెట్ల తయారీలో ఖర్చు తగ్గించుకోవడం ఇందులో ప్రథమ కర్తవ్యంగా ఉంది. ఇస్రో ఇప్పటికి చేపట్టిన వివిధ పరిశోధనలు, ప్రయోగాలలో రీయూజబుల్ రాకెట్ల ప్రయోగాలు కూడా అతి కీలకమైనవి. 2016లోనే శ్రీహరికోట నుంచి ఆర్ఎల్‌వీటీడీ పేరుతో ప్రయోగం నిర్వహించారు. అతి క్షేమంగా సముద్రంలో పడిన తర్వాత షిప్పుల ద్వారా భూమికి చేరవేసి ప్రయోగాన్ని విజయవంతం చేశారు. మళ్లీ ఇప్పుడు ఇటువంటి ప్రయోగాన్ని వేరే విధంగా చేపడుతున్నారు. ఇస్రో ప్రధాన కేంద్రం

## మొట్టమొదటి రన్‌వే ల్యాండింగ్‌కి ఇస్రో సిద్ధం

### ఇది మన స్పేస్ షటిల్

బెంగళూరుకు సమీపంలోని కర్ణాటక రాష్ట్రం చిత్రదుర్గలో మొట్టమొదటి రన్‌వే ల్యాండింగ్‌కి సర్వం సిద్ధం చేశారు. హెలికాప్టర్ ద్వారా ఆర్ఎల్‌వీటీడీ పరికరాన్ని ఉంచి అంతరిక్షం నుంచి భూమికి క్షేమంగా చేర్చడం ఈ ప్రయోగ లక్ష్యం. హెలికాప్టర్, ఆర్ఎల్‌వీ పరికరం, రన్‌వే, ఇందుకు సంబంధించిన ప్యారాచూట్ల వంటి పరికరాలు అన్నింటినీ సిద్ధం చేసి ఉన్నారు.

వాతావరణం అనుకూలంగా ఉంటే ఏ క్షణంలో అయినా ఈ ప్రయోగాన్ని చేపడతామని ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ ఇప్పటికే ప్రకటించారు. హెలికాప్టర్ ద్వారా 3 నుంచి 5 కిలోమీటర్ల ఎత్తుకు వెళ్లిన తర్వాత ఈ ఆర్ఎల్‌వీటీడీ పరికరాన్ని వదిలిపెడతారు. అది క్షేమంగా సాఫ్ట్ ల్యాండింగ్ కావడం అవసరం. ఇందుకు సంబంధించి విశాలమైన రన్‌వేని ఎన్నుకున్నారు. ఈ రన్‌వేపై ఆ పరికరం ఎటువంటి కుదుపు లేకుండా, పేలకుండా భద్రంగా దిగితే దాన్ని ఒక విజయవంతమైన పరిశోధనగా భావిస్తారు. అనంతరం కూడా రీఎంట్రీ వాహనాల రూపకల్పన కోసం ఇటువంటి ప్రయోగాలను చేపట్టే అవకాశం ఉంది. క్లిష్టమైన సాంకేతిక వ్యవస్థలను సరిచూసుకుంటూ ఈ ప్రయోగాన్ని విజయవంతం చేసేందుకు ఇస్రో శాస్త్రవేత్తలు సిద్ధంగా ఉన్నారు. దీన్ని ఇండియన్ స్పేస్ షటిల్‌గా కూడా శాస్త్రవేత్తలు అంటున్నారు.

భవిష్యత్‌లో మానవ సహిత ప్రయోగాలకు సైతం ఇటువంటి పరికరాల అవసరం ఉందని చెప్తున్నారు. అంతరిక్షం నుంచి మనుషులను కూడా క్షేమంగా కిందికి తీసుకురావడానికి శ్రీహరికోట రాకెట్ కేంద్రం అన్ని ఏర్పాట్లు చేస్తున్న కారణంగా ఇటువంటి ప్రయోగాల విజయంపై షార్ శాస్త్రవేత్తలు కూడా దృష్టి పెట్టారు. అన్నీ అనుకూలిస్తే మన షార్ నుంచి విరివిగా ప్రయోగిస్తున్న పీఎస్ఎల్‌వీ, జీఎస్ఎల్‌వీ వంటి రాకెట్లలోనూ ఈ పరికరాలను వినియోగించే అవకాశం ఉంది. ఆర్బిటల్ రీఎంట్రీ వెహికల్ (ఓఆర్‌వీ)లను మన రాకెట్లలో అమర్చి ప్రయోగించడం మరెంతో దూరంలో లేదని, అయితే ప్రస్తుతం చిత్రదుర్గలో జరిగే ఈ హెలికాప్టర్ ప్రయోగం విజయవంతం కావాలని కోరుకుంటున్నారు.



# లడ్డూల 'గిల్లుడు' లేదే!

## ప్రసాదం పరిమాణం, బరువుపై అపోహాలెందుకో?

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** కలియుగ ప్రత్యక్షదైవమ్ ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనం తరువాత అంతటి ప్రాధాన్యత,పవిత్రత కలిగిన లడ్డూప్రసాదాన్ని భక్తులు ప్రియంగా స్వీకరిస్తారు. ఇప్పుడు ఆ లడ్డూల పరిమాణం, బరువులో తేడా ఉందంటూ ఓ భక్తుడు ఏకంగా సోషల్‌మీడియాలో అసత్య ప్రచారం చేయడంతో తిరుమల,తిరుపతిలోనేగాక దేశవ్యాప్తంగా ఉన్న శ్రీవారి భక్తుల్లో పెద్ద చర్చనీయాంశంగా మారింది. లడ్డూప్రసాదాన్ని భక్తులు ఎంతో విశ్వాసంతో, ప్రియంగా భావిస్తారు.తిరుమల లడ్డుప్రసాదానికి ఉన్న ప్రత్యేకత ప్రపంచంలో ఏ ఆలయంలో ప్రసాదానికి లేదంటే అతిశయోక్తి లేదు. టిటిడి లడ్డుకు ప్రత్యేక పేటెంట్ కలిగి ఉంది. ఈ తరహా లడ్డూలను ఎవ్వరూగానీ, ఎక్కడగానీ తయారు చేయలేరు. బూందీతోబాటు జీడిపప్పు, ఎండుద్రాక్ష, యాలకులు, కుంకుమపువ్వు, ఆవునెయ్యి,కలకండ పలుకులు తదితర ముడిపదార్థాలు వినియోగిస్తారు. దీంతో శ్రీవారి లడ్డుకు మరింత విశిష్టత సంతరించుకుంది. ఒకప్పుడు 2రూపాయలు ఉన్న లడ్డూ ధర ప్రస్తుతం 50రూపాయలకు చేరింది. ప్రస్తుతం రోజులో సరాసరి 90వేలమంది వరకు భక్తులు వెంకన్నను దర్శించుకొంటుండగా, రోజువారీగా 4లక్షలవరకు లడ్డూలను భక్తులు కొనుగోలు చేస్తుండటం వెంకన్న ప్రసాదానికి ఉన్న పవిత్రత, మహత్యం అర్థమవుతుంది. భక్తుల సంఖ్య అనూహ్యంగా పెరుగుతున్న తరుణంలో అదనపు లడ్డూలను తయారుచేసే దిశగా తిరుమల తిరుపతి దేవస్థానం కార్యాచరణ చేపట్టింది. చిన్నలడ్డూలుగా పిలువబడే ఈ లడ్డూల బరువు 160గ్రాముల నుంచి 180గ్రాముల వరకు ఉంటుంది. రెండు దశాబ్దాల క్రిందట వరకు లడ్డూల గిల్లుడు ఉండేదనే ఆరోపణలు వినిపించాయి. లడ్డూబరువుకూడా తగ్గేదని భక్తులు అప్పట్లో దుమారం చేశారు. అయితే వీటన్నిటికీ తిరుమల తిరుపతి దేవస్థానం ఉన్నతాధికారులు చెక్‌పెడుతూ పూర్తిస్థాయిలో పర్యవేక్షణ చేస్తూ స్వామివారి ప్రసాదం తయారీ పోటు నుంచి లడ్డూ వితరణ శాలకు చేరుకునే వరకు పారదర్శకంగా వ్యవహరిస్తోంది. స్వామివారి లడ్డూపోటు నుంచి లడ్డూలు తయారైనవి తయారైనట్లు స్టీల్ ట్రేలలో వితరణశాలకు పూర్తిగా సిసి కెమెరాల నిఘాలో తరలిస్తారు.

తరలించిన లడ్డూలు ఏ రోజువి ఆ రోజు అమ్ముడు పోతున్నాయి. కొన్నితాజాలడ్డూలు ట్రేలలో అతుక్కు పోయిన అరకొర తప్ప మిగిలినవి బరువులోగానీ, పరిమాణంలోగానీ ఎలాంటి వ్యత్యాసాలు ఉండవు. ఈ మధ్య కాలంలో లడ్డూ వితరణ శాలలో విధులు నిర్వహించే కాంట్రాక్టు సిబ్బంది కూడా ఎంతో సేవాభావంతో వ్యవహరిస్తున్నారు. అలాంటిది తాజాగా ఓ భక్తుడు సోషల్ మీడియాలో చేసిన అసత్య ఆరోపణలపై టిటిడి అధికారులు స్పందించారు.

లడ్డూప్రసాదం భక్తులకు అందించే విషయంలో ఎక్కడా ఎలాంటి రాజీలేకుండా పారదర్శకతతో పనిచేస్తున్నట్లుతెలిపారు. ఇలాంటి అసత్య ఆరోపణలను భక్తులు నమ్మవద్దని టిటిడి విజ్ఞప్తి చేసింది.



# వసంతమండపంలో గోపూజ

**తిరుమల, నవంబరు 10ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన కార్తీకమాసంలో పుణ్యక్షేత్రం తిరుమల కొండపై ఉన్న వసంతమండపంలో గురువారం గోపూజ శాస్త్రోక్తంగా జరిగింది. విష్ణుపూజల్లో భాగంగా గోశాలలోని గోమాతలను వసంత మండపం తరలించి ఇక్కడ వేదోచ్చరణల మధ్య గోమాతలకు పసుపు రాసి, కుంకుమ బొట్లు పెట్టి, పూలమాలలతో అలంకరించారు. కర్పూర హారతు లిచ్చారు. నైవేద్యం,దాణా తినిపించారు. హిందూ సనాతనధర్మంలో గోమాతకు ఎంతో ప్రాధాన్యత ఉంది. గోపూజ ముక్కోటి దేవతల పూజాఫలంతో సమానమని అన్నారు. ముందుకు కార్తీకమాస విష్ణుపూజా సంకల్పం చేసి శ్రీసూక్తం, విష్ణుపూజా మంత్ర పఠనం చేశారు. ఆ తరువాత స్వామి అమ్మ వార్లకు తిరువారాధన చేశారు. తరువాత భక్తులు గోప్రదక్షణ చేశారు .

# విపక్షాలు ప్రభుత్వంపై బురద చల్లేందుకు పడరాని పాట్లు

## సజ్జల రామకృష్ణారెడ్డి



**విజయవాడ,నవంబరు10,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో విపక్షాలు ప్రభుత్వంపై బురద చల్లేందుకు పడరాని పాట్లు పడుతునా ్నయని ఏపీ ప్రభుత్వ సలహాదారులు,వైకాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి వ్యాఖ్యానించారు.ప్రభుత్వాన్ని ప్రజల్లో అప్రతిష్ట పాలు చేసేందుకు నెల రోజులుగా పనిగట్టుకుని విషప్రచారం చేస్తున్నాయన్నారు.గురువారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ విశాఖ గర్జన రోజునే ఉద్దేశ పూర్వకంగా ఆ నగరానికి వచ్చార న్నారు. ఒక పథకం ప్రకారం గర్జన అనంతరం తిరిగి వెళ్ళుతున్న మంత్రులు,ఇతర ప్రజా ప్రతినిధుల మీద ఉద్దేశ పూర్వకంగా దాడులు చేయించారన్నారు. గందరగోళ వాతావరణం సృష్టించి రాజకీయ డ్రామాకు తెరతీసారన్నారు.ఈ అంశాన్ని కావాలనే పనిగట్టుకుని వక్రీకరించి తనకు అనువుగా మార్చుకునేందుకు పవన్ విఫలయత్నం చేసి భంగపడ్డారన్నారు. గత నెలరోజులుగా రాష్ట్రంలో ఏం జరుగుతుందో మనం చూస్తున్నా మన్నారు. వైకాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని కూలుస్తామంటూ ప్రగల్భాలు పలుకుతున్నారు.రాష్ట్ర ప్రభుత్వాన్ని కూల్చేందుకు తెగ తాపత్రయపడుతున్నార న్నారు. ఇప్పటంలో వాస్తవానికి భిన్నంగా తెలుగు దేశం, జనసేన అనవసర రాద్ధాంతం చేస్తున్నాయన్నారు. ప్రభుత్వ ఆక్రమణలను కూల్చాలా? వద్దా? ఏమీలేని దాని గురించి సినిమా స్క్రిప్ట్ రాస్తున్నారన్నారు.ఇప్పటంలో పవన్ ఎందుకు ఆవేశ పడ్డారో ఎందుకు అలా ప్రవర్తించారో అర్ధం కావడం లేదన్నారు.ఈ విషయంలో ఆయనకైనా అవగాహన ఉందా అన్నారు. రాష్ట్రంలో ఏదో జరిగిపోతుందన్నట్లు క్రియేట్ చేసేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. చంద్రబాబు హయంలో మాయబజార్ చూపించా రన్నారు. ఆయన పాలనలో రాష్ట్రంలో అంతా కరువే, అవసరం లేకున్నా చారిత్రక కట్టడాలు, దేవాలయాలు, ఆఖరికి మహాత్మాగాంధీ విగ్రహం వరకు కూల్చివేసారన్నారు.అప్పటికే రాజకీయాల్లో చురుగ్గా, చంద్రబాబుకు దత్తపుత్రునిగా ఉన్న పవన్ కల్యాణ్ ఎందుకు మాట్లాడలేదన్నారు. రోడ్‌షోలంటూ వెళ్లి ప్రజాస్పందన లేకపోవడంతో చంద్రబాబు నందిగామలో రాయి డ్రామా ఆడారన్నారు.

ఇప్పటంలో ఏ ఇంటి గోడ కూల్చ లేదన్నారు. ఐనప్పటికి పవన్ చంద్రబాబు సంచాలకత్వంలో కొత్త నాటకాన్ని రక్తికట్టించేందుకు ప్రయత్నించారన్నారు. సిఎం జగన్ పాదయాత్ర, ఎన్నికల ప్రచార సమయంలో ఇచ్చిన వాగ్దానాల్లో 95శాతం అమలు చేసారన్నారు. మిగిలిన వాటిని అమలు చేసేందుకు ఉన్న అంశాలన్నింటి పరిష్కరిస్తున్నారన్నారు.జగన్ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన వాగ్దానాలను నూటికి నూరుశాతం పూర్తి చేస్తారన్నారు.తమ ప్రభుత్వం నమ్మి ఓట్లు వేసిన ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేస్తోందన్నారు.ప్రజలకు తమ ప్రభుత్వం పట్ల అత్యంత విశ్వాసంతో ఉన్నారన్నారు.జగన్ మాటలకు పరిమితమయ్యే మనిషికాదన్నారు. ఆయన చెప్పింది చేసి చూపించారు.



నాడు-నేడు కార్యక్రమం ద్వారా ఆహ్లాదకరంగా రూపుదిద్దుకున్న పాఠశాలలు

# అందరికీ విద్య లక్ష్యంగా ప్రభుత్వం పని తీరు

**సచివాలయం, నవంబరు 11, ప్రభాతవార్త:** అందరికీ విద్య లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన విద్యాభివృద్ధి కార్యక్రమాలు భారతదేశంలోనే మంచి పొందాయి. నాడు నేడు, అమ్మఒడి, గోరుముద్ద, జగనన్న విద్యా కానుక వంటి పథకాలతో గ్రామీణ ప్రాంత విద్యార్థుల విద్యపై మక్కువ పెంచి విద్యాభివృద్ధికి తోడ్పాడునందిస్తుంది.

దీంతో డ్రాపౌట్స్ తగ్గి చేరికలు పెరిగి పోవడంతో నాడు-నేడు పథకం ద్వారా మౌళిక వసతులు కల్పించి విద్యార్థులను ఆకర్షిస్తున్నట్టు తెలియ వచ్చింది. విద్యార్థుల సామార్థ్యాలను పెంచి సాంకేతికతను జోడించి పోటీతత్వాన్ని పెంచే విధంగా పాఠశాల విద్య నుంచే ప్రణాళికబద్ధంగా తరగతులు నిర్వహిస్తున్నారు. జాతీయ, అంతర్జాతీయ ప్రమాణాలతో ఆంగ్ల మీడియం విద్యా వ్యవస్థను పటిష్టం చేస్తూ గ్రామీణ ప్రాంతాల పేద విద్యార్థులకు అందించడంలో విజయవంతం అయింది.

2017-19 మధ్య కాలంలో దేశంలో 6వ ర్యాంకులో ఉన్న ఏపీ విద్యా విధానం 2020-21 ప్రథమ స్థానం సాధించడం ప్రభుత్వ పని తీరు తెలియజేస్తుంది. అంతర్జాతీయ విద్యా ప్రమాణాలు అందేలా బైజూస్ సంస్థతో ఒప్పందం కుదుర్చుకుని సీబీఎస్ఈ విద్యా విధానాన్ని అమలు చేస్తూ విద్యా వ్యవస్థను తీర్చి దిద్దడంలో విద్యా శాఖ పనితీరును పలువురు అభినందిస్తున్నారు. రానున్న పదేళ్లలో ఏపీ గ్రామీణ ప్రాంత విద్యార్థులు సైతం దేశ విదేశాల్లో మంచి గుర్తింపును తెచ్చుకోవాలన్నదే ప్రభుత్వ లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పనిచేస్తుందని కేంద్ర ప్రభుత్వం అభిప్రాయపడుతూ ప్రశంసలు అందించింది.

# ఎఎన్‌యులో నైపుణ్య కళాశాల ప్రారంభం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, నవంబరు 10, ప్రభాతవార్త:** వర్సిటీలో ఏపి స్కిల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ఆధ్వర్యంలో గురువారం ఇంజనీరింగ్ కళాశాలలో నైపుణ్య కళాశాలను వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్ ప్రారంభించారు. ముఖ్యమంత్రి వైయస్.జగన్మోహన్ రెడ్డి ఎంతో ఉన్నత లక్ష్యంతో తీసుకొచ్చిన నైపుణ్య కళాశాలను ఏఎన్‌యులో ఏర్పాటుచేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ కళాశాలలో ఉచితంగా విద్యతో పాటు నైపుణ్యాలు, పెంచుకోవాలన్నారు. ఇక్కడ అందించే ప్రొడక్ట్ డిజైన్ ఇంజనీరింగ్, ఆటోమేటివ్ ఆడిక్టివ్ మానుఫ్యాక్చరింగ్ ఇంజనీరింగ్ కోర్సులను ఇక్కడ అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఏపిఎస్ఎస్‌డిసి డైరెక్టర్, ఎండి, సిఇఓ సత్యన్నారాయణ మాట్లాడుతూ వర్సిటీలో ఏర్పాటు చేసిన కళాశాల నాల్గోదన్నారు. ఈకార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య బండి కరుణ, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సిద్ధయ్య, ఎస్‌పిఓసి తౌసిఫ్ అహ్మద్, డాక్టర్ గోపీకృష్ణ, భారతీ పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తీశ్వరాలయ పునాదుల పరిస్థితిని పరిశీలించండి

## పురావస్తు,ఐఐటి అధికారులకు ఎంపి సూచన



తిరుపతి ఎంపి మద్దెల గురుమూర్తికి పలు అంశాలను వివరిస్తున్న నిపుణులు

**శ్రీకాళహస్తి, నవంబరు 10 ప్రభాతవార్త:** పంచభూత లింగాల్లో వాయు లింగేశ్వరుడు స్వయంభువుగా వెలసి కొంగుబంగారంగా వరాలిస్తున్న దివ్యక్షేత్రం తిరుపతి జిల్లాలోని శ్రీకాళహస్తీశ్వరాలయం. ఈ ఆలయానికి సంబంధించిన పై కప్పు నుంచి ఉరుపులు ఇటు అధికారులను, అటు పాలకులను కలవర పెడుతున్నాయి. ఈ నేపధ్యంలో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఇఓ వికె సాగర్‌బాబును తన కార్యాలయానికి రపించి తిరుపతి పార్లమెంటు సభ్యుడు మద్దెల గురుమూర్తి ఆలయ నిర్మాణానికి సంబంధించి పురావస్తుశాఖ, ఐఐటి నిపుణులతో సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలను చర్చించారు.

**పురాతన ఆలయ పరిరక్షణే లక్ష్యంగా . . .**

చోళ,పల్లవ రాజుల కాలంలో నిర్మించిన దక్షిణ కాశిగా ప్రసిద్ది చెందిన శ్రీకాళహస్తీశ్వరాలయం పై కప్పు ఉరుపుతో పురాతన ఆలయ పరిరక్షణే లక్ష్యంగా నిర్ణయాలు తీసుకుంటామని ఎంపి గురుమూర్తి వివరించారు. వాయులింగేశ్వరుడు శ్రీకాళహస్తీశ్వరుడుగా వెలసి పూజలందుకుంటున్నాడని వివరించారు. తన నియోజకవర్గంలో ఇటు శైవ, అటు వైష్ణవ పుణ్యక్షేత్రాలు వెలసి ఉండటం తన అదృష్టమన్నారు. అయితే ఇటీవల శ్రీకాళహస్తీశ్వరాలయం పై కప్పు నుంచి లీకేజీ రావటంతో మూడు సార్లు మర్మత్తులు చేసినా బాగు పడక పోవటంతో ప్రస్తుత పాలకులు మరమ్మత్తులకు చొరవ చూపుతున్నారు. ఈ నేపథ్యంలో తిరుపతి పార్లమెంటు సభ్యుడు న్యాఢిల్లిలో పురావస్తుశాఖ అధికారులతో చర్చించారు, గురువారం తన ఛాంబర్‌లో అధికారులతో పాలకమండలి చైర్మెన్‌తో సమీక్ష జరిపారు. ఎంపి మాట్లాడుతూ ఇక్కడ గతంలో శ్రీకృష్ణదేవరాయలచే నిర్మించిన విజయయాత్రలో భాగంగా రాజగోపురం సంఘటన పునరావృతం కాకుండా ముందు జాగ్రత్త చర్యలు ఎంతో అవసరమని ఎంపి అధికారులకు సూచించారు. ఆలయానికి సంబంధించిన పునాదుల పరిస్థితి, ఆలయ పరిసరాల్లో ఏర్పడుతున్న పగుళ్ల వల్ల నీరుదిగి పునాదులు బలహీనమయ్యే ప్రమాదం ఉందా? అనే కోణంలో క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. ఈ సందర్భంగా వాటర్‌సీజేజి వల్ల పురాతనమైన శ్రీకాళహస్తీశ్వరాలయంలోశిల్ప సంపద దెబ్బతినకుండా కాపాడాల్సిన బాధ్యత ఉందన్నారు. ఈ సందర్భంగా ఇంజనీరింగ్ విభాగం అధికారులు వాటర్‌సీపేజి ఎలాఅరికడతారో ఎంపి గురుమూర్తికి వివరించారు. అందరూ సమన్వయంతో పని చేసి పురాతన కళాఖండాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. ఈ సమావేశంలో తిరుపతి ఎంపి మద్దెల గురుమూర్తి, ఆలయ చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, దేవాదాయశాఖ చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస్, ఆలయ ఇఓ వికె సాగర్‌బాబు, ఆర్కాలజీ డెప్యూటీ డైరెక్టర్, టెక్నికల్ ఆర్కియాలజీ, మ్యూజియమ్స్ ఆర్.శివకుమార్, చీఫ్‌ఇంజనీర్ సుసర్ల శ్రీనివాసరావు, తిరుపతి ఐఐటి ప్రోఫేసర్ ప్రసన్న కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రెస్ అకాడమీ చైర్మన్‌గా కొమ్మినేని బాధ్యతలు

ప్రెస్ అకాడమీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న మంత్రి కొమ్మినేని,పక్కన మంత్రులు అంబటిరాంబాబు, వేణుగోపాల్ తదితరులు

**విజయవాడ,నవంబరు10,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు (కెఎస్ఆర్) గురువారం అకాడమీ కార్యాలయంలో బాధ్యతలను స్వీకరించారు. కొమ్మినేని శ్రీనివాసరావును ప్రభుత్వం ఇటీవల ప్రెస్ అకాడమీ చైర్మన్‌గా నియమించింది. పలు ప్రచురణ,ప్రసార మాధ్యమాల్లో గుర్తింపు పొందిన జర్నలిస్టుగా శ్రీనివాస్ పనిచేసారు.

కొమ్మినేని నేడు బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం కోసం తన వంతు కృషి చేస్తానన్నారు. తనపై ఎంతో నమ్మకం,అపార అభిమానంతో ప్రెస్ అకాడమీ బాధ్యతలు అప్పగించిన సీఎం జగన్‌కు కృతజతలు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు అంబటి రాంబాబు, శ్రీనివాస వేణు గోపాలకృష్ణ, శాసనమండలి సభ్యులు ఉమ్మారెడ్డి వెంకటేశ్వరరావు, డొక్కా మాణిక్య వరప్రసాద్, అధికార భాషా సంఘం అధ్యక్షులు పి.విజయబాబు, తెలుగు, సంస్కృతం అకాడమీ చైర్మన్ నందమూరి లక్ష్మీపార్వతి తదితరులు మాట్లాడుతూ కొమ్మినేని పాత్రికేయరంగానికి అందించిన సేవలు అపూర్వమన్నారు. విలువలతో నిబద్ధతతో ఆయన వ్యవహరించారన్నారు. ఆయనలోని ఈ విశేష గుణాన్ని గమనించినందునే సీఎం జగన్ కేబినేట్ హోదాతో కూడిన ప్రెస్ అకాడమీ చైర్మన్‌గా సీఎం జగన్ నియమించారన్నారు.

కొమ్మినేని అకాడమీ చైర్మన్‌గా సీఎం జగన్ తనకు అప్పగించిన బాధ్యతలను నిర్వర్తిస్తారనే ఆకాంక్షను వ్యక్తం చేసారు. సమాచార పౌర సంబంధాల శాఖ కమీషనర్ తుమ్మా విజయ్‌కుమార్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ మీడియా, అంతరాష్ట్ర వ్యవహారాల సలహాదారు దేవులపల్లి అమర్, ఏపీ మహిళా కమీషన్ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ, ప్రెస్ అకాడమి కార్యదర్శి బాలగంగాధర్ తిలక్ పలువురు జర్నలిస్టు సంఘాల నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని కొమ్మినేని శ్రీనివాస్‌కు అభినందనలు తెలిపారు.

# నేడు గుంటూరులో మైనారిటీ సంక్షేమ దినోత్సవం

## హాజరుకానున్న సిఎం జగన్

### శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో భారీ ఏర్పాట్లు



గుంటూరులోని శ్రీవెంకటేశ్వర విజ్ఞానమందిరంలో ఏర్పాట్లు పరిశీలిస్తున్న డిప్యూటీ సిఎం అంజాద్ బాషా

**గుంటూరు, నవంబరు 10, ప్రభాతవార్త ప్రతినిధి:** స్వాతంత్ర్య సమరయోధుడు భారత దేశ తొలి విద్యాశాఖా మంత్రి మౌలానా అబుల్‌కలామ్ ఆజాద్ 135వ జయంతి సందర్భంగా శుక్రవారం గుంటూరులోని శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరలో నిర్వహించే రాష్ట్రస్థాయి మైనారిటీల సంక్షేమ దినోత్సవం, జాతీయవిద్యా దినోత్సవంలో సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరు కానున్నారు. మైనారిటీ సంక్షేమ శాఖ, జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధులు పర్యవేక్షణలో ఏర్పాట్లు శరవేగంగా జరుగుతున్నాయి. గురువారం డిప్యూటీ సిఎం అంజాద్ బాషా, జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, జిల్లా ఎస్పీ ఆరీఫ్ హాఫీజ్, రాష్ట్ర మైనారిటీల సంక్షేమ శాఖ డైరెక్టర్ కిశోర్ కుమార్, నగరపాలకసంస్థ కమిషనర్ కీర్తి చెరుకూరి, అసిస్టెంట్ కలెక్టర్ శివనారాయణశర్మ, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, గుంటూరు మేయర్ కావటి మనోహర్‌నాయుడు, ఎమ్మెల్యేలు ముస్తఫా, మద్దాళి గిరిధర్, ఉర్దూ అకాడమీ చైరమన్‌నదీమ్ అహ్మద్‌తో కలిసి మంత్రి అంజాద్ బాషా పరిశీలించారు.

**మైనారిటీల సంక్షేమానికి సిఎం జగన్ కృషి: డిప్యూటీ సిఎం అంజాద్ బాషా**

రాష్ట్రంలోని మైనార్టీలను సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా అభివృద్ధి చేసేందుకు సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషిచేస్తున్నారని ఉప ముఖ్యమంత్రి, మైనారిటీల సంక్షేమ శాఖ మంత్రి ఎస్‌బి అంజాద్ బాషా అన్నారు. గురువారం గుంటూరులోని శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరం వద్ద మైనారిటీల సంక్షేమ దినోత్సవంలో రాష్ట్ర సిఎం వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొననున్నందున అక్కడి సిఎం పర్యటన ఏర్పాట్లను మంత్రి పరిశీలించారు.

ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ, దివంగత సిఎం వైఎస్ రాజశేఖరరెడ్డి మైనారిటీల సంక్షేమం కోసం పెద్దపీట వేశారని, నేడుసిఎం జగన్ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా అన్ని సంక్షేమ కార్యక్రమాలను, రాజకీయంగా ఎదుగుదలకు మైనారిటీలకు అవకాశం కల్పిస్తున్నారన్నారు. మైనారిటీ వర్గానికి చెందిన తనకు ఉప ముఖ్యమంత్రి పదవి ఇవ్వటంతోపాటు రాష్ట్రస్థాయిలోసలహాదారులుగా, చైర్మన్లుగా, డైరెక్టర్లుగా నియమించటం జరిగిందన్నారు. గుంటూరులో శుక్రవారం జరిగే మైనారిటీల సంక్షేమ దినోత్సవంలో మైనారిటీ వర్గాల ప్రజలందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ నదీమ్ అహ్మద్, నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ సజీలా, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖాధికారి ఘని మహమ్మద్ తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

**పల్నాడు జిల్లాలో స్పైసెస్ పార్కును ప్రారంభించనున్న సిఎం జగన్**

మండల పరిధిలోని వంకాయలపాడు, మైదవోలు పంచాయితీల పరిధిలోని స్పైసస్ పార్కును శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి ప్రారంభించనున్నారు. ఐటిసి కంపెనీ నూతనంగా స్పైసస్ ప్రాజెక్టును నెలకొల్పింది. ఇదిలా ఉండగా, అదే ప్రాంగణంలోనే ఐటీసీ ఏర్పాటుచేసిన ఫొటో ఎగ్జిబిషన్ తిలకించి కంపెనీ గుర్తించిన సుమారు వందమంది రైతులతో సమావేశం కానున్నారు.

**గుంటూరు వైద్యకళాశాలలో పైలాన్ ఆవిష్కరణ**

గుంటూరు నగరం నుంచి ఎందరో నిష్ణాతులైన వైద్యులను యావత్‌భారతదేశానికి అందించిన గుంటూరు మెడికల్ కళాశాల స్థాపించి 75 సంవత్సరాలు అయినందుకు కళాశాల ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటుచేసిన పైలాన్‌ను శుక్రవారం సిఎం వెఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి ఆవిష్కరిస్తారు.

11-11Pg4 :Layout 1 11/11/22 12:42 AM Page 1



వార్త

శిక్ష లేని తప్పు చేయగలవాడు రాజకీయవేత్త.

–ఉమాపతి పద్మనాభశర్మ

# గిట్టుబాటుకాని సేద్యం!


అదునెరిగి సేద్యం చేయాలి,పదునెరిగి విత్తనం వేయాలి. ఈసూత్రాన్ని ఆచరించాలంటే అవసరమైన వనరులు ముందుగానే సమకూర్చుకోవాలి. ఈ విషయం తెలియని రైతులు ఉండరు. అధికారులకు కూడా ఈ సంగతి స్పష్టంగా తెలుసు. అందుకే వ్యవసాయ సీజన్ ఆరంభంతోనే వనరులను సమకూర్చుకోవడంలో రైతులు ముమ్మరం చేస్తారు. ఎందుకోఏమోకానీ అధికారయంత్రాంగం మాత్రం సకాలంలో రుణాలు, నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందివ్వడంలో విఫలమవుతూనే ఉంది. రుణాలు ఇస్తున్నాం, లక్ష్యాలు నిర్ణయించాం, ఎరువులు పుష్కలంగా ఉన్నాయి, విత్తనాలకు కొరత లేదంటూ ప్రకటనల మీద ప్రకటనలు గుప్పిస్తూనే ఉంటారు.అందుకు ఎంతో ముందుగా ప్రణాళికలు సిద్ధం చేశామని చెప్తుంటారు. ఖరీఫ్‌కు సంబంధించి రోహిణికార్తెకు ఎంతో ముందునుండే సమావేశాలు, సమీక్షలు జరిపి లక్ష్యాలు నిర్దేశిస్తారు. ఎన్నివేల కోట్ల రుణాలు ఇవ్వబోయేది ప్రకటిస్తారు. ఇదంతా యేటా జరిగే తంతే.ఈ యేడాది కూడా ఏమాత్రంలోపంలేకుండా పూర్తి చేశారు. కానీ ముఖ్యంగా రుణాల విషయంలో మాత్రం బ్యాంకర్లు అధికారుల సలహాలను అంతగా పట్టించుకున్నట్టు కన్పించదు. బుక్అడ్జెస్ట్‌మెంట్‌తోనే అంకెల గారడీతో కాలం గడుపుతారు. ఇక రుణమాఫీ అనేది రైతులకు అర్థంకానీ సమస్యగా తయారైంది. ఎప్పుడు చేస్తారో, ఎలా చేస్తారో చెప్పేవారు ఉండరు. దీంతో ఆ రుణమాఫీ వస్తుందనే ఆశతో అప్పులు కట్టకపోవడంతో వడ్డీలు పెరిగిపోతున్నాయి. మళ్లీ అప్పులు ఇవ్వరు. ఇక తప్పని పరిస్థితుల్లో ప్రైవేట్ వ్యాపారుల వద్ద అధిక వడ్డీలకు అప్పుతెచ్చి చెల్లించలేక సకల అవస్థలు పడుతున్నారు. ప్రైవేట్ వ్యాపారులను కట్టడిచేయడం మంచిదే. కానీ అమ్మపెట్టదు, అడుక్కోనివ్వదు అన్నట్టు ప్రభుత్వపరంగా రుణాలు ఇప్పించలేకపోవడం ప్రైవేట్ అప్పులు దొరక్కపోవడంతో రైతుల పరిస్థితి దారుణంగా తయారవుతున్నది. ఒకనాడు సహకార సంఘాలు రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉండేవి. దీర్ఘకాలిక, స్వల్పకాలిక పంటరుణాలు అందించేవి. వాటిలో రాజకీయ జోక్యం పెరిగిపోవడంతో సహకార వ్యవస్థే అస్తవ్యస్తమైపోతున్నది. ఇక ఎరువుల పంపిణీ దుర్భరంగా తయారవుతున్నది. నిబంధనల ప్రకారం నిర్ణీత ధరల కంటే ఎక్కడైనా ఎక్కువ అమ్ముతున్నట్లు తమదృష్టికి వస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని అధికారులు పదేపదే చెబుతున్నా అవేమీ పాటించడం లేదు.మరొకపక్క కూలీల కొరత తీవ్రమైంది. ఉపాధిహామీ పథకం ఏమేరకు ఎవరికి ఉపయోగపడిందో కానీ వ్యవసాయరంగంపై తీవ్ర ప్రభావం చూపింది,చూపుతున్నది. ఇలాంటి కష్టాలు ఎన్నో దాటుకొని, ఈసారి ఖరీఫ్‌లో అతివృష్టిని తట్టుకొని పండించిన ధాన్యాన్ని అమ్ముకోవడంలో రైతులకు కష్టాలు తిరిగి ఆరంభమయ్యాయి. ఒకపక్కవర్షాలు వస్తున్నాయనే భయంతో, మరొకపక్క కోతులతో ఎదురవుతున్న ఇబ్బందులు భరిస్తూ ధాన్యాన్ని అమ్ముకునేందుకు సకల అవస్థలు పడుతున్నారు. ఈ ధాన్యాన్ని ఎంత తొందరగా అమ్ముకొని, డబ్బులు వస్తే మళ్లీ రబీ పెట్టుబడికి సిద్ధం కావాల్సి ఉంటుంది. ఇందులో జాప్యం జరిగితే రబీ సాగుపై ఆ ప్రభావం పడుతుందనే ఆందోళనలు రైతుల్లో వ్యక్తమవుతున్నది. ధాన్యాన్ని మీనమేషాలు లెక్కపెట్టకుండా యుద్ధప్రాతిపదికపై కొనుగోలు చేసి డబ్బులు సకాలంలో రైతులకు అందించగలిగితేనే రబీ సాగు అదునులో మొదలవుతుందని రైతులు అభిప్రాయ పడుతున్నారు.ఇక గిట్టుబాటుధర అనేది రైతులకు అందని ద్రాక్షపండుగా తయారైంది. ప్రధానంగా గత రెండుమూడు దశాబ్దాలుగా పాలకులు అనుసరిస్తున్న అస్తవ్యస్త విధానాల వల్ల వ్యవసాయం గిట్టుబాటు కాకుండాపోయింది. రైతుల వద్ద సరుకులు ఉన్నప్పుడు ధరలు పాతాళలోకానికి చేరుకొంటాయి.దళారుల వద్దకు చేరుకోగానే ఆకాశానికి ఎగబాకుతాయి.నిన్న మొన్నటి వరకు కిలో అరవైరూపాయలు పైగా పలికిన టమోట ధరలు ఇప్పుడు ఒక్కసారిగా పడిపోయాయి.కర్నూల్ జిల్లా పత్తికొండ హోల్‌సేల్ మార్కెట్లో బుధవారం కిలోకు కేవలం రెండురూపాయలకు పడిపోయింది.దీంతో వేలాదిరూపాయలు పెట్టుబడి పెట్టి పండించిన పంటను రెండురూపాయలకు అమ్ముకోలేక ఆ అన్న దాతలు రోడ్లపై పారబోశారు.వాస్తవంగా చూస్తే తొమ్మిదో దశకంలో వ్యవసాయరంగ సంక్షోభం మొదలై రైతుల ఆత్మహత్యలకు అంకురార్పణ చేసిందని చెప్పొచ్చు. మన దేశంలో1991లో ప్రారంభమైన నూతన ఆర్థిక విధానాలు, ఆర్థికసంస్కరణలు సరళీకరణ వ్యవసాయ రంగాన్ని తీవ్రంగా సంక్షోభంలోకి నెట్టాయి. రైతులు యేటా పంటల మీద ఆశలతో వేలకువేలు అప్పులు తెచ్చి పంటచేతికి రాకపోవడం వచ్చినా గిట్టుబాటు ధర లభించకపోవడంతో అప్పుల ఊబిలోకి కూరుకుపోతున్నారు. ముఖ్యంగా పెట్రోల్, డీజిల్ ధరలు దారుణంగా పెరగడంతో అన్నిరకాల వ్యవసాయోత్పత్తుల ఉత్పాదక ధరలు ఆకాశాన్ని అంటాయి. యేడాదికియేడాది పెట్టుబడులు పెరిగిపోతున్నాయి. పంటను మార్కెట్‌కు తరలించాలంటే రవాణా ఛార్జీలే రైతులకు మోయలేని భారంగా పరిణమిస్తున్నాయి. గతంలోఎకరాకు నాలుగువేల రూపాయల లోపలే నాట్లు వేసేందుకు ఖర్చు అవుతుందంటే ఇప్పుడు తొమ్మిదివేలకు పెరిగిపోయింది. ఎరువుల ధరలు ఊహించని విధంగా కొండెక్కాయి. దీనికి తోడు అవగాహన లేక అవసరాని కంటే మించి ఎరువుల వాడకం కూడా పెరిగిపోతున్నది. రైతుల్లో ఎరువులు, క్రిమిసంహారక మందులు వాడడంలో మెలుకువలు అందించడంలో వ్యవసాయశాఖ విఫలమవుతున్నది. ఇలాంటి కారణాలు ఎన్నో కలిసి వ్యవసాయరంగాన్ని నష్టాల ఊబిలోకి నెడుతున్నది. ఏదిఏమైనా రైతులపై నేతలు మాటల్లో వొలుకబోస్తున్న ప్రేమలో పదోవంతు ఆచరణలో చూపిస్తే వ్యవసాయ రంగాన్ని గట్టెక్కించడం పెద్ద కష్టం కాకపోవచ్చు.

మారడం ఎంత కష్టమో అనుభవపూర్వకంగా తెలుసుకుంటే, ఇతరుల్ని మార్చడంలో నీవెంత సఫలత సాధించగలవో నీకు సులువుగా అర్థం అవుతుంది.



ఆర్నాల్డ్ హెచ్ గ్లాసో

తెలివి తక్కువ వారు తమకు అనుకూలంగా సమాజాన్ని మార్చాలని చూస్తారే కాని, దానికి అనుగుణంగా మారడానికి ప్రయత్నించరు.



ఏంగెల్స్

## ప్రజావాక్కు



### మద్యం, బెల్ట్‌షాపులు నిషేధించాలి

మద్యం తాగే అలవాటు సరదాగా మొదలవుతుంది. తర్వాత అది అలవాటుగా మారుతుంది. చివరకు పూర్తిగా బానిసను చేస్తుంది.రాష్ట్రంలోమద్యం,మత్తుపదార్థాల వినియోగం విచ్చలవిడిగా పెరుగుతోంది. ధనవంతులు, యువత, సామాన్యులూ దానికి బానిస అవుతున్నారు. మత్తులో హత్యలు, అత్యాచారాలు,ఘర్షణలకు పాల్పడుతున్నారు.చిన్నాపెద్ద ముసలిముతక తేడా లేకుండా అఘాయిత్యాలకు బరితెగిస్తున్నారు. ముఖ్యంగా గ్రామాల్లో కిరాణా దుకాణాల మాటున విచ్చలవిడిగా బెల్టుషాపులు నడుపుతున్నారు.దాంతో ఉదయం మొదలుకొని అర్థరాత్రి దాటేదాకా యువత, ప్రజలు జోరుగా తాగుతున్నారు. ఇలాంటి వాటికి అడ్డుకట్ట వేసిడ్రగ్స్ రవాణాను అరికట్టాలి. కఠిన నిబంధ నలు, చట్టాలు అమలు చేయాలి.

-తలారి గణేష్, వెల్లంకి, యాదాద్రి జిల్లా

### విషమిస్తున్న పరిస్థితులు

రోజులు రోగగ్రస్తమైపోయాయి.అది నివారణకు నోచుకోని వ్యాధిలా భయం పుట్టిస్తోంది. కులాలు, మతాలు సమాజంలో తమ ఆధిపత్యాన్ని చెలాయిస్తున్నాయి. చట్టాలు, న్యాయాలు నిస్సహాయంగా చతికిలపడిపోతున్నాయి. దానితో బలహీనవర్గాల బతుకులు బజారునపడుతున్నాయి. తమకు ఓటు వేయని వారిపై అధికారాన్ని చేజిక్కించుకున్నవారు చేసే దుష్కృత్యాలకు హద్దులు చెరిగిపోతున్నాయి. మానవత్వం ముంపునకు గురి అవుతోంది. తమ పార్టీకి ఓటు వేయలేదనే కారణంతో అధికారాన్ని అందుకున్న నాయకులు ఒక కుటుంబానికి చెందిన బాలికను పాఠశాలకు రానీయకుండా అడ్డుకోవడం దూరంచేయడం వంటికక్షపూరిత రాజకీయక్రీడలు భవిష్యత్తుపైఉన్న ఆశల్ని ధ్వంసంచేస్తున్నాయి.ప్రజలను అమాయకంగా, నిస్సహాయంగా మిన్నకుండిపోవడం ఆందోళన కలిగిస్తోంది.

-బి.ఎన్.సత్యనారాయణ, హైదరాబాద్

### వాయుకాలుష్యం

నేడు విపరీతంగా వాయు కాలుష్యం పెరిగిపోతుంది. పరిశ్రమల వ్యర్థాలతో,పంటవ్యర్థాల దహనాలతో వాహనాలు వదిలే పోగతో, చెత్తవ్యర్థాల దహదనాలతో, ఇలా అనేక వాటివల్ల గాలి కలుషితమై ప్రజల ఆరోగ్యంపైన ప్రభావం చూపుతుంది. ముఖ్యంగా ఈ వాయుకాలుష్యంతో ఊపిరితిత్తులు, మూత్రపిండాలు దెబ్బతింటున్నాయి. శిశువుల ఎదుగుదలకు అడ్డంకిగా మారి అనేక జబ్బులకు కారణమవుతుంది. కాబట్టి ఈ వాయు కాలుష్యాన్ని నియంత్రించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

-నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

### దళారుల ఉచ్చులో పడొద్దు!

రాష్ట్రంలో నిరుద్యోగ యువత ఉద్యోగాల కోసం పడిగాపులు పడుతున్న నేపథ్యంలో కొంతమంది రాజకీయ దళారులు ఉద్యోగాలు ఇప్పిస్తామని నిరుద్యోగులనుంచి పెద్దమొత్తంలో డబ్బులు గుంజుతున్నారు.ప్రభుత్వం కూడా ఇదిగోభర్తీఅదిగో భర్తీ అంటూ ఊరింపు ప్రకటనలు చేయడం కూడా నిరుద్యోగుల్లో ఆశలు పెంచుతుంది. నిజానికి రాష్ట్రంలో ఉద్యోగ ఖాళీలు భర్తీ చేసే పరిస్థితిలేదు.ఉన్న ఉద్యోగులకు జీతాలు ఇచ్చేందుకు ప్రభుత్వం అప్పులు తీసుకురావడం చూస్తున్నాం.ఇంకా వివిధశాఖల్లో బకాయిలు పేరుకుపోతున్నాయి.ఉద్యోగుల టి.ఎ.,డి.ఎల బకాయిలే ఆరువేల కోట్ల రూపాయలు దాటిపోయాయి. వాస్తవ పరిస్థితి ఇలావుంటే ఇక ఉద్యోగాల భర్తీ ఎండమావే! నిరుద్యోగులు దళారుల ఉచ్చులో పడి మరిన్ని కష్టాలు కొని తెచ్చుకోవద్దు.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### అమలుకాని సిఫార్సులు

ఇటీవల పార్లమెంటరీ స్థాయీ సంఘాలు సమర్పించే రిపోర్టులు అమలుకాకపోవడమూ, అమితజాప్యాలపాలవడం జరుగుతున్నాయి. ఈపిఎఫ్ఓ పింఛనుపై ఏర్పాటు చేసిన పార్లమెంటరీ స్థాయీ సంఘం ప్రస్తుతమున్న రూ.1000 కనీస పింఛను ఏమాత్రంసరిపోదని, ఆమొత్తాన్నిపెంచాలని సిఫార్సు చేసింది. దీనిని ఆర్థిక మంత్రిత్వశాఖ తిరస్కరించింది. పిఎఫ్ సంస్థలో సమృద్ధిగా నిధులున్నా కనీస పింఛను పెంచకపోవడం పిఎఫ్ పింఛనుదార్లకు తీవ్రఅన్యాయమే. అలాగే కేంద్ర పింఛనుదార్లకు 65,70,75 ఏళ్లకు 5,10,15 శాతం చొప్పున అదనపు పింఛను మంజూరు చేయాలని డిపార్ట్‌మెంటల్ పార్లమెంటరీ కమిటీ చేసిన సిఫార్సులు, వృద్ధులకు రైళ్లలో రద్దయిన రాయితీని పునరుద్ధరించాలని మరోకమిటీ చేసిన సిఫార్సులపైనా కదులూ మెదులూ లేదు. సిఫార్సులను అమలు చేయకపోవడం తాత్సారం చేయడం కమిటీల నియామకాలకే అర్థంలేకుండాపోతోంది.

-పి.వి.ప్రసాద్, విజయవాడ

### పథకాలే కాదు, నిధులకు గ్రహణం పట్టింది!

రాష్ట్రంలో కేంద్రపథకాలు సరిగ్గాఅమలు కావడంలేదని, కనీసం రికార్డులు కూడా సరిగా నిర్వహించడం లేదని కేంద్రమంత్రి ఆగ్రహం వెలిబుచ్చారు. నిజానికి పథకాలే కాదు,నిధులు కూడా దారిమళ్లుతున్నాయి. కేంద్ర తనిఖీవ్యవస్థ 'కాగ్' అడిగిన సమాచారం కూడా రాష్ట్ర అధికారులు ఇవ్వని దుస్థితినెలకొంది. ఇందుకు కేంద్రం కూడా బాధ్యత వహించాలి. నిబంధనల విషయంలో రాజకీయ అవసరాల మేరకు ఒక్కో రాష్ట్రానికి ఒక్కో విధంగా పాటిస్తున్నందువల్లనే ఈ దుస్థితి దాపురించింది.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# సత్వర న్యాయసేవే సర్వోన్నతం

**నేడు ఈన్యాయస్థానాలు గుట్టలు గుట్టలుగా పెరిగిపోయినా, పెండింగ్ కేసులతో న్యాయసేవల్లో జాప్యం జరుగుతుంది. బాధితులకు, కక్షిదారులకు న్యాయాన్ని అందించడంలో జాప్యంజరిగి బాధితుడికి అనుకూలంగా తీర్పువచ్చినప్పటికి అది ముమ్మాటికీ జాప్యంవల్ల జరిగిన అన్యాయంగానే పరిగణించాలి. మరోపక్క రోజురోజుకు పెరిగిపోతున్న కేసులు,అందులో తీర్పుఆలస్యం మూలంగాకక్షిదారులకు సత్వరమే న్యాయం అందించడంలేదని కొందరువాపోతున్నారు. దేశంలో నానాటికి పెరుగుతున్న జనాభా, కొత్తగావస్తున్న ఎన్నోచట్టాలు, మరెన్నో రాజకీయకోణాల పర్యవసానంగా న్యాయస్థానంలో కేసులు కుప్పలుకుప్పలుగా పెరిగిపోతున్నాయి.కానీ దీనికి అనుగుణంగా కోర్టుసిబ్బంది, వసతులు మాత్రంపెరగడం లేదు.అరకొర సిబ్బందితో న్యాయవ్యవస్థ సామాన్యుల న్యాయానికై ఉక్కిరిబిక్కిరి అవుతుంది.**

డా.ఎ.కుమారస్వామి

ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలహక్కులను, రాజ్యాంగ పరిరక్షణకు న్యాయస్థానాల పనితీరు గీటురాయి. ప్రభుత్వాలు, సంస్థలు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ఉండే చట్టాలను నిర్వీర్యం చేయడంలో న్యాయస్థానాల తీర్పులు ఎంతో హర్షణీయం. బ్రిటిష్ కాలం నుండి స్వతంత్ర భారతంలో న్యాయస్థానాలు హక్కుల, రాజ్యాంగ పరిరక్షణతోపాటు అనేక అంశాలలో అత్యున్నతమైన తీర్పులకు నిలయాలుగా మారాయి. ఇది నాణానికి ఒక వైపు మాత్రమే. కానీ మరోవైపు పరిశీలించినట్లయితే న్యాయస్థానాల ద్వారా బాధితులు న్యాయాన్ని పొందడం న్యాయం పేదవాళ్లకి అందని ద్రాక్షగానే మారుతుంది. దీనికి కారణం కోర్టు ద్వారా న్యాయాన్ని పొందడం ఎంతో ఖర్చుతోకూడుకున్న పని. దీనితో భారత రాజ్యాంగంలో అధికరణం 39ఎలో పేదలకి ఉచితన్యాయ సహాయం అందించాలని నిబంధనను రాజ్యాంగంలో పొందుపరచడం జరిగింది.దీని అమలుకై భారత ప్రభుత్వం 1987 సంవత్సరంలో జాతీయ న్యాయసంస్థను ప్రారంభించింది. ప్రజలలో ఉచిత న్యాయసేవలపై అవగాహన కలిగిస్తూ న్యాయాన్ని అందించడంలో ప్రముఖపాత్ర పోషిస్తుంది.సమాజంలోని పేద, బలహీన వర్గాలకు ఉచిత న్యాయసేవలను అందించడానికి, వివాదాలను సామరస్యంగా పరిష్కరించుకోవడానికి పేదలకు ఉచితంగా న్యాయసేవలను అందించడం కోసం కేంద్రస్థాయిలో జాతీయ న్యాయసేవా సంస్థ ఏర్పాటు చేశారు. దీనికి సుప్రీంకోర్టు న్యాయమూర్తి నేతృత్వం వహించగా రిటైర్డ్ సుప్రీంకోర్టు న్యాయమూర్తి సంస్థకి ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా విధులు నిర్వహిస్తారు. ప్రతిరాష్ట్రంలో జాతీయ న్యాయ సేవాసంస్థ విధానాలు, ఆదేశాలు అమలు చేయడానికి, ప్రజలకు ఉచిత న్యాయసేవలను అందించడానికి, రాష్ట్రంలో లోక్ అదాలత్‌లను నిర్వహించడానికి రాష్ట్ర న్యాయసేవల అథారిటీ ఏర్పాటు చేయబడింది. స్టేట్‌లీగల్ సర్వీసెస్ అథారిటీకి సంబంధిత హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి నేతృత్వం వహిస్తారు. హైకోర్టులోని ఒక సీనియర్ న్యాయమూర్తి దీనికి ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా నామినేట్ చేయబడతారు. అదేవిధంగా ప్రతి జిల్లాలో న్యాయసేవల కార్యక్రమాలను అమలు చేయడానికి జిల్లా న్యాయసేవల అథారిటీని ఏర్పాటు చేశారు. ఈ సంస్థ ఆ జిల్లాలోని జిల్లా జడ్జి అధ్యక్షతన పనిచేస్తుంది. కానీ నేడు ఈ న్యాయస్థానాలు గుట్టలు గుట్టలుగా పెరిగిపోయినా, పెండింగ్ కేసులతో న్యాయసేవల్లో జాప్యం జరుగుతుంది. బాధితులకు, కక్షిదారులకు న్యాయాన్ని అందించడంలో జాప్యంజరిగి బాధితుడికి అనుకూలంగా తీర్పు వచ్చినప్పటికి అది ముమ్మాటికీ జాప్యం వల్ల జరిగిన అన్యాయంగానే పరిగణించాలి. మరోపక్క రోజురోజుకు పెరిగిపోతున్న కేసులు, అందులో తీర్పు ఆలస్యం మూలంగా కక్షిదారులకు సత్వరమే న్యాయం అందించడం లేదని కొందరు వాపోతున్నారు. దేశంలో నానాటికి పెరుగుతున్న జనాభా, కొత్తగా వస్తున్న ఎన్నోచట్టాలు, మరెన్నో రాజకీయకోణాల పర్యవసానంగా న్యాయస్థానంలోకేసులు కుప్పలు కుప్పలుగా పెరిగిపోతున్నాయి. కానీ దీనికి అనుగుణంగా కోర్టు సిబ్బంది, వసతులు మాత్రంపెరగడం లేదు.అరకొర సిబ్బందితో న్యాయవ్యవస్థ సామాన్యుల న్యాయానికై ఉక్కిరిబిక్కిరి అవుతుంది. 30 జులై 2022 నాడు దేశ రాజధాని న్యూఢిల్లీలో జరిగిన జిల్లాస్థాయి లీగర్‌సర్వీసెస్ అథారిటీ మొట్టమొదటి సమావేశం ఇది. దీనికి ప్రధాని నరేంద్రమోడీ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రమణగారు, కేంద్ర న్యాయశాఖ మంత్రి కిరణ్ రిజిజు సమావేశంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ప్రధాని నరేంద్రమోడీ ప్రధానంగా జిల్లాస్థాయిలో కేసుల విచారణ వేగవంతం చేయాలని జిల్లాస్థాయి న్యాయసిబ్బందికి సూచించారు.2020 డిసెంబర్ నాటి నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో నివేదిక ప్రకారం దేశంలోని 25 హైకోర్టులు, 647జిల్లాస్థాయి న్యాయస్థానాలు ఉన్నాయి.దేశంలో 25,628 మంది న్యాయమూర్తులు ఉండవలసి ఉండగా కేవలం 19,543మంది జడ్జిలున్నారు. న్యాయవ్యవస్థ శాసన వ్యవస్థలో కూడా అనేక సందర్భాలలో పోటీని ఎదుర్కొంటున్న సందర్భాలు ఉన్నాయి. న్యాయవ్యవస్థ ఇటు రాజకీయ



నాయకులతోనూ నానాటికీ పెరుగుతున్న కేసులు పరిష్కరించడం వలన ఒక పెద్ద పోరాటమే చేస్తుంది అని చెప్పవచ్చు. జులై 30న న్యూఢిల్లీలో జరిగిన డిస్టిక్ లీగల్ సర్వీసెస్ ఆథారిటీ సమావేశంలో సత్వర న్యాయం అత్యంత అవశ్యకమని పేర్కొనడంతో న్యాయ వ్యవస్థల పనితీరు దేశంలో మరోసారి చర్చకు దారితీసింది.న్యాయస్థానంలో తీర్పులో జాప్యానికి అనేక కారణాలున్నాయి. ముఖ్యంగా సిబ్బంది కొరత వల్ల కక్షిదారులకు న్యాయాన్ని సరైన సమయంలో అందించడం లేదు. 2022 మే నెలలోని నేషనల్ జ్యుడిషియరీ డేటా గ్రిడ్ నివేదిక ప్రకారం ప్రస్తుతం దేశంలో 25 హైకోర్టులలో 400 జడ్జిల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. కింది న్యాయస్థానాల్లో 2,431 మంది పోస్టులకుగాను కేవలం 1,928 మంది మాత్రమే పనిచేస్తున్నారు. అదేవిధంగా జిల్లా న్యాయస్థానాల్లో చూసినట్లయితే 5,343 పోస్టులు జిల్లా, సబ్‌డివిజన్ మెజిస్ట్రేట్ కోర్టులో ఖాళీలున్నట్లుగా నివేదికలు తెలుపుతున్నాయి. మరోపక్క ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కూడా సరిగా లేకపోవడం వలన న్యాయస్థానాలు సత్వరంగా కేసులను తీర్పు అందించలేకపోతున్నాయి. ఉత్తరప్రదేశ్‌లో న్యాయవాదుల కొరత ఎక్కువగా ఉంది. అక్కడ 3,634 జడ్జిలు కావలసి ఉండగా కేవలం 2508 మందిమాత్రమే పనిచేస్తున్నారు. అనగా సుమారుగా 1,126పోస్టులు (21 శాతం)ఖాళీగా ఉన్నాయి. కాబట్టి ఈ విధంగా దేశంలోని కోర్టు, హైకోర్టులలో, జిల్లాస్థాయి న్యాయస్థానాల్లో తగిన స్థాయిలో జడ్జిల నియామకం జరగకపోవడం వలన కేసులు పెరగడానికి ఒక కారణంగా పేర్కొనవచ్చు. నేషనల్ జ్యుడిషియల్ డేటా గ్రిడ్ ప్రకారం 2022 జులై 1 నాటికి దేశ అత్యున్నత న్యాయమైన సుప్రీంకోర్టులో 72,062 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. అదేవిధంగా దేశంలోని 25 హైకోర్టులలో 1,59,55,872కేసులు పెండింగ్‌లోఉన్నాయి.అదేవిధంగా జిల్లా, సబార్డినేట్ కోర్టులలో 4,10,47,976 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. మాజీ సుప్రీంకోర్టు న్యాయమూర్తి మార్కండేయా కట్జూ పేర్కొన్నట్లుగా ప్రస్తుతం ఉన్న ఈ కేసులను పూర్తి చేయడానికి ఎక్కువకాలం పడుతుందని పేర్కొన్నారు. చిన్నాచితక కేసులో కూడా కక్షిదారులు వారి జీవితకాలం న్యాయం కోసం పోరాడాల్సి వస్తుంది. ఆవేశంతో చేసిన నేరాలవలన ఉన్నతమైన జీవితాన్ని జైలులో గడపాల్సివస్తుంది. తద్వారా వారికుటుంబాలు ఆర్థికంగా, సామాజికంగా, మానసికంగా ఎంతో వేదనకు గురవుతున్నాయి. దేశంలో ప్రారంభమైన 2005నాటి శాస్త్రసాంకేతిక విజ్ఞానం అనేక రంగాలలో అనూహ్యమైన మార్పులను తీసుకువచ్చింది. దీని ఆసరాగా మన న్యాయవ్యవస్థ కూడా 2007లో సమాచార సాంకేతిక ద్వారా వివిధ కోర్టులలో కంప్యూటర్ల ద్వారా కేసులను రిజిస్టర్ చేయడం, సంబంధిత కేసుల సమాచారాన్ని భద్రపరచడం ప్రారంభించారు.న్యాయవ్యవస్థలో సత్వర న్యాయానికై ఆగస్టు 7,2013న న్యాయశాఖ 'నేషనల్ ఇ-పోర్టల్' ప్రారంభించింది. ఈకోర్టు మిషన్ మోడ్‌ప్రాజెక్టులో భాగంగారాష్ట్ర, జిల్లాకిందిస్థాయి న్యాయస్థానాల్లో 2020నాటికి 16845ఇ-కోర్టులు పనిచేస్తున్నాయి.జిల్లా, తాలూకా స్థాయిలో సుమారుగా 20,082 దిగువ న్యాయస్థానాలను ఈ పోర్టల్‌కి అనుసంధానం చేశారు.దీనితో పాటుగా కేసుల సత్వర పరిష్కారానికి ఆర్బిట్రేషన్ క్యాన్సిలేషన్ ద్వారా కేసులు పరిష్కరించేందుకు ప్రయత్నం చేసింది. ఇందుకు గాను 1996 నాటి ఆర్బిట్రేషన్ అండకన్సిలేషన్‌చట్టాన్ని 2017లో కేంద్రప్రభుత్వం సవరించింది. ప్రస్తుతం దేశంలో 565 సబ్‌జైల్స్, 413 డిస్టిక్ జైళ్లు, 145 సెంట్రల్ జైలు,44 స్పెషల్ జైలు, 88ఓపెన్ జైల్స్, 29ఉమెన్ జైళ్లు ఉన్నాయి. 2020 నేషనల్ క్రైమ్ రికార్డుబ్యూరో లెక్కల ప్రకారం జైల్లో మగ్గుతున్న ఖైదీలసంఖ్యను చూసినట్లయితే 4,88,511 మంది ఖైదీలు ఉండగా, ఇందులో 3,71,848 మంది విచారణలోఉన్న ఖైదీలు ఉన్నారు.1,12,589 మంది నేరం రుజువైనవారు ఉన్నారు. ఈ పెండింగ్ కేసులకి కారణాలు అనేకం ఉన్నాయి. ఇందులో కేసుకు సంబంధించిన సరైన పత్రాలు లేనివి 12,48,964 కేసులు,సాక్షాలు లేనివి 2,695,114, న్యాయవాదులు లేనివి 58,61,736, పరారీలో ఉన్ననిందితుడు315,821 కేసులు ఉన్నాయి. జైల్లో మరణాల సంఖ్య2020 నాటికి 1187 మంది మరణించగ ఇందులో సహజమరణం పొందిన వారు 1,642 మంది అసహజ మరణం,189 మందిమరణించారు. ముఖ్యంగా ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో 1,07,395 మంది ఖైదీలు ఉండగా దేశంలో ఖైదీలసంఖ్యలో 22శాతంగా ఉన్నారు. బీహార్‌లో 51,9344 మంది,మధ్యప్రదేశ్‌లో 45,484 మంది,మహారాష్ట్రలో 31,825 మంది, వెస్ట్‌బెంగాల్ 25,863, జార్ఖండ్ 22,190 మంది ఖైదీలుగా ఉన్నారు. వీరిసంఖ్య మొత్తంగా చూసినట్లయితే 58.3శాతం ఖైదీలు కేవలం ఈ ఆరురాష్ట్రాల్లోనే ఉన్నట్లుగా నివే దికలు పేర్కొంటున్నాయి.మహిళా ఖైదీల విషయానికి వస్తే1,427 మంది ఉండగా,1,628మంది మహిళలు పిల్లలతో జైలు జీవితాన్ని గడుపుతున్నారు. ●

# పెరుగుతూనే ఉన్న పేదల జనాభా!

తిరుమలశెట్టి సాంబశివరావు

చైనా, జపాన్ వంటి దేశాల్లో యువకుల సంఖ్య తగ్గుతుంది.కనుక మన దేశానికి కూడా ఆ సమస్య తలెత్తుతుందేమోనని కుటుంబ నియంత్రణను మన ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయి. అయితే విద్యావంతుల్లో జననాల రేటు తగ్గినా ప్రభుత్వాలు భయపడినంత తగ్గటం లేదు. జన సంఖ్యలో చైనాను సమీపిస్తున్నా ఆ దేశ విస్తీర్ణంలో మనది మూడోవంతు మాత్రమే. ఇప్పటికీ నిరక్షరాస్యతతో, మగబిడ్డ కోసమనో లేక ఇతర కారణాల వల్ల గ్రామీణ పేదలు సక్రమంగా కుటుంబ నియంత్రణ పాటించడం లేదు. నేడు అందరికీ సమాన అవకాశాలు ఉన్నా కూడా మైనారిటీలు, బిసిల్లో ఇప్పటికీ వెనుకబాటుతనానికి అది ఒక ముఖ్యకారణం. మత కలహాలు, అల్లర్లలో నష్టపోయేది ఇటువంటి పేదల పిల్లలే.ఈ పేదల అధిక సంతానపు బాధలను మాత్రం ఉచిత సలహాలిచ్చే పెద్దలు పట్టించుకోరు. స్వాతంత్ర్యం వచ్చినప్పుడున్న 30 కోట్ల జనాభా నేడు 130 కోట్లకు చేరింది. ఇప్పటికైనా జనాభా నియంత్రించకపోతే ఇక్కట్లు తప్పవు.అధిక జనాభాలో ముఖ్యంగా పట్టణ ప్రాంతాలలో జన సాంద్రత జల, వాయు, కాలుష్యాలు విపరీతంగా పెరిగి ప్రజలు అంతులేని వ్యాధుల బారిన పడుతున్నారు. అడవుల విస్తీర్ణం, ప్రకృతి సంపద తరిగిపోతూ ప్రకృతి సమతుల్యం దెబ్బతింటుంది. పెరుగుతున్న జనాభా కారణంగానే, ఇంధనం పొదుపు చేయాలనే ప్రభుత్వాలు కూడా ఉపాధి కోసం



పర్యావరణానికి ముప్పు తెస్తున్న ఆటో,రియల్ ఎస్టేట్‌వంటి రంగాలను ప్రోత్సహించడం, గ్రామీణ ప్రాంతాల్లో పనికి ఆహార పథకాల వంటివి ప్రవేశపెట్టడం జరుగుతుంది. ఇక ఐటి, ఇంజినీరింగ్ చదివిన వారికి కూడా 15శాతం మందికి మాత్రమే తగిన ఉద్యోగం లభిస్తుంది. ఒకచిన్న ప్రభుత్వ ఉద్యోగానికి వేల మంది పోటీపడుతున్నారు.యేటా వేలమంది నిరుద్యోగులు ఆత్మహత్యలకు పాల్పడటం, కొందరు ప్రజాధనంతో ఉన్నత విద్యలు చదివి విదేశాలకు వెళ్లి అక్కడ సేవలు అందిస్తూ, ఉపాధి లభించక మరికొందరు సైబర్ నేరగాళ్లుగా మారటంచూస్తున్నాం. నేడు పెరుగుతున్న యాంత్రీకరణ,కంప్యూటరీకరణ, మన ప్రభుత్వాలు ఉద్యోగుల రిటైర్మెంట్ వయసు పెంచడంవంటి చర్యలతో ఉద్యోగ అవకాశాలు తగ్గి సమాజంలో అశాంతి, అక్రమాలు, అరాచకాలు పెరుగుతున్నాయి. కనుక ఇకనైనా ప్రభుత్వాలు కుటుంబ నియంత్రణపై ప్రజలను చైతన్యపరచి,ఒకరు, లేదాఇద్దరు అనే సూత్రాన్ని పాటిస్తూ ఆపరేషన్లు చేయించుకున్న వారికి నగదు ప్రోత్సాహాలు పెంచడమే గాక, ముమ్ముందు ఏ ప్రభుత్వ రాయితీలైనా ఒకరిద్దరు పిల్లలున్న వారికి మాత్రమే వర్తింపచేయాలి. ప్రభుత్వాలు భావిస్తున్నట్లు ఎప్పటికో, యువజనుల సంఖ్య భారీగాతగ్గి దేశంలో ఉద్యోగుల కొరత ఏర్పడితే, పదవీ విరమణల వయసు పెంచుకోవచ్చు. ఉద్యోగ అవకాశం లేక విదేశాల బాటపట్టిన వారెందరో మాతృభూమికి తిరిగి వస్తారు ఇంకా అవసరమైతే అప్పుడు పునఃసమీక్ష చేయవచ్చు. ●

# నేతన్నలను ఆదుకునే వారేరీ?

డాక్టర్ ఎనుగొండ నాగరాజు నాయుడు

స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో దేశభక్తితో విదేశీ వస్త్ర బహిష్కరణ పిలుపుతో వలస పాలకుల దోపిడీని ఎదుర్కొనే క్రమంలో నేతన్నలు నేసిన ఖద్దర్ బట్టలు ధరించాలని పిలుపు ఇవ్వడంతో ఖద్దర్ పంచ, ఖద్దర్చొక్కా, ఖద్దర్ టోపీతో ఆనాడు మన రాజకీయ నాయకులు స్వాతంత్ర్య పోరాటం చేయగా యావత్ దేశ ప్రజలకు కావలసిన ఖద్దర్‌బట్టలు నేతన్నలు వారి వారి మగ్గాలతో నేసి దేశానికి పెళ్లికళ కల్పించి, దేశానికి స్వాతంత్ర్య సంపాదించడంలో నేతన్నలు తమవంతు పాత్రను సగర్వంగా చాటుకున్నారు. స్వాతంత్ర్య తొలిరోజుల్లో పాలకులు ఆదరణతో చేనేత పరిశ్రమలో పెట్టుబడులు గణనీయంగా పెంచారు. మొదటి ప్రణాళికలో 11.1 కోట్ల రూపాయలు, రెండవ పంచవర్ష ప్రణాళికలో 1956-61లో 59.5 కోట్ల రూపాయలు, మూడవ పంచవర్ష ప్రణాళికలో 1961-66లో 32 కోట్ల రూపాయలు, నాలుగవ పంచవర్ష ప్రణాళికలో 1969-74లో 29.21 కోట్ల రూపాయల ఐదవ పంచవర్ష ప్రణాళికలో 1974-79లో 99.9 రెండు కోట్ల రూపాయల చేనేత పరిశ్రమకు కేటాయించగా ఉత్పత్తులలో ఉద్యోగితను కల్పించడంలో వ్యవసాయం తర్వాత చేనేత పరిశ్రమ కీలకమైన రంగంగా మారగలిగింది. తమ పూర్వ వైభవాన్ని నిలబెట్టుకోగలిగింది. 1950-51లో చేనేత వస్త్రం 742 మిలియన్ మీటర్ల ఉత్పత్తుల నుంచి 1960-61 నాటికి 1900 మిలియన్ మీటర్ల ఉత్పత్తులకు పెరిగాయి. 1974 నాటికే మూడువేల మిలియన్ మీటర్స్, 1980నాటికే 4800 మిలియన మీటర్లకు చేనేత వస్త్రాలను ఆనాడు 20 లక్షల హ్యాండ్లూమ్స్ ఈ మేరకు ఉత్పత్తులు చేయగలిగాయి. 1952లో టెక్స్‌టైల్ ఎంక్వైరీ కమిషన్ వేసి నేతన్నలకు కావలసిన ముడి సరుకుల నుంచి మార్కెటింగ్ సౌకర్యాల వరకు పెట్టుబడులు అందించడం జరిగింది. చేనేత కార్మికులు కాశీలో ముస్లింలు, కాశ్మీర్లో ఖనీ నేతన్నలు, కేరళలో కాసవ్వేతన్నలు, గుజరాత్‌లో పటోల నేత కార్మికుల నుంచి ఆంధ్రాలో పద్మశాలి దేవాంగుల వరకు అనేకనేక అట్టడుగు వెనుకబడిన వర్గాల, కులాల నుంచి ఆదిమ తెగల వరకు ఈ చేనేత వృత్తి చేపట్టారు. ఒక సర్వే ప్రకారం ఈవృత్తిలో 45 శాతం వెనుకబడిన కులాలకు చెందిన వారు 18 శాతం షెడ్యూల్ తెగలవారు 10 శాతం, షెడ్యూల్ కులాల వారు మిగిలిన 27శాతం ఇతర కులాలవారు చేనేత ఉత్పత్తులు చేయడంలో పాలుపంచుకున్నారు. దీని ఫలితంగా 2013-14 సంవత్సరం నాటికి 7116 మిలియన్ల స్క్వేర్ మీటర్స్ చేనేత వస్త్ర ఉత్పత్తులు జరిగి ఇందులో పనిచేసేవారు. 87లక్షలకు పెరిగినారు. ఆలిండియా హ్యాండ్లూమ్ సెన్సెక్స్ ప్రకారం 31.45 లక్షల కుటుంబాలు ఈ హ్యాండ్లూమ్ ఉత్పత్తులను చేస్తున్నారు.వ్యవసాయ రంగం తర్వాత ఎక్కువ ఉపాధి అవకాశాలు కల్పించే చేనేత



రంగం. ఇందులో కార్మికుల సంఖ్య 65లక్షలుగా ఉంది. విదేశీ ఎగుమతులలో 22శాతం చేనేత వస్త్రాల ఎగుమతులున్నాయి.ఇంత ప్రాముఖ్యత ఉన్న చేనేత పరిశ్రమ యాంత్రీకరణ వైపు మరల్చడం ఖర్చుతో కూడుకున్నవి. ఆ మేరకు పెట్టుబడులు నేతన్నలు దగ్గర లేవు. వీళ్లందరూ అట్టడుగు వర్గాలకు చెందినవారు. వారు నేసే బట్టలలో నవకల్పన ఉన్నప్పటికీ వారసత్వంగా వస్తున్న పరిజ్ఞానం ఉన్నప్పటికీ కడు పేదరికంలో ఉన్న నేతన్న పవర్‌లూమ్స్‌తోనో మిల్‌మేడ్ క్లాత్‌తోనో పోటీపడలేకపోతున్నారు. దేశానికి అన్నం పెట్టే రైతును ఎలా ఆదుకోవాలని అనుకుంటున్నారో అలాగే నేతన్నలను కూడా ఆదుకోవాలని కోరుతున్నారు. చేనేత అన్ని కులాలకు సంబంధించిన వృత్తి. ప్రభుత్వాలు ప్రత్యేకమైన విధానాలను అవలంబించి అశేష ప్రజానీకాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ఈ వృత్తిని గణనీయంగా అభివృద్ధిపరచాలి. ఈ వృత్తిలో ఉన్నటువంటి ఉద్యోగకల్పన మరి ఏ రంగంలోనూ లేదు. అందుకే మహాత్మాగాంధీగారు ఆనాడు ఇలా అన్నారు. భారీగా ఉత్పత్తులు కాదు కావలసింది భారీసంఖ్యలో ప్రజలు ఉపాధి అవకాశాలు పొందే ఉత్పత్తులు జరగాలి. నేడు ప్రభుత్వాలు ఉద్యోగాలు కల్పించడంలో పూర్తిగా విఫలమైనాయి. నిరుద్యోగం పెరిగిపోతున్నది. చేనేత మేక్ ఇన్ ఇండియా వస్తు ఉత్పత్తి. చేనేత రంగంలో ప్రోత్సాహకాలు కల్పించడం ద్వారా ఉద్యోగకల్పన భారీగా పెరుగుతుంది. ఆదాయాలు పెరుగుతాయి. మనదేశంలో ఆదాయ అసమానతలు ఎక్కువగా ఉన్నాయని అవి తొలగిపోవాలంటే పేదరికం తగ్గిపోవాలంటే ప్రభుత్వ పెట్టుబడులు చేనేత వస్తూఉత్పత్తి పెంచేందుకు మన నేతన్నలకు పని కల్పించడంలో ప్రభుత్వ పెట్టుబడి తక్షణ అవసరం. దీనినే పెట్టుబడుల సామాజీకరణ అనిఅంటారు. నేడు చేనేతరంగం చావుబతుకుల మధ్యఉంది.ప్రభుత్వాలు మాత్రం చేనేత పునరుద్ధరణకు ఎన్నో కమిటీలు వేసినప్పటికీ ఆచరణలో మాత్రం విఫలమైనందువలన నేతన్న నిరుద్యోగంతో పూట గడవని పరిస్థితి ఏర్పడింది. అన్నం పెట్టే రైతు ఎలా అల్లాడుతున్నాడో మనిషికి తిండి తర్వాత బట్టలు ముఖ్యం. బట్టలు కట్టుకోమని ఉత్పత్తి చేసే నేతన్నది ఇంకా దయనీయ పరిస్థితి. పవర్లూమ్స్ దెబ్బకు హ్యాండ్లూమ్స్ చితికిలపడిపోయాయి. ప్రభుత్వాలు ఇచ్చే రాయితీలో హ్యాండ్లూమ్స్‌కు చేరనీయకుండా పవర్లూమ్స్ మింగేస్తున్నాయి. 1964లో అశోక్‌మెహతా కమిటీ ఈ వస్త్రాల ఉత్పత్తిని హ్యాండ్లూమ్స్‌లో నేయాలని నిబంధన విధించారు. 10 సంవత్సరాల తర్వాత హైపవర్ కమిటీ శివరామన్ దీనిని గమనించి ఆరు హ్యాండ్లూమ్స్ చేసే పనిని ఒకే ఒక్క పవర్లూమ్ చేస్తుందని, దీని వలన భారీగా నేతన్నలు నిరుద్యోగంలోకి పోతున్నారని తెలియ చేశారు. 1985లోనే హ్యాండ్లూమ్స్ రిజర్వేషన్ యాక్ట్ తెచ్చారు. అయినప్పటికీ 1970లలో124లక్షల చేనేత కుటుంబాలు ఉండగా, 1995 నాటికి 65లక్షలకు తగ్గిపోయాయి. 2010 నాటికి అయితే 44 లక్షల కుటుంబాలకు తగ్గిపోయాయి. నేడు ఆల్ ఇండియా హ్యాండ్లూమ్స్ సెన్సెస్‌ప్రకారం 31.45లక్షల కుటుంబాలు మాత్రమే హ్యాండ్లూమ్ వస్త్ర ఉత్పత్తి చేస్తున్నాయి. ప్రపంచానికి అన్నం పెట్టే రైతును ఆదుకోరు. నవకల్పనతో బట్టలు నేసే నేతన్నను ఆదుకోరు. తరతరాల సంస్కృతి నాగరికత లక్షణాలతో మనిషిని వాతావరణం నుంచి కాపాడే విధంగా 33 రంగాలను కలుపుకొని వాటిని ఆదుకునే విధంగా నిరంతర వృద్ధిని పర్యావరణ కాలుష్యరహితంగా బట్టలను నేసే నేతన్నలను ఆదుకునేందుకు మరో మహాత్మాగాంధీ రావాల్సిందేనా? ●

# నేడు విశాఖకు ప్రధాని మోడీ

## - రూ.15,233 కోట్ల విలువైన 9 ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

## ప్రధాని పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు



**విశాఖపట్నం, నవంబర్ 10, ప్రభాతవార్త**

ప్రధాని నరేంద్ర మోడీ శుక్రవారం సాయంత్రం విశాఖకు రానున్నారు. ప్రధాని విశాఖ పర్యటన నేపథ్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. దాదాపు ఏడు వేల మంది పోలీసులతో కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపట్టారు. బాంబ్ స్క్వాడ్ బృందాలతో నగరాన్ని జల్లెడపడుతున్నారు. వీఐపీల నుంచి సామాన్య ప్రజల వరకు మిగతా 7లో

# టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డికి ఘన స్వాగతం పలికిన కె కె రాజు, రొంగలి జగన్నాథం

**అల్లిపురం, నవంబర్ 10, ప్రభాతవార్త**

విశాఖపట్నంలో గురువారం ఉదయం విశాఖ, అనకాపల్లి, అల్లూరి సీతారామ రాజు జిల్లాల ఇంచార్జి, టీటీడీ చైర్మన్ వై.వి. సుబ్బారెడ్డికి విశాఖ విమానాశ్రయంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు, వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి రొంగలి మిగతా 7లో



# సీఎం వైఎస్ జగన్ నేడు విశాఖ రాక

## 12న ప్రధానితో కలిసి పలు అభివృద్ధి, శంకుస్థాపన కార్యక్రమాలకు హాజరు



**విశాఖపట్నం, నవంబర్ 10, ప్రభాతవార్త**

భారత ప్రధాని నరేంద్ర మోడీ విశాఖ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి శుక్రవారం, శనివారం(11 12 తేదీల్లో) విశాఖలో పర్యటించనున్నారు. ప్రధాని మోడీతో కలిసి పలు అభివృద్ధి, శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొనున్నారు. శుక్రవారం సాయంత్రం 5.05 గంటలకు తాడేపల్లి నివాసం నుంచి బయలుదేరనున్న ముఖ్యమంత్రి 6.15 గంటలకు విశాఖ చేరుకుంటారు. 6.35 గంటలకు ఐఎన్ఎస్ డేగాకు చేరుకుని ప్రధానికి స్వాగతం పలుకుతారు. అనంతరం రాత్రికి పోర్టు గెస్ట్‌హౌస్‌లో బసచేస్తారు. శనివారం(12వ తేదీ) ఉదయం 10.05 గంటలకు ఏయూ గ్రౌండ్‌లోని హెలీప్యాడ్ వద్దకు చేరుకుంటారు. 10.20 గంటలకు ప్రధాని నరేంద్రమోడీకి స్వాగతం పలుకుతారు. పదిన్నర నుంచి 11.45 గంటల వరకు ప్రధానితో కలిసి పలు శంకుస్థాపనలు, ప్రాజెక్టుల ప్రారంభోత్సవాల్లో పాల్గొంటారు. మధ్యాహ్నం 12.20 గంటలకు ఐఎన్ఎస్ డేగాకు చేరుకుని ప్రధానికి వీడ్కోలు పలుకుతారు. 12.45 గంటలకు విశాఖ విమానాశ్రయం నుంచి గన్నవరం బయల్దేరి.. 2 గంటలకు తాడేపల్లి నివాసానికి చేరుకుంటారు.

# విశాఖలో మోడీతో పవన్ భేటీ!

## ప్రస్తుత రాజకీయాలపై చర్చించే అవకాశం


**విశాఖపట్నం, నవంబర్ 10, ప్రభాతవార్త**



ఏపీ రాజకీయ పరిణామాలు ఆసక్తికరంగా మారుతున్నాయా? జనసేన అధినేత పవన్ కళ్యాణ్, ప్రధాని మోడీతో భేటీ కానున్నారా? అంటే అవుననే అంటున్నారు జనసేన వర్గాలు. శుక్రవారం సాయంత్రం ప్రధాని మోడీ విశాఖలో పర్యటించనున్నారు. పవన్ కళ్యాణ్ కూడా బేగంపేట విమానాశ్రయం నుంచి ప్రత్యేక విమానంలో విశాఖ చేరుకుంటారు. ఐఎన్ఎస్ చోడాలో బస చేయనున్న ప్రధాని మోడీని రాత్రి 8.30 గంటలకు పవన్ కలుస్తున్నట్టు తెలుస్తోంది. మోడీతో పవన్‌కళ్యాణ్ రాష్ట్రంలో పరిస్థితులు, తాజా రాజకీయాలపై చర్చించే అవకాశమున్నట్టు తెలుస్తోంది. శుక్రవారం, శనివారం కూడా పవన్‌కళ్యాణ్ విశాఖలోనే వుంటారని జనసేన వర్గాలు చెబుతున్నాయి. అధికారికంగా ఖరారు కాకపోయినప్పటికీ... ప్రధాని మోడీని మాత్రం కలిసే అవకాశముందనే వాదన మాత్రం బలంగా వినిపిస్తోంది.

# నీ కబ్జా లీలలు కోకొల్లలు.. వెలగపూడి రాము...

## - షిర్డీ సాయి సాక్షిగా ప్రమాణం చేయి : ట్వీట్టర్ వేదికగా విజయసాయిరెడ్డి



**విశాఖపట్నం, నవంబర్ 10, ప్రభాతవార్త**

ఒట్టేసి ఒక మాట.. వేయకుండా ఒక మాట.. నా దగ్గర వుండదు ఓవర్ యాక్షన్ వెలగపూడి రామకృష్ణ చౌదరి అంటూ వైఎస్సార్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి వ్యాఖ్యానించారు. ట్వీట్టర్ వేదికగా ఆయన స్పందించారు. కబ్జా చేయకపోతే, ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకున్నప్పుడు కల్లుతాగిన కోతిలా వీరంగం ఎందుకు వేసినట్లో అని ప్రశ్నించారు. ఫుడ్ కోర్టులో పేదల షాపుల నుంచి కూడా నెల మామూళ్ళు లాగేసే వాడివి.. అవి ఆగిపోవడంతో నీ మైండ్..! అంటూ విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. మరో ట్వీట్‌లో 'వంగవీటి రంగాను హత్యచేసి... విశాఖకు పారిపోయి వచ్చి భూకబ్జాలు చేస్తున్న దొంగ వెలగపూడి రాము. రుషికొండ గ్రామం సర్వే నెం.21లో 379 గజాల ప్రభుత్వ పోరంబోకు భూమిని కబ్జా చేస్తే నేనే కంప్లైంట్ ఇచ్చి గోడ పగలకొట్టించి ప్రభుత్వానికి అప్పగించా. మిగతా 7లో

# ప్రధాని సభను విజయవంతం చేయడానికి దశ దిశ నిర్ధేశం చేసిన మంత్రి అమర్‌నాథ్, ఎమ్మెల్యే కన్నబాబురాజు



**ఎలమంచిలి, నవంబర్ 10, ప్రభాతవార్త**

విశాఖపట్నంలో శనివారం జరగనున్న ప్రధాని సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చిన పరిశ్రమల మంత్రి గుడివాడ అమర్‌నాథ్, ఎలమంచిలి శాసనసభ్యులు యు.వి. రమణమూర్తిరాజు (కన్న బాబు)లు గురువారం ఎలమంచిలి పార్టీ కార్యాలయం నందు సమావేశం ఏర్పాటు చేసి వారికి దశ దిశ నిర్ధేశం చేశారు. గురువారం జరిగిన సమీక్షా సమావేశంలో ఎలమంచిలి నియోజకవర్గం మండల పార్టీ ప్రెసిడెంట్లు, ఎంపీపీలు, జడ్పిటిసిలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, ఉపసర ్పంచులు, వార్డు మెంబర్లు గ్రామ, మండల స్థాయి నాయకులతో ఎలమంచి మాజీ డిసిసి చైర్మన్ యు.సుకుమార్‌వర్మ (తేజ) వంటి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితర నాయకులు పాల్గొన్నారు.



# ప్రధాని సభకు పకడ్బందీ ఏర్పాట్లు

## -మూడు లక్షల మందితో బహిరంగ సభ -రూ.15 వేల కోట్ల ప్రాజెక్టులు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు

## -ప్రధాని సభ ఏర్పాట్లను పరిశీలించిన పార్లమెంటరీ పార్టీ నాయకులు, రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి, ఉమ్మడి విశాఖ జిల్లా వైఎస్సార్‌సీపీ ప్రాంతీయ సమన్వయకర్త వైవీ సుబ్బారెడ్డి, మంత్రి గుడివాడ అమర్‌నాథ్





**విశాఖపట్నం, నవంబర్ 10, ప్రభాతవార్త**

రెండు రోజుల పర్యటన నిమిత్తం విశాఖకు వస్తున్న ప్రధాని నరేంద్రమోడీకి రాష్ట్ర ప్రభుత్వం తరపున ఘన స్వాగతం పలకడంతో పాటు, ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో 12వ తేదీన మూడు లక్షల మందితో ప్రధాని బహిరంగ సభ నిర్వహించనున్నామని పార్లమెంటరీ పార్టీ నాయకులు, రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ప్రధాని పర్యటన ఏర్పాట్లను, ఉమ్మడి విశాఖ జిల్లా వైఎస్సార్‌సీపీ ప్రాంతీయ సమన్వయకర్త, టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌తో కలిసి గురువారం సాయంత్రం పరిశీలించారు. అనంతరం విలేకర్లతో విజయసాయిరెడ్డి మాట్లాడుతూ, విశాఖ, అనకాపల్లి జిల్లాలో నుంచి ప్రధాని సభకు రెండు లక్షల మంది హాజరవుతారన్నారు. శ్రీకుకాళం, విజయనగరం, ఎఎస్ఆర్ జిల్లాల నుంచి సుమారు లక్ష మంది జనం హాజరు కానున్నారని చెప్పారు. సుమారు 30 ఎకరాల ప్రాంగణంలో ప్రధాని సభా కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా 15వేల కోట్ల రూపాయల విలువైన వివిధ ప్రాజెక్టులను ప్రధాని జాతికి అంకితం చేస్తారని తెలియజేశారు. ఈ ప్రాజెక్టులు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి, రాష్ట్ర ప్రజల ప్రయోజనాలకు ఎంతగానో ఉపయోగపడతాయని విజయసాయిరెడ్డి చెప్పారు. ఇది రాజకీయ సభ, ఎన్నికల సభ కాదని విజయసాయిరెడ్డి స్పష్టంచేశారు. ఏపీ అభివృద్ధికి ప్రధాని మోడీ, ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కలిసి కృషిచేస్తున్నారని వివరించారు. విశాఖ రైల్వే జోన్ విషయమై ప్రధానితో చర్చించనున్నామని విలేకర్ల అడిగిన ప్రశ్నకు విజయసాయిరెడ్డి సమాధానం చెప్పారు. భోగాపురం ఎయిర్‌పోర్టుకు శంకుస్థాపన చేసే అంశాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లామని, దీనిపై నిర్ణయం మిగతా 7లో









7లో

# హై అలెర్ట్...!!

## - ఖాకీల వలయంలో విశాఖ
## - నగరానికి చేరుకున్న డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డి
## - నేడు పలు శాఖల ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్ష

# ప్రధాని సభ ఏర్పాట్లను సమీక్షించిన సుబ్బారెడ్డి







**విశాఖపట్నం, నవంబర్ 10, ప్రభాతవార్త**

ఈనెల 12వ తేదీన ఏయూ ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్స్‌లో జరగనున్న ప్రధాని నరేంద్ర మోడీ బహిరంగ సభ ఏర్పాట్లను టీటీడీ ఛైర్మన్, ఉమ్మడి విశాఖ జిల్లా వైఎస్సార్‌సీపీ ప్రాంతీయ సమన్వయకర్త వైవీ సుబ్బారెడ్డి గురువారం ప్రభుత్వ అతిథిగృహంలో సమీక్షించారు. సభకు హాజరయ్యే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు ఎదురుకాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. పార్కింగ్, సభకు హాజరయ్యే వారికి మంచినీరు, భోజన ఏర్పాట్లలో లోటుపాట్లు లేకుండా చూడాలన్నారు. ఎంపీ విజయసాయిరెడ్డి, మంత్రి అమర్‌నాథ్‌లతో కలిసి సాయంత్రం సభా ప్రాంగణాన్ని సందర్శించి మెరుగైన సేవలు అందించేలా జిల్లా యంత్రాంగానికి పలు సూచనలు చేశారు. ప్రధాన వేదిక వద్ద వేగంగా జరుగుతున్న ఏర్పాట్లను చూసి సంతృప్తి వ్యక్తంచేశారు. ప్రధాని కోసం సిద్ధం చేస్తున్న హెలిప్యాడ్ నిర్మాణాన్ని సందర్శించారు. జనసమీకరణ ఏర్పాట్లు పక్కాగా ఉండాలని పార్టీ నాయకులకు దిశానిర్దేశం చేశారు. పార్టీ ప్రతిష్ట ఇనుమడింవచేసేలా సభను విజయవంతం చేయాలన్నారు.

# కార్తీక మహాదీపోత్సవాన్ని విజయవంతం చేద్దాం

## - బీచ్‌లో వేదిక స్థల పరిశీలన చేసిన టీటీడీ జెఈవో సదా భార్గవి - ఏర్పాట్లపై సమీక్షలో పలు సూచనలు





**అల్లిపురం, నవంబర్ 10, ప్రభాతవార్త**

విశాఖపట్నం ఆర్‌కె బీచ్‌లో నవంబర్ 14వ తేదీ టీటీడీ నిర్వహిస్తున్న కార్తీక మహాదీపోత్సవం కార్యక్రమాన్ని టీటీడీ అధికారులు, దాతలు, శ్రీహరి సేవకులు సమష్టిగా పనిచేసి విజయవంతం చేద్దామని టీటీడీ జెఈవో సదా భార్గవి పిలుపు నిచ్చారు. ఆర్‌కె బీచ్‌లో కాళికా అమ్మవారి ఆలయం ఎదురుగా బీచ్‌లో కార్తీక మహాదీపోత్సవం నిర్వహించే స్థలాన్ని గురువారం ఆమె అధికారులతో కలిసి పరిశీలించారు. వేదిక నిర్మాణం, బారికేట్లు, భక్తులు వచ్చీ పోయేందుకు ఏర్పాటు చేయాల్సిన మార్గాల గురించి అధికారులతో ఆమె చర్చించారు. భక్తుల భద్రత, దీపాల ఏర్పాటు, పాసులు జారీ ప్రసాద వితరణ అంశాలపై సదా భార్గవి అధికారుకు పలు సూచనలు చేశారు. అనంతరం టీడీడీ కళ్యాణమండపంలో దాతలు నిర్వాహకులు, అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జెఈవో మాట్లాడుతూ మిగతా 7లో

# బడుగు జీవులకు అండగా 'ఆడారి'!

## - వంద రోజులకు చేరువైన 'గడప గడపకూ మన ప్రభుత్వం' - ఆనంద్‌కు బ్రమ్మారథం పడుతున్న ప్రజలు, క్యాడర్





**(ప్రభాతవార్త-విశాఖపట్నం)**

ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామ్యమయ్యారు... కష్టాల్లో నేనున్నానంటూ అభయమిస్తున్నారు... సొంత నిధులను వెచ్చిస్తూ బడుగు జీవులకు అండగా నిలుస్తున్నారు విశాఖ పశ్చిమ నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్. నియోజకవర్గంలో చేపట్టిన 'గడప గడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమంలో వంద రోజులకు చేరువైంది. ప్రతి గడపకూ జగనన్న అమలుచేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను తీసుకొనివెళ్తూ... వారితో మమేకమవుతున్నారు ఆనంద్‌కుమార్. రోజు రోజుకు ప్రజాధరణ పెంచుకుంటూ... విపక్షాలను సైతం అబ్బురపరుస్తున్నారాయన. మరోపక్క పేద ప్రజలను అక్కున చేర్చుకుంటూ.. ఆయన చేస్తున్న కార్యక్రమాలకు జేజేలు పలుకుతున్నారు. 'గడప గడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమంలో భాగంగా.. ప్రజల చెంతకు వెళ్తున్న ఆడారి ఆనంద్‌కుమార్‌కు బ్రమ్మారథం పలుకుతున్నారు. మరోపక్క నియోజకవర్గంలో స్తబ్దతగా వున్న పార్టీకి జీవం పోసి... క్యాడర్‌ను ఏకతాటిపై నడిపించడమే కాదు.. వారిలో ఆత్మస్థైర్యాన్ని సైతం నింపుతూ ఉత్తేజపరుస్తున్నారు ఆడారి మిగతా 7లో

## ప్రధాని మోడీ రోడ్‌షో విజయవంతం చేయండి : శివన్నారాయణ

గాజువాక, నవంబర్10, ప్రభాతవార్త



గాజువాక పాతకర్ణవానిపాలెం బీజెపి కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం నియోజకవర్గ కో-ఆర్డినేటర్ కరణంరెడ్డి నర్సింగరావు అధ్యక్షతన జరిగింది. దేశ ప్రధాని నరేంద్ర మోడీ విశాఖపట్నంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ ప్రారంభోత్సవాలు చేయడానికి వస్తున్నారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి వెంకటశివన్నారానయణ మాట్లాడుతూ గాజువాక నియోజకవర్గం నుంచి భారీగా కార్యకర్తలు తరలివచ్చి ప్రధాని మోడీకి ఘనస్వాగతం పలకాలని అన్నారు. విశాఖలో ప్రధాని చేతుల మీదుగా 9 ప్రాజెక్టులు 15,233 కోట్లతో ప్రారంభం కానున్నాయని ఆయా ప్రాజెక్టులను జాతికి అంకితం చేయనున్నారని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి బీజెపితోనే సాధ్యమని కుటుంభ పార్టీలైన వైసీపీ, టీడీపీ వల్ల కాదని అన్నారు. కార్యక్రమంలో నాయకులు నూకరాజు, బాటా శ్రీను, దీనంకొండ కృష్ణంరాజు, గూటూరు శంకర్‌రావు, కట్టా పద్మ, నాగేశ్వరరావు, ముసలయ్య, పేర్ల అప్పారావు, సత్తిబాబు, తాతారావు తదితరులు పాల్గొన్నారు.

## 69వ వార్డు నుంచి మోడీ సభకు భారీగా తరలిరావాలి : సన్నీ



గాజువాక, నవంబర్10, ప్రభాతవార్త

జీవీఎంసీ 69వ వార్డు నాతయ్యపాలెం, రెడ్డి తుంగ్లాం, కాపు తుంగ్లాం, వెంకటేశ్వరాకాలనీ, హరిజగన జగ్గయ్యపాలెం, చుక్కవానిపాలెం ప్రాంతాల నుండి మోడీ సభకు భారీగా వైసీపీ నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని 69వ వార్డు వైసీపీ అధ్యక్షులు, ఏపీ ఔట్‌సోర్సింగ్ డైరక్టర్ బోగాది సన్యాసిరావు పిలుపునిచ్చారు. సీఎం జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు, గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి సూచనల మేరకు క్యాడర్ అంతా తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు. మన వార్డు నుండి అధిక సంఖ్యలో హాజరయి తమ వార్డుకు మంచి పేరు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో నాయకులు ఈగలపాటి యువశ్రీ, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## పార్టీ కోసం పని చేసే వారికి గుర్తింపు ఉంటుంది : ఆడారి ఆనంద్

గాజువాక, నవంబర్ 10, ప్రభాతవార్త



పార్టీ కోసం పనిచేసే ప్రతీ ఒక్కరికి గుర్తింపు తప్పక ఉంటుందని సముచిత స్థానం కల్పించడం ప్రధాన బాధ్యతని పశ్చిమనియోజకవర్గ వైసీపీ ఇంచార్జి ఆడారి ఆనంద్‌కుమార్ అన్నారు. ఇటీవల సోషల్ మీడియా కో-కన్వీనర్‌గా నియమితులైన తంతటి సంపత్‌కుమార్‌కు అభినందనలు తెలుపుతూ శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సంపత్ మాట్లాడుతూ 59వ వార్డు కార్పొరేటర్ పుర్రె పూర్ణశ్రీకి వార్డు ఇంచార్జి పుర్రె సురేష్‌యాదవ్‌కు ధన్యవాదాలు తెలిపారు.

## ధోబీఖానాకు నీటిసరఫరా మోటర్లను ప్రారంభించిన లతీష్



గాజువాక, నవంబర్ 10, ప్రభాతవార్త

జీవీఎంసీ 68వ వార్డు రాంనగర్, మింది ప్రాంతాల్లో రజకుల ధోబీఖానాకు నీటి సరఫరా మోటర్లను వార్డు వైసీపీ ఇంచార్జి గుడివాడ లతీష్ చేతుల మీదుగా గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రజకులకు అనుకూలంగా నీటిసరఫరాను అందించేందుకు మోటర్లను ఏర్పాటు చేసామని ఇక పై వారు ఎక్కడికి వెళ్లవల్సిన పనిలేదని అన్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## వైసీపీ ఆవిర్భావం నుంచి పార్టీ కోసం కష్టపడిన వ్యక్తి బుజ్జి

గాజువాక, నవంబర్10, ప్రభాతవార్త



జీవీఎంసీ 69వ వార్డులో వైసీపీ ఆవిర్భవం నుండి పార్టీ కోసం నిరంతరం ఎన్నో ఒడుదుడుకులను ఎదుర్కోని పార్టీ అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్న వ్యక్తి బుజ్జి అని వార్డు వైసీపీ అధ్యక్షులు బోగాది సన్యాసిరావు అన్నారు. గురువారం బుచ్చి పుట్టినరోజు సందర్భంగా పార్టీ నాయకుల సమక్షంలో కేక్ కటింగ్ చేయించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా సన్నీ మాట్లాడుతూ పార్టీ కోసం ఎన్నో అవమానాలు, ఎన్నో బెదిరింపులు తట్టుకొని పార్టీనే నమ్ముకొని ఉన్నాడని అటువంటి వ్యక్తికి ఎం చేసినా తక్కువేనని అన్నారు.

## జిల్లాస్థాయి త్రోబాల్, వాలీబాల్, బాల్ బాడ్మింటన్ ఎంపిక పోటీలు

గాజువాక, నవంబర్10, ప్రభాతవార్త



జీవీఎంసీ 87వ వార్డు కణితి జిల్లా పరిషత్ హైస్కూల్లో జిల్లా స్థాయి త్రోబాల్, వాలీబాల్, బాల్‌బాడ్మింటన్ ఎంపిక పోటీలను గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ క్రీడల వలన క్రమశిక్షణ, సమిష్టి కృషి, ఒత్తిడిని జయించడంతో పాటు, నాయకత్వ లక్షణాలు అలవాటుపడుతాయని తెలిపారు. గెలుపు ఓటములను సమానంగా తీసుకొని, క్రీడలతో పాటు చదువులో కూడా మంచి ప్రతిభ చూపి జిల్లాకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో వార్డు ఇంచార్జి కోమటి శ్రీనివాస్, హైస్కూల్ హెచ్ఎం ప్రకాశ్, పీఈటీ మన్మథ్, ఫిజికల్ డైరెక్టర్లు, నాయకులు ఎన్వెటి రమణ, రోమటి రమాదేవి, వేణుబాబు, వెంకటరమణ, బొడ్డ గోవింద్, దుగ్గు దానప్పలు, శీరం పాపారావు, రంగారావు, రాజ్‌కుమార్, వట్టి దేముడు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## జగనన్న పాలనలో ఏంకొనేటట్టులేదు.. ఏంతినేటట్టులేదు

### మారుమూల మఠంభీమవరంలో మండల టిడిపి నేతల సమావేశం

కొయ్యూరు, నవంబర్10, ప్రభాతవార్త



వైసీపీ అధికారంలోకివచ్చిన నాటినుండి నిత్యావసరసరుకుల ధరలు అమాంతంగా పెరిగిపోవడంతో సామాన్య మానవుడు పరిస్థితి ఏంకొనేటట్టులేదు, ఏంతినేటట్టు లేదన్నచందంగా తయారైందని మండల టిడిపి అధ్యక్షుడు గోలిసింగి సత్యనారాయణ, ప్రధానకార్యదర్శి తోట దొరబాబు ఎద్దేవా చేశారు. గురువారం మండలంలోని మారుమూల మఠం భీమవరంలో టిడిపినేతలు పర్యటించి, గ్రామగిరిజనులతో సమావేశం నిర్వహించారు. ప్రస్తుతప్రభుత్వ పాలనపై గ్రామస్తుల అభిప్రాయాలను సేకరించడంతోపాటు జగన్‌ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. మూడున్నరేళ్ళు గడుస్తున్నా నేటికి ఒక్క హౌసింగులకుల కూడా మంజూరు చేయలేదని, ద్వారాకాపులకు ప్రాధాన్యత తగ్గించేసారని అన్నారు. రాష్ట్రంలో టిడిపిఅధికారంలోనికి వస్తేనే ధరలు అదుపులోనికి వస్తాయని, ద్వారాకాపులకు ప్రాధాన్యత ఏర్పడుతుందని, హౌసింగ్ బిల్లులు మంజూరవుతాయని అందుకే రానున్న ఎన్నికల్లో మరలా చంద్రబాబు సిఎం కావాలంటే, పాడేరులో ఎమ్మెల్యేగా గిడ్డిఈశ్వరిని గెలిపించుకోవాలని నేతలు సూచించారు. కార్యక్రమంలో రాష్ట్రఎస్టీసెల్ కార్యదర్శి కొర్రురామమూర్తి, టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు పాలుకూరునాగేశ్వరరావు, ప్రధానకార్యదర్శి బూరదార్లపదం, సీనియర్‌నేతలు కొర్రుపుల్లయ్య, వల్లాల అబ్బాయిరెడ్డి, సిరిబాల మాధవలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సీఎన్జీ సెగ్మెంటులోకి టయోటా కిర్లోస్కర్ మోటార్

అల్లిపురం, నవంబర్ 10, ప్రభాతవార్త

తన కస్టమర్ ఫస్ట్ ఫిలాసఫీకి అనుగుణంగా, టయోటా కిర్లోస్కర్ మోటార్ (టీకేఎం) సీఎన్జీ సెగ్మెంట్లోకి ప్రవేశించినట్టు టీకేఎం సేల్స్, స్ట్రాటజిక్ మార్కెటింగ్ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ అతుల్ సూద్ తెలిపారు. తమ్యారా టయోటా గ్లాంజా, అర్బన్ క్రూయిజర్ హైరైడర్ మోడల్ లైనప్ సీఎన్జీలోనూ వినియోగదారులు ఎంచుకోవడానికి మరిన్ని మోడళ్లను అందిస్తున్నారు. కస్టమర్లు ఎంచుకోవడానికి మరిన్ని మోడళ్లను అందిస్తున్నారు. కస్టమర్లు ఎంచుకోవడానికి ఎకో ఫ్రెండ్లీ, ఛాయిస్‌లను అందించడంలో టయోటా ఎప్పుడూ కస్టమర్ల ఆకాంక్షలను సృష్టమైన దృష్టి సారిస్తుందని, టయోటా ఎప్పుడూ కస్టమర్ల ఆకాంక్షలపై సృష్టమైన దృష్టి సారిస్తున్నదన్నారు. తాము అత్యంత డిమాండ్ ఉన్న రెండు మోడళ్లు టయోటా గ్లాంజా, అర్బన్ క్రూయిజర్ హైరైడర్ కోసం సీఎన్జీ వేరియంట్లలో డ్రైవింగ్ అందిస్తున్నామని చెప్పారు.

## లక్క్వవరంలో హనుమాన మాలా దీక్షలు విరమణ

చోడవరం, నవంబరు 10, ప్రభాతవార్త



చోడవరం మండలం లక్కవరం గ్రామంలో గురువారం వెలమవీధి రామాలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే హోమం నిర్వహించారు. ఇదేకాకుండా గ్రామంలో నగర సంకీర్తన నిర్వహించారు. అనంతరం 5వేల మందికి అన్న సమారాధన నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది.

## 12, 13 తేదీల్లో చోడవరంలో రాష్ట్ర యోగ పోటీలు



చోడవరం, నవంబరు 10, ప్రభాతవార్త

ఏపీ స్టేట్ యోగ అసోసియేషన్ మరియు అనకాపల్లి జిల్లా యోగ అసోసియేషన్ ఆధ్వర్యంలో చోడవరం పతంజలి యోగ శిక్షణ కేంద్రం నిర్వహణలో నవంబరు 12,13తేదీల్లో ఉషోదయ విద్యాసంస్థలో రాష్ట్రస్థాయి యోగ పోటీలు నిర్వహిస్తున్నట్టు ఏపీ స్టేట్ యోగ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ పుల్లేటి సతీష్ తెలిపారు. ఈరోజు జరిగిన పత్రికా సమావేశంలో యోగ గురు సతీష్ మాట్లాడుతూ ఏపీలో అన్ని జిల్లాల నుంచి 500 మంది యోగ క్రీడాకారులు పాల్గొంటారన్నారు. అలాగే 8సంవత్సరాలు విద్యార్థుల నుంచి 80సంవత్సరాల పెద్దవారు వరకు విద్యార్థులకు స్త్రీలకు పురుషులకు ఈ పోటీలు నిర్వహించి గెలుపొందిన విజేతలు డిసెంబరు 26,27,28తేదీల్లో పాండిచ్చేరిలో జరగబోయే జాతీయస్థాయి పోటీలకు ఎంపిక అవుతారని సతీష్ తెలిపారు. కార్యక్రమంలో యోగ కేంద్రం గౌరవ అధ్యక్షులు పప్పల రమణమూర్తి, కేంద్రం చైర్మన్ పసుమర్తి అశోక్ ఉషోదయ విద్యాసంస్థల చైర్మన్ జెర్రిపోతుల రమణాజీ, యోగ టీచర్స్ బర్నికాల మోహన్ కుమార్ కొట్టాపు హరికిరణ్ పాల్గొన్నారు

## క్రీడా పోటీలకు లక్ష్మీపురం విద్యార్థులు ఎంపిక

చోడవరం, నవంబరు 10, ప్రభాతవార్త



అనకాపలి జిల్లా ఒడచీపురుపల్లి ఉన్నత పాఠశాల ఎస్‌జీఎఫ్ వారిచ నిర్వహించిన పోటీలలో పీ.పవన్‌కుమార్, పీ.ప్రశాంత్, పీ.యువరాజు, పీ.క్రాంతిసాగర్ లు ఎంపికయ్యారు. మరియు అనకాపల్లి రాజీవ్‌గాంధీ ఇండోర్ స్టేడియంలో జరిగిన షటిల్ బ్యాడ్మింటన్ లో విజయ్‌కుమార్ ఎంపికయ్యారు. వీరు అనకాపల్లి జిల్లా తరపున విశాఖ ఉమ్మడి జిల్లాలో జరగబోయే పోటీలలో పాల్గొంటారు. వీరిని లక్ష్మీపురం హెచ్ఎం వీవీశేషగిరిరావు, పీడీ ముర్రు సూర్యనారాయణ, చైర్మన్ రామారావు, గ్రామ సర్పంచ్ ఎస్.భవానీ గణపతినాయుడు, ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు అభినందించారు.

## వరిని చుట్టేస్తున్న సుడిదోమ.. రైతన్న గగ్గోలు

### మండలంలో అధికంగా ఉందన్న ఎఓ సుధారాణి

గొలుగొండ నవంబర్ 10, ప్రభాతవార్త



వరి పంటను చుట్టేస్తున్న సుడిదోమతో పంటలు దిగుబడిపోగా ఏండు తెగులుతో దర్శనమిస్తున్నాయి. రైతులు గగ్గోలు పెడుతూ పంటలుచుట్టు తీరుగుతో ఏమిచేయాలో పాలుపోక అందోళనలో మునిగి పోయారు. కనీసం ఏమిజరుగుతుందో తెలుసుకోలేని స్థితిలో వ్యవసాయ శాఖ అధికారులు. రైతుల వేసిన వరిపంట చేతికివచ్చే స్థితిలో సుడిదోమ వ్యాపించి నాశనం చేయడంతో ఏలాచేయాలో పాలుపోక ఏ మందు పిచికారి చేయాలో చెప్పేవారు లేక కకాశం దేవుడా నీదే భారం అంటున్నారు. ఇదీ మండలంలో వరి రైతులు పరిస్థితిలో కోట్టిమిట్టాడుతున్నారు. సడిదోమ చుట్టేస్తుంటే చూస్తు ఉరుకోవడమే తప్ప తమ పంటలను రక్షించుకోనా అవకాశం లేక అదోగతి పాలవుతున్నారు. ఏవరికి చెప్పుకోవాలో తెలియక వ్యవసాయ అధికారుల వద్దకు పరుగులుత తీస్తున్నారు. ఏలానివారించాలో చెప్పలేక సతమతం అవుతున్నారని రైతులు చెబుతున్నారు. తమ పంటలను రక్షించేందకు అధికారుల ఏందకు మందస్తు సూచనలు చేయడం లేదో రైతులకు అర్థం కావడం లేదు. పంటలు వేయడం వాటికి తగిన నీరు ఏరువు సస్యరక్షణ చేపడుతున్నా పంటలను చీడపీడలు నాశనం చేస్తుంటే తమకు దిక్కెవ్వరురా దేవుడా అంటూ రైతులు శోకచంద్రంలో మునిగిపోతున్నారు. మండలంలో గతంలో ఒక్కరు ఇద్దరు వ్యవసాయ అధికారు ఉంటే ప్రస్తుతం ఊరికో అధికారి ఉన్నా పంటలను తగిన సూచనలు అందించలేని స్థితిఉదని రతన్న రోదిస్తున్నాడు. ఏకరాలు ఏకరాలనే చుట్టేస్తున్న సుడిదోమను నివారించ లేక చేతులు ఏత్తుస్తున్న రైతులు. మందులు పిచికారి చేసినా ప్రయోజనం లేదని ప్రభుత్వం పంట నష్టంగా గుర్తించి తమను అదుకోలని అవేదన చెందుతున్నారు. పెట్టుబడి శ్రమ పోగా చివరకు అప్పులు మిగులుతాయాని రైతులు చెప్పుకోస్తున్నారు. ఇప్పటికే 20శాతం పైగా పంటలో సుడిదోమ వ్యాపించి నాశనం చేస్తుందిన మిగిన పంటలనైనా రక్షించుకోనే ప్రయత్నంలో రైతులకు తగిన సూచనలు సలహాలు అందిచి దగ్గరుండి నియంత్రనకు పిచికారి మందులు పరిశీలించి రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు. వరిలో తలెత్తిన వాస్తవ పరిస్థితులనూ అద్యాయం చేయడం జరిగిందని సుడిదోమ వ్యాప్తి అధికంగా ఉందని మండల వ్యవసాయ అధికారిని కె సుధారాణి తెలిపారు. ఇప్పటికే ప్రాథమిక విచారనలో 79హెక్టార్లులో సుడిదోమ అధికంగా ఉన్నట్లు గుర్తించామన్నారు. ఈ నిమేదిక ఉన్నాతాధికారులకు అందించామన్నారు. ప్రస్తుత వాతావర్ణ పరిస్థితులలే దోమకాటుకు కారణంగా చెప్పవచ్చు అన్నారు. నాట్లు సమయంలో దూరం పాటించక పోవడం గాలి, వెలుతురు సమపాలల్లో పంటకు అందక పోవడంతో సుడిదోమ వ్యాప్తి అధికమైయ్యిందన్నారు. మెదటిలో పోడ తెగులు నివారణకు రైతులు మందులు పిచికారి చేశారు. అప్పటికే సుడిదోమ వ్యాప్తిని గమనించి లేకపోయారిన అన్నారు. ఇప్పటికే 13 గ్రామాల్లో సర్వే నిర్వహించామని అన్నారు. రైతులు ప్రస్తుతం (బిపిరోఫ్యూజిన్) పిచికారి చేయాలని సూచించారు. సిబ్బందికి కూడా ఇప్పటికే శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. రైతులు గమనించి బిపిరోఫ్యూజిన్ 1.5యంఎల్ ఒక్క ఏకరాకు పిచికారి చేయాలన్నారు.

## అరటికాయ బజ్జీలు వేసిన అనిత



పాయకరావుపేట, నవంబర్ 10, ప్రభాతవార్త

అరటికాయ బజ్జీలు వేస్తూ అనిత అందర్నీ ఆకర్షించారు. పాయకరావుపేటలో గురువారం అనితమ్మ పల్లె పలకరింపు కార్యక్రమం చేపట్టిన మాజీఎమ్మెల్యే వంగలపూడి అనిత ఉన్నట్టుండి బజ్జీలు వేసే ప్రదేశం మంగవరం రోడ్ నూకాలమ్మ గుడి ఎదుట ఆగారు. అక్కడ బజ్జీలు వేస్తున్న ఆమె వద్దనుంచి తీసుకుని అరటికాయ బజ్జీలను అనిత స్వయంగా వేశారు. బజ్జీల మిశ్రమాన్ని పెనంలో వేయడంతో వచ్చిన బజ్జీలను అందరూ ఉత్సాహంగా ఆరగించారు.

## ఈ కల్వర్టు నిర్మాణం ఇక కలేనా..?

### పూర్తిగా శిథిలమైన చింతలపూడి-గింజర్తి గ్రామాల మధ్య కల్వర్టు

కొయ్యూరు, నవంబర్10, ప్రభాతవార్త



పూర్తిగా శిథిలమైన కల్వర్టుతో తమరాకపోకలకు ఇబ్బందిగా ఉందని వాహనచోదకులు ఎంత మొరపెట్టుకున్నాసరే పాలకులనుండిగాని, అధికారులనుండిగాని ఎటువంటి స్పందనలేకపోవడంతో ఇక కల్వర్టు నిర్మాణం కలగానే మిగిలిపోవాల్సిందేనంటూ ఆ వాహనచోదకులు విచారం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని చింతలపూడి పంచాయితీ, గింజర్తి-చింతలపూడి గ్రామాలమధ్యగల కల్వర్టు పూర్తిగా శిథిలావస్థకు చేరుకోవడంతో ఈ రోడ్డుద్వారా ప్రయాణం చేయాల్సిన వాహనచోదకులు తప్పనిసరి పరిస్థితుల్లో సింగరాళ్లపాడు, లొద్దిపాకలు మీదుగా మరికొన్ని కిలోమీటర్లు దూరం ఎక్కుగా ప్రయాణం సాగించాల్సి వస్తుంది. ఈ కల్వర్టు నిర్మాణం చేయాలంటూ ఈ ప్రాంతవాసులు ఎన్నిమార్లు మొరపెట్టుకున్నాసరే నేటికీ ఈ కల్వర్టు నిర్మాణదిశగా ఎటువంటి చర్యలు కనబడకపోవడంతో స్థానికులు తీవ్రవిచారం వ్యక్తం చేస్తున్నారు.

## కశింకోటలో ఘోర విషాదం

- రెండు వారాల వ్యవధిలో రోడ్డు ప్రమాదంలో అన్నదమ్ములు మృతి
- అన్న కర్మకాండ మూడవ రోజు తమ్ముడు మృతి - గర్భశోకంలో తల్లిదండ్రులు - కశింకోట హౌసింగ్ కాలనీలో విషాద చాయలు

కశింకోట, నవంబరు 10,ప్రభాతవార్త





మండల కేంద్రంచైన కశింకోట జాతీయ రహదారిలో సరోజినీ గెస్ట్ హౌస్ వద్ద బుధవారం రాత్రి 9 గంటలకు సమయంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో బొర్ర సత్తిబాబు (24) అనే యువకుడు దుర్మరణం పాలయ్యాడు. హౌసింగ్ కాలనీకి చెందిన సత్తిబాబు రోడ్డు దాటుతుండగా, యలమంచిలి నుండి విశాఖపట్నం వైపు వెళ్తున్న కారు బలంగా ఢీకొనడంతో తలకు తీవ్రగాయమైంది. క్షతగాత్రుడిని వెంటనే అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రికి తరలించగా ప్రధమ చికిత్స అనంతరం పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం విశాఖపట్నం కేజీహెచ్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆరోగ్యం విషమించడంతో మృత్యువాత పడ్డాడు. ఘటనపై ఏఎస్సై టి.శ్రీనివాసరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ప్రమాదానికి కారణమైన కారు ఘటనాస్థలి నుంచి పరారి కావడంతో దాన్ని పట్టుకొనేందుకు చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.కారు ఢీకొన్న ప్రమాదంలో మృతి చెందిన సత్తిబాబు అన్నయ్య బొర్ర నాగు(26) కూడా గత నెల 23న జరిగిన రోడు ప్రమాదంలోనే మృతి చెందాడు.తాళ్లపాలెం బంకు వద్ద జరిగిన ప్రమాదంలో నాగు మరణించగా, మూడు రోజులు క్రితం అతనికి పెద్దకర్మ నిర్వహించారు.ఇంతలోనే తమ్ముడు సత్తిబాబు కూడా రోడ్డు ప్రమాదానికి బలి కావడంతో కేవలం రెండు వారాల్లోనే అందొచ్చిన కొడుకులిద్దరూ కళ్ల ముందే చనిపోవడంతో గర్భశోకంతో రోదిస్తున్న వారి తల్లిదండ్రులు బొర్ర అప్పారావు,బొర్ర వరలక్ష్మి కన్నీరుమున్నీరుగా విలపిస్తుండగా, వారి రోదన చెప్పనలవికాదు.ఈ దుర్ఘటనతో బాధిత కుటుంబంతోపాటు కశింకోట హౌసింగ్ కాలనీలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## అధికారంలోనికి వచ్చిన మూడు నెలలకే మెయిన్‌రోడ్ విస్తరణ పనులు మొదలు పెడతాం

### అనితమ్మ పల్లె పిలుపు కార్యక్రమంలో వంగలపూడి అనిత

పాయకరావుపేట, నవంబర్, 10, ప్రభాతవార్త



టీడీపీ ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన మూడునెలలకే ఎంతోకాలంగా పెండింగ్‌లో ఉన్న పాయకరావుపేట మెయిన్‌రోడ్ విస్తరణ పనులు మొదలుపెడతామని ఇది 2024లో జరగబోయే ఎన్నికలలో నాతొలిహామీగా టీడీపీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వంగలపూడిఅనిత అభివర్ణించారు. అనితమ్మ పల్లెపలకరింపు అనేకార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే వంగలపూడిఅనిత గురువారం పాయకరావుపేట పట్టణంలో ప్రారంభించారు. నియోజకవర్గంలో మూడునెలలపాటు జరిగే ఈ కార్యక్రమం పాయకరావుపేట పట్టణంలో మూడు రోజులపాటు సాగనుంది. నేటిరోజున చాకలిపేట, పెదిరెడ్డివారివీది, నూకాలమ్మ గుడివీది తదితర ప్రాంతంలో సాగింది. కార్యక్రమంలో భాగంగా అనిత ఇంటింటికీ తిరిగి ప్రజాసమస్యలను అడిగితెలుసుకున్నారు. ఈ సంధర్భంగా అనిత మాట్లాడుతూ 2024 ఎన్నికలకు సంభందించి నియోజకవర్గ మానిఫెస్టో తయారు చేసేందుకు తాను నియోజకవర్గంలో ఇంటింటికీ తిరుగుతున్నట్లు చెప్పారు.



రాష్ట్రంలో చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన మానిఫెస్టో ఒకప్రక్క అమలుచేస్తూ మరోపక్క తాను సొంతంగా నియోజకవర్గ సమస్యలపై ప్రత్యేక మానిఫెస్టో రూపొందిస్తున్నానని అన్నారు. తాను రూపొందించే మానిఫెస్టోలోని సమస్యలన్నీ పరిష్కరిస్థానని ప్రజలకు హామీఇచ్చి ఎన్నికల రణరంగంలోనికి వెళతానని అన్నారు. ప్రజాసమస్యలపై ముందుగా ప్రభుత్వంపై పోరాడి ఆ సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని అప్పటికీ సమస్యలు పరిష్కారం కాకపోతే తమప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన తర్వాత ఒక్కొక్కటిగా పరిష్కరిస్థానని హామీఇచ్చారు. తనమానిఫెస్టోలో పొందుపరచిన తొలిసమస్య పాయకరావుపేట మెయిన్‌రోడ్ విస్తరణ పనులు చేపట్టడమని ఈ సమస్య తమ ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన తక్షణమే పరిష్కరించి తీరుతానని హామీఇచ్చారు. పాయకరావుపేటలో ముఖ్యంగా డ్రెనేజీసమస్య ఎక్కువగా ఉందని కాలేజీప్రహారీగోడ నిర్మించకపోవడం వల్ల అక్కడ అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయని అంభేద్కర్ పార్కు శిధిలావస్థకు చేరుకున్నా పట్టించుకోలేదని ఇళ్ళస్థలాల సమస్య ఎక్కువగా ఉందని అన్నారు. రాష్ట్రంలో వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి అరాచకపాలన చేస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో మండల పార్టీఅధ్యక్షులు పెదిరెడ్డిచిట్టిబాబు, పట్టణ పార్టీ అధ్యక్షులు పెదిరెడ్డిశ్రీను, సూరాసుబ్రహ్మణ్యం, లెక్కల గోవిందు, యాళ్ళ వరహాలబాబు, చింతకాయల రాంబాబు, పల్లావిలియం కేరి, పెదిరెడ్డిపండు. చిరుకూరిపేర్రాజు, కంకిపాటి వెంకటేశ్వరరావు, బొందు కాశీవిశ్వనాథం, జూరెడ్డిప్రసాద్, వేములపూడి అప్పారావు, చెంచలపు పద్దూ, గుల్లానాగరాజు. బోడపాటిశ్రీను, పెన్నింటి సూరిబాబు, బత్తినఅచ్చిరాజు, కశింకోటసత్తిబాబు, పల్లాశ్రీను, ఆది, మలిపెద్దిరమణ, దువ్విశ్రీను, సలికె వెంకటరమణ, గంపలచినరాజు, నక్కపల్లి పార్టీఅధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, మహిళా అధ్యక్షురాలు జ్యోతి, కురందాసు నూకరాజు, గింజాలలక్ష్మణరావు, ఎస్‌రాయవరం నాయకులు అమలకంటి అబద్ధం, కోటఉరట్ల నాయకులు జానకిశ్రీను తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రాన్ని ప్రధాని మోదీ నిలువునా ముంచేశారు

### విశాఖలో ప్రధాని మోడీ పర్యటనను అడ్డుకుంటాం

పాయకరావుపేట, నవంబర్ 10, ప్రభాతవార్త



ప్రధానమంత్రి మోదీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని నిలువునా ముంచేసారని కాంగ్రెస్ రాష్ట్రఅధికారప్రతినిది జగతాశ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ రాష్ట్రానికి ద్రోహం చేసిన మోదీ ఈనెల 11, 12 తేదీల్లో విశాఖపట్నం పర్యటనకు వస్తున్నారని ఆయన పర్యటన కాంగ్రెస్‌పార్టీ తరుపున అడ్డుకుంటామని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేకహోదా ఇస్తానన్న మోదీ అధికారంలోనికి వచ్చిన తరువాత మొండిచెయ్యి చూపారన్నారు. ప్రభుత్వ రంగసంస్థలన్నీ ప్రవేటుపరం చేస్తున్న మోదీ ప్రభుత్వాన్ని ప్రజలంతా వ్యతిరేకించాలని పిలుపుఇచ్చారు. కడపలో స్టీల్‌ప్లాంట్ పెడతానని చెప్పి ప్లాంట్ పెట్టడం మానేసి విశాఖపట్నంలో స్టీల్‌ప్లాంట్‌ను ప్రవేటుపరం చేసేందుకు సిద్ధపడుతున్నారని ఆగ్రహం చెందారు. పోలవరం ప్రాజెక్టు పూర్తిచేయాల్సిన బాధ్యత కేంద్రంపై ఉందని కేంద్రం పట్టించుకోవడంలేదని విమర్శించారు. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు రాజకీయలబ్ధికోసం చూస్తున్నాయి తప్ప ప్రజలబాగోగుల గురించి పట్టించుకోవడంలేదన్నారు. కేంద్ర హామీలపై నిలదీయవలసిన రాష్ట్రప్రభుత్వం ప్రధానికి దాసోహం అయ్యారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌నాయకులు పోలవరం అప్పలరాజు, ముర్కుర్తి గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పండరీపురంలో ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్టు క్లినిక్ ప్రారంభం



పాయకరావుపేట, నవంబర్ 10 ప్రభాతవార్త

పాయకరావుపేట పట్టణ పండరీపురంలో సచివాలయం-1 పరిధికి సంబందించి ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్టు క్లినిక్‌ను ట్రైల్ రన్‌లో భాగంగా గురువారం ప్రారంభించారు. పిహెచ్‌సి వైద్యాధికారిణి పద్మప్రియ, 104 మెడికల్ ఆఫీసర్ రత్నశేఖర్ క్లినిక్ వచ్చిన వారందరికీ బిపి, షుగర్ తదితర వైద్యపరీక్షలు నిర్వహించి వ్యాదులకు సంభందించిన మందులు అందజేశారు. దీర్ఘకాలికంగా మంచానపడిన వారిని గుర్తించి వారికి వైద్యసేవలు అందించనున్నట్లు తెలిపారు. ఇక్కడ ఏర్పాటుచేసిన ఫ్యామిలీడాక్టర్ కాన్సెప్టు క్లినిక్‌ను అవసరార్థులంతా సద్వినియోగం చేసుకోవాలని వైద్యసిబ్బంది అందుబాటులో ఉంటారన్నారు. ఆరోగ్యశ్రీ విధివిధానాలను కూడా వివరించారు. పిహెచ్‌వాడ అంగన్‌వాడీ స్కూలును పరిశీలించారు. పిల్లలకు ఐరన్‌మాత్రలు ఆహారం పట్ల అడిగితెలుసుకున్నారు. ఆ ప్రాంత పాఠశాలకు వెళ్ళి పిల్లలకు పరిశుభ్రత పట్ల అవగాహన కలుగజేశారు. ఈ కార్యక్రమంలో ఇవో వెంకటరమణ, హెచ్ఎస్ నాగేశ్వరరావు, ఏఎన్ఎం భారతి, ఎంఎల్‌హెచ్‌పి శ్రీదేవి, డిఐఓ శివాలక్ష్మి, ఆషాలు సమయమంతుల నాగమణి, వెంకటలక్ష్మి, 104 డ్రైవర్ కృష్ణంరాజు తదితరులు ఉన్నారు.

## 3 లీటర్లు సారా స్వాధీనం.. 500 లీటర్లు పులుపు ధ్వంసం

పాయకరావుపేట, నవంబర్ 10, ప్రభాతవార్త



3 లీటర్లు సారా స్వాధీనంతో పాటుగా 500 లీటర్లు పులుపు ధ్వంసం చేసినట్టు ఎస్‌హెచ్ఓ ఎస్ఇబి ఎన్‌ఫోర్సుమెంట్ సిఐ తేజోవెంకటకుమార్ తెలియ జేశారు. పాయకరావుపేట మండలం కుమారపురం గ్రామంలో నాటుసారాపై నిర్వహించిన దాడుల్లో 3 లీటర్లు సారాతో ఒకవ్యక్తిని అదుపులోనికి తీసుకున్నట్లు తెలిపారు. నక్కపల్లి మండలం ఉప్మాకగ్రామ ప్రాంతంలో 500 లీటర్లు సారాపులుపు గుర్తించి ధ్వంసం చేయడం జరిగిందని ఎన్‌ఫోర్సుమెంట్ సిఐ తేజోవెంకటకుమార్ తెలియజేశారు.

# 3208 బస్సులకు పార్కింగ్ ప్రదేశాలు షురూ...

(విశాఖ క్రైం-ప్రభాతవార్త)

ప్రధాని మోడీ పర్యటన నేపథ్యంలో పోలీస్ యంత్రాంగం అప్రమత్తమైంది. విశాఖలో ఈ నెల 11, 12వ తేదీలలో ప్రధాని పర్యటన ఉండడంతో కేంద్ర బలగాలు కూడా విశాఖకు చేరుకొన్నాయి. నాలుగంచెల పటిష్ట భద్రతను ఏర్పాటు చేశారు. 6700 మందితో ప్రత్యేక బందోబస్తుకు సమాయత్తం అయ్యారు. ఇప్పటికే భారీగా ట్రాఫిక్ ఆంక్షలు కూడా విధించిన సంగతి తెలిసిందే. ప్రధాని సభకు ఉత్తరాంధ్ర నలుమూలల నుండి వేలాది మంది తరలిరాబోతున్నారు. సుమారుగా 3208 బస్సులు విశాఖకు చేరుకోనున్నాయి. దాని కోసం 15 ప్రాంతాలలో పార్కింగ్ ఏర్పాటు చేశారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చే బస్సులు ఏ మార్గాల ద్వారా విశాఖ చేరుకుని పార్కింగ్ ప్రదేశాలతో పాటుగా రూట్ ప్లాన్‌ను పోలీసులు తెలియజేశారు.

**శ్రీకాకుళం.. విజయనగరం జిల్లాల నుండి వచ్చే 661 బస్సులకు..**

శ్రీకాకుళం జిల్లా నుండి 237, విజయనగరం జిల్లా (ఎస్.కోట మినహా) నుండి వచ్చు 424 బస్సులు, ఆనందపురం దాటి, మారికవలస వద్ద ఎడమ వైపు తిరిగి, జురాంగ్ జంక్షన్ మీదుగా తిమ్మాపురం వద్ద బీచ్ రోడ్డు చేరి, కుడి వైపు తిరిగి, ఋషికొండ - సాగర్ నగర్ - జోడుగుళ్ల పాలెం మీదుగా కురుపాం జంక్షన్ చేరి, కుడి వైపు తిరిగి పెద్దవాల్తేరు - విశాఖ ఐ హాస్పిటల్ జంక్షన్ మీదుగా పోలమాంబ గుడి వద్ద కుడి వైపు సమత హాస్టల్ గేట్ ద్వారా ఆంధ్రా యూనివర్సిటీ గ్రౌండ్‌లో ప్రవేశించి నిర్ధేశించిన ప్రదేశంలో పబ్లిక్‌ని దింపి పోలీస్ వారి సూచనల ప్రకారం పార్కింగ్ చేసుకొనవలెను. పోలమాంబ గుడి వద్ద రద్దీ, ఒత్తిడి పెరిగినప్పుడు, విశాఖ ఐ ఆసుపత్రి వద్ద కుడి వైపుకి తిరిగి, ప్రయాణించి ఫారిన్ స్టూడెంట్స్ హాస్టల్ వద్ద గ్రౌండ్‌లోకి ప్రవేశించి, పబ్లిక్‌ని దింపి, పోలీస్ వారి సూచనల ప్రకారం పార్కింగ్ చేసుకోవలెను. సభ ముగిసిన అనంతరం, ఈ బస్సులు తమ వారు వచ్చి బస్సు ఎక్కు వరకు, సదరు పార్కింగ్ వద్దనే ఉండి, తమ తమ పబ్లిక్‌ను ఎక్కించుకొని, తాము వచ్చిన రూట్ లోనే గ్రౌండ్‌లోనుండి బయటకు వచ్చి, పెద్ద వాల్తేరు - కురుపాం వద్ద ఎడమ వైపు తిరిగి, తిన్నగా, జోడుగుళ్లపాలెం, ఋషి కొండ, తిమ్మాపురం, మీదుగా ప్రయాణించి, మారికవలస వద్ద ఎన్హెచ్ ఎక్కి, కుడి వైపు తిరిగి ఎన్హెచ్‌లో ప్రయాణించి, తాము బయలుదేరిన ప్రదేశాలకు చేరవలెను.

**భీమిలి నుండి వచ్చే 399 బస్సులకు...**

భీమిలి నుండి వచ్చు 399 బస్సులు, ఆనందపురం దాటి, మారికవలస వద్ద ఎడమ వైపు తిరిగి, జురాంగ్ జంక్షన్ మీదుగా తిమ్మాపురం వద్ద బీచ్ రోడ్డు చేరి, కుడి వైపు తిరిగి, ఋషికొండ - సాగర్ నగర్ - జోడుగుళ్లపాలెం మీదుగా కురుపాం జంక్షన్ దాటి - పార్క్ హొటల్ జంక్షన్ వద్ద కుడి వైపు తిరిగి, చిన వాల్తేరు వైపు గా ప్రయాణించి, ఆంధ్ర యూనివర్సిటీ జిమ్నాజియం గేట్ వద్ద కుడి వైపు తిరిగి సౌత్ క్యాంపస్‌లో ప్రవేశించి, శ్రీ కృష్ణ దేవరాయ హాస్టల్‌కు దగ్గరగా పబ్లిక్‌ను దింపవలెను. అక్కడ దిగిన పబ్లిక్, శ్రీ కృష్ణ దేవరాయ హాస్టల్ ప్రక్కగా, ఓల్డ్ సిబిఐ కాంపౌండ్ రోడ్డులో నడిచి సభా ప్రాంగణం చేరవలెను. (దూరం 400 మీటర్లు మాత్రమే). అనంతరం ఖాళీ బస్సులు సౌత్ క్యాంపస్ లోపలి రోడ్లలో పోలీస్ వారి సూచనల ప్రకారం ప్రయాణించి, ఆంధ్ర యూనివర్సిటీ ఫుట్ బాల గ్రౌండ్ ఇంటర్నల్ రోడ్లలో పార్కింగ్ చేయవలెను. సభ ముగిసిన తరువాత పబ్లిక్ సభ ప్రాంగణం నుండి ఓల్డ్ సిబిఐ కాంపౌండ్‌లో గుండా నడిచి, శ్రీ కృష్ణ దేవరాయ హాస్టల్ మీదుగా ఫుట్‌బాల్ గ్రౌండ్ వద్దకు చేరవలెను. ఖాళీ బస్సులు ఫుట్ బాల్ గ్రౌండ్ వద్దకు వచ్చి పబ్లిక్ ను ఎక్కించుకొని, జిమ్నాజియం గేట్ ద్వారా బయటకు వచ్చి ఎడమ వైపు తిరిగి, పార్క్ హొటల్ జంక్షన్ వద్ద ఎడమ వైపుకి తిరిగి తిన్నగా బీచ్ రోడ్డులో జోడుగుళ్లపాలెం - సాగర్ నగర్ - ఋషి కొండ - తిమ్మాపురం వద్ద ఎడమ వైపు తిరిగి, మారికవలస వద్ద ఎన్హెచ్ రోడ్డులో ప్రవేశించి, కుడి వైపు తిరిగి తమ తమ బయలు దేరిన ప్రదేశాలకు చేరవలెను.

**మాడుగుల నుండి వచ్చు 170 బస్సులకు...**

మాడుగుల నుండి వచ్చు 170 బస్సులు పినగాడి, వేపగుంట మీదగా అడవివరం, హనుమంత వాక జంక్షన్ చేరి, కుడి వైపు తిరిగి, వెంకోజీపాలెం మీదుగా కళాభారతి జంక్షన్ వరకు వచ్చి, అక్కడ ఎడమ వైపు తిరిగి కళాభారతి ఆడిటోరియం మీదుగా కుడి వైపు తిరిగి పీఠాపురం రోడ్డు లోనికి వచ్చి ఆంధ్రా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్‌లో ప్రవేశించి నిర్దేశించిన ప్రదేశాలలో పబ్లిక్‌ని దింపి పోలీస్ వారి సూచనల ప్రకారం పార్కింగ్ చేసుకొనవలెను. అక్కడ పబ్లిక్ దిగి ఎదురుగా గల సభా ప్రాంగణంకు చేరవలెను. సభ ముగిసిన అనంతరం, ఈ బస్సులు తమ వారు వచ్చి బస్సు ఎక్కు వరకు, సదరు పార్కింగ్ వద్దనే ఉండి, తమ తమ పబ్లిక్‌ను ఎక్కించుకొని, తాము వచ్చిన రూట్‌లోనే గ్రౌండ్‌లో నుండి బయటకు వచ్చి మద్దిలపాలెం, వెంకోజీపాలెం, మీదుగా హనుమంతవాక జంక్షన్ చేరి, అక్కడ ఎడమ వైపుగా తిగిరి అడవివరం, వేపగుంట మీదుగా ప్రయాణించి, తాము బయలుదేరిన ప్రదేశాలకు చేరవలెను.

**పెందుర్తి.. ఎస్.కోట.. చోడవరం నుండి వచ్చే 607 బస్సులు..**

పెందుర్తి (303 బస్సులు), ఎస్.కోట (150 బస్సులు), చోడవరం (154 బస్సులు) నియోజక వరాల నుండి వచ్చు బస్సులు, వేపగుంట మీదగా అడవివరం, హనుమంతవాక జంక్షన్ చేరి, కుడి వైపు తిరిగి, వెంకోజీపాలెం, శివాజీ పార్క్ రోడ్ వద్ద ఎడమ వైపు తిరిగి ఏయూ ఉమెన్స్ ఇంజనీరింగ్ కాలేజీ రోడ్, శివాజీ పార్క్ రోడ్, పెద్దవాల్తేరు రామలక్ష్మి అపార్ట్మెంట్ వద్ద నిర్దేశించిన ప్రదేశంలో పబ్లిక్‌ని దింపవలెను. పెద్దవాల్తేరు రామలక్ష్మి అపార్ట్‌మెంట్ పబ్లిక్ దిగి సభా ప్రాంగణంకు చేరవలెను. ఖాళీ బస్సులను ఎడమ వైపు తిరిగి ఉషోదయ జంక్షన్ మీదుగా ఏఎస్ రాజా కాలేజీ గ్రౌండ్స్‌లో ప్రవేశించి పోలీస్ వారి సూచనల ప్రకారం పార్కింగ్ చేసుకొనవలెను (80 బస్సులు). ఏఎస్ రాజా కాలేజీ గ్రౌండ్స్‌లో పార్కింగ్ ఫుల్ అయినట్లైతే ఖాళీ బస్సులను పెద్దవాల్తేరు రామలక్ష్మి అపార్ట్‌మెంట్ నుండి ఎడమ వైపు తిరిగి ఉషోదయ జంక్షన్ చేరి, కుడి వైపు తిరిగి లాసన్స్ బే కాలనీ బీచ్ రోడ్ వద్ద నుండి ఎడమ వైపుగా జోడుగుళ్ళపాలెం బీచ్ రోడ్ వరకు ఒక ప్రక్కగా పోలీస్ వారి సూచనల ప్రకారం పార్కింగ్ చేసుకొనవలెను. సభ ముగిసిన అనంతరం, ఈ బస్సులు తమ తమ పబ్లిక్‌ను దింపిన ప్రదేశాలకు చేరుకొని, తమ పబ్లిక్‌ను ఎక్కించుకొని, తాము వచ్చిన రూట్‌లోనే గ్రౌండ్‌లో నుండి బయటకు వచ్చి ఎంవిపి డబుల్ రోడ్ రోడ్ మీదుగా వెంకోజీపాలెం, హనుమంతవాక జంక్షన్ చేరి, అక్కడ ఎడమ వైపుగా తిగిరి అడవివరం, వేపగుంట మీదుగా ప్రయాణించి, తాము బయలుదేరిన ప్రదేశాలకు చేరవలెను.

**నర్సీపట్నం..పాయకరావుపేట...యలమంచిలి.. అనకాపల్లి.. గాజువాక .. విశాఖ నార్త్ నుండి వచ్చే 921 బస్సులకు ..**

నర్సీపట్నం (75), పాయకరావు పేట (86), యలమంచిలి(104), అనకాపల్లి (167), గాజువాక (249), విశాఖపట్నం నార్త్ (240) నియోజక వర్గాల నుండి వచ్చు బస్సులు గాజువాక దాటి ఎన్ఏడి జంక్షన్, తాటిచెట్ల పాలెం, గురుద్వార జంక్షన్ మీదుగా ఎన్హెచ్ రోడ్ గుండా ప్రయాణించి మద్దిపాలెం జంక్షన్ దగ్గర రోడ్డు ప్రక్కగా మరియు మద్దిలపాలెం బస్ స్టేషన్ లోపల నిర్దేశించిన ప్రదేశములో పబ్లిక్‌ని దింపవలెను. అక్కడ పబ్లిక్ దిగి ఎదురుగా గల సభా ప్రాంగణంకు చేరవలెను. ఖాళీ బస్సులు వెంకోజీపాలెం మీదుగా హనుమంతవాక జంక్షన్ చేరి అక్కడ ఎడమ వైపుగా తిరిగి బీఆర్టీఎస్ రోడ్‌లో మధ్యగా అడవివరం వరకు పోలీస్ వారి సూచనల ప్రకారం పార్కింగ్ చేసుకొనవలెను. సభ ముగిసిన అనంతరం, ఈ బస్సులు మద్దిలపాలెం చేరుకొని, తమ తమ పబ్లిక్‌ను ఎక్కించుకొని, తాము వచ్చిన రూట్‌లోనే మద్దిలపాలెం, సత్యం జంక్షన్, గురుద్వార, తాటిచెట్లపాలెం, ఎన్ఏడి జంక్షన్, గాజువాక మీదుగా మీదుగా ప్రయాణించి, తాము బయలుదేరిన ప్రదేశాలకు చేరవలెను.

**విశాఖ సౌత్.. వెస్ట్ నుండి వచ్చే 486 బస్సులకు ..**


విశాఖపట్నం సౌత్, విశాఖపట్నం వెస్ట్ నియోజక వర్గాల నుండి వచ్చు బస్సులు జ్ఞానాపురం, కాన్వెంట్ జంక్షన్, విశాఖ కంటైనర్ టెర్మినల్ రోడ్ మీదుగా ఫిషింగ్ హార్బర్, బీచ్ రోడ్ గుండా పార్క్ హొటల్ చేరి, పార్క్ హొటల్ వద్ద ఎడమ వైపు తిరిగి చిన్న వాల్తేరు మీదుగా ఆంధ్ర యూనివర్సిటీ ఇన్ గేట్ లేదా అవుట్ గేట్ వద్దకు చేరి, అక్కడ నిర్దేశించిన ప్రదేశాలలో పబ్లిక్‌ని దింపవలెను. అక్కడ దిగిన పబ్లిక్, శ్రీ కృష్ణ దేవరాయ హాస్టల్ ప్రక్కగా, ఓల్డ్ సిబిఐ కాంపౌండ్ రోడ్డులో నడచి సభా ప్రాంగణం చేరవలెను. (దూరం 500 మీటర్లు మాత్రమే). అనంతరం ఖాళీ బస్సులు సిఆర్ రెడ్డి సర్కిల్ మీదుగా, ఆల్ ఇండియా రేడియో జంక్షన్ మీదుగా ఏపిఐఐసి గ్రౌండ్‌లో పార్కింగ్ చేయవలెను. ఏపిఐఐసి గ్రౌండ్‌లో పార్కింగ్‌కు ఫుల్ అయినట్లయితే ఏయూ కన్వెన్షన్ సెంటర్, పోలీస్ మెస్ వెనుక గల పార్కింగ్ ప్రదేశంలో పోలీస్ వారి సూచనల ప్రకారం పార్కింగ్ చేసుకొనవలెను. సభ ముగిసిన తరువాత పబ్లిక్ సభ ప్రాంగణం నుండి ఓల్డ్ సిబిఐ కాంపౌండ్‌లో గుండా నడిచి, శ్రీ కృష్ణ దేవరాయ హాస్టల్ మీదుగా ఫుట్ బాల్ గ్రౌండ్ వద్దకు చేరవలెను. ఖాళీ బస్సులు ఏపిఐఐసి గ్రౌండ్ నుండి బయలుదేరి, ఆల్ ఇండియా రేడియో-సిఆర్ రెడ్డి సర్కిల్ వద్ద కలెక్టర్ బంగ్లా గేట్ ద్వారా, పోలీస్ మెస్, ఏయూ కన్వెన్షన్ సెంటర్ నుండి బయలు దేరిన బస్సులు ఆంధ్ర యూనివర్సిటీ ఇన్ గేట్ గుండా ఏయూ సౌత్ క్యాంపస్‌లో ప్రవేశించి, ఫుట్ బాల్ గ్రౌండ్ వద్దకు వచ్చి పబ్లిక్‌ని ఎక్కించుకొని, జిమ్నాజియం గేట్ ద్వారా బయటకు వచ్చి ఎడమ వైపు తిరిగి, పార్క్ హొటల్ జంక్షన్ వద్ద కుడి వైపు తిరిగి తిన్నగా బీచ్ రోడ్డులో ఫిషింగ్ హార్బర్, విశాఖ కంటైనర్ టెర్మినల్ రోడ్ మీదుగా పోర్ట్ రోడ్‌లో కాన్వెంట్ జంక్షన్, జ్ఞానాపురం మీదుగా తాము బయలుదేరిన ప్రదేశాలకు చేరవలెను.

**విశాఖ ఈస్ట్ నుండి వచ్చే 240 బస్సులకు..**

విశాఖపట్నం ఈస్ట్ నియోజక వర్గం నుండి వచ్చు 240 బస్సులు అప్పుఘర్ మీదుగా బీచ్ రోడ్ గుండా కురుపాం జంక్షన్ చేరి, కుడి వైపు తిరిగి పెద్ద వాల్తేరు జంక్షన్ వద్ద ఎడమ వైపు తిరిగి - ఆర్పీడి హాస్పిటల్ జంక్షన్ వద్ద నిర్దేశించిన ప్రదేశములో పబ్లిక్‌ని దింపి ఖాళీ బస్సులను ఈస్ట్ పాయింట్ కాలనీ మీదుగా జీవీఎంసీ నుండి బీచ్ రోడ్ వరకు పోలీస్ వారి సూచనల ప్రకారం పార్కింగ్ చేసుకొనవలెను. సభ ముగిసిన అనంతరం, ఈ బస్సులు తమ వారు వచ్చి బస్సు ఎక్కు, వరకు, సదరు పార్కింగ్ వద్దనే ఉండి, తమ తమ పబ్లిక్‌ను ఎక్కించుకొని, తాము వచ్చిన రూట్ లోనే పెద్ద వాల్తేరు జంక్షన్ నుండి కురుపాం వద్ద ఎడమ వైపు తిరిగి, అప్పుఘర్ మీదుగా తాము బయలుదేరిన ప్రదేశాలకు చేరవలెను.

# హెచ్ఐవి విస్తరించకుండా చైతన్య పరుద్దాం

నక్కపల్లి, నవంబర్ 10 ప్రభాతవార్త



గ్రామంలో హెచ్ఐవి వ్యాధి బారిన పడకుండా ప్రజల్లో చైతన్యం తీసు కొచ్చే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సర్పంచ్ నాగలక్ష్మి వెంకటేశ్వరరావు కోరారు. గురువారం ఉద్దం డపురం గ్రామంలో ఏపి ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్స్ స్కీం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎయిడ్స్ వ్యాధి గ్రస్తులను చిన్నచూపు చూడకుండా చర్యలు ఉం డాలన్నారు. పిహెచ్‌సి అధ్యక్షులు సోడగట్ల పాపారావు కార్యదర్శి నాగరాజు ఉన్నారు.

# ఆక్రమణ తొలగింపు... కొండపైకి రహదారి నిర్మాణం





నక్కపల్లి, నవంబర్ 10 ప్రభాతవార్త

ఎట్టకేలకు జిల్లాలో ప్రాచీన పుణ్యక్షేత్రం ఒడ్డిమెట్ట లక్ష్మిగణపతి ఆలయానికి చెందిన స్థలాల్లో ఆక్రమణలను స్థానిక నాయకులు అధికారులు గురువారం తొలగించారు. ఏళ్లతరబడి దేవస్థానం స్థలాన్ని ఆక్రమించుకుని తిష్టవేసిన వారిని ఖాళీ చేయించి కొండపైకి రోడ్డు నిర్మాణపు పనులు చేపట్టారు. రాష్ట్ర కాపుకార్పోరేషన్ చైర్మన్ వీసం రామకృష్ణ, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ తోట నగేష్, జీసీఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు గెడ్డం బుజ్జి దేవస్థాన మాజీ చైర్మన్ దండుబలరామరాజు, మాజీ వైస్ఎంపిపి గొర్ల నర్సింహమూర్తి ఉప సర్పంచ్ వేగేశ్న చంటిల చొరవతో కొండపైకి రోడ్డు నిర్మాణపు పనులు చేపట్టడం పట్ల భక్తులనుంచి గ్రామస్తుల నుంచి హర్షం వ్యక్తమవుతోంది. జిల్లాలో ప్రసిద్దిగాంచిన ఒడ్డిమెట్ట లక్ష్మిగణపతి ఆలయం ఉన్న కొండ చుట్టు ఉన్న స్థలాన్ని పలువురు గ్రామస్తులు ఆక్రమించారు. పశువుల పాకలు, షెడ్లు, గడ్డివాములు ఏర్పాటు చేశారు. వీటిని ఖాళీ చేస్తే భక్తుల సౌకర్యార్థం కొండపైకి రూ.10లక్షల వ్యయంతో రోడ్డు నిర్మిస్తామని దేవవరం, గుంటపల్లి, ఒడ్డిమెట్ట గ్రామాలకు చెందిన ముఖ్యనాయకులతోపాటు, ఆలయ అధికారులు కోరారు. చాలా మంది స్వచ్ఛందంగా ఖాళీ చేశారు. ఒకరిద్దరు ఆక్రమణ దారులు ఖాళీ చేయడానికి ససేమిరా అన్నారు. దీంతో మూడు గ్రామాలకు చెందిన నాయ కులంతా కలిసి గురువారం దగ్గరుండి ఆక్రమణలు తొలగించారు. వెంటనే జేసీబీ సాయంతో కొండపైకి రోడ్డు నిర్మాణపు పనులు ప్రారంబించారు. ఒడ్డిమెట్ట కొండపై లక్ష్మిగణపతి స్వయం వ్యక్తమై వెలిశారు. కోరిన కోర్కెలు తీర్చే వినాయకుడిగా భక్తులతో పూజలందుకుంటున్నాడు. ఇక్కడకు వచ్చి పూర్తవుతుందనేది భక్తుల నమ్మకం. దీంతో ప్రతిఏటా వినాయక చవితితోపాటు, మిగిలిన రోజుల్లో వేలాది మంది భక్తులు స్వామి దర్శనానికి వస్తుంటారు. ఇంతటి ప్రసిద్ధి కలిగిన ఆలయానికి వెళ్లేందుకు గ్రామస్తులు నాయకులు కొండపైకి రోడ్డు నిర్మిస్తున్నారు. ఆక్రమణల తొలగింపు వ్యవహారం ఆరుమాసాలుగా వివాదాస్పదం తయారయ్యింది. ఎట్లకేలకు గురువారం నాయకులు దేవస్థానం అధికారులు సమక్షంలో ఆక్రమణలు తొలగించి రోడ్డు నిర్మాణపు పనులు ప్రారంభించడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. మాజీ ఎంపీటీసీ దండు బలరాంరాజు, గ్రామ పెద్దలు, పైలా నూకన్నాయుడు, యలమంచిలి సూరి సత్తి, ధర్మకర్త పైలా సూరిబాబు, పోతురాజులు ఉన్నారు.

# మండలానికి జెడ్పీ నిధులు - పలు పనులకు శ్రీకారం : జెడ్పీటీసీ గోసలకాసులమ్మ

నక్కపల్లి, నవంబర్ 10 ప్రభాతవార్త



నక్కపల్లి మండలానికి జిల్లా పరిషత్ నుంచి వివిధ అభివృద్ధి పనులకు గాను మొదటి విడతగా రూ. 12.46 లక్షలు మంజూరయ్యాయని నక్కపల్లి జెడ్పీటీసీ గోసలకాసులమ్మ స్థానిక విలేకరులకు గురువారం తెలిపారు. ముందుగా జిల్లా పరిషత్ సిఇవో, జెడ్పీచైర్మన్ సుభద్రకు కృతజ్ఞతలు తెలిపారు. మంజూరైన నిధుల్లో చినదొడ్డిగల్లు ఎస్సీ కాలనీ కమ్యూనిటీ హాల్ మరమ్మత్తులకు 0.80 వేలు డి.అగ్రహారం, దోసలపాడు ఎస్సీ కమ్యూనిటీ హాలు మరమ్మత్తులకు రూ.60వేలు, రూ.3.86 లక్షలతో పిక్కి నూకమ్మ ఇంటి వరకు సిసి రూ.60 వేలు, రూ.3.86 లక్షలతో పిక్కి నూకమ్మ ఇంటి వరకు సిసి రోడ్లు, (రాజయ్యపేట), రాజయ్య పేటలోని అంగన్వాడీ సెంటర్ ప్రహారీ గోడ నిర్మాణానికి రూ.3.17లక్షలు, బోయపాడు ఎలిమెం టరీ పాఠశాల మరమ్మత్తులకు రూ.1 లక్ష, తిరుపతిపాలెం అంగన్వాడీ సెంటర్‌కు రూ.1.26 లక్షలు (రేబాక) ఎస్సీ కాలనీ రిపేర్లు ఉద్దండపురంలో రూ.90వేలు మంజూరయ్యాయని తెలి పారు. కొద్ది రోజుల్లో పనులు ప్రారంభిస్తామని కాసులమ్మ చెప్పారు. ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, అదనపు ఉపాధ్యక్షులు వెలగా ఈశ్వరరావు, ఎంపీటీసీ గంటా తిరుపతిరావులు ఉన్నారు.

# విశాఖలో హై అలెర్ట్

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

ప్రధాని మోడీ పర్యటనలో భాగంగా విశాఖలో హైఅలెర్ట్ వాతావరణం సంతరించుకొంది. విశాఖ నగరమంతా ఖాకీల వాళంలోకి వెళ్ళిపోయింది. ఎక్కడ చూసినా పోలీసులే కనిపిస్తున్నారు. ఇప్పటికే ట్రయల్ రన్ కూడా నిర్వహించడంతో పోలీసులు తనిఖీలూ ముమ్మరం చేశారు. మోడీ పర్యటనను విజయవంతం చేసేందుకు అహోరాత్రులు సిబ్బంది పనిచేస్తున్నారు. 420మంది అర్మడ్ రిజర్వు సిబ్బంది, 600 మంది బాంబు డిస్పోజల్ సిబ్బంది, 200 మంది ఎంటీ (మోటార్ ట్రాన్స్‌పోర్టు) సిబ్బంది, 600 మంది స్పెషల్ ఫోర్సస్ (గ్రేహౌండ్స్, ఏపీఎస్పీ, అక్టోపస్) సిబ్బంది, 1400మంది ట్రాఫిక్ సిబ్బంది, 3500 మంది లాఅండ్ ఆర్డర్ సిబ్బందితో నగరంలోని ఇతర ముఖ్య ప్రాంతాల వద్ద పూర్తి భద్రత ఏర్పాటు ఏర్పాటు చేశారు. వీటితో పాటుగా 150 కమ్యూనికేషన్ సిబ్బంది, 150 స్పెషల్ బ్రాంచ్ సిబ్బందిని బందోబస్తుకు ఏర్పాటు చేశారు. ఇప్పటికే పలు భారీగా ట్రాఫిక్ ఆంక్షలను విధిస్తూ పోలీసులు ప్రకటన విడుదల చేశారు. ప్రధాని పర్యటన నేపథ్యంలో విశాఖలో నిర్వహించబోయే సభకు ఉత్తరాంధ్ర నుండి భారీ ఎత్తున జనం రానున్నందున పారికింగ్ ప్రదేశాలను కూడా ఏర్పాటు చేశారు. సుమారుగా 3208 బస్సులలో ప్రజలు ప్రధాని సభకు తరలిరానున్నారు. దానికి తగ్గట్టుగా పార్కింగ్ ఏర్పాట్లను చేశారు. అదే విధంగా బస్సులకు రూట్ ప్లాన్‌ను కూడా విడుదల చేశారు. ఏపీ డీజీపీ కేవీ రాజేంద్రనాథ్ రెడ్డి కూడా నగరానికి చేరుకొని అధికారులతో కలిసి ఏయూలోని ప్రధాని మోడీ నిర్వహించనున్న బహిరంగ సభా స్థలిని పరిశీలించారు. శుక్రవారం పోలీసు ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు, జిల్లా యంత్రాంగంతో కలిసి ఏయూలోని వైవీఎస్ మూర్తి ఆడిటోరియంలో సమీక్ష నిర్వహించనున్నారు. శుక్రవారం మోడీ రాకకు ముందే అధికారులు నిర్వహించే ఏఎస్ఎల్‌లో డీజీపీ పాల్గొనున్నారు.

# ఇండియా 2.0 గ్లోబల్ సమ్మేళనం

విశాఖపట్నం నవంబర్ 10 ప్రభాతవార్త

ఇండియాను గ్రోత్‌హబ్‌గా గుర్తించిన తర్వాత అమ్మకాల్లో రికార్డులను సృష్టించిన సందర్భంగా సాదించిన విజయాలకు గుర్తుగా ఉత్తర భారదేశంలో ఇండియా 2.0 గ్లోబల్ సమ్మేళనం నిర్వహించామని సాదారణంగా తమ సమావేశాలన్నీ ప్రధాన కార్యాలయం మాల్ద బ్లోల్‌స్లావ్‌లో నిర్వహిస్తామని అక్కడే సరికొత్త ఉత్పత్తులను ప్రదర్శిస్తామని స్కోడా ఆటో ఇండియా బ్రాండ్ డైరక్టర్ పెట్రోసోల్క్ అన్నారు. ప్రపంచ వేదికపై తమను తాము నిరూపించుకున్న భారదేశ అభివృద్ధి చేసిన బారత్ నిర్మిత ఉత్పత్తులను ప్రదర్శించడానికి ప్రపంచాన్ని భారతదేశానికి ఆహ్వానించడం చాలా సంతోషంగా గర్వంగా ఉందని తెలిపారు.

# నేడు నియోజకవర్గ స్థాయి సిఎం కప్ పోటీలకు ఎంపిక

నక్కపల్లి,నవంబర్10,ప్రభాతవార్త:

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా నియోజకవర్గస్థాయిలో సిఎం కప్ కు సంబంధించి పలు క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు క్రీడల నియోజకవర్గ బాధ్యులు కుందూరు రాజు ఒక ప్రకటనలో బుధవారం తెలిపారు. ఈ పోటీలను శుక్రవారం నక్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పాయకరావుపేట శాసన సభ్యులు గొల్లబాబూరావు ప్రారంభిస్తారని, జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కబాడ్డీ, వాలీబాల్, క్రికెట్ పోటీలకు ఈ క్రీడామైదానంలో ఎంపిక ఉంటుందని, క్రీడల్లో పాల్గొనే క్రీడాకారులు క్రీడా దుస్తులు, ఆధార్‌కార్డుతో హాజరుకావాలని, ఈ పోటీల్లో ఎంపికైన వారు జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ పోటీలను జయప్రదం చేయాలని సూచించారు.

# బడుగు జీవులకు అండగా 'ఆడారి'!

5వ పేజీ తరువాయి

ఆనంద్‌కుమార్. సొంత నిధులతో పేదలకు విద్య, వైద్యాన్ని అందిస్తుండడంతో కాదు... పెన్షన్లకు సైతం తన సొంత నిధులను వెచ్చిస్తున్నారు ఆనంద్. పార్టీని మరింత పటిష్టం చేయడం ద్వారా... రానున్న ఎన్నికల్లో జగనన్న విజయమే లక్ష్యంగా వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారు. నియోజకవర్గంలో రెండు కార్డియాలజీ క్యాంపులు నిర్వహణ ద్వారా 600 మందికి, రెండు కంటి వైద్య శిబిరాలు నిర్వహణ ద్వారా రెండు మందికి కంటి అద్దాలు, మరో 200 మందికి కంటి శస్త్రచికిత్స చేయించి.. వారి కష్టాల్లో తానున్నానంటూ విశ్వాసాన్ని కల్పిస్తున్నారు ఆడారి ఆనంద్‌కుమార్.

# నీ కబ్జా లీలలు కోకొల్లలు.. వెలగపూడి రాము...

5వ పేజీ తరువాయి

ఇలాంటి నీ కబ్జా లీలలు కోకొల్లాలు' అంటూ విజయసాయిరెడ్డి తెలిపారు.

**షిర్డీ సాయి సాక్షిగా ప్రమాణం చేయి వెలగపూడి రాము చౌదురి**

నీ ఆస్తులు వేల కోట్లు ఎలా అయ్యాయి అంటూ వెలగపూడిని ట్వీట్టర్ వేదికగా విజయసాయిరెడ్డి ప్రశ్నించారు. మద్యం సిండికేట్లు, కాంట్రాక్టు పనుల్లో కమిషన్లు, ఆక్రమణలు, కబ్జాలు చేయని అమాయకుడివా? జేబులో చిల్లర డబ్బుతో విశాఖకు వచ్చావు. ఇప్పుడు నీ ఆస్తులు వేల కోట్లు ఎలా అయ్యాయి? అని పేర్కొన్నారు. మరో ట్వీట్‌లో' వంగవీటి రంగా ఎవరో నాకు తెలియదు. ఆయన్ని కిరాతకంగా నరికి చంపిన కేసులో నేను ముద్దాయిని కాదు. నేను విజవాడ నుంచి విశాఖ పారిపోయి రాలేదు... అని నువ్వు నమ్మిన షిర్డీ సాయి సాక్షిగా ప్రమాణం చేయి వెలగపూడి రాము చౌదురి' అంటూ విజయసాయిరెడ్డి పేర్కొన్నారు.

# కుటుంబ సభ్యులం.. ప్రజలకు సేవకులుగా పనిచేద్దాం - ఎంపిపి రత్నం

నక్కపల్లి,నవంబర్10,ప్రభాతవార్త:

మనందరం ప్రజలచేత ఎన్నుకోబడిన సేవకులమని, అందరూ ఒక కుటుంబ సభ్యులులా రాజకీయాలకు అతీతంగా వారికి సేవచేసేందుకు కలసికట్టుగా పనిచేద్దామని ఎంపిపి ఏనుగుపల్లిరత్నం కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన సమావేశంలో ముందుగా సభ్యులకు మండలానికి సంబంధించిన పలు అభివృద్ధి విషయాలపై చర్చించిన అనంతరం సభ్యులను కోరారు. నక్కపల్లి మండలాన్ని ఒకమంచి మండలంగా అన్ని విషయాల్లో తీర్చిదిద్దుదామని, ఇప్పటికే మండల స్థాయి అధికారులు ఎండిఓ దెందుకూరి సీతారామరాజు ఆద్వర్యంలో ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరవేసే విషయంలో గతంలో కొంత ఇబ్బంది ఎదురైనప్పటికీ , ఎండిఓ సీతారామరాజు కోఆర్డినేట్ చేస్తూ, జిల్లాలో ఒక స్థానానికి తీసుకువచ్చారని, ఆవిధంగా అధికారులందరినీ కలుపుకొని రానున్నకాలంలో జగనన్న ఆశయాలకు అనుగుణంగా సేవలందిద్దామని కోరారు.

# ప్రధాని సభకు పకడ్బందీ ఏర్పాట్లు

5వ పేజీ తరువాయి

తీసుకోవడానికి సమయం చాలకపోవడంతో, ప్రధాని ప్రస్తుత పర్యటనలో ఈ కార్యక్రమం లేదన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణను నిరసిస్తూ కార్మికులు చేస్తున్న ఆందోళనను విలేకర్లు విజయసాయిరెడ్డికి దృష్టికి తీసుకురాగా, విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణను తమ పార్టీ ముందు నుంచి వ్యతిరేకిస్తోందని, ప్రయివేటీకరణను నిరసిస్తూ ముందుగా పాదయాత్ర చేసింది తామేనని విజయసాయిరెడ్డి గుర్తుచేశారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటకీరణ అంశాన్ని మాకన్నా.. బీజేపీ వాళ్ళని అడిగితే బాగుంటుందని విజయసాయిరెడ్డి సూచించారు. స్టీల్‌ప్లాంట్‌లో రాష్ట్ర ప్రభుత్వానికి ఒక రూపాయి వాటా కూడా లేదని, ఇది పూర్తిగా కేంద్ర ప్రభుత్వానికి చెందిందని, అందువలన దీనిపై పూర్తి హక్కులు కేంద్రానికి వుంటాయని, ఈ విషయాన్ని వారిని అడగాలని విజయసాయిరెడ్డి విలేకర్లకు సూచించారు. కాగా, 15 వేల కోట్ల రూపాయల ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయడం ప్రధాని హోదాకు సరిపోదని టీడీపీ నాయకులు పేర్కొన్న విషయాన్ని విలేకర్లు విజయసాయిరెడ్డి దృష్టికి తీసుకురాగా, ఐదు లక్షల కోట్ల రూపాయల అక్రమార్జన చేసిన చంద్రబాబునాయుడుకి 15 వేల కోట్లు రూపాయలు తక్కువగానే కనిపిస్తాయని విమర్శించారు. ప్రధాని సభ ప్రాంగణంలో ఉన్న చెట్లను తొలగించామని వస్తున్న విమర్శలపై విజయసాయిరెడ్డి సమాధానమిస్తూ.. చట్ట విరుద్ధంగా తామేమీ చేయలేదని ఆయన స్పష్టంచేశారు. ఈ పర్యటనలో కలెక్టర్ మల్లికార్జున, ఎంపీ సత్యనారాయణ, నెడ్ క్యాప్ ఛైర్మన్ కెకె రాజు, మేయర్ హరి వెంకటకుమారి, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, ఎమ్మెల్యే నాగిరెడ్డి, బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ సుధాకర్, రాష్ట్ర బ్యూటీఫికేషన్ కార్పొరేషన్ ఛైర్మన్ నర్తు రామారావు, జిల్లా కలెక్టర్ మల్లికార్జున, జీవీఎంసీ కమిషనర్ రాజాబాబు, పోలీసు శాఖ ఉన్నతాధికారులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# నేడు విశాఖకు ప్రధాని మోడీ

5వ పేజీ తరువాయి

ప్రధాని పర్యటనలో పాల్గొనేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. విశాఖ పర్యటనలో ప్రధాని మోడీ పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్నారు. శు క్రవారం సాయంత్రం 7.25 గంటలకు మోడీ విశాఖ చేరుకోనున్నారు. షీలానగర్ నుంచి ఐటీఐ వరకు రోడ్ షోలో పాల్గొనే అవకాశముంది. అనంతరం ఐఎన్ఎస్ చోళోలో బసచేస్తారు. శనివారం ఉదయం ఏయూ ఇంజనీరింగ్ కాలేజీ మైదానంలో భారీ బహిరంగ సభలో పాల్గొననున్నారు. ఇదే వేదికపై నుంచి రూ.15,233 కోట్లు విలువైన తొమ్మిది ప్రాజెక్టులకు వర్చువల్‌గా శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. ఇందుకు సంబంధించి అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. రూ.7,614 కోట్లు విలువైన ఐదు ప్రాజెక్టులకు ప్రధాని శంకుస్థాపన చేయనున్నారు. మరో రూ.7,619 కోట్లతో పూర్తిచేసిన నాలుగు ప్రాజెక్టులకు ప్రధాని మోడీ ప్రారంభించి జాతికి అంకితం చేయనున్నారు.

# టీటీడీ ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డికి ఘన స్వాగతం పలికిన కె కె రాజు, రొంగలి జగన్నాథం

5వ పేజీ తరువాయి

జగన్నాథం ఘన స్వాగతం పలికారు. ఈ నేపథ్యంలో ఆయనకు దుశ్శాలువాతోను పూల భోకేతోను స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కార్తీక మహాదీపోత్సవాన్ని విజయవంతం చేద్దాం

5వ పేజీ తరువాయి

2020లో లోకక్షేమం హిందూ ధార్మిక ప్రచారం కోసం టీటీడీ కార్తీక మహోదీపోత్సవం కార్యక్రమం ప్రారంభించిందన్నారు. ఇందులో భాగంగానే 14వ తేదీ విశాఖలో మూడోసారి ఈ కార్యక్రమం నిర్వహణలకు ముందుకు విచ్చిందన్నారు. గత ఏడాదికంటే మరింత ఘనంగా దీపోత్సవం నిర్వహణకు దాతలు ముందుకు రావడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి 2500 మంది పాసులు జారీ చేస్తున్నామని ఒక పాసు మీద నలుగురిని అనుమతిస్తామన్నారు. 14వ తేదీ ఉదయం కళ్యాణమండపం నుంచి వేదిక వరకు స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులను ఊరేగింపుగా తీసుకుని వెళతామని చెప్పారు. సాయంత్రం 5.30 నుంచి రాత్రి 8 గంటల వరకు కార్యక్రమం జరుగుతుందన్నారు. కార్యక్రమం అయ్యాక కూడా విశాఖలో భక్తులు మరిచిపోలేనంత ఘనంగా కార్యక్రమం నిర్వహించాలని చెప్పారు. టీటీడీ సివి ఎస్వో నరసింహకిసోర్, ఎస్వీ బిసి సిఈవో షణ్ముఖ్‌కుమార్, ఎస్ ఈ జగదీశ్వరెడ్డి, దాతలు పైడా కృష్ణప్రసాద్, గ్రంధి రాజేశ్, సీతారాం, రాజశేఖర్‌తో పాటు కార్తీక దీపోత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గృహ నిర్మాణశాఖ పనితీరుపై మండిపడ్డ సభ్యులు

## - ప్రత్యేక సమావేశానికి డిమాండ్ - దద్దరిల్లిన మండల పరిషత్ సభ

నక్కపల్లి,నవంబర్10,ప్రభాతవార్త:



ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా జగనన్న గృహకల్పనకు సంబంధించి అర్హులైన ప్రతీ ఒక్కరికి ఇళ్లస్థలం, ఇల్లు కట్టించేందుకు ప్రయత్నిస్తుంటే హౌసింగ్ అధికారులు పర్యవేక్షణ లోపం వల్ల గందరగోళం గ్రామాల్లో చోటుచేసుకుందని, ఒక్కసారిగా ఇటు ఎంపిటిసిలు, అటు సర్పంచ్‌లు గగ్గోలు పెట్టారు. హౌసింగ్ అధికారుల పనితీరుపై సభ్యులను నిలదీశారు. ఎంపిపి ఏనుగుపల్లి రత్నం అధ్యక్షతన గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఎండిఓ దెందుకూరి సీతారామరాజు గత సమావేశంలో సభ్యులు లేవలెత్తిన సమస్యలకు ఎటువంటి పరిష్కారం జరిగిందనే విషయాన్ని తెలియజేసిన అనంతరం సమావేశం ప్రారంభమైంది. సమావేశం ప్రారంభమయ్యేసరికి రాష్ట్ర కాపుకార్పోరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, మండల స్థాయి అధికారులు సభలకు సక్రమంగా రావడం లేదని, రానివారిపై చర్యలు ఉండాలని ప్రతీ ఒక్కరూ హాజరుతీసుకోవాలని ఎండిఓ దెందుకూరి సీతారామరాజును కోరారు. స్పందించిన ఆయన హాజరు తీసుకున్నారు. రాని వారిపై జిల్లా కలెక్టర్‌కు రాస్తానని హామీ ఇచ్చారు. అనంతరం గ్రామీణ నీటిసరఫరా , రెవెన్యూ శాఖ, వైద్యఆరోగ్యశాఖ, పంచాయితీ రాజ్ శాఖ, గృహ నిర్మాణం, ఆర్టీసీతో పాటు పలు శాఖలకు సంబంధించి దీర్ఘంగా చర్చించారు. ఎంపిటిసిలు ఆకేటి గోవిందరావు, మేరుగ నాగేశ్వర్రావు, కుంచే మధు, బచ్చల రాజు, సర్పంచ్ మైలపల్లి శ్రీను, వెదుర్ల వరలక్ష్మిలు జలజీవన్ మిషన్‌కు సంబంధించిన మంచినీటి పథకానికి సంబంధించి పనులు మధ్యలో ఆగిపోయాయని, మిగతా పనులు ఎప్పటిలోగా పూర్తి చేస్తారని, పెదతీనార్ల, దొండవాక గ్రామాలకు నాలుగురోజులుగా నీటిసరఫరా లేదని, సిహెచ్‌బి అగ్రహారం గ్రామానికి జల్‌జీవన్‌మిషన్‌నిధులు మంజూరు కాలేదని, ఇలా సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చారు. డిఎల్‌పురంలో సక్రమమైన వీధి కాలువలు లేకపోవడం వల్ల దోమలు దాటికి ప్రజలు తట్టుకోలేకపోతున్నారని సభలో చర్చించగా, స్పందించి జే.ఈ నాగభూషణం జలజీవన్‌మిషన్ పనులకు సంబందించిన కాంట్రాక్టర్ మారారని, త్వరలో మిగతా పనులుకూడా ప్రారంభమవుతాయని చెప్పడంతో సభ్యులు శాంతించారు. రెవెన్యూ అధికారులకు సంబంధించి పేదలకు సరఫరా చేసే ఇసుకలో కల్తీ అవుతుందని, అక్రమంగా తరలించుకుపోతున్న వాహనాలను పట్టుకొని అప్పచెబితే ఎలా వదిలేశారని, ఒక వేళ పోలీస్ ఎఫ్ఐఆర్ నమోదు చేస్తే ఆ కాపీ చూపించాలని జనసేన ఎంపిటిసి ఆకేటి గోవిందరావు ప్రశ్నించారు. ఇదే కాకుండా ప్రభుత్వ పనులకు గ్రావెల్ తీసుకువెలితే వాహనాలను పట్టుకుంటున్నారని, ప్రైవేటు వ్యక్తులు కొండలు కొండలు త్రవ్విస్తుంటే రెవెన్యూ,మైనింగ్ ఏం చేస్తున్నారని ఆకేటితో పాటు మేరుగ నాగేశ్వర్రావు, కుంచే మధు, సర్పంచ్‌లు ఎం.శ్రీను, రెడ్డి వరహాలు అధికారులను నిలదీశారు. పెదతీనార్లలో 38మందికి జగనన్న ఇండ్ల స్థలాలు ఏ ప్రాతిపదిక ఇచ్చారని సర్పంచ్ శ్రీను తక్షణమే విచారణ చేయాలని డిమాండ్ చేశారు. స్పందించిన డి.టి నీరజ పట్టుబడిన వాహానాలను పోలీస్ స్టేషన్‌కు అప్పజెప్పడం జరిగిందనని, వారిపై ఎఫ్ఐఆర్ నమోదు చేశామని, తహశీల్దార్ దృష్టిలో పెట్టి గ్రావెల్, పెదతీనార్ల ఇళ్లస్థలాల విషయం విచారణ చేపడతామని తెలిపారు. అనంతరం హౌసింగ్ శాఖ పనితీరుపై సభ్యులు ఒక్కసారిగా మండిపడ్డారు. మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, ఎమ్మెల్యే గొల్లబాబూరావు గ్రామాల్లో గడప గడప ద్వారా గృహాలు లేనివారికి గృహాలు మంజూరు చేసేందుకు ప్రయత్నిస్తుంటే ఎందుకు డిపిఆర్‌లో పెట్టడం లేదని, పూర్తిస్థాయిలో లబ్దిదారుల వివరాలు సేకరించడం లేదని డి.ఈ, ఏఈలను ప్రశ్నించారు. సర్పంచ్ చెందిన కొండలరావు ఎంపిటిసి కో-ఆప్షన్ సభ్యులు లొడగల చంద్రరరావులతో పాటు పలు గ్రామాలకు చెందిన సర్పంచ్‌లు, ఎంపిటిసిలు గృహ నిర్మాణాలకు సంబంధించిన సక్రమమైన సమాచారం గ్రామస్థాయిలో లేకపోవడం, సాంకేతిక కారణవల్ల గ్రామాల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అన్నారు. అవకాశం ఉన్నమేరకు సొంత స్థలం ఉంటే ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే గొల్లబాబూరావు గడపగడప ద్వారా గుర్తించిన ఇళ్లులేని నిరుపేదలకు ఇళ్లు మంజూరు చేయాలని, మా శాసన సభ్యులకు చెడ్డపేరు తేవద్దని డి.ఈ విజయుడు, ఏఈ రామకృష్ణలను కోరారు. సర్పంచ్‌లు, ఎంపిటిసిలు సహకరిస్తే అనుకున్న లక్ష్యాలను సాధిస్తామని గడప గడప ద్వారా 1000 ఇళ్లుకు ప్రతిపాదనలు వచ్చాయని, ఇప్పటికే 265 ఇళ్లు ఆన్‌లైన్ చేశామని డి.ఈ తెలిపారు. సర్పంచ్ పొందగట్ల వెంటేశ్వరరావు, ఎంపిటిసి బచ్చల రాజులు ఇళ్లస్థలాలు మంజూరు కాకుండానే ఉద్దండుపురం గ్రామంలో 42మందికి మంజూరైనట్లు చూపిస్తుందని, వారికి రెండు లక్షలుకూడా మంజూరైనట్లు ఆన్‌లైన్‌లో కనిపిస్తుందని, దీనిపై విచారణ చేసి తొలగించాలని అధికారులను కోరారు. స్పందించిన ఎండిఓ దెందుకూరి సీతారామరాజు హైసింగ్‌కు సంబంధించి అన్ని గ్రామాల్లో సమస్యలు ఉన్నాయని వాటికోసం హౌసింగ్ పి.డి సమక్షంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తామని, ఉన్న లోపాలను జిల్లాకలెక్టర్‌కు తెలియజేస్తామని చెప్పడంతో సభ్యులు శాంతించారు. నక్కపల్లి ఆర్టీసి కాంప్లెక్సులోనికి బస్సులు రావాలని, ఎక్స్ ప్రెసబస్సులకు హాల్ట్ ఏర్పాటు చేయాలని ఆకేటి గోవిందరావుతో పాటు పలువురు సభ్యులు-ఆర్టీసి అధికారులను కోరారు. అనంతరం ఎంపిపి ఏనుగుపల్లి రత్నం, జెడ్పిటిసి గోసల కాసులమ్మ, ఉపాధ్యక్షులు వీసం నానాజీ, అదనపు ఉపాధ్యక్షులు వెలగా ఈశ్వరరావులు , ఫ్యామిలీ ఫిజీషియన్ ద్వారా 104 సేవలు, శివారు గ్రామాలకు విస్తరించాలి ప్రత్యేక తీర్మాణం చేశారు. ఈ సమావేశంలో మండల స్థాయి అధికారులు వెంకట నారాయణ, డివిడి ప్రసాద్, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్.ఐ రమేష్, డాక్టర్ జనార్ధన్, ఉపమాక శ్రీను, ఏ.ఈ కృష్ణ, ఐసిడిఎస్ పి.ఓ తోపాటు పలు శాఖలకు చెందిన అధికారులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు గంటా తిరుపతిరావు, సురేష్ వర్మ, తంగెళ్ల కృష్ణ, పోతంశెట్టి రాజేష్.పిఎస్ఎస్ అధ్యక్షులు పొడగట్ల పాపారావు తదితరులు ఉన్నారు.

## రెండు కొత్త పోలింగ్ బూత్లు ఏర్పాటుకు ఆమోదం

### బూత్ లెవల్ ఏజెంట్లను నియమించండి: డిఆర్ఓ దయానిధి

పాడేరు, అక్టోబర్ 10, ప్రభాతవార్త



అన్ని రాజకీయ పార్టీల వారు బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించి తెలియజేయాలని జిల్లా రెవెన్యూ అధికారి బి.దయానిధి రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. గురువారం, కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో డిఆర్ఓ మాట్లాడుతూ ఓటర్లను దృష్టిలో పెట్టుకొని పోలింగ్ బూత్ల మార్పులు, చేర్పులపై రెండు అదనపు పోలింగ్ బూత్లు ఏర్పాటు, రెండు పేరు మార్పులకై సంబంధిత సహాయ ఎన్నికల అధికారులు ప్రతిపాదించారన్నారు. వాటి పై సమీక్ష అనంతరం హాజరైన రాజకీయ పార్టీల ప్రతినిధులు ఆమోదం తెలిపారు. అందులో భాగంగా ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజక వర్గానికి సంబంధించి అరకు వేలి మండలంలో కంటబంసుగూడ 106 నంబర్ పోలింగ్ బూత్కు అదనంగా 106ఎ బూత్ ను ఏర్పాటు చేసి 1065 మంది ఓటర్లను కలిశారు. పాడేరు మండలంలోని సుంద్రుపుట్టు పాటశాలలో గల 109ఎ బూత్ను ఏర్పాటు చేసి 805 మంది ఓటర్లను కలిపారు. అదేవిధంగా, సుంద్రుపుట్టులో 109 పాఠశాలలో పోలింగ్ బూత్ నిర్వహించనున్న తరగతి గది మార్పు, కొయ్యూరులో 117 నంబర్ గల పోలింగ్ బూత్ కొయ్యూరు బదులుగా రాజేంద్రపాలెం అని తప్పుగా ఉన్నందున దానిని కొయ్యూరుగా మార్పు చేయటం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఓటర్ల నమోదు, సవరణలు, తొలగింపులు, ఆధార్ అనుసంధానం తదితర అంశాలపై అవగాహన పెంచుకొని ఓటర్లను చైతన్య పరచాలని, ఎన్నికల యంత్రాంగానికి సహకరించాలని డిఆర్ఓ కోరారు. నవంబర్ 23న డ్రాఫ్ట్ పబ్లికేషన్ ఉంటుందని, 23వ తేదీ నుండి డిసెంబర్ 09 మధ్య క్లైమ్స్, అభ్యంతరాలు స్వీకరిస్తారని, డిసెంబర్ 25న వాటిని పరిష్కరించటం జరుగుతుందని, తుది జాబితా 30న ప్రకటించటం జరుగుతుందని డిఆర్ఓ వివరించారు. ఈ సమావేశంలో వైఎస్సార్ సిపి తరుపున ఎస్.మంగలన్న దొర, టిడిపి తరుపున కే.వి సురేష్ కుమార్, కే.కృష్ణా రావు, సిపిఎం తరుపున పాంగి లక్కు, వి.ఉమా మహేశ్వర రావు, బిజెపి తరుపున పాంగి రాజా రావు, కే.కృష్ణా రావు, కే.ఆనంద రావు, కాంగ్రెస్ తరుపున వి.కృష్ణారావు, తహశీల్దార్, వి.త్రినాధరావు నాయుడు, పర్య వేక్షకులు నాగజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ పర్యటనకు మోదీకు నైతిక హక్కు లేదు: ఎస్ఎఫ్ఐ

పాడేరు, నవంబర్10,ప్రభాతవార్త




భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో గో బ్యాక్ నరేంద్ర మోదీ అంటూ విద్యార్థులు నినాదాలు చేస్తూ ఆందోళన చేశారు. ఈ భాగంగా నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ఎఫ్ఐ అల్లూరి జిల్లా కార్యదర్శి ప్రభు మాట్లాడుతూ విశాఖ పర్యటనకు నరేంద్ర మోదీకి వచ్చే కనీస నైతిక హక్కు లేదన్నారు. దేశంలో మొత్తంగా నూతన విద్య విధానాన్ని అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని, దాని ప్రభావం పాఠశాలలో, కళాశాలలో పడుతుందని, విద్య వ్యవస్థనే పూర్తిగా ప్రైవేటుపరం చేయటానికి నూతన విద్యా విధానాన్ని ముందుకు తీసుకొస్తున్నారని చెప్పారు. ఇందులో భాగంగానే ఆంధ్రాకు ప్రత్యేక హోదాతో ద్రోహం చేసి, ఉత్తరాంధ్ర విభజన హామీలు, విశాఖ రైల్వే జోన్, విశాఖ స్టీల్ ప్లాంట్ను ప్రైవేటుపరం చేస్తున్న వ్యక్తి కాళ్లు, విశాఖ వైపుకు అడుగులు వేసే హక్కు లేదని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు మత్యారాజు, మాణిక్యం పాల్గొన్నారు.

## బిర్సా ముండా జయంతి ఉత్సవాలను విజయవంతం చేయండి

### ఆదివాసి జేఏసీ జిల్లా కన్వీనర్ రామారావు దొర

పాడేరు, నవంబర్10, ప్రభాతవార్త



భగవాన్ బిర్సముండా వంటి ఎందరో త్యాగ పురుషులు త్యాగాలు చేయడం వలనే ఆదివాసులకు ప్రత్యేక సదుపాయాలు కల్పించబడ్డాయని, రాజ్యాంగంలో పొందుపరచిన హక్కులను అమలు చేయకుండా పాలకులు వాటిని కాలరాస్తున్నారని ఆదివాసి జేఏసీ ఉమ్మడి విశాఖ జిల్లా కన్వీనర్ రామారావు దొర విమర్శించారు. ప్రభుత్వాలు ఆదివాసుల సంక్షేమం కోసం కనీస ప్రయత్నం చెయ్యకపోగా బోయవాల్మీకి, నకిలీ బెంతు ఒరియా, మత్స్యకార కులాలను ఎస్టీ జాబితాలో చేర్పించి తెగల మనుగడను దెబ్బతీస్తున్నారని రామారావు దొర ఆవేదన వ్యక్తం చేశారు. వారి త్యాగాల స్ఫూర్తిగా ఆదివాసి హక్కులు పరిరక్షించుకోవడంతో పాటు ఆదివాసీ విద్యార్థులకు అవగాహన కల్పించడానికి ఇందిరాగాంధీ నేషనల్ సెంటర్ ఫర్ ఆర్ట్స్ విభాగ అధిపతి ప్రొఫెసర్ కే.అనిల్ కుమార్, ఢిల్లీ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.ఎం.కిషన్, సంస్కృత విభాగం కొరాపుట్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ బికే శ్రీనివాస్, విశ్రాంతి ఐఏఎస్ అధికారి డాక్టర్ తమర్భ బాబూరావునాయుడు పాల్గొని విద్యార్థులకు అవగాహన కల్పిస్తారని ఆదివాసి జాయింట్ ఎక్షన్ కమిటీ పిలుపునిస్తుంది. ఆదివాసి జేఏసీ కన్వీనర్ రామారావు దొర, జిఎస్యు జిల్లా అధ్యక్షులు సుమన్, జిఎస్యు జనరల్ సెక్రెటరీ బూడిదె మాధవరావు, కిషోర్, నాని, రవీంద్ర, ప్రభాకర్, డేవిడ్, రామకృష్ణ, సూరిబాబు వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ ఒక్కరికి ఆధార్ అప్డేట్ తప్పనిసరి

### తలారిసింగి సిపి హెచ్ స్కూల్లో ఆధార్ కేంద్రం ప్రారంభం

పాడేరు, నవంబర్10, ప్రభాతవార్త



2010/2016 మధ్య ఆధార్ పొందిన ప్రతీ ఒక్కరు వారి ఆధార్ కార్డులను తప్పనిసరిగా మార్చుకోవాలని పాడేరు తలారిసింగి సిపిహెచ్ స్కూల్ వద్ద ఇండోర్ స్టేడియంలో ఆధార్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని గిరిజన సంక్షేమశాఖ తలారిసింగి సిపిహెచ్ ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రిమలి జాన్ పిలుపునిచ్చారు. చైతన్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పెనుమాక రవికుమార్ ఆధ్వర్యంలో పాడేరు ఐటిడిఏ, తలారిసింగి సిపిహెచ్ స్కూల్ నందు గురువారం ఈ ఆధార్ ప్రత్యేక క్యాంపు రిమలి జాన్ మాస్టారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ పెనుమాక రవికుమార్ మాట్లాడుతూ పాడేరు డివిజన్లో ఆధార్ సేవలు అవసరం అని సుదూర ప్రాంతాల నుండి గిరిజనులు అనేకమంది ఆధార్ అప్డేట్ కోసం వచ్చి ఇబ్బందులు పడుతున్నారని అలాంటి వారికి పాడేరులో ఈ ఆధార్ కేంద్రం అవసరం అనే ఉద్దేశ్యంతో ఈ ఆధార్ క్యాంపును నిర్వహిస్తున్నామని విద్యార్థులు మహిళలు వృద్ధులు 2010 నుండి 2016 మధ్య ఆధార్ పొందిన వారు తప్పనిసరిగా ఈ ఆధార్ అప్డేట్ చేసుకోవాలని ప్రభుత్వ నిబంధనలు ప్రకారం ఈ ఆధార్ సేవలు చైతన్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పాడేరులో నిర్వహిస్తున్నామని ఆధార్లో పుట్టిన తేదీ, చిరునామా మార్పు, పేరులో తప్పులు ఉన్నా సరిచేసుకోవచ్చని కొత్త ఆధార్ కార్డులు కూడా చేసుకోవచ్చని రవికుమార్ అన్నారు. ఈ ఆధార్ సేవలు ప్రతీ ఒక్కరూ వినియోగించుకోవాలన్నారు. సిపిహెచ్ పాఠశాల ఉపాధ్యాయులు రాంబాబు ఆధార్ ఆపరేటర్ సూర్యనారాయణ 10 తరగతి విద్యార్థులు పాల్గొన్నారు.

## ఐకమత్యంతో సమస్యలను పరిష్కరించుకుందాం

అరకులోయ, నవంబర్ 10, ప్రభాతవార్త



ప్రజాస్వామ్య దేశంలో కీలక పాత్రవహిస్తూ, సమాజ సేవకు అంకితమవుతున్న పాత్రికేయులు సమస్యలను ఐకమత్యంతో పరిష్కరించుకుందామని ఏపీయూడబ్ల్యూజే అరకు ప్రెస్క్లబ్ అధ్యక్షులు ఎల్విబి వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం స్థానిక అక్షర ఇన్ సమావేశ మందిరంలో అరకులోయ మండలానికి చెందిన ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులతో అరకు ప్రెస్క్లబ్ కార్యదర్శి రావుపల్లి రవి అధ్యక్షతన ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎల్వి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పాత్రికేయ సోదరు లందరూ ఐకమత్యంతో సమస్యలను పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు. చిన్న పెద్ద అనే తారతమ్యాలు లేకుండా సమాజ సేవకు పాల్పడాలన్నారు. వృత్తి ధర్మంలో చిత్తశుద్ధితో పనిచేసి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని చెప్పారు. ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా నిలిచి ఆదర్శనీయమైన, విలువలతో కూడిన సేవలు అందివ్వాలని అన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన రావుపల్లి రవి, సీనియర్ పాత్రికేయులు రమేష్, డేవిడ్, రామన్, సోమేష్, కొండ, కొల్లా రమేష్, హరిబాబు, భీమన్న, అనిల్, కుమార్, సంజీవ్, చంటి, ప్రణీత్, ఆనంద్, రామన్న, సంతోష్ తదితరులు మాట్లాడుతూ ఒకరు విమర్శలు చేసుకోకుండా సమాజంలో ఉన్నత సేవలు అందివ్వాలని కోరారు. అలాగే వార్త సేకరణలో ప్రజలకు ఉపయోగపడే మంచి వార్తలను సేకరించాలని చెప్పారు. అరకు ప్రెస్క్లబ్ ఉన్న పేరు ప్రఖ్యాతలను కాపాడుతూ ఐకమత్యంతో విలేకర్ల సమస్యలను పరిష్కరించుకోవడానికి కృషి చేద్దామని వారు తెలియజేశారు. ఇటీవల వర్షిపట్టులో కన్నుమూసిన ఏపీ యూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షులు, వర్షిపట్టు వార్త సీనియర్ పాత్రికేయులు పసుపులేటి రాము అరకు ప్రెస్క్లబ్ ఘన నివాళులర్పించింది. పాత్రికేయులు మోహన్, అప్పారావు, లెనిన్, దశ రథ్, జగదీష్, రాజు, గంగు నాయుడు, లెనిన్ రాజు, రాంబాబు, రామారావు, జగదీష్, లక్ష్మణ్, రమణ పాల్గొన్నారు.

## ప్రధాని రాష్ట్రానికి ప్రత్యేక హోదా ప్రకటించాలి : గిరిజన సంఘం డిమాండ్

పాడేరు, నవంబర్10, ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి స్పెషల్ స్టేటస్ ఇవ్వమని విశాఖ పర్యటనకు వస్తున్న ప్రధాని నరేంద్ర మోడిని కోరాలని గిరిజన సంఘం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరులో గురువారం గిరిజన సంఘం ఆఫీసు నందు గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు పాలిక లాక్కు మాట్లాడుతూ ఈ నెల 11, 12వ తేదీలలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విశాఖలో పర్యటించను న్నారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం మోడీజీ గో బ్యాక్ నినాదం చేశారు. రాష్ట్రానికి స్పెషల్ స్టేటస్ ఇస్తానని, రైల్వే జోన్ కల్పిస్తానని హామీ ఇచ్చిన నరేంద్ర మోడీ అమలు చేయలేదన్నారు. నూతన అటవీ హక్కుల సంరక్షణ బిల్లును, జీవో నెంబర్ 3 రద్దు, నూతన విద్యా విధానాన్ని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరంగా చేయడం, ప్రజలపై అధిక ధరలు మోపడం, పెట్రోల్ డీజిల్ ధరలు విపరీతంగా పెంచి, గ్యాస్ పై సబ్సిడీ ఎత్తివేసి, ఆంధ్ర రాష్ట్ర పర్యటన చేయటం దానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఆహ్వానించడం వీటిపై సీఎం రేపు చర్చిస్తారో లేదో అన్నదానిపై ఆంధ్ర ప్రజానీకం ఎదురు చూస్తున్నారన్నారు. వ్యతిరేక విధానాలు వెంటనే రద్దు చేయాలని, స్టీల్ ప్లాంట్ ప్రైవేటైజేషన్, ఎల్ఐసి ప్రైవేటైజేషన్, బ్యాంకులు విలీనియం ఇవన్నీ చేస్తున్న నరేంద్ర మోడీ రాష్ట్రానికి వచ్చి ఏమి ఇవ్వబోతున్నారని ఇవన్నీ రద్దు చేస్తేనే రాష్ట్రంలో అడుగు పెటాలని గిరిజన సంఘంగా డిమాండ్, చేస్తూ గో బ్యాక్ నరేంద్ర మోడీ .. గో బ్యాక్ .. గో బ్యాక్ అంటూ నిరసనగా నినాదాలు చేశారు. యువతకు సంవత్సరానికి 5 లక్షల ఉద్యోగాలు, విదేశాల్లో ఉన్న నల్లధనాన్ని ప్రతి ఒక్క బ్యాంక్ అకౌంట్లో జమ చేస్తానని అబద్దాలాడిన నరేంద్ర మోడీ రాష్ట్రానికి రావటం, రాష్ట్రంలో నుంచి 25 మంది వైఎస్ఆర్ ఎంపీలు పార్లమెంట్లో స్పెషల్ స్టేటస్ కోసం, రైల్వే జోన్ కోసం ఇతర సమస్యలపై నిలదీయకపోవటం ఐదు కోట్ల ఆంధ్రులను మోసం చేస్తున్నట్టేన ని భవిష్యత్తులో తగిన గుణపాఠం చెప్పక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రభుదాసు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలు, ధూమపానంపై విద్యార్థులకు అవగాహన

పాడేరు, నవంబర్10, ప్రభాతవార్త



పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీ య సేవా పథకం ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ టూ ఆధ్వర్యంలో మత్తు పదార్థాలు, ధూమపానం గూర్చి విద్యార్థిని విద్యార్థులకు అవగాహన సదస్సు గురువారం నిర్వహించారు. దీనిలో భాగంగా మత్తు పదార్థాల విమోచన కేంద్రం,జిల్లా ఆసుపత్రి ఆధ్వర్యంలో డాక్టర్ సత్యారావు మాట్లాడుతూ మత్తుకు దూరంగా కుటుంబానికి దగ్గరగా ఉండాలని యువత చిన్న వయసు నుండి ధూమపానాలకు, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా.టి.ఎన్ రసూల్ మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, దీర్ఘకాలిక వ్యాధులకు గురికాకుండా పౌష్టికమైన ఆహారం తీసుకోవాలని సూచించారు. శాంతి కుమారి ఎన్టిసిపి సోషల్ వర్కర్ సీనియర్ అధ్యాపకులు డాక్టర్ వి.రమేష్ బాబు ఏ మురళీధర్ పి.కోటేశ్వరరావు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ జి.గౌరీ శంకరావు, రమేష్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

## అటవీ అమరవీరుల సంస్మరణ ర్యాలీ

పాడేరు, నవంబర్10, ప్రభాతవార్త



రాష్ట్ర అటవీ అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా అల్లూరి జిల్లా అటవీశాఖ డివిజనల్ అధికారి కె.వినోద్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం పాడేరు జిల్లా కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. డిఎఫ్ఓ కార్యాలయంలో నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ అంబేద్కర్ జంక్షన్ వరకు నిర్వహించారు. ఈ ర్యాలీలో రేంజ్ అధికారులు కె.శ్రీనివాసరావు, చంద్రశేఖర్, పి.శ్రీనివాసరావు, అటవీశాఖ అధికారులు, బీట్ ఆఫీసర్లు, సెక్షన్ ఆఫీసర్లు, గార్డులు, పాడేరు డివిజన్ పరిధిలో ఉన్న అటవీశాఖ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నాటు సారాపై ఉక్కుపాదం.. విక్రయిస్తే సహించేది లేదన్న ఎస్ఐ అప్పల సూరి

గూడెంకొత్తవీధి నవంబర్ 10 ప్రభాతవార్త



గూడెంకొత్తవీధి మండలంలో పెదవలస కాలనీలో సాయంత్రం సమయంలో జికెవిధి ఎస్ఐ అప్పలసూరి ఆధ్వర్యంలో సారా మీద పరివర్తన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ అప్పలసూరి మాట్లాడుతూ నాటుసారా వంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు గిరిజనులు మానుకోవాలని అన్నారు. నాటుసారా వండటం, విక్రయించడం చేస్తే కేసులు నమోదు అయితే ఒక సంవత్సరం పాటు జీవితం జైలు పాలవుతుందని నాన్ బెయిలబుల్ కేసుగా పరిగణించబడుతుందని అన్నారు. అలాగే గంజాయి పండించేవారు గంజాయి రవాణా చేసేవారు అటువంటి పనులకు సహకరించవద్దని వెంటనే మానుకోవాలని హెచ్చరించారు. ఈ సందర్భంగా మరిన్ని విషయాలు మాట్లాడుతూ బైకు మీద ప్రయాణం చేసే వాళ్ళు తప్పకుండా హెల్మెట్ ధరించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జీకే వీధి వైస్ ఎంపీపీ సప్పగెడ్డ ఆనందరావు, మహిళా పోలీస్ ప్రమీల వాలంటీర్స్ పోలీసు సిబ్బంది, గ్రామ ప్రజలు మహిళలు పాల్గొన్నారు.

## గాంధీ గ్రామపంచాయితీలో మెడికల్ క్యాంపు

చోడవరం, నవంబర్ 10 ప్రభాతవార్త



చోడవరం మండలం గాంధీ గ్రామపంచాయితీలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన కుటుంబ డాక్టర్ విధానంలో భాగంగా గురువారం మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చోడవరం ఎంపీపీ గాడి కాసులమ్మ గాంధీ గ్రామ్ సర్పంచ్ గాడి అప్పారావు, అలాగే వార్డు సభ్యులు డాక్టర్ మౌనిక హెల్త్ సూపర్వైజర్ శ్రీను గాంధీ గ్రామ్ ఐఎన్ఎం శ్రీదేవి, ఆశా కార్య కర్తలు గౌరీ అప్పలనరసమ్మ పాల్గొన్నారు. అలాగే గ్రామ ప్రజలు సుమారు 250 మందికి బీపీ షుగర్ థైరాయిడ్ వంటి పరీక్షలు నిర్వహించారు.

## ప్రధాని సభకు ముమ్మర ఏర్పాట్లు

చోడవరం నవంబర్ 10 ప్రభాతవార్త



ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఈనెల 12న విశాఖపట్నం వస్తున్న సందర్భంగా చోడవరం నియోజకవర్గం నుండి వైఎస్సార్ సిపి శ్రేణులను తరలించేందుకు ముమ్మరంగా ఏర్పాట్లు చేశారు. దీనిలో భాగంగా చోడవరం పంచాయితీలో చోడవరం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అనకాపల్లి జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు కరణం ధర్మ శ్రీ వార్డుల వారీగా సుడిగాలి పర్యటన చేసి సమీక్షించారు. ప్రతి వార్డు నుండి 100 మంది తక్కువ లేకుండా బయలుదేరాలని పిలుపునిచ్చారు. చోడవరం నియోజకవర్గం నుండి అత్యధిక సంఖ్యలో బయలుదేరి మన నియోజవర్గం ముందుండాలని పార్టీ శ్రేణులను ఉత్తేజపరిచారు. ఈ కార్యక్రమంలో ఏడువాకు సత్యారావు, న్యాయవాది డేవిడ్, ఓరుగంటి నెహ్రూబాబు, మారిశెట్టి శ్రీకాంత్, జ్యోతుల రమేష్, కందర్ప మాధురి శంకర్, బొడ్డు శ్రీరామ మూర్తి, వైవి శ్రీనివాస్, పుట్రేవు శ్యాంసుందర్, ప్రసాద్, దేవరపల్లి సత్య, బుల్లెట్ వెంకటేష్ గూనూరు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములకు సద్ది ఏర్పాటు

పాడేరు, నవంబర్10, ప్రభాతవార్త



కార్తీక మాసోత్సవాల్లో భాగంగా పాడేరు శ్రీ ఉమా నీలకంటేశ్వర స్వామి వారి ఆలయంలో గురువారం రాత్రి అయ్యప్ప స్వామి మాల ధారణ చేసిన స్వాములకు ఆలయ కమిటీ ధర్మకర్త కొట్టగుళ్లి సింహాచలంనాయుడు ఆధ్వర్యంలో సద్ది (టిఫిన్) ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్వాములు ప్రత్యేక పూజా కార్యక్రమాలు అయ్యప్ప స్వామి భక్తి పాటలను శరణుఘోష చెబుతూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురుస్వామి వెయ్యాకుల సత్యనారాయణ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి పూజలు చేశారు. అనంతరం గురుస్వాములకు ఆలయ ధర్మ కర్త సింహాచలంనాయుడు ఆధ్యాత్మిక భక్తి బృందం సభ్యులు ఉప్పల వెంకట రత్నం, బాలన్న, కొట్టగుళ్లి పోతురాజు, కొట్టగుళ్లి రామారావు, సత్యవరపు సోమరాజు, సిద్దినాతి కొండలరావు, వ్యవసాయ శాఖ ఎడి శ్రీనివాసరావు తదితరులు ఘనంగా సత్కరించారు. ఈ స్వాముల పూజా కార్యక్రమంలో పాడేరు పట్టణంలో ఉన్న అయ్యప్ప స్వాములు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అంతర్జాతీయ వాసవి క్లబ్బు అధ్యక్షురాలిగా గాయత్రిదేవి ఏకగ్రీవం

### అధ్యక్ష పదవి చేపట్టిన తొలి మహిళ -అభినందిస్తున్న విశాఖ జిల్లా వాసులు

మాడుగుల నవంబర్ 10 ప్రభాతవార్త



సమాజంలో సేవా దృక్పథంతో ముందుకు నడుస్తూ అన్ని వర్గాల నుంచి అభినందనలు పొందుతున్న అంతర్జాతీయ వాసవి క్లబ్కు తొలి మహిళ అధ్యక్షురాలుగా పాలకుర్తి గాయత్రి దేవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 2023 సంవత్సరానికి గాను ఈమె అంతర్జాతీయ అధ్యక్షులుగా వ్యవహరిస్తారు. ఈ మేరకు గురువారం విజయవాడలో జరిగిన అంతర్జాతీయ అధ్యక్షుని ఎన్నిక నామినేషన్ ప్రక్రియలో గాయత్రీ దేవి నామినేషన్ ఒకటే దాఖలు కావడంతో ఇంచుమించుగా ఆమె ఎన్నిక ఖరారు అయినట్టే. ప్రస్తుతం అంతర్జాతీయ అధ్యక్షునిగా వ్యవహరిస్తున్న పాత సుదర్శన్ పదవీకాలం ఈ ఏడాది డిసెంబర్ 31తో ముగుస్తున్న నేపథ్యంలో మరల కొత్త అధ్యక్షుని ఎన్నిక ప్రక్రియ ప్రారంభించారు. ఏడాది డిసెంబర్లో హైదరాబాదులో జరగనున్న అంతర్జాతీయ వాసవి సమ్మేళనంలో గాయత్రి దేవి పేరు అధికారికంగా ప్రకటిస్తారు. ఏపీ విజయవాడకు చెందిన ఈమె గత 22 సంవత్సరాలుగా వాసవి మూమెంట్లో పనిచేస్తున్నారు. ఈమె భర్త పాలకుర్తి ప్రకాష్ ఫిల్మ్ ఎగ్జిబిటర్గా ఉన్నారు. ఇక నూతన అధ్యక్షురాలు గాయత్రి పూర్వపరాలు పరిశీలిస్తే ఈమె 2000 సంవత్సరంలో వాసవి క్లబ్ లో చేరారు. తదుపరి 2003 నుంచి 25 వరకు చార్టర్ ప్రెసిడెంట్ గా పని చేశారు. తదుపరి 2005లో డిప్యూటీ గవర్నర్గా 2006లో అంతర్జాతీయ కోఆర్డినేటర్గా 2007 డిప్యూటీ గవర్నర్ అడ్మినిస్ట్రేషన్ 2008లో మొట్టమొదటి మహిళా గవర్నర్గా పనిచేశారు. 2009 నుంచి 15 వరకు అంతర్జాతీయ స్థాయిలో వివిధ హోదాల్లో పనిచేశారు. తదుపరి 2016లో అంతర్జాతీయ తొలి మహిళ కోశాధికారిగా 2020లో అంతర్జాతీయ ఎగ్జిక్యూటివ్ ఉపాధ్యక్షులుగా 2002లో ఎగ్జిక్యూటివ్ ఉపాధ్యక్షులుగా పనిచేసే ఎన్నో అవార్డులు సొంతం చేసుకున్నారు. వాసవి క్లబ్బుకు ఆమె అందిస్తున్న సేవలను పలువురు కొనియాడారు. అంతర్జాతీయ వాసవి క్లబ్ అధ్యక్షురాలుగా ఏకగ్రీవంగా ఎన్నికైన గాయత్రి దేవికి ఉమ్మడి విశాఖ జిల్లా వాసవి క్లబ్బులు అభినందనలు తెలియజేశారు. జిల్లా గవర్నర్ శ్రీనివాస్తో పాటు నూతన గవర్నర్గా బాధ్యతలు చేపట్టిన వరహాలు బాబు, అంతర్జాతీయ కోఆర్డినేటర్ ఎస్ శ్రీనివాసరావు, అభినందనలు తెలియజేశారు.

## నిరుపేద కుటుంబానికి చేయూత

పద్మనాభం, నవంబర్ 10 ప్రభాతవార్త



విశాఖపట్నం జిల్లా పద్మనాభం మం డలం పద్మనాభం గ్రామానికి చెం దిన నిరుపేద యువకుడు ధమ రసింగి పద్మనాభ స్వామి వయసు 25 సం.లు అకాల మరణం చెం దడం వలన పద్మనాభం గ్రామంలో ఉన్న శ్రీ అనంత పద్మనాభ స్వామి యూత్ సంఘం రూ.15000 లను సేకరించి మృతిని తల్లి ధమర సింగి రాములమ్మకు అందజేశారు. ఈ దాతృత్వ కార్యక్రమంకు పద్మనాభ గ్రామనివాసి కార్ల శ్రీనివాస్ కృషితో యువకులు స్పందించి మానవత్వాన్ని చాటుకున్నారు.

## ఉచిత కుట్టు శిక్షణా కార్యక్రమం

భీమునిపట్నం, నవంబర్ 10, ప్రభాతవార్త



స్థానిక కలిగొట్ల స్నిగ్ధశ్రీదేవి ఫౌండేషన్ వారి సేవా కార్యక్రమాల్లో భాగంగా పేద మహి ళలకు ఉచితంగా అందిస్తున్న కుట్టు శిక్షణా కార్యక్రమంలో భాగంగా గురువారం 8వ ఉచిత కుట్టు శిక్షణ బ్యాచ్, ఫౌండేషన్ చైర్మన్ కలిగొట్ల శ్రీరామ్ వారి చేతుల మీదుగా ప్రారంభించారు. కలిగొట్ల శ్రీరామ్ మాట్లాడు తూ ఉచిత కుట్టు శిక్షణలో ఇప్పటి వరకు 500 మందికి పైగా మహిళలు ఉపాధి పొందారన్నారు. ఎవరైనా ఆసక్తిగల మహిళలు ఉచితంగా అందిస్తున్న ఈ శిక్షణలో చేరవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు గంధ రాము, వి.లక్ష్మణ్రావు, నరసింగరావు, ఎన్.అశోక్ పాల్గొన్నారు.

## తగరపువలస ఆర్టీసీ సిటీ బస్సుల సమస్య పరిష్కారం

భీమునిపట్నం, నవంబర్ 10, ప్రభాతవార్త

గత కొన్ని సంవత్సరాలుగా ఆర్టీసీ సిటీ బస్సులు టైముకు రాక ఉదయం పూట ఉద్యోగస్తులు విద్యార్థులు చాలా ఇబ్బంది పడుతున్నారు. ఈ సమస్యని విశాఖ పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ సెక్రెటరీ పిట్ట సురేష్కి స్థానికులు తెలియజేశారు. వెంటనే మద్దిలపాలెం డిపో మేనేజరుకి కంప్లైంట్ పెట్టడం జరిగింది. వెంటనే స్పందించిన డిపో మేనేజర్ ఉదయం 6 గంటలకి డిపో అసిస్టెంట్ మేనేజర్ని తగరపవలస పంపించడం జరిగింది సిటీ బస్సు డ్రైవర్ల నిర్లక్ష్యాన్ని గుర్తించిన డిపో మేనేజర్ వచ్చిన ప్రతి బస్సు టైమింగ్స్ అడిగి తెలుసుకుని వారికి రైట్ టైంకి బస్సులు రావాలని సూచించారు. అలాగే ఆర్టీసీ ఉద్యోగిని బస్సుల టైం వేళలు తెలియజేయడానికి ఒక ఉద్యోగస్తుడిని నియమించారు. ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ సెక్రటరీ పిట్టా సురేష్, విశాఖపట్నం జిల్లా రాజేష్ స్థానికులు పాల్గొన్నారు. ఈ విషయంపై కృషి చేసినందుకు సురేష్కి స్థానికులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## రంగా మిత్రమండలి మండల అధ్యక్షులుగా ముద్దా

నక్కపల్లి, నవంబర్ 10 ప్రభాతవార్త



ఏపీ, తెలంగాణ రాష్ట్రాల రాధా రంగా మిత్రమండలి చారిటబుల్ ట్రస్టు నక్కపల్లి మండల శాఖ అధ్యక్షులుగా నక్కపల్లి పట్టణానికి చెందిన విద్యా వంతుడు ముద్దా త్రినాధరావును రాష్ట్ర నాయకత్వం ఎంపిక చేస్తూ ప్రకటించింది. ఈ మేరకు ముద్దా త్రినాధరావుకు రాష్ట్ర అధ్యక్షులు పన్నాస పూర్ణ చంద్రరావు (కాళ్లపాలెం బుజ్జి) నియోజకపత్రాన్ని అంద జేశారు. రంగా మిత్ర మండలిలో పనిచేయడం అదృష్టమని ఛారిటబుల్ ట్రస్టు ద్వారా సేవలందిస్తామని త్రినాధరావు గురువారం తెలిపారు.

## గంజాయి నిందితుల అరెస్ట్ ... రిమాండ్కు తరలింపు

నక్కపల్లి, నవంబర్ 10 ప్రభాతవార్త




సినీ ఫక్కీలో పోలీసులు కళ్లు కప్పి గంజాయిని తరలిస్తున్న ఐదుగురు నిందితులను గురువారం అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించినట్టు ఎస్ఐ గుర్జు శిరీషా తెలిపారు. బుధవారం ఉదయం ఒక బొలోరా వాహనంలో 180 కిలోల గంజాయిని తరలించేటట్టు, ఎవ్వరికీ అనుమానం రాకుండా ఎస్కార్ట్గా మరో వాహనాన్ని ఉపయోగించి చివరికి వేంపాడు టోల్ప్లాజా వద్ద గం జాయి మూటలను వాహనాలతో పోలీసులకు పట్టుబడిన విషయం పాఠకులకు తెలిసిందే. బో లోరా వాహనంలో ఉన్న డ్రైవర్ వడిసెల సంతోష్కుమార్, బొప్పా దేముడులతో పాటు ఎస్కార్ట్ కారులో ప్రయాణిస్తున్న దేవర గంగరాజు సైపరెడ్డి శ్రీను, గండిబోయిన రాజ్కుమార్లు తప్పిం చుకునే ప్రయత్నం చేయగా శిరీషా ఆధ్వర్యంలో సిబ్బంది మాటు వేసి పట్టుకున్న సంఘ టన. విచారణ అనంతరం ఐదుగురుని అరెస్ట్ చేసి సిఐ జి.నారాయణరావు ఆధ్వర్యంలో రిమాండ్కు తరలించినట్టు ఎస్ఐ తెలిపారు. హెచ్సి నర్సింగరావు, శ్రీకాకుళం శ్రీనివాసరావు, బంగారిలు ఉన్నారు.

## కొనసాగుతున్న మత్స్యకారుల శాంతియుత ధర్నా

### పక్కా బ్యానర్ గోడ ఏర్పాటు

నక్కపల్లి, నవంబర్ 10 ప్రభాతవార్త




సముద్రంలోనికి ఔషధ పరిశ్రమ అదనపు పైపులైన్లు నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ గత 346 రోజులుగా మత్స్యకార జెఏసి చేస్తున్న శాంతియుత ధర్నాకి పక్కాగా బ్యానర్ కోసం రక్షణగోడ నిర్మించారు. తరుచూ బ్యానర్లు చింపివేస్తున్న తరుణంలో పక్కాగా నిర్మించి వాల్రైట్స్ వ్రాయించామని మత్స్యకార నాయకులు చెబుతున్నారు. గురువారం ధర్నా శిబిరాన్ని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, మండల కన్వీనర్ ఎం.రాజేష్లు సందర్శించి న్యాయం జరిగేంతవరకు పోరాటం చేస్తామని మీకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. 346వ రోజు ధర్నాలో వేట చేసి చేపలు పడని వలతో నిరసన తెలుపుతున్న పిక్కి గంగరాజు, గోసలస్వామి, మైలపల్లి మహేష్ బాబు, కోడా కాశీ, చేపల రామకృష్ణ, కాశీ తాతాజీ, కొత్వాల కాశీలు పాల్గొన్నారు.

## రెవెన్యూ భూముల రీ సర్వేను ఉపయోగించుకోండి

### మండల సమావేశంలో డిటి నీరజావినతి

నక్కపల్లి, నవంబర్ 10 ప్రభాతవార్త



మండలంలోని భూముల రీ సర్వేను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని, ఈ రీ సర్వేను మొదటి విడత, రెండో విడత ఎంపికైన గ్రామాల రైతులు ఉపయోగించుకోవాలని, డిప్యూ టీ తహశీల్దార్ నీరజ కోరారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి ఏనుగుపల్లి రత్నం అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆమె రీ సర్వేకు సంబంధించి పలు సూచనలు చేశారు. ఇప్పటికే మండలంలోని రమణయ్యపేట రీ సర్వే పూర్తయ్యిందని, అక్కడ రైతులు సహ కరించారని, రెండో విడతలో ఆరు గ్రామాలు తహశీల్దార్ సుబ్రహ్మణ్యం శాస్త్రి ఆధ్వర్యంలో విడతలో ఆరు గ్రామాలు తహశీల్దార్ సుబ్రహ్మణం శాస్త్రి ఆధ్వర్యంలో ఎంపిక చేశారని, న్యాయం పూడి, జిజెపురం, ఉద్దండపురం, సిహెచ్బి అగ్రహారం, రేబాక, గునుపూడి, గ్రామాలున్నాయని, రైతులు ప్రజాప్రతినిధులు సహకరించాలని సూచించారు. జెడ్పీటీసీ గోసల కాసులమ్మ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి దెందుకూరి సీతారామరాజు, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, అదనపు ఉపాధ్యక్షులు, వెలగా ఈశ్వరరావులు ఉన్నారు.

శ్రీకాకుళం విజయనగరం
పార్వతీపురం మన్యం
25 Glorious years
వార్త
శుక్రవారం, 11 నవంబర్ 2022

## ప్రధాని పర్యటనకు ప్రభుత్వం తరపున స్వాగత ఏర్పాట్లు



**ఆమదాలవలస, నవంబర్ 10 ప్రభాతవార్త :** ఈ నెల 12న భారత ప్రధాని నరేంద్ర మోడీ విశాఖపట్నంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు హాజరు కానున్నారని, కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందని స్థానిక శాసనసభ్యులు, ఎపి శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. రూ.12 వేల కోట్లతో వివిధ పనులకు శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించనున్నారని తెలిపారు. గురువారం మండల కేంద్రంలో స్పీకర్ క్యాంపు కార్యాలయంలో పొందూరు మండలంలో గల ఎంపిపి, జెడ్పీటిసి, మండల పార్టీ అధ్యక్షులు, పిఎసిఎస్ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ చైర్మన్, వివిధ కార్పోరేషన్ డైరెక్టర్లు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. పొందూరు మండలంలో ప్రతి గ్రామ సచివాలయం నుంచి ప్రధాని హాజరయ్యే కార్యక్రమానికి పార్టీ కేడర్ విశాఖపట్నంకు తరలి వచ్చేలా చూడల్సిన బాధ్యతను మండల, గ్రామస్థాయి నేతలు తమ భుజస్కందాలపై వేసుకోవాలని కోరారు. ప్రధాని నరేంద్రమోడీ మొట్టమొదటిసారిగా ఉత్తరాంధ్ర విశాఖ పర్యటనలో భాగంగా సుమారు 12వేల కోట్లతోవివిధ శంకుస్థాపన కార్యక్రమాలు చేపట్టబోతున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రధానమంత్రికి గౌరవించుకునేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఏర్పాటు చేయబోయే భారీ బహిరంగ సభను విజయవంతం అయ్యేలా క్యాడర్ సమాయత్తం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్, ఎంపిపి ప్రతినిధి కిల్లి నాగేశ్వరరావు, జెడ్పీటిసి లోలుగు కాంతారావు, మండల పార్టీ అధ్యక్షులు పప్పల రమేష్‌కుమార్, పిఎసిఎస్ అధ్యక్షులు కొంచాడ రమణమూర్తి, పట్టణ పార్టీ అద్యక్షులు గాడు నాగరాజు, స్థానిక సర్పంచ్ రేగిడి లక్ష్మి, కాపు కార్పోరేషన్ డైరెక్టర్ కిల్లానా సూర్యారావు, మార్కెట్ కమిటీ అధ్యక్షులు బాడాన సునీల్, మండల పార్టీ మహిళా అద్యక్షురాలు తమ్మినేని కృష్ణకుమారి, మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు గుడ్ల మోహన్, వైఎస్సార్ పార్టీ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు,నాయకులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం జాతీయ ప్రధానకార్యదర్శిని కలసిన నిమ్మక



**పాలకొండ, నవంబర్ 10 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌బాబును పాలకొండ నియోజకవర్గ ఇన్‌చార్జి నిమ్మక జయక్రిష్ణ మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం వుండవల్లిలో నారా లోకేష్‌బాబు గృహంలో కలుస్తూ పాలకొండ నియోజకవర్గ పరిస్థితులు, పార్టీ విషయాలపై చర్చించారు. ఈ సందర్భంగా పాలకొండ పర్యటనకు రావాలని వినయపూర్వకంగా కోరారు. త్వరలో తాను పాలకొండ నియోజకవర్గం పర్యటిస్తానని లోకేష్‌బాబు హామీనిచ్చారని నిమ్మక తెలిపారు. రానున్న ఎన్నికల్లో పార్టీ విజయమే ధ్యేయంగా పనిచేయాలని లోకేష్‌బాబు ఆదేశించినట్టు వెల్లడించారు.

## శభాష్... మణికంఠ, నరేష్

### – రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తా చాటాలి – సర్పంచ్ పూడి లక్ష్మణరావు



**కవిటి, నవంబరు 10 ప్రభాతవార్త :** శభాష్ మణికంఠ, నరేష్, అవినాష్ లంటూ కవిటి మేజర్‌పంచాయితీ సర్పంచ్ పూడి లక్ష్మణరావుతోపాటు పలువురు గ్రామ పెద్దలు షటిల్ బాట్మెంటెన్ అలానే సాఫ్ట్ బాల్‌లో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన కవిటి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విధ్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈమేరకు గురువారంనాడు కవిటి ప్రభుత్వ ఉన్నతపాఠశాల ఆవరణలో నవంబరు 7,8వ తేదీలలో శ్రీకాళంజిల్లా కేంద్రంలో జరిగిన షటిల్ బాట్మెంటెన్‌లో అండర్–13లో బెందాళం మణికంఠ అలానే అండర్–17లో పొల్లాయి నరేష్‌తోపాటు సాఫ్ట్‌బాల్‌లో పండి అవినాష్‌లు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి త్వరలో గుంటూరులో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. దీంతో గురువారం ప్రభుత్వ ఉన్నతపాఠశాల ఆవరణలో వారికి అభినందసభ జరిగింది. ఈ సందర్భముగా సర్పంచ్ పూడి లక్ష్మణరావు మాట్లాడుతూ మరింత ఉత్తమ ప్రతిభ కనబరిచి మీ ముగ్గురు జాతీయస్థాయి పోటీలకు ఎంపికై కవిటి ఉద్ధానం కీర్తి ప్రతిష్టలు దశదిశలా వ్యాపింప జేయాలని తెలిపారు. ఈ కార్యక్రమములో కమిటీ చైర్మన్ మెగులిపురి క్రిష్ణారావు, గ్రామపెద్దలు పొల్లాయి లక్ష్మణమూర్తి,పిన్నింటి జైరామ్,ప్రదానోపాధ్యాయులు బెందాళం మల్లేశ్వరరావు, జానకిరావు, నెయ్యిల విశ్వనాథంలతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 12న ఉచిత మెగా వైద్య శిబిరం



**మందస, నవంబర్ 10 ప్రభాతవార్త :** మండలంలో హరిపురం–బాలిగాం జంక్షన్‌లో ఉన్న ఆదిత్య జూనియర్ అండ్ డిగ్రీ కళాశాలలో 12వ తేదీ శనివారం ఉచిత కంటి మెగా వైద్య శిబిరం గాయత్రి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరుగుతుందని ప్రిన్సిపాల్ ప్రవీణ్ మరియు హరిప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎల్.వి.ప్రసాద్ వైద్య విజ్ఞాన సంస్థ విశాఖపట్నం, చిన్నజీయర్‌స్వామి వికాస తరంగణి వారు హాజరవుతారని వ్యాపారవేత్త, గాయత్రి చారిటబుల్ ట్రస్టు చైర్మన్ కవిటి కన్నారావు తెలిపారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని హరిపురం, చుట్టుప్రక్కల గ్రామల ప్రజలు వినియోగించు కోవాలని ఆదిత్య ప్రజలు వినియోగించుకోవాలని ఆదిత్య కళాశాల యాజమాన్యం తెలిపింది.

## ఉపాధి పనులు గుర్తింపునకు గ్రామసభలు



**వీరఘట్టం, నవంబర్ 10 ప్రభాతవార్త :** ఉపాధిహామీ పథకంకు సంబంధించి 2023–24 సంవత్సరానికి సంబంధించి పనులు గుర్తించేందుకు ఎపిఓ జి.సత్యం నాయుడు ఆధ్వర్యంలో గురువారం వీర ఘట్టం, విక్రమపురం, గడగమ్మ గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. వీరఘట్టంలో 74 పనులకు 3 కోట్ల 74 లక్షలు, విక్రమపురంలో 39 పనులకు 96లక్షలు, గడగమ్మలో 24 పనులకు 1కోటి 58లక్షలు రూపాయలు వెచ్చించనున్నట్లు ఎపిఓ తెలిపారు. ఉపాధిహామీ పథకం ద్వారా గుర్తించిన పనులను చేపట్టి తద్వారా ఆర్థికంగా నిలదొక్కుకోవాలని అన్నారు. మొత్తం 137 పనులకు 6 కోట్లు 28లక్షలు రూపాయలతో అంచనా వేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పురిటి గౌరమ్మ, ఇఓ రామచంద్రరావు, మాజీ సర్పంచ్ మాచర్ల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## భావనపాడు సొసైటీ అధ్యక్షులుగా ఆదినారాయణ



**సంతబొమ్మాళి, నవంబర్ 10 ప్రభాతవార్త :** సంతబొమ్మాళి మండలం మత్స్య పారిశ్రామిక సహకార సంఘ అధ్యక్షులుగా గొరకల ఆదినారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల అధికారిగా శ్రీకాకుళం జిల్లా సంతోష్‌కుమార్ ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్‌లు, సైని గురువులు పోతయ్య, కోపరేటివ్ సొసైటీ మాజీ అధ్యక్షులు సిర్ల ప్రకాష్, స్థానిక సర్పంచ్ మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ ఎన్నికల్లో అధ్యక్షులు ఆదినారాయణతో పాటు ఉపాధ్యక్షులుగా కారడ పోలయ్య, కార్యదర్శిగా బత్తిని ఫకీరు, మరో ఆరుగురు డైరెక్టర్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో మత్స్యకారులు, పెద్దలు,యువకులు ఏకమై సజావుగా నిర్వహించారు. రానున్న రోజుల్లో ఈ సొసైటీని ముందుకు నడిపించడానికి మేము సిద్ధంగా ఉన్నామని కొత్తగా ఎంపికైన అధ్యక్షులు ఆదినారాయణ వెల్లడించారు. ఆయనతోపాటు మరో 8 మంది సభ్యులు చేదోడు వాదోడుగా ఉండి ఈ ఐదేళ్ల మత్స్యకారుల అభివృద్ధికోసం కృషి చేస్తామని సభలో వెల్లడించారు.

## జీసీ హోమ్ తనిఖీ చేసిన చైల్డ్ వెల్ఫేర్ కమిటీ



**నరసన్నపేట, నవంబర్ 10 ప్రభాతవార్త :** నరసన్నపేటలో బీద విద్యార్థులకు ఆశ్రయం కల్పిస్తున్న గోఖలే శిశు సదనాన్ని (జీసీ హోమ్)ను గురువారం జిల్లాస్థాయిలో పనిచేస్తున్న ప్రభుత్వ సంస్థ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ (సిడబ్ల్యుసి) తనిఖీ చేసింది. ఈ మేరకు కమిటీ అధ్యక్షురాలు యు.శ్రీలక్ష్మి సభ్యులు వి.రమణమూర్తి, యం.గన్నెప్పడు తనిఖీ చేశారు. కేంద్ర ప్రభుత్వానికి చెందిన ఎన్‌సిపిసిఆర్ నిబంధనలు ప్రకారం హోం అందిస్తున్న సేవలపై సమీక్షించారు. హోం ద్వారా విద్యార్థులకు లభిస్తున్న సేవలు సౌకర్యాలు, ఇతర అంశాలపై చర్చించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ మేరకు హోంలో వసతి, ఇతర సౌకర్యాలు మెరుగ్గా ఉన్నందున మరింత మంది విద్యార్థులను జాయిన్ చేసుకుని సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జీసీ హోమ్ చైర్మన్ సదాశివుని కృష్ణ, వార్డెన్ రవీంద్రనాథ్, సాహుల్ తనిఖీ బృందానికి అవసరమైన సమాచారం అందించారు.

## ఈ ఏడాది చెరుకు మద్దతు ధర రూ.2,980లు



**రేగిడి, నవంబర్ 10 ప్రభాతవార్త :** ఈ ఏడాది చెరుకు టన్ను మద్దతు ధర రూ.2,980లు అని సంకిలి ఇఐడి ప్యారి షుగర్స్ అసోసియేట్ ఉపాధ్యక్షులు ఎ.నాగేశ్వరెడ్డి ప్రకటించారు. ఈ మేరకు గురువారం సంకిలి ప్యారి చక్కెర కర్మాగార సమావేశ మందిరంలో స్థానిక విలేకర్లతో మాట్లాడారు. ఈ ఏడాది 5500 ఎకరాల మొక్క తోటలు, 8,350 ఎకరాలు మమ్ము తోటల పంటలకు సంబంధించి చెరకు క్రషింగ్ 5లక్షల 85 వేల మెట్రిక్ టన్నులు ఆడేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. రైతులు పెట్టుబడి దృష్టిలో ఉంచుకుని భారీ రాయితీలు ప్రకటించారు. 2022 అక్టోబర్ 1 నుంచి 2023 ఏప్రిల్ 30 వరకు మధ్యకాలంలో మామూలు పద్ధతిలో చెరకు నాటినరైతులకు ఎకరానికి 8వేలు రూపాయలు ఇవ్వనున్నట్లు తెలిపారు. వీరితో పాటు కేన్ ఎంజిఎం రమేష్‌కుమార్‌రెడ్డి, ఎజిఎం కేన్ కిల్లి అప్పారావు తదితరులు ఉన్నారు.

## జగనన్న పట్టా ఇచ్చారు... లేఅవుట్ మరిచారు



**హిరమండలం, నవంబర్ 10 ప్రభాతవార్త :** ఎట్టకేలకు జగనన్న పట్టా ఇచ్చారు కాని స్థలం నేటికి లబ్ధిదారులకు చూపించడం లేదు. హిరమండలం మేజర్ పంచాయతీ లోని సంతతోట దిబ్బ వంశధార నది ఒడ్డున 80 మందికి ఇక్కడ పట్టాలు ఇచ్చారు. అయితే 3 సంవత్సరాలు అయినప్పటికీ ఆ స్థలంలో లేఅవుట్ వేయక లబ్ధిదారులకు స్థలాలు అప్పగించకపోవడంతో లబ్ధిదారులు లబోదిబోమంటున్నారు. నియోజకవర్గంలో జగనన్న కాలనీలు కూడా ఎక్కడ నిర్మితం కావడం లేదు. అయితే ఈ నియోజకవర్గంలో జగనన్న కాలనీకి నోచుకోలేదా, ఇంకో ఏడాదిన్నరలో ఎన్నికలు జరుగనున్నాయి. స్థలాలు అందజేయని వారికి స్థలాలు అందజేసి జగనన్న కాలనీపై కూడా ప్రజాప్రతినిధులు, రెవెన్యూ అధికారులు దృష్టి సారించి లబ్ధిదారులను ఆదుకోవాలని పలువురు కోరుకుంటున్నారు.

## 13 వరకు పిఎస్‌జెవై ఈశ్రమ్ కార్డుల నమోదుకు గడువు



**సంతకవిటి, నవంబర్ 10 ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పిఎంజెఎస్‌బివై, పిఎంఎస్‌బివై ఈ–శ్రమ్ కార్డుల నామోదుకు మరో మూడురోజులు గడువు ఉందని ఎంపిడిఓ రఘునాథ ఆచారి అన్నారు. గురువారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో సోషల్ వెల్ఫేర్ అసిస్టెంటలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించి వీటి నమోదును వేగవంతం చేయాలని చెప్పారు. సంక్షేమ పథకాలు ప్రతి అర్హత గల ఇంటికి అందేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు.పట్టభద్రుల ఓటర్ల నమోదుపై దృష్టి సారించాలని అన్నారు.

## సుడిదోమ నివారణ యాజమాన్య పద్ధతులు పాటించాలి

### – మండల వ్యవసాయాధికారి దానకర్ణుడు



**మెళియాపుట్టి, నవంబర్ 10 ప్రభాతవార్త :** మండలంలో వరి పొలాల్లో సుడిదోమ అక్కడక్కడా వ్యాపించి ఉందని వ్యవసాయాధికారి దానకర్ణుడు తెలిపారు. మండలంలోని కోసమాల గ్రామంలో రైతులతో కలిసి పొలాన్ని పరిశీలించి సుడిదోమ గురించి వివరించారు. సుడిదోమ మొక్క మొదట్లో ఉండి రసం పీల్చడం వలన వరిపైరు పసుపు మరియు ఎర్రగా మారుతుందని తెలిపారు. తదుపరి తీవ్రత పెరిగాక పొలంలో వరి మొక్కలు అక్కడక్కడ సుడులు సుడులుగా ఎండిపోతాయని తెలిపారు. రైతులు ముందుగానే మేల్కొని సరైన సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించి వరి పంటను కాపాడుకోవచ్చని తెలిపారు. పొలాన్ని అడపాదడపా ఆరబెట్టి పురుగు మందు సాయంత్రం సమయంలో మాత్రమే పిచికారి చేసుకోవాలి. మెట్రోజన్ ఎకరానికి 120 గ్రాములు లేదా డైనోట్ఫ్యూరాన్ ఎకరానికి 80 గ్రాములు మందును 200 లీటర్ల నీటిలో కలుపుకుని మొక్క మొదలు తడిచే విధంగా పిచికారి చేయాలి. పొలం గట్ల వెంబడి ముందుగా పిచికారి చేసి తదుపరి పొలాల్లో అక్కడకక్కడ పాము పొడ తెగులు కూడా గమనించడం జరిగిందని దీని నివారణకు గాను హెక్సా కొనజాలు అనే మందును 400 ఎంఎల్ ఒక ఎకరానికి పిచికారి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శరత్‌కుమార్‌రెడ్డి, యమునా, రైతులు పాల్గొన్నారు.

## క్రీడా పోటీల్లో రాష్ట్రస్థాయికి లక్ష్మీపురం విద్యార్థులు



**రేగిడి, నవంబర్ 10 ప్రభాతవార్త :** క్రీడా పోటీల్లో రేగిడి మండలం లక్ష్మీపురం పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. శ్రీకాకుళం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్న అండర్ 17, అండర్ 14 పోటీల్లో పాల్గొని వారి ప్రతిభను కనబరిచారు. అండర్ 17 స్విమ్మింగ్ పోటీల్లో ముంచేటి సతీష్, అండర్ 14 స్విమ్మింగ్ పోటీల్లో కర్నేన విశ్వేశ్వరరావు, అలాగే యోగా పోటీల్లో అండర్ 14 విభాగంలో కెంబూరు చందు, అండర్ 17 విభాగంలో కర్నేన సాయితేజలు రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్.కృష్ణారావు స్థానిక విలేకర్లకు తెలిపారు. అలాగే ఖోఖో పోటీల్లో అండర్ 14 విభాగంలో పొగిరి శరణ్య రాష్ట్ర స్థాయికి ఎంపిక కాబడిందని తెలిపారు. అదే విధంగా నవంబర్ 12, 13 తేదీల్లో అనకాపల్లి సమీపంలో చోడవరంలో జరిగిన అసోసియేషన్ మీట్ యోగా పోటీల్లో అండర్ 14 విభాగంలో మక్క ధనలక్ష్మి, కెంబూరు చందు, అలాగే అండర్ 17 విభాగంలో సాయితేజలు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. తమ పాఠశాల విద్యార్థులు క్రీడా పోటీల్లో జిల్లా స్థాయి నుంచి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉందని గ్రామ సర్పంచ్ తేజ వెంకటేశ్వరరావు ఆనందం వ్యక్తం చేశారు. ఈ విద్యార్థులకు పాఠశాల హెచ్‌ఎం ఎన్.కృష్ణారావు, ఫిజికల్ డైరెక్టర్ జె.హైమావతి, గ్రామ సర్పంచ్ కెంబూరు తేజ వెంకటేశ్వరరావు, స్కూల్ కమిటీ చైర్మన్ వై.తవిటి నాయుడు, ఎంపిటిసి ప్రతినిధి వై.అప్పలనాయుడు, పాఠశాల సిబ్బంది, మండల విద్యాశాఖ అధికారి ఎం.వరప్రసాదరావు, తదితరులు అభినందనలు తెలిపారు.

## హౌసింగ్ అధికారులతో సమీక్ష సమావేశం



**పలాస, నవంబర్ 10 ప్రభాతవార్త :** హౌసింగ్ అధికారులతో గురువారం రాష్ట్ర పశుసంవర్ధక పాడిపరిశ్రమ మరియు మత్స్యశాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పల రాజు సమీక్ష సమావేశం నిర్వహించారు. ముఖ్యంగా అర్బన్ హౌసింగ్‌కి సంబంధించిన అనేక అంశాలపై సుధీర్ఘంగా చర్చించడం జరిగింది. దీనికి సంబంధించి మున్సిపల్ కమిషనర్ రాజగోపాల్, ఎమ్మార్వో మధుసూదనరావులతో చర్చించి అర్బన్ హౌసింగ్ స్కీమ్స్‌కి సంబంధించి, అలాగే టిడ్కో గృహాలకు సంబంధించిన సమస్యలపై టిడ్కో ఈఓతో కూడా మాట్లాడారు. అలాగే ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో హౌసింగ్‌కి సంబంధించి వస్తున్న వినతులుపై మూడు మండలాల హౌసింగ్ ఎఇలతో మాట్లాడడం జరిగింది. అలాగే హౌసింగ్ స్కీమ్స్‌కి కొత్తగా వచ్చిన అప్లికేషన్‌లు ఎప్పటిలోపు మంజూరు చేయడం జరుగుతుందో దాని వివరాలు గురించి కూడా సుధీర్ఘంగా చర్చించడం జరిగింది. నియోజకవర్గంలో ఉన్న హౌసింగ్ సైట్లు, నిర్మాణాలు గురించి మరింత లోతుగా చర్చించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ఎవరూ హౌసింగ్ సంబంధించి ఎటువంటి ఇబ్బందులు పడరాదని, దీని విషయమై అధికారులంతా ధృఢ నిశ్చయంతో పని చేయాలని, ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రతి ఒక్కరికీ సొంత ఇల్లు ఉండాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆశయాలకు అనుగుణంగా మనందరం కృషి చేయాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో మంత్రితో పాటు ప్రాజెక్ట్ డైరెక్టర్, హౌసింగ్ ఎన్.గణపతి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.జోగారావు, డిప్యూటీ ఇఇ అప్పారావు, పలాస అర్బన్ ఎఇ ధర్మేంద్రా, పలాస రూరల్, ఎఇ డి.వైకుంఠరావు, మందస ఎఇ రామ్మోహనరావు, వజ్రపుకొత్తూరు ఎఇ శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్, బైక్ ఢీకొని యువతి మృతి



**పాతపట్నం, నవంబర్ 10 ప్రభాతవార్త :** కొత్తూరు మండలం మహర్తపురం వద్ద బుధవారం సాయంత్రం బైక్ ట్రాక్టర్ ఢీకొన్న సంఘటనలో పాతపట్నంకు చెందిన యువతి చింతలపూడి కృపారాణి ప్రమాదవశాత్తు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. వివరాల్లోకి వెళితే మృతురాలు కృపారాణి తన స్నేహితుడు శ్యామ్‌తో కలిసి బైక్‌పై నుంచి పాతపట్నం వస్తుండగా మార్గమధ్యలో మహర్తపురం వద్ద ప్రమాదం జరిగింది. ఈ సంఘటనలో బైక్ వెనుక కూర్చున్న కృపారాణికి బలమైన గాయం తగలడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతురాలు కృపారాణి పాతపట్నంలో ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరం చదువుతుంది. మృతురాలు తండ్రి జయరాం నాయిబ్రాహ్మణ కులానికి చెందినవారు. మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కొత్తూరు పోలీసులు తెలిపారు.

## రాయితీపై మినప, పెసర విత్తనాలు సిద్ధం

**బూర్జ, నవంబర్ 10 ప్రభాతవార్త :** మండలంలోని అన్ని రైతు భరోసా కేంద్రాలలో రాయితీపై మినప, పెసర విత్త నాలు సరఫరా చేయడానికి సిద్ధంగా ఉన్నా యని మండల వ్యవసాయాధికారి ఎ.రాజేశ్వ రరావు తెలిపారు. ఆయన గురువారం స్థానిక కార్యాలయంలో సిబ్బందితో సమావేశం నిర్వహించారు. రబీ సీజన్‌ను దృష్టిలో వుంచుకుని అన్ని ఆర్‌బికెలలో 10క్వింటాళ్ల మినుములు, 6 క్వింటాళ్ల పెసర విత్తనాలు అందుబాటులో ఉంచామన్నారు. మినప విత్తనాలు నాలుగు కేజీలు బ్యాగు కేజీ 114 రూపా యలు కాగా 34 రూపాయలు సబ్సిడీ పోను కేజీ 80 రూపాయలకు వస్తుందని, అలాగే పెసర కేజీ 116 రూపాయలు ఉండగా 34 రూపాయలు సబ్సిడీ పోగా 82 రూపాయలకు రబీకి అందించనున్నామని ఈ సబ్సిడీని వినియోగించుకోవాలని ఆయన కోరారు.

## డ్రైనేజ్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎంపీపీ



**సోంపేట, నవంబర్ 10 ప్రభాతవార్త :** సోంపేట పట్టణం 3వ ప్రాదేశిక 16వ వార్డు రాజీవ్ నగర్ వాసులు ఎంతోకాలంగా డ్రైనేజ్ సమస్యతో బాధ పడుతున్న నగర వాసులకు పరిష్కారమార్గంగా సోంపేట మండలం ప్రజాపరిషత్ అధ్యక్షులు డాక్టర్ దాసు డ్రైనేజ్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కాలువ పూర్తిగా నిర్మాణం అయ్యాక డ్రైనేజ్ సమస్య నుండి విముక్తి కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపితో పాటు సోంపేట మేజర్‌పంచాయతీ సర్పంచ్ ప్రతినిధి నగిరి శరత్, ఎంపిటిసి సభ్యులు పి.కామేష్, వైస్ సర్పంచ్ ఎం.వెంకటరమణ, వార్డు మెంబర్లు ఢిల్లీ, బుజ్జి, శ్రీను, కార్యకర్తలు, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

## కంటి ఆపరేషన్ నిమిత్తం 25 మంది అవ్వాతాతలు తరలింపు



**కొత్తూరు, నవంబర్ 10 ప్రభాతవార్త :** కొత్తూరు నాలుగు రోడ్ల కూడలిలో గల నివగాం రోడ్డులోని ప్రసిద్ధి చెందిన శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో గురువారం జిల్లా అంధత్వ నివారణ సంస్థ సహకారంతో శ్రీకాకుళం పట్టణంలోని శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో డాక్టర్ వైఎస్సార్ కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా ప్రముఖ ఆప్తాలమిక్ వైద్యాధికారి ఇప్పిలి జానకిరామయ్య మాట్లాడుతూ కంటి శుక్లాల ఆపరేషన్‌కు కొత్తూరు, భామిని, సీతంపేట, హిరమండలం మండలాలకు చెందిన 25 మంది అవ్వాతాతలను శ్రీకాకుళం శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రికి ప్రత్యేక వాహనంలో తరలించినట్లు పేర్కొన్నారు.

## సీఎన్జీ సెగ్మెంటులోకి టయోటా కిర్లోస్కర్ మోటార్

**అరసవల్లి, నవంబర్ 10 ప్రభాతవార్త :** అందరికీ మొబిలిటీ అనే తమ తత్వాన్ని పునరుద్ఘాటిస్తూ తన కస్టమర్ ఫస్ట్ ఫిలాసఫీకి అనుగుణంగా, టయోటా కిర్లోస్కర్ మోటార్ (టీకెఎం) సిఎన్జీ సెగ్మెంట్‌లోకి ప్రవేశించినట్లు టీకేఎం సేల్స్, స్ట్రాటజిక్ మార్కెటింగ్ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ అతుల్ సూద్ తెలిపారు. తద్వారా టయోటా గ్లాంజాస్, అర్బన్ క్రూయిజర్ హైరైడర్ మోడల్ లైనప్ రెండింటిలోనూ వినియోగదారులు ఎంచుకోవడానికి మరిన్ని మోడళ్లను అందిస్తుందన్నారు. కస్టమర్లు ఎంచుకోవడానికి ఎకో ఫ్రెండ్లీ, చౌకైన ఆప్షన్లను అందిస్తుందని, టయోటా ఎప్పుడూ కస్టమర్ల ఆకాంక్షలపై స్పష్టమైన దృష్టి సారిస్తుందన్నారు. తాము అత్యంత డిమాండ్ ఉన్న రెండు మోడళ్ల టయోటా గ్లాంజా, అర్బన్ క్రూయిజర్ హైరైడర్ కోసం సిఎన్జీ వేరియంట్లలో డ్రైవింగ్ అందిస్తున్నామని చెప్పారు.

## సత్యంనాయుడు మృతికి బొత్స ఘన నివాళులు



**వేపాడ, నవంబర్ 10 ప్రభాతవార్త :** మండలంలోని నీలకంఠరాజపురం గ్రామానికి చెందిన వైఎస్సార్ సిపి సీనియర్ నేత మూకల అప్పలసత్యంనాయుడు భౌతి కాయాన్ని రాష్ట్ర విద్యాశాఖమంత్రి బొత్స సత్యనారాయణ గురువారం ఉదయం సందర్శించి ఘన నివాళులర్పించారు. ముందుగా పార్థీవ దేహంపై పూలమాలలను ఉంచి తమ సంతాపాన్ని తెలియజేశారు. అలాగే కన్నీటి పర్యంతమవుతున్న ఎఎంసి చైర్మన్ ఎం.కస్తూరి కుటుంబాన్ని ఓదార్చారు. అనంతరం నాయుడు అనారోగ్యానికి గురైన కారణా లను అడిగితెలుసుకున్నారు. ఇటువంటి సమయంలోనే ధైర్యంగా ఉండానలి కుటుంబ సభ్యు లకు సూచించారు. అలాగే జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎమ్మెల్యేలు కడుబండి శ్రీనివాసరావు, బొత్స అప్పలనర్సయ్య, ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, డిసిసిబి చైర్మన్ వి.వి.చిన్నరామునాయుడు, బి.సి కార్పొరేషన్ చైర్మన్ నెక్కలనాయుడుబాబు, పలు మండలాల ఎంపిపిలు, జడ్పీటీసీలు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, అధికారులు, వైఎస్సార్‌సిపి కాంగ్రెస్ నేతలు అధిక సంఖ్యలో హాజరై నివాళులర్పించి వారి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. విశాఖ కిమ్స్ ఆసుపత్రిలో సత్యన్నాయుడు మంగళవారం మృతి చెందడం బుధవారం రాత్రి స్వగృహానికి తీసుకొచ్చిన విషయం పాఠకులకు తెలిసిందే. ఈ విషయం తెలుసుకున్న పరిసర గ్రామాల ప్రజలు వైఎస్సార్‌సిపి నాయకులు కార్యకర్తలు బుధవారం రాత్రి నుంచి అధిక సంఖ్యలో తరలి రావడంతో నీలకంఠరాజపురం గ్రామం జనసంద్రంతో నిండిపోయింది. అలాగే గురువారం నిర్వహించిన అంత్యక్రియల్లో అదిక సంఖ్యలో అతిరథ మహారథులు పాల్గొని నివాళులర్పించి తీవ్ర సంతాపాన్ని తెలియజేశారు.

## ఆర్టీసీ బస్సు పునరుద్ధరించాలి



**పాచిపెంట, నవంబర్ 10 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన పాచిపెంటకు సాలూరు డిపో నుంచి ఆర్టీసీ బస్సును పునరుద్ధించాలని పలువురు ప్రయాణీకులు కోరుతున్నారు. గతంలో సాలూరు డిపో నుంచి పాచిపెంట మండల కేంద్రానికి నాలుగు బస్సులు నడిపేవారు. గత పది సంవత్స రాల నుంచి పూర్తిగా సాలూరు డిపో నుంచి బస్సులు నిలిపివేయడంతో ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు. సాలూరు డిపో నుంచి మూడు నాలుగు సంవత్సరాల నుంచి సాలూరు పనుకువలస గుడివలస మీదుగా తోటవలస కొత్తవలస లింకు రోడ్డు ద్వారా నాలుగుసార్లు బస్సును నడుపుతున్నారు. పి.కోనవలస జాతీయ రహదారి మీదుగా పాతి పంటకు బస్సు నడపాలని కోరుతున్నారు. రద్దీ ఉండే ఈ ప్రదాన రహదారి గుండా ఆటోలు ద్విచక్ర వాహనాలు ఉదయం అయిదు నుంచి రాత్రి 12 గంటల వరకు ప్రయాణం సాగిస్తుం టారు. ప్రదాన రహదారిలో ఆర్టీసీ బస్సును పూర్తిగా నిలవడంతో ప్రయాణీకులు ప్రైవేటు వాహనాలపై ఆధారపడాల్సి వస్తుందని తెలిపారు. సంబందిత అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి మండల కేంద్రమైన పాచిపెంటకు సాలూరు ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి పనుకువలస, డీకొనవలస, అమ్మవలస, కర్రివలస పాచిపెంటకు బస్సును రోజుకు నాలుగుసార్లు నడపాలని ప్రయాణీకులు కోరుతున్నారు. పాచిపెంట నుంచి సాలూరుకు రోజుకు సుమారుగా వందల కొలది ఆటోలు ప్రయాణీకులు ప్రయాణం చేస్తుంటారు. మండల కేంద్రంలో ప్రయాణీకులు బస్సు వేయకపోవడం వాపోయారు. గతంలో ఏపి రోడ్డు రవాణా సంస్థ పేరు మార్చి ప్రభుత్వం రవాణా సంస్థగా విలీనం చేసినప్పటికీ సంబందిత అధికారులు పాచిపెంట మండలానికి బస్సు పునరుద్ధించకపోవడం అన్యాయమని పలువురు తెలిపారు.

## విజయవంతమైన వైద్య శిబిరం



**గంట్యాడ, నవంబర్ 10 ప్రభాతవార్త :** మండలంలోని కొండతామరాపల్లి గ్రామం లో అనిల్‌నీరుకొండ ఆసుపత్రి వారి సౌజ న్యంతో సర్పంచ్ కోడెల ముత్యాలనాయుడు ఆద్వర్యంలో గురువారం జరిగిన వైద్య శిబిరం నిర్వహించి మందులను పంపిణీ చేశారు. 20 మంది రోగులకు వివిధ శాస్త్ర చికిత్సలు కోసం ఎంపిక చేసినట్లు వారు తెలిపారు. ఎంపికైన రోగులను బస్సులో తీసుకుని వెళ్ళి ఆపరేషన అనంతరం తరిగి గ్రామానికి తీసు కుని రావడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య శిబ్బంది పాల్గొన్నారు.

## విద్యా ప్రమాణాల్లో ఆదర్శం.. బోధనలో అగ్రస్థానం



**గరివిడి, నవంబర్ 10 ప్రభాతవార్త :** ఆటపాటలతో పాటు నైతిక విలువలతో కూడిన విద్యనందివ్వడంలో ఆ పాఠశాల ముందుంటుంది. విద్యార్థుల్లో ఉత్సాహం, ఉత్తేజం రకెత్తించే కార్యక్రమాలు నిర్వ హణలో కుమరాం పాఠశాల ప్రదానోపాధ్యా యురాలు గొర్లె పద్మావతి అగ్రగామిగా నిలుస్తున్నారు. పాఠశాలలో నైతిక విలువలు నేర్పడం, విద్యలో అగ్రస్థానంలో నిలపడంలో ఆమె తన గురుతర బాధ్యత నిర్వర్తిస్తున్నారు. ఉపాధ్యాయ దినోత్సవంమే కాదు, బాలలకు సంబంధించిన ఏ కార్యక్రమమైనా, సాంస్కృతిక క్రీడా ఆట పాటలు నిర్వహణలోనూ ఆమె తమ పాఠశాల విద్యార్థులను ఆరితేరిన విధంగా తీర్చిదిద్దుతూ గ్రామస్తుల మన్ననలను, అధికారుల ప్రశంసలను అందుకుంటు ఉంటారు. కార్తీక వన భోజనం ప్రాధాన్యత విద్యార్థులకు తెలిపే విధంగా వారిలో కొత్త ఉత్సాహాన్ని రేకెత్తించేం దుకుగాను విద్యార్థులకు వనభోజన కార్యక్రమం నిర్వహించారు. గాంధీజయంతి, ఉపాధ్యాయ, బాలల దినోత్సవాలు, దేశ నాయకులు జయంతులు, ఇతర స్వాతంత్ర్య సమర యోధులు జయంతుల, రోజుల్లో విద్యార్థులతో వేషధారణలు, సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వ హింపజేసి వారిలో కొత్త ఉత్సాహాన్ని నింపుతుండటం విశేషం. గురువులకు సత్కరించడం, శిష్యులను దీవించే కార్యక్రమాలు నిర్వహణలోనూ పాఠశాల ప్రదానోపాధ్యాయిని పద్మావతి ముందుండి విద్యార్థులకు సరికొత్త ఆలోచనలకు, రూపకర్తగా నిలవడం ముదావహం. ప్రజా ప్రతినిధులు, మండలస్థాయి అధికారులు తమ పాఠశాల విద్యార్థుల విద్యా పరిజ్ఞానాన్ని పరీక్షింపజేసేందుకు ఆమె వారిని ఆహ్వానిస్తూ తమ విద్యార్థుల ప్రతిభ ఆయా ప్రజా ప్రతినిధులు, అధికారుల వద్ద తేటతెల్లం చేస్తూ ఉండటం చూస్తే ఆ పాఠశాల విద్యార్థులు విజ్ఞాన సంపద ఏపాటిదో ఇట్టే ద్యోతకమవుతోంది. పాఠశాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడంలో తమ పాఠశాల విద్యార్థులు ముందుంచే చర్యలు ఆమె తీసు కోవడం అబినం దనీయం. విద్యా ప్రమాణాలు పాటిస్తూ, ఆటపాటలతో ఉత్తమ విద్యార్థులను తీర్చిదిద్దే క్రమంలో పద్మావతి పురోగమిస్తూ ఆదర్శ హెచ్.ఎంగా నిలుస్తూ కుమరాం పాఠశాలను ఆదర్శ పాఠశాలగా నిలుపుతూ పురోగమిస్తుండటం ప్రశంసనీయం. ఉత్తమ గురువుగా, అత్యుత్తమ ప్రమాణాలతో పాఠశాలలో విద్యా సుగంధాలు పూయిస్తున్న పద్మా వతి టీచర్ అభినందనీయురాలు, ఆదర్శప్రాయడుగా కీర్తి గడించడం ముదావహం.

## షిర్డీసాయి ఆలయానికి పోటెత్తిన భక్తులు



**శృంగవరపుకోట, నవంబర్ 10 ప్రభాతవార్త :** కార్తీకమాసంలో భాగంగా ఎస్.కోటలోని షిర్డీసాయి ఆలయంకు గురువారం పెద్దఎత్తున భక్తులు పోటెత్తారు. తెల్లవారు ఆరు గంటల నుంచి సాయినాదునికి పెద్దఎత్తున పాలాభి షేకం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో మండలంలో పలు ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి పాలాభిషేకం కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం సాయి నాదునికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయకమిటీ సభ్యులు మాట్లాడుతూ వచ్చే మూడవ సోమవారం నాడు సాయినాధునికి 120 కేజీలతో విబూధి అభిషేకం, పాలాభిషేకం ఘనంగా నిర్వహించనున్నామని ఈ కార్యక్రమానికి పెద్దఎత్తున భక్తులు తరలివచ్చి సాయినాధుని ఆశీస్సులు పొందాలని కమిటీ సభ్యులు తెలిపారు.

## మిల్లర్లు ధాన్యం కొనుగోలుకు సహకరించాలి!



**పార్వతీపురం, నవంబర్ 10 ప్రభాతవార్త :** ఖరీఫ్ సీజన్‌లో రైతు నుంచి ధాన్యం కొనుగోలుకు ఎటువంటి సమస్యలు తలెత్త కుండా పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్ మిల్లర్లను కోరారు. గురువారం స్థానిక కలెక్టర్ కార్యా లయ సమావేశ మందిరంలో రైస్‌మిల్లర్లు, అధికారులతో ధాన్యం కొనుగోలుపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని రైతులకు సమస్యలు తలెత్తకుండా ధాన్యం కొనుగోలుకు చర్యలు చేపట్టాలన్నారు. గోనెసంచులు (గన్ని బ్యాగులు) రవాణా చార్జీలు విషయంలో సమస్యలు తలెత్తకుండా ముందుస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో పది లక్షల గన్నీ బ్యాగులు సిద్ధంగా ఉన్నందున రైతుభరోసా కేంద్రాలకు సరఫరా చేయాలని అధికారులకు ఆదేశించారు. రైస్ మిల్లర్లకు నిర్దేశించిన లక్ష్యం మేరకు గన్నీబ్యాగుల సిద్దంగా ఉంచుకోవాలన్నారు. ప్రభుత్వం రైతులు గన్నీ బ్యాగులు ఏర్పాటు చేసుకునే అవకాశం కల్పించిందన్నారు. రైతులు పండించిన ఏ ఒక్క ధాన్యం గింజ పక్క జిల్లాలకు తరలిపోకుండా దాన్యం కొనుగోలు చేయాలన్నారు. రెవెన్యూ పౌరసరఫరాల అధికారులు, రైస్‌మిల్లర్లు సమన్వయంతో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా పూర్తి చేయాలన్నారు. గత ఏడాది ధాన్యం కొనుగోలులో గన్ని బ్యాగులకు సంబంధించిన బకాయిలు చెల్లించాలని జిల్లా రైస్‌మిల్లర్ల సంఘం అద్యక్షులు కొత్తకోట రమేష్ కలెక్టర్ దృష్టికి తీసుకురాగా త్వరలోనే చెల్లించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. 2019-20 సంవత్సరం రవాణా చార్జీలు ప్రకారం చెల్లిస్తే లారీ ట్రాన్‌పోర్ట్‌కు గిట్టుబాటు కాదని వాసు ట్రాన్స్‌పోర్ట్ యజమని తెలపగా ఇతర జిల్లాల్లో లారీ రవాణా చార్జీలు ఎంతమేరకు చెల్లిస్తున్నది పరిశీలించాలని జిల్లా రవాణాశాఖ అధికారి ఎం.శశికుమార్‌ను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఒ.ఆనంద్, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ఎం.దేవులనాయక్, జిల్లా వ్యవసాయ వాణిజ్య మార్కెటింగ్ అధికారి ఎల్.అశోక్ కుమార్, రైస్‌మిల్లర్లు, తదితరులు పాల్గొన్నారు.

## గడపగడపకు వంద రోజులు పండగ : డిప్యూటీ సీఎం



**సాలూరు, నవంబర్ 10 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రతిష్టా త్మకంగా తీసుకుని రాష్ట్రంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రారంభించి వంద రోజులు పూర్తయిన సందర్భంగా వైకాపా శ్రేణులు ఆనందోత్సవాలతో పండగల జరుపుకున్నారు. ఈ సందర్భంగా గురువారం ఉదయం మక్కువ మండలం వెంకట బైరీపురంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు సాలూరు నుంచి బైరీపురం వరకు బారీ బైకు ర్యాలీ నిర్వహించగా ఉప ముఖ్య మంత్రి పీడీక రాజన్నదొర పాల్గొన్నారు. ఆ గ్రామం చేరుకున్న డిప్యూటీ సిఎంకు తీన్మార్ డప్పులు, కోలాటం, తప్పిటగుళ్ల నాయకులు ఏర్పాటు చేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన వంద రోజుల ఆనందోత్సవ కేకును రాజన్నదొర చేతులు మీదుగా కట్ చేసి వైఎస్సార్ పార్టీ నాయకులు మామిడి రంగునాయుడు, శ్రీనివాస నాయుడు తినిపించారు. తరువాత ఆ గ్రామంలో నిర్వహించిన గడపగడపకు కార్యక్రమంలో ప్రతి ఇంటి వద్దకు వెళ్ళి సమస్యలు తెలుసుకుని ప్రభుత్వం ద్వారా అందుతున్న సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించారు. సమస్యలు అడిగితెలుసుకుని వాటిని సత్వరమే పరిష్కరిం చాలని సంబంధిత అధికారులకు ఆదేశాలిచ్చారు. వైకాపా నాయకులు దండి శ్రీనివాసరావు, పిరిడి రామకృష్ణ, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, జడ్పీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

**టిడిపి, జనసేన పార్టీలకు డిప్యూటీ సీఎం చాలెంజ్ :**

నియోజకవర్గంలో ప్రతి గ్రామంలోనూ జగన్ ప్రభుత్వం రహదారులు, వంతెనలు నిర్మించిందని డిప్యూటీ సిఎం స్పష్టం చేశారు. తెలుగుదేశంపార్టీ హయాంలో ఏ రహదారులు అభివృద్ధి చేయలేక ఏ వంతెనలు నిర్మించక దిష్టిబొమ్మలుగా శిలాఫలాకాలు నియోజవర్గంలో ఎన్నో మిగిలిపోయావని విమర్శించారు. చంద్రబాబు ప్రభుత్వంలో ఎన్ని రహదారులు నిర్మిం చారో ఎన్ని వంతెనలు కట్టారో లిస్టు తీసుకొచ్చి చూపెట్టాలని, జగన్ ప్రభుత్వంపై బురద జల్లుతున్న జనసేన, టిడిపి అండ్‌కోకు బహిరంగ ఛాలెంజ్ విసిరారు.

## సాదా సీదాగా ఉపాధి హామీ ప్రజా వేదిక



**బొబ్బిలి, నవంబర్ 10 ప్రభాతవార్త :** మహాత్మా గాందీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ ప్రజావేదిక జరిగింది. గురు వారం స్థానిక మండలపరిషత్ కార్యాల యంలో ఆవరణలో ఎంపిపి శంబంగి లక్ష్మి, జెడ్పీటీసి సంకిలి శాంతకుమారి . మండలపార్టీ అద్యక్షులు శంబంగి వేణుగోపాలనాయుడు క్లష్టర్ ఏపిడి రాధ, జిల్లా ఉపాధి హామీ విజిలెన్స్ అధికారి రవీంద్ర.గజపతినగరం ఎపిడి జనార్ధనరావు, బొబ్బిలి ,బలిజిపేట ఎపిఒలు జనార్ధనరావు, కేశవరావులు ఆద్వర్యంలో నిర్వహించారు. ఈసమావేశంలో 44కోట్లు రూపాయలతో 2020-21, 21-22 సంవత్సరానికి ఉపాధి ఉపాధి హామీ తనిఖీలు నిర్వహించారు. ఎస్ఆర్‌పి రమణ, 30 గ్రామాల ఉపాధిపనులు పై తన బృందం చేసిన నివేదిక ఆధారంగా చర్చించారు. ఎక్కడ వర్కిసైట్ బోర్డు, ఎవిన్యూప్లాన్‌టేషన్ ఎక్కడ జరగకపోవడంతో అధికార్లు తప్పపట్టారు. ప్రభుత్వం ఆశోకనికాలంనాటి రోడ్డుకు ఇరువైపుల చెట్లు నాటి వాటిద్వారా పాదచారులకు నీడనిచ్చే ఆశయంతో ప్రరంభించిన పథకం మొక్క వేసి సంరక్షణ లేకపోవడంతో మొక్కలు చనిపోవడం తోపాటు ప్రజాధనం వృదాఅయిందని ఆరోపనులు వినిపిస్తున్నాయి. క్షేత్రసహాయకుల నిర్లక్ష్యం పూర్తి స్థాయిలో ఎక్కడ కనబడు తుందని అధికార్లు వెధికినా దొరకలేదు. దీనిపై గతంలో ఎమ్మెల్యే కూడా స్థానిక అదికార్లులను వివరణ అడిగారు .అయిన బిల్లు చెల్లించలేదన్న నెపంతో మొక్కలు ఏగ్రామంలో పెరిగిన దాఖలాలు కనిపించలేదు. ఎక్కువ ఉపాధి క్షేత్ర సహాయకులు వేలిముద్రలువేయడంతో అధికార్లుకు హాజరుపై పలుఅనుమానాలకు తావు ఇస్తుంది . ఒకే వ్యక్తి సంతకాలు చేయడం, ఇక్కడ నివాసం లేని వ్యక్తులకు హాజరువెయ్యడం జరిగిందని కొన్ని సందర్భాలులో తెలిసింది.అయిన ఉపాధి హామీ సిబ్బంది నిర్లలక్ష్యం వలన కొన్ని గ్రామాలలో తవ్విన చెరువు ప్రతీ సంవత్సరం తవ్వడం జరుగుతుందని ఆరోపనులు పలు వినిపిస్తున్నాయి. కొంతమంది క్షేత్ర సహాయకులు వారపు ఒస్సూలకు పాల్పడ్డారన్న విషయం అధికార్లులకు సృష్టంగా తెలిసినా ఉదాసీనత చూపుతున్నారు. అన్నిటిని కూడీ నేడు ప్రజా వేదికలో తేల్చుతారని ఆశిద్దాం.

## నిరక్షరాస్యులకు మదింపు పరీక్ష



**రామభద్రపురం, నవంబర్ 10 ప్రభాతవార్త :** చిట్టిగురువుల కార్యక్రమంలో పాల్గొన్న నిరక్షరాస్యులకు ఈ నెల 13న మదింపు పరీక్ష నిర్వహణలో తీసుకోవాల్సిన చర్యలపై గురువారం ఎంపిడిఒ రమామణి పలు సూచ నలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ తిరుమలప్రసాద్, రొంపల్లి ప్రదానోపాధ్యాయులు వేణుగోపాల్, ఇఒపిఆర్‌డి, వెలుగు ఎపిఒ, సచివాలయ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

## జీవో నెంబర్ 21ను రద్దు చేయాలి



**బొండపల్లి, నవంబర్ 10 ప్రభాతవార్త :** మోటారు వాహన కార్మికులపై జీవనో పాధిపై తీవ్ర ప్రభావం చూపిస్తున్నా జి.వో నెంబర్ 21ను వెంటనే రద్దు చేయాలని ఆటో వర్కర్స్ యూనియన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు గురువారం వారు జిల్లా కార్యదర్శి పురం అప్పారావు ఆధ్వర్యంలో హెచ్ఒటి ఆర్.శంకరరావుకు వినతి పత్రం అందజేశారు. ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న చలనాలు ఆటో వాహనదారులపై పెనుభారంగా మారాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జె.చంద్రరావు, వి.రామునాయుడు, జి.సన్యాసి రావు, వి.రమేష్ తదితరులు ఉన్నారు.

# శ్రీకాకుళం విజయనగరం పార్వతీపురం మన్యం

25 Glorious years

# వార్త

శుక్రవారం, 11 నవంబర్ 2022

## సుంకి పంచాయతీ పరిధిలో ఏనుగుల సంచారం!



**గరుగుబిల్లి, నవంబర్ 10 ప్రభాతవార్త :** మండలంలోని సుంకి పంచాయతీ పరిధి లోని కె.ఆర్.ఎన్.వలస గ్రామ సమీపంలోని పంట పొలాల్లో ఏనుగులు సంచరిస్తు న్నాయి. ప్రస్తుతం ఏనుగులు వరి పంట లను ధ్వంసం చేస్తుండటంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా ప్రస్తుతం వరి పంటలు పంట దశకు రావడంతో వరిపంట కోతలు ప్రారంభమయ్యాయి. అయితే ఏనుగులు కె.ఆర్.ఎన్.వలస గ్రామం సమీపంలో సంచరిస్తుండటంతో మరుపెంట, సుంకి తదితర గ్రామాలకు చెందిన రైతులు వరి పంటలు కోతకు వెళ్లేందుకు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. కొమరాడ, జి.ఎం.వలస మండలాల్లో సంచరించిన ఏనుగులు కె.ఆర్.ఎన్.వలస గ్రామం సమీపంలోని పంట పొలాల్లో దర్శన మిచ్చాయి. ప్రస్తుతం వరి పంటలను ఏనుగులు నాశనం చేస్తున్నాయని పలువురు రైతులు తెలిపారు. వరి పంట నష్టాలకు గురైన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## యువత సోషల్ మీడియా ఉచ్చులో పడొద్దు

### జిల్లా స్థాయి యువజనోత్సవాల ప్రారంభోత్సవంలో కలెక్టర్ సూర్యకుమారి



**విజయనగరం (ప్రభాత వార్త) :** బంగారు భవిష్యత్‌ను నాశనం చేసే సోషల్ మీడియా ఉచ్చులో యువత పడొద్దని, అనవసర ప్రలోభాలకు గురికాకుండా అప్ర మత్తంగా ఉండాలని జిల్లాలోని యువతీ, యువకులను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి అన్నారు. ప్రణాళికాయుతంగా వ్యవహరిస్తూ జీవితాన్ని ఆనందిస్తూ ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. మనిషి జీవితంలో యవ్వన దశ చాలా అద్భుతమైనదని దాన్ని పూర్తిస్థాయిలో ఆస్వాదించాలని సూచించారు. ఈ దశలో వచ్చే అన్ని రకాల అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని, నైపుణ్యాలను మెరుగుపరచుకోవాలని హితవు పలికారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని నిర్వహించే జాతీయ యువజనోత్సవాల్లో భాగంగా స్థానిక సంగీత కళాశాలలో గురువారం నిర్వహించిన జిల్లా స్థాయి యువజోత్సవాలను జిల్లా కలెక్టర్ సూర్యకుమారి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యవ్వన దశలో వచ్చే ప్రతి అవకాశాన్ని ఉపయోగించుకుంటూ బంగారు భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచించారు. సోషల్ మీడియా వేదికలకు వీలైనంత దూరంగా ఉండాలన్నారు. యువజన సంఘాల్లో యువత భాగస్వామ్యం కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. డ్రగ్స్‌కు, ఇతర చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని చెప్పారు. యువజనోత్సవాల్లో పాల్గొన్న యువతీకు శుభాకాంక్షలు తెలియజేస్తూ అన్ని పోటీల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు.

## కాంట్రాక్టర్ల ఇళ్లల్లో ఎం.బుక్కులు "వార్త"పై కమీషనర్ ఆరా?

**విజయనగరం కార్పొరేషన్, నవంబర్ 10 ప్రభాతవార్త :** నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగంలో ఉండాల్సిన ఎం.బుక్కులు కాంట్రాక్టర్ల ఇళ్లల్లో ఉండటంపై కమీషనర్ రెడ్డి శ్రీరాములునాయుడు ఆరా తీసినట్లు తెలిసింది. ఈ మేరకు గురు వారం సాయంత్రం ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కె.శ్రీనివాసరావు, టెక్నీకల్ ఆఫీసర్ పి.వెంకటేశ్వ రరావు, అసిస్టెంట్ ఇంజనీర్లు శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ పి.లూథర్‌పాల్‌తో సమావేశమయ్యారు. బిల్లులకు చెల్లింపులకు సంబంధించి ఎం.బుక్కు రికార్డులను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలన్నారు. ఎక్కడా ఎటువంటి లోపాలు లేకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే అప్పలనర్సయ్య



**గజపతినగరం, నవంబర్ 10 ప్రభాతవార్త :** అర్హులైన ప్రతీ ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందజేయాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య అన్నారు. గురువారం సాయంత్రం గజపతినగరంలో ఆయన గడపగడపకు మన ప్రభుత్వం కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటికి కలియుతిరిగి ప్రజలు సమస్యలను అడిగితెలుసుకున్నారు. ప్రభుత్వ ఫలాలు ప్రతి ఒక్కరికీ అందుతుంది. లేనిది అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వాలు చేపట్టని విధంగా అభివృద్ధి సంక్షేమ పథకాలను సీఎం అమలు చేస్తున్నారన్నారు. ఇంకా గ్రామాల్లో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించి గ్రామాలను సంపూర్ణంగా అభివృద్ధి చేయాలన్నదే ప్రభుత్వ అంతిమ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బెల్లా జ్ఞానదీపిక, మండల పార్టీ అద్యక్షుడు బూడి వెంకటరావు, ఎంపిడిఒ కిశోర్ కుమార్, మండల వైకాపా నాయకులు కర్రి రామునాయుడు, కరణం ఆదినారాయణ, మండల సురేష్, బెల్లాన త్రినాద్, సంజీవరావు, నాయకులు మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.

## నీటి పన్ను వసూళ్ళపై ప్రత్యేక దృష్టి పెట్టండి

### – కమీషనర్ శ్రీరాములునాయుడు



**విజయనగరం కార్పొరేషన్, నవంబర్ 10 ప్రభాతవార్త :** నగరంలో పేరుకుపోయిన నీటిపన్ను వసూళ్లపై ప్రత్యేక దృష్టిసారించాలని వార్డు సచివాలయ కార్యదర్శులను నగరపాలక సంస్థ కమీషనర్ రెడ్డి శ్రీరాములునాయుడు ఆదేశించారు. నగరంలోని 16,18 సచివాల యాలను గురువారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ సంవత్సరాల తరబడి నీటిపన్నులు చెల్లించని బకాయిదారుల కొళాయి కనెక్షన్లను అవసర మైతే తొలగించాలన్నారు. అదేవిధంగా ఆస్తిపన్ను వసూళ్ళపై కూడా తగిన శ్రద్ధ వహించాల న్నారు. పౌరసేవలు సకాలంలో అందించేందకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## నిరుపేద వృద్ధురాలికి ఆసరా..!



**విజయనగరం కలెక్టరేట్, నవంబర్ 10 ప్రభాతవార్త :** స్థానిక దాసన్నపేటకు చెందిన 70 ఏళ్ల లక్ష్మమ్మ ఆర్థిక ఇబ్బందులతో జీవనం గడుపు తోంది. వచ్చిన పెన్షన్‌తో మందులు కొను క్కుంటూ ఇబ్బంది పడుతోంది. ఈ విషయం స్థానిక యువకుల ద్వారా తెలుసుకుని ఆవిడకు చేయూతనివ్వాలని విజయనగరం యూత్ ఫౌండేషన్ సంకల్పించింది.ఈ మేరకు రెండు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులు అంద జేసింది. ఆర్థికంగా వెనుకబడి ఉన్న కుటుంబాలకు ప్రతినెలా నిత్యవసర వస్తువులు పంపిణీ చేయడం జరుగుతందని ఫౌండేషన్ అధ్యక్షులు షేక్ ఇల్తమాష్ తెలిపారు. కల్లూరి సతీష్, సభ్యులు అశోక్, సాయి, రాయల్ క్యాబ్ శరత్, రాము, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని సభ విజయవంతం చేయుటకు ప్రతిఒక్కరూ కృషి చేయాలి

## విశాఖ ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ పిలుపు



అల్లిపురం, నవంబర్ 10, ప్రభాతవార్త

ఈనెల 12వ తేదీన జరిగే దేశ ప్రధానమంత్రి సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్సీ, పెందుర్తి నియోజకవర్గం పరిధిలో గల సబ్బవరంలో నియోజకవర్గం ఎమ్మెల్యే అదీప్‌రాజ్ ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ సభను విజయవంతం చేయుటకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోరారు. సభా ప్రాంగణానికి నిర్దిష్ట సమయంలో చేరుకోవాలని, సభ ముగిసిన వరకు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా వుండాలని ఈ సందర్భంగా తెలిపారు. ఎమ్మెల్యే అదీప్‌రాజు సూచనలు పాటిస్తూ ఎవరికి ఏ బాధ్యత చెప్తారో వాటిని తప్పనిసరిగా నిర్వర్తించాలని అన్నారు. కార్యక్రమంలో వైసీపీ పెద్దలు, వివిధ భాగాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవాలయంలో సహస్ర తులసి పూజ

అల్లిపురం, నవంబర్ 10, ప్రభాతవార్త



శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో ప్రతి గురువారం నిర్వహించు సహస్ర తులసిపూజ గురువార ఉదయం 8గంటల నిర్వహించబడినది, ఈ పూజలో ఉభయదాతలు పాల్గొన్నారు. ఆ పూజ రుసుము రూ. 1500/-ప్రత్యేక పూజను పరోక్ష పద్ధతిలో చేసుకొనుటకు ఆసక్తి గల భక్తులు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కొత్తరోడ్డు అకౌంట్ నెం 060810011006691, ఏపిఎస్ కోడ్ యుబిఐఎన్0806081లో చెల్లించవచ్చునని ఈ కార్యక్రమంలో దేవాలయం కార్యనిర్వహణాధికారిణి కె శిరీష, ధర్మకర్తలు బోదిలపాటి సత్యనారాయణ, ఎస్ సతీష్, ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి వి.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# బీచ్‌రోడ్డులో పీఎం మోదీ, సీఎం జగన్ సైకత శిల్పాలు ఏర్పాటు

## దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్, జాన్‌వెస్లీ



అల్లిపురం, నవంబర్ 10,ప్రభాతవార్త

భారతదేశ ఖ్యాతి భారత జాతి స్ఫూర్తి స్వావలంబ భారత రూపశిల్పి, నిత్య కృషీవలుడు ఆత్మ నిర్భర్ భారత రూపశిల్పి మార్గ దర్శకుడు, దార్శనికుడు మన ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్రమోదీకి నవభారతం స్వప్న రూపశిల్పి ఆదర్శ ముఖ్యమంత్రి దార్శనికుడు పేదల ఆశాజ్యోతి సంక్షేమ అభివృద్ధి రెండు కళ్లుగా భావించి పరిపాలన కొనసాగిస్తున్న మన ఆంధ్రరాష్ట్ర డైనమిక్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి స్వాగతం అంటూ విశాఖపట్నంలో ఆర్కే బీచ్, కాళీమాత ఆలయం ఎదురుగా పీఎం మోడీ2, సీఎం జగన్ సైకత శిల్పాలను ఏర్పాటు చేసిన విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్‌తో పాటు స్టేట్ క్రిస్టియన్ మైనారిటీ చైర్మన్ జాన్‌వెస్లీ స్టేట్ అధికార ప్రతినిధి కొండా రాజీవ్‌గాంధీ, జీవీఎంసీ కార్పొరేటర్లు 30వ వార్డు కోడూరు అప్పలరత్నం, 31వ వార్డు బిపిన్‌కుమార్ జైన్, 32వ వార్డు కందుల నాగరాజు, 34వ వార్డు తోట పద్మావతి, 35వ వార్డు విల్లూరి భాస్కరరావు, 36వ వార్డు మాసిపోగు మేరీ జోన్స్, కోఆప్షన్ మెంబర్ షరీఫ్, వార్డు ప్రెసిడెంట్స్ 29వ వార్డు పీతల వాసు, 30వ వార్డు దశమంతుల మాణిక్యాలరావు, 32వ వార్డుమాజీ రామిరెడ్డి, 33వ వార్డు రంధి గోపి 35వ వార్డు మూలే రామిరెడ్డి, 33వ వార్డు సంతోశ్‌కుమార్ సన్యాసిరావు, 41వ వార్డు మైకేల్‌రాజు, స్టేట్ డైరెక్టర్లు నీలాపు లక్ష్మి, రేడేసు అనురాధ, కాకి పద్మ, స్టేట్ నాయకులు మన్నాల శ్రీను, జెవర మహేష్, కోరాడ సురేష్, జిల్లా నాయకులు ఎల్లపు రఘురామ్,సౌత్ ఎస్‌సిసెల్ ప్రెసిడెంట్ బోణి దేవా, ముస్లిం మైనారిటీ సెల్ ప్రెసిడెంట్ ముజీబ్‌ఖాన్, ఎస్‌కెఎంఎల్ ట్రస్ట్ బెహరా వెంకటలక్ష్మణ్, నీలమ్మవేపచెట్టు చైర్‌పర్సన్ బొర్రా విజయలక్ష్మి, శ్రీనివాసరెడ్డి కదియం ప్రసాద్, కిషోర్, రామరాజు, కోన శంకర్, ఆరుగుల రాజు, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# గిరిజనుల హక్కులను కాలరాసిన జగన్‌రెడ్డి ప్రభుత్వం

## -రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు దొన్నుదొర, బుద్ద నాగజగదీష్

అనకాపల్లి ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయంలో రాష్ట్ర ఎస్టీ సెల్ సమావేశం జరిగింది. అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బుద్ద నాగజగదీశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై ఈకార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు దొన్ను దొర, ఎస్టీ సెల్ పార్లమెంట్ అధ్యక్షులు బద్రి చిన్నబాబు దొన్ను దొర, నాగ జగదీష్ మాట్లాడుతూ 5వ షెడ్యూల్ గిరిజన ప్రాంతంలో ఉపాధ్యాయ ఉద్యోగాల్లో నూటికి నూరు శాతం గిరిజనులకే ఇవ్వాలని సమావేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. తెలుగుదేశం పార్టీ హయాంలో జీవో నెంబర్ 3ద్వారా గిరిజనులకు 100కి 100 శాతం ఉద్యోగాలు ఇవ్వగాని గిరిజను పట్ల సానుకూలంతాగా గత ప్రభుత్వం చంద్రబాబునాయుడు వ్యవహరించారని కానీ నేడు జీవోని ప్రస్తుత జగన్‌రెడ్డి ప్రభుత్వం తుంగ్గ పొడుస్తూ గిరిజనులకు తీవ్ర నష్టాన్ని అన్యాయాన్ని మిగిల్చిందని ఆవేదన వ్యక్తపరిచారు. గత ప్రభుత్వం గిరిజనులకు సమస్యలు పరిష్కారం అయ్యాయని నిరుద్యోగ సమస్య చాలా వరకు తీరిందని ప్రస్తుత ప్రభుత్వం భిన్నంగా వ్యవహరించడం వల్ల ఇబ్బందులకు గురవుతున్నారని సమావేశం ప్రభుత్వం భిన్నంగా వ్యవహరించడం వల్ల ఇబ్బందులకు గురవుతున్నారని సమావేశం ప్రభుత్వాన్ని దుయ్యబెట్టింది. ఏప్రిల్ నెల 20వ తేదీన 2020 ఎస్టీలకు రిజర్వేషన్లు వారి జనాభా ప్రాతిపాదికన ఆరు శాతం పెంచరాదని కారణంతో జోవో నెంబర్ మూడు నీ సుప్రీంకోర్టుల దీనిపై రివ్యూ పిటిషన్ వేసే బాద్యతను తీసుకోకకోవడం నీతి బాహ్యామైన చర్య అని గురిజనుల హక్కులను కాలరాసే విధంగా ఉందని తక్షణం ప్రభుత్వం స్పందించి సుప్రీంకోర్టులో రాష్ట్ర ప్రభుత్వం తరపున రివ్యూ పిటిషన్ వేయాలని సమావేశం తెలిపింది. పక్క రాష్ట్రమైన తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ వేసి గరిజనులు ఆదుకుంది చోడవరం నియోజవర్గం మాడుగుల నర్సీపట్నం, పాయకరావుపేట, తదితర నియోజకవర్గంలో నాన్ షెడ్యూల్ గిరిజన ప్రజలను షెడ్యూల్ ప్రాంతాలుగా ప్రకటించి వారికి ప్రభుత్వం నుంచి వచ్చే సకల సౌకర్యాల్ని కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.

# పాతమల్లంపేటలో నాడు-నేడు పనులు ప్రారంభించిన జెడ్పీటీసీ సుర్ల వెంకట గిరిబాబు

గొలుగొండ నవంబర్ 10, ప్రభాతవార్త



నాడు-నేడు రెండవ విడతలో మంజూరైన నిధులతో 31లక్షల నిధులతో పాతమల్లంపేట పాఠశాలలో పనులను జెడ్పీటీసీ సుర్ల వెంకటగిరిబాబు ప్రారంభించారు. పాఠశాల అధునీకరణ పనులకు శంకుస్థాపన చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తు ప్రైవేటు పాఠశాలకు దీటుగా అదునీకరణకు శ్రీకారం చుట్టిందన్నారు. ఇప్పటితే మెదటి విదడత పూర్తి చేసుకోని రెండవ విడతలో మరికోన్ని పాఠశాలలకు నిధులు మంజూరు చేసిందన్నారు. విధ్యాబోదనలో నూతన విదానం ప్రవేశపెట్టి ప్రవేటు తరగతులను యాప్‌ల ద్వారా అదిస్తుదని తెలిపారు. మరింత నూత వరవడికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మెహనరెడ్డి పూనుకోని అదునీకరణ చేట్టారన్నారు. ఇదే ఆదర్శంగా ప్రతీ విద్యార్ధి తల్లిదం డ్రులు ఆలోచన చేసి నూతన వరవడికి చేయూతను అదించి ప్రభుత్వం అలోలనకు మద్దత్తుగా నిలవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మామిడి అదిలక్ష్మి,మండల వైసిపి పార్టీ అధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ,ఎంపిటీసి శ్యామల,విధ్యాకమిటీ చైర్మెన్ పాము శ్రీలక్ష్మి,గొలుగొండ సర్పంచ్ కసిపల్లి అప్పారావు,ప్రాధాన ఉపాధ్యాయులు సిహెచ్ అప్పారావు,గెడ్డం నానాజీ,గెడ్డం అనంద్,గ్రామ వాలంటీర్లు,కమిటీ సభ్యులు పాల్గోన్నారు.

# కార్తీక మహాదీపోత్సవ నిర్వహణకు సహకారం అందివ్వండి

## జిల్లా కలెక్టర్ మల్లికార్జునకు టీటీడీ జెఈవో సదాభార్గవి



అల్లిపురం, నవంబర్ 10, ప్రభాతవార్త

విశాఖపట్నం ఆర్‌కె బీచ్‌లో నవంబర్ 14వ తేదీ టీటీడీ పెద్దఎత్తున నిర్వహిస్తున్న కార్తీక మహాదీపోత్సవం కార్యక్రమానికి జిల్లా యంత్రాంగం నుంచి అవసరమైన సహకారం అందించాలని టీటీడీ జెఈవో సదాభార్గవి జిల్లా కలెక్టర్ డాక ్టర్ మల్లిఖార్జునను కోరారు. గురువారం ఆమె కలెక్ ్టర్‌ను కలిసి కార్తీక మహాదీపోత్సవం నిర్వహణకు చేపట్టిన పనుల గురించి వివరించారు. పోలీసు, జీవీఎంసీ, రెవిన్యూ, మత్స్యశాఖ, అగ్నిమాపక శాఖల నుంచి అవసరమైన సహకారం అందించాలన్నారు. సాయంత్రం 5.30 నుంచి రాత్రి 8 గంటల వరకు కార్యక్రమం ఉంటుందని చెప్పారు. విశాఖలో టీటీడీ పెద్దఎత్తున దీపోత్సవం నిర్వహించడం విశాఖ వాసుల అదృష్టమని కలెక్టర్ డాక్టర్ మల్లిఖార్జున చెప్పారు. ఆర్డీవోను నోడల్ ఆఫీసర్‌గా నియమించి అన్ని శాఖల నుంచి అవసరమైన సహకారం అందిస్తామని ఆయన చెప్పారు.

# ప్రభుత్వ మహిళా కళాశాలలో బిగ్ డేటా టెక్నాలజీ అవగాహన సదస్సు

అల్లిపురం, నవంబర్ 10, ప్రభాతవార్త



విశాఖ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో గురువారం కళాశాల కంప్యూటర్ సైన్స్ విభాగం, బ్లెండెడ టెక్నాలజీ సంయుక్తంగా నిర్వహించిన బిగ్ డేటా టెక్నాలజీ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.శోభారాణి మాట్లాడుతూ కంప్యూటర్ సైన్స్‌కి సంబందించిన నూతన విధానలను నేర్చుకోవాల్సిన అవసరం విద్యార్దులకు ఎంతో ఉందని తెలిపారు. సీనియర్ సాఫ్ ్ట వేర్ ట్రైనర్ పి దేవా బిగ్ టేటా టెక్నాలజీస్ ద్వారా ఉపాధి అవకాశాలను గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ కన్వీనర్ డి అరుణపద్మ, మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో విద్యార్దులు నిలబడాలి అంటే ఇలాంటి కోర్సులు అవసరం అని తెలిపారు.

# టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డికి వినతిపత్రం అందజేసిన కొండలరావు, శ్రీదేవి




గాజువాక, నవంబర్ 10, ప్రభాతవార్త

విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి జిల్లాల రీజనల్ కో-ఆర్డినేటర్, టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డిని విశాఖపట్నం ఎయిర్‌పోర్టులతో మార్యదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించిన అనకాపల్లి జిల్లా అచ్చుతాపురం, ఆవ సోమవారం గ్రామం సర్వే నెంబర్‌లలో ఫేక్ డాక్యుమెంట్లు తప్పుడు పేర్లతో దళితుల భూములపై జరుగుతున్న అన్యాయంపై వైవి.సుబ్బారెడ్డికి వినతిపత్రం అందజేసి తగున్యాయం చేయమని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలివెల కొండలరావు, పలివెల శ్రీ దేవి తదితరులు పాల్గొన్నారు.

# సింహాద్రి ఎన్టీపిసి కాలుష్యం నుంచి సోమునాయుడుపాలెంను రక్షించండి

## - మండల టిడిపి అధ్యక్షులు వియ్యపు చిన్నా

పరవాడ,నవంబర్10, ప్రభాతవార్త



ఎన్టీపిసి సింహాద్రి కాలుష్యం బారినుండి రావాడ శివారు సోమునాయుడుపాలెం గ్రామంలో ప్రజలను రక్షించండి అంటు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వియ్యపు చిన్నా అన్నారు. మండలంలోగల సోమునాయుడుపాలెం గ్రామంలో ఎన్టీపిసి కాలుష్యం కారణంగా అక్కడి ప్రజల జీవనాధారం పూర్ ్తగా చిన్నాభిన్నం అయ్యిందని అన్నారు. వెంటనే ఎమ్మెల్యే అదీప్‌రాజ్ ఎన్టీపిసి కాలుష్యంపై విచారణజరిపించి సోమునాయుడుపాలెం గ్రామాన్ని అక్కడ నుండి తరలించడానికి చర్యలు చేపట్టాలని తాను గ్రామ ప్రజల తరుపున కోరుతున్నానని అన్నారు.గ్రామంలో త్రాగు నీరు లేదని వ్యవశాయం జరగడం లేదని అన్నారు. గ్రామంలో అనేక మంది వివిధ ప్రాణాంత వ్యాధులతో భాదపడుతున్నారని అన్నారు. ప్రధానంగా గ్రామంలో అనేక మందికి ఎముకలుకు సంభందించిన , కిడ్ని వ్యాధులతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.గ్రామంలో సుమారు 80 ఇళ్లు ఉన్నాయని వీటిలో నివశిస్తున్న ప్రజలను ఎన్టీపిసి కాలుష్యం భారి నుండి రక్షించడానికి ఎమ్మెల్యే అదీప్ రాజ్ చొరవ చూపాలని తాము కోరుతున్నామని అన్నారు.

# శ్మశాన స్థలం కబ్జా కాలేదు

## -సర్పంచ్ సుజాత ముత్యాలు




పరవాడ,నవంబర్10, ప్రభాతవార్త

తమ గ్రామంలో శ్మశాన స్థలం కబ్జా కాలేదని ముత్యాలమ్మపాలెం సర్పంచ్ సుజాత అన్నారు. గురువారం ముత్యాలమ్మపాలెంలో శ్మశాన స్థలం గురించి వివరించడానికి గ్రామంలో ప్రజలు, విలేఖర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సర్పంచ్ సుజాత తరుపున అమె భర్త వైసిపి నాయకులు ముత్యాలు మాట్లాడుతు గత కొన్ని రోజులుగా కొంతమంది తాము శ్మశాన స్థలం కబ్జా చేసామని అంటు గ్రామంలో శాంతి భద్రతలకు విఘాతం కల్గిస్తున్నారని అన్నారు. తాము ఎటువంటి స్థలం కబ్జా చేయలేదని అన్నారు.గ్రామంలో ప్రజల మధ్య అల్లర్లు ఏర్పడడానికి కొందరు ప్రయత్నిస్తున్నారని అలాంటి వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరుతున్నామని అన్నారు. ఈ సమావేశంలో ముత్యాలమ్మపాలెంకు చెందిన వైసిపి నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ రేడియోగ్రఫీ దినోత్సవంపై అవగాహన



పియంపాలెం నవంబర్ 10 ప్రభాతవార్త

రేడియోగ్రఫీ దినోత్సవాన్ని ప్రతీ సంవత్సరం నవంబరున జరుపుకుంటారు. వైద్యవృత్తికి సహాయపడే స్వతంత్ర పరిశ్రమగా ఎదిగిన ఈ రేడియోగ్రఫీ ఆరోగ్య సేవకు గొప బహుమతి, రేడియోగ్రఫీ అంటే ఎక్స్‌రే ప్రచురించడం ద్వారా శరీరము లోపలి భాగాలను మనం చూసి శరీరములోని ఆరోగ్య సమస్యలను సులభంగా అర్ ్ధంచేసుకోవడానికి సహాయపడును. ఇది వివిధరకాల రేడియోషన్ అనుగ్రహించే నలువు తెలుపు చలన చిత్రరూపంలో మనం చూడవచ్చును. దీనినే ఎక్స్‌రే లేక వీడియోగ్రఫీ అంటారు. ఎముకల పగుళ్లను తనిఖీచేయుటకు ఈ కిరణాలు ఉపయోగము కానీ అక్షరాలను ఇతర మార్గాలలో కూడా ఉపయోగించవచ్చును. న్యుమోనియాను గుర్తించుటకు ఛాతీ ఎక్స్‌రే, రొమ్ము కేన్సర్‌ను గుర్తించుటకు మామోగ్రఫీ, మెదడులోని లోపాలను గుర్తించుటకు సిటీ స్కాన్ ఎంఆర్ఐ స్కాన్ ఉపయోగపడును ఎక్స్‌రేను మొదట విలియం రాంట్ జెన్ కనుగొనాన్నడని, మొట్ట మొదట ఈ రేడియోగ్రఫీ దినోత్సవాన్ని 2012 లో జరుపుకునాన్నరని పై విదంగా దిపిఎంపి అసోసియోషన్ ఆఫ్ ఇండియా కన్వీనర్ విశాఖశాఖా ప్రజా వైద్యులు రేడియోగ్రఫీ దినోత్సవం సందర్భంగా రేడియోగ్రఫీ పై అవగాహన కల్పించారు

# కార్నియా వ్యాధి గాయం లేదా ఇన్ఫెక్షన్ కారణంగా రావచ్చు

## ఎల్‌వి ప్రసాద్ కంటి వైద్య నిపుణులు ముగుందన్

ఆరిలోవ, నవంబర్ 10, ప్రభాతవార్త



కార్నియా వ్యాధి గాయం లేదా ఇన్ఫెక్షన్ కారణంగా రావచ్చునని, చాలా మందిలో కంటి చూపు కోల్పోవడానికి ప్రధాన కారణం కార్నియా దెబ్బతినడమేనని ఎల్ వి ప్రసాద్ కంటి వైద్య నిపుణులు ముగుందన్ ఓ ప్రకటనలో తెలిపారు. భారతదేశంలో అందత్వానికి ప్రధాన కారణం కార్నిమయా వ్యాదని, భారతదేశంలోని 10 మిలియన్ల అందులలో 2 మిలియన్లకు పైగా కార్నియా అందత్వ బాధితులు ఉన్నారని, అందులో 60 శాతం మంది 12 ఏళ్ల లోపువారున్నారన్నారు. అనేక కారణాల చేత కార్నియా పాడైనప్పుడు ఆరోగ్యవంతమైన చూపు కలిగిన రోగి మృతి చెందినప్పుడు వారి కంటి నుండి తీసిన కార్నియా మరొకరికి చూపుని అందిస్తుందని, కార్నియా దానం చేసిన దాతల కుటుంబాలకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా మంచి చూపుకు ఒక స్పష్టమైన, ఆరోగ్యవంతమైన కార్నియా తప్పనిసరి, ఒక వేళ అదిగాయపడినా, వాచినా, లేదా దెబ్బ తిన్నా కంటి లోనికి కాంతి కేంద్రీకరించబడదు, చూపు అస్పష్టమవుతుంది. ఈ స్థితిని కార్నియా అంధత్వం అంటారన్నారు. ఇది కార్నియి వ్యాధి, గాయం లేదా ఇన్ఫెక్షన్ వలన రావచ్చునని, ఇందులో కంటి కార్నియా అపారదర్శకం అవుతుందని తెలిపారు. కాలేయం మరియు మూత్రపిండం వంటి ఇతర అవయవ మార్పిడులకు భిన్నంగా టఫ్యా సరిపోల్చవలసిన అవసరం లేదని అన్నారు. ఇన్ఫెక్షన్ లేదా గాయంవలన కార్నియా గాయపు మచ్చ (కార్నియాలో తెల్లని మచ్చ) ఇంతకు ముందు జరిగిన కంటి శస్త్ర చికిత్స వలన తలెత్తిన సమస్యల కారణంగా దెబ్బతిన్న కార్నియా, కార్నియా అపారదర్శకతతో జననం , కెరటోకోనస్ అనబడే శంఖు ఆకారంలో కార్నియా బయటికి ఉబ్బడం, జన్యు పర వంశపారంపర్య కంటి స్థితులు కార్నియా సమస్యలకు కారణమవుతాయని తెలిపారు.

# గీతంతో అనుబంధానికి అమెరికన్ కంపెనీ ఆసక్తి



రుషికొండ, నవంబర్ 10, ప్రభాతవార్త

ప్రపంచ వ్యాప్తంగా 25 దేశాలలో విస్తరించిన అమెరికా చెందిన ప్రముఖ ఇంజనీరింగ్ డిజైన్ ఐటి కంపెనీ ఎవీనియన్ గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో అనుబంధానికి అసక్తి కనబరిచింది. ఈమేరకు కంపెనీ ప్రతనిధి బృందం గురువారం గీతం విశ్వవిద్యాలయాన్ని సందర్శించింది. ఏవీనియన్ ఇండియా అద్యక్షుడు రఘుగణేశన్, మానవ వనరుల విభాగం ఉపాధ్యక్షుడు కె ప్రసన్న, సీనియర్ ఉపాధ్యక్షుడు గిరి వెంకట రామన్, మానవ వనరుల విభాగం అధికారులతో సమావేశమయి వివిధ అంశాలపై చర్చించారు. గీతం స్కూల్ ఆఫ్ ఇంజినిరంగ్ అసోసియేట్ డీన్ డాక్టర్ జి వి కె శర్మ, వివిధ కోర్సుల వివరాలు, పరిశోధనా ప్రాజెక్టులు, ప్రయోగశాలలు ఆధునికరన తదితర అంశాలను వివరించారు. గీతం సందర్శనలో భాగంగా ఏవీనియన్ ప్రతినిధులు వివిధ విభాగాలను సందర్శించారు. జియోస్పేషియల్ రంగంలో జరుగుతున్న ప్రగతిని, భవిష్య అవకాశాలను విద్యార్ధులకు వివరించారు.

# ఘనంగా జగదాంబ జగదీష్ జన్మదిన వేడుకలు

అల్లిపురం, నవంబర్ 10, ప్రభాతవార్త



తమ సిబ్బంది సమక్షంలో జన్మదిన వేడుకలు చేసు కోవడం ఎంతో ఆనందంగా ఉందని జగదాంబ ధియేటర్ ప్రోప్రైటర్ వేగి జగదీష్ కుమార్ అన్నారు. జగదాంబ ధియేటర్లో జగదీష్‌కుమార్ జన్మదిన వేడుకలు ధియేటర్ సిబ్బంది అభిమానుల సమక్షంలో ఘనంగా జరిగింది. ఈ వేడుకల్లో జగదీష్‌బాబు ముందుగా పుట్టిన రోజు కేకును కట్ చేసి అందరికీ పంచారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జగదీష్‌కుమార్ మాట్లాడుతూ తాను ఎప్పుడు ఇటువంటి వేడుకలకు దూరంగా ఉంటానని చెప్పారు. కానీ ఈ ఏడాది తమ సిబ్బంది కొండమూరి నాగఅంజన్ కేషవ్ ఆధ్వర్యంలో పుట్టిన రోజు వేడుకలు ఏర్పాటు చేశారని చెప్పారు. ఎప్పటివలే ధియేటర్‌కి వచ్చేసరికి తనకు తెలియకుండా ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలను చూసి సంబరామాశ్చర్యాలకు లోనయ్యానన్నారు. ఇలా తమ సిబ్బంది అభిమానులు శ్రేయోభిలాషులు సర్ప్రైజ్ బర్తడే వేడుకలు ఏర్పాటు చేయడం ఎంతో ఆనందంగా ఉందని చెప్పారు. అనంతరం ధియేటర్ సిబ్బంది, శ్రేయోభిలాషులు జగదీష్‌బాబు స్నేహితులు ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

# అనీల్ నీరుకొండ హాస్పిటల్ మొదట లైవ్ ఆపరేటివ్ వర్క్‌షాప్




అల్లిపురం, నవంబర్ 10, ప్రభాతవార్త

అనీల్ నీరుకొండ హాస్పిటల్ జనరల సర్జరీ డిపార్ట్‌మెంట్ బుధవారం నాడు శాస్త్రి అనే విభాగాన్ని ప్రారంభించారు. దీనిలో భాగంగా మొదటి లైవ్ ఆపరేటివ్ వర్క్‌షాప్‌ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఇఓ కె నిరంజన్ ఎన్‌ఆర్‌ఐఐఎంఎస్ ప్రిన్సిపాల్ రాధమాధవ్ త్రిపాఠి హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎ క్రిష్ణమూర్తి జనరల్ సర్జరీ విభాగ అధిపతి డాక్టర్ అతీక్ మోహాంతి, హాస్పిటల్ జనరల్ మేనేజరు గణేష్ సమకారంతో డాక్టర్ రంజిత్ మనోహర్, డాక్టర్ సత్యకుమార్, ఆధ్వర్యంలో ఆపరేషన్ ధియేటర్ నుంచి నేరుగా ఆడిటోరియంలో శాస్త్ర చికిత్సను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి సుమారు 300 డాక్టర్లు మరియు ప్రత్యేకంగా ఆమేయూ స్కూల్ విద్యార్థుల కూడా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో హాజరు అయిన వారందరూ లైవ్ ఆపరేషన్ పట్ల తమకు ఎంతో అవగామన వచ్చిందని మరియు భవిష్యత్తులో ఇటువంటి విజ్ఞాన కార్యక్రమాలు చేపడతారని అనీల్ నీరుకొండ మేనేజ్‌మెంట్ వారిని పేర్కొన్నారు,

# సింహాద్రి ఎన్టీపిసి కాలుష్యంపై ప్రధానమంత్రికి ఫిర్యాదు

## - ఎమ్మెల్యే అదీప్‌రాజ్



పరవాడ, నవంబర్ 10, ప్రభాతవార్త

మండలంలోగల కలపాక శివారు మూల స్వయంభూవరం గ్రామంలో సింహాద్రి ఎన్టీపిసి కాలుష్యం రోజు రోజుకు పెరిగిపోతుందని గుర్తించామని దీనిపై ముఖ్యమంత్రి వైయస్ జగన్ ద్వారా ప్రధాని మోడికి ఫిర్యాదు చేయనున్నామని అన్నారు. ఎన్టీపిసి సింహాద్రి కాలుష్యంపై గత వారం గ్రామంలో మండల స్థాయి అధికారులతో కలిసి పర్యటించానని అక్కడ విషయాలపై అధికారులతో కమిటి వేయగా వారు ఎన్టీపిసి కాలుష్యంతో గ్రామంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని నివేధిక ఇచ్చారని అన్నారు. ఎన్టీపిసి కాలుష్యం కారణంగా గ్రామంలో ప్రజలు కిడ్ని వ్యాధి, చర్మవ్యాదులు,అనేక రకాలైన ప్రాణాంతక వ్యాధులతో భాదనపడుతున్నారని అధికారులు గుర్తించారని అన్నారు. ఎన్టీపిసి కూలింగ్ టవర్‌ల నుండి వస్తున్న వ్యర్ధ నీటి తుంపర్లు మరియు విషవాయువులు వలన గ్రామంలో 168 ఇళ్లు పాక్షికంగాను, పూరి ్తగాను ధ్వంసం అయినట్లు గురి ్తంచామని అన్నారు. ప్రధానంగా గ్రామంలో త్రాగు నీరు పూర్తిగా కలుషితం అవడంతో ప్రజలు అక్కడ నివశించడానికి ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇక్కడి అధికారుల నివేధికను జిల్లా కలెక్టర్‌కు పంపుతామని వెంటనే ఎన్టీపిసి కాలుష్యం అరికట్టడానికి చట్టపరంగా తీసుకోవల్సిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరుతామని అన్నారు. ఎన్టీపిసి కాలుష్యం తగ్గకపోతే ఇకపై అధికారిక చర్యలు సిద్దంగా కాలుష్య నియంత్రణా మండలి అధికారులు సిద్దంగా ఉండాలని అన్నారు. ఈ సమావేశంలో జెడ్‌పిటిసి పైల సన్యాసిరాజు,వైసిపి సిఇసి సభ్యులు పైల శ్రీనువాసరావు, ఎండి హేమసుందరరావు,వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్య దర్శులు,గ్రామ సచివాలయ సిబ్బంది, పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయాల అభివృద్ధిలో భజన మండలి పాత్ర ప్రశంసనీయం

## కోలాటం భక్తులకు చీరలు పంపిణీ చేసిన గంట్ల

అల్లిపురం, నవంబర్ 10, ప్రభాతవార్త



దేవాలయాల అభివృద్ధిలో భజన మండళ్లు కీలక పాత్ర పోషించడం అభినందనీయమని అప్పన్న ధర్మకర్తల మండలి సభ్యులు జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి వైజాగ్ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు కొనియాడారు. గురువారం ఇక్కడ మధుసూధన్ నగర్‌లో శ్రీవైభవ వెంకటేశ్వర కోలాటం భజన మండలి గ్రూప్ సభ్యులకు గంట్ల శ్రీనుబాబు చేతుల మీదుగా చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ భక్తుల్లో ఆధ్మాత్మిక భక్తి భావం పెంపొందించేందుకు భజన మండళ్లు ఎనలేని కృషి చేస్తున్నాయన్నారు. తిరుపతి దేవస్థానం నుంచి సింహాచలం ఆలయం వరకు ఎన్నో భజన మండళ్లు నిరంతరం పలు అధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తూ భక్తులు మన్ననలు పొందుతున్నాయన్నారు. వీరంతా భక్తి భావం పెంపొందించుకోవడంతోపాటు మరోవైపు ఆధ్మాత్మిక మానసిక ప్రశాంతత వారికి లభిస్తుంది అన్నారు. దేవాలయాలు భజన మండళ్లుకు మరింతగా ప్రోత్సహించాలని శ్రీనుబాబు ఆకాంక్షించారు. భజన మండలికితన వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో భజన మండలి అధ్యక్షురాలు చిక్కాల గీతాకుమారి, కార్యదర్శి ఇరోతి శశి, సభ్యులు జ్యోతి, సరళ, మంగవేణి, వెంకటలక్ష్మి, హేమలత, పద్మ, కనక వరలక్ష్మి, లోవ, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.


భారత ప్రభుత్వం- ఆర్థిక మంత్రిత్వ శాఖ- ఫైనాన్సియల్ సర్వీసెస్ శాఖ (బ్యాంకింగ్ డివిజన్)
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్
31-31-21, నారాయణ భవనం, సాయిబాబా వీధి, దాబాగార్డెన్స్, విశాఖపట్నం-530020

ఓ.ఎ.నెం.106/2014లోని ఆర్.పి.నెం.387/2017

ఈ దిగువ వారి మధ్య :
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SARB, బాలాజీనగర్, సిరిపురం జంక్షన్, విశాఖపట్నం.
మరియు :
మెస్సర్స్ సాయికృష్ణ ఎంటర్‌ప్రైజెస్ మరియు ఇతరులు.
విషయం : ఇ-వేలం అమ్మకం వాయిదా

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా, ఓ.ఎ.నెం.106/2014లోని ఆర్.పి.నెం.387/2017 యొక్క తేది.30-09-2022 నాటి సేల్ ప్రొక్లమేషన్ / ఇ-వేలం అమ్మకం నోటీసు ప్రకారం తేది.11-11-2022న ఉ॥11-00 గం॥లకు సర్వీస్ ప్రొవైడర్ : https://www.bankeauctions.com ద్వారా ఆన్‌లైన్ ఇ-వేలం ద్వారా జరుగవలసిన షెడ్యూల్ ఆస్తుల వేలం తేది.28-11-2022 నకు వాయిదా వేయబడినది. బిడ్లు దాఖలు చేయుటకు చివరి తేది.24-11-2022 మరియు క్రింద సంతకం చేసిన వారికి రిజిస్టర్డ్ పోస్ట్/స్పీడ్‌పోస్టు/కొరియర్ ద్వారా పైన పేర్కొన్న పత్రాల స్వీయ ధృవీకరించబడిన కాపీలతో పాటుగా పూరించిన బిడ్ ఫారమ్ హార్డ్ కాపీలను సమర్పించుటకు ఆఖరు తేది.25-11-2022 సా॥4.00 గం॥లలోపు. సిడిఆర్ దాఖలు చేసిన పిటీషన్ దృష్ట్యా మిగిలిన అన్ని నియమ నిబంధనలలో ఏవిధమైన మార్పులేదు.

(నా స్వహస్తంతో మరియు ట్రిబ్యునల్ ముద్రికతో విశాఖపట్నం వద్ద 9 నవంబర్ 2022న విశాఖపట్నం నందు జారీచేయబడినది).

సం/- (జి.వాసుదేవ రావు)
రికవరీ ఆఫీసర్ - I

## అంతరిక్ష పరిశోధనలో రాణిస్తున్న శ్రీ చైతన్య విద్యార్థులు

**యలమంచిలి, నవంబర్ 10 ప్రభాతవార్త**



స్థానిక శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ (నాసా) దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రాజెక్టుల రూపకల్పనలో సత్తా చాటినట్లు గురువారం పాఠశాల ప్రాంతీయ పర్యవేక్షకులు రమణ తెలిపారు. ఐఐటి మెడిసిన్, జిప్మర్ వంటి పోటీ పరీక్షల్లో కాకుండా అంతరిక్ష పరిశోధనలోనూ తమదైన శైలిలో శ్రీ చైతన్య విద్యార్థులు రాణిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎజిఎం సురేష్ కోఆర్డినేటర్ రాజేష్, కోఆర్డినేటర్ వెంకటరమణ, పాఠశాల ప్రిన్సిపల్ రిషికేశ్ దాస్, డీన్ దత్తు, అసిస్టెంట్ డీన్ లోవేశ్వరావు, నాసా ఇన్‌చార్జ్ రామకృష్ణ, పాఠశాల ఇన్‌చార్జ్ ప్రకాష్, నాసా కిట్లను విద్యార్థులకు అందించి అభినందించారు.

## ప్రధాని, సీఎం సభలను విజయవంతం చేయాలి

**యలమంచిలి, నవంబర్ 10 ప్రభాతవార్త**



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, సీఎం వైఎస్.జగన్ ఈనెల 12న విశాఖలో పర్యటించనున్న నేపథ్యంలో వాళ్ళు పాల్గొనబోయే సభను విజయవంతం చేయాలని రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ వైఎస్ఆర్సీపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. అనకాపల్లి జిల్లా యలమంచిలి మున్సిపాలిటీ, మండలంలో గురువారం యలమంచిలి నియోజకవర్గ శాసనసభ్యులు యు.వి. రమణమూర్తి రాజు ఆధ్వర్యంలో వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. విశాఖపట్నం నగరంలో కోట్లాది రూపాయలతో ప్రధానమంత్రి మోదీ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలో చేస్తున్నారన్నారని మంత్రి గుడివాడ అమర్నాథ్ తెలిపారు. ప్రధాని మోదీ, సీఎం వైఎస్ జగన్ రాకతో ఏర్పాటు చేస్తున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. నాలుగు మండలాల ప్రజలు సభలకు తరలివెళ్లేందుకు 104 బస్సులు ఏర్పాటు చేశామన్నారు. ప్రజలతో పాటుగా మండలాల ప్రజాప్రతినిధులు కూడా అదే బస్సులలో వస్తే బాగుంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే యు.వి.రమణమూర్తి రాజు, మాజీ డిసిసిబి చైర్మన్ సుకుమార్ వర్మ, మున్సిపల్ వైస్ చైర్మన్ బెజవాడ నాగేశ్వరరావు, గుప్త, జెడ్పిటిసి సంధ్యారాం, యలమంచిలి ఎంపీపీ బి.గోవింద్, పట్టణ వైసీపీ అధ్యక్షులు బి.ఎర్రయ్య దొర, నాలుగు మండలాల ప్రజా ప్రతినిధులు, వైసిపి కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాష్ట్ర అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం

**యలమంచిలి, నవంబర్ 10 ప్రభాతవార్త**



అటవీ సంపదను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని రేంజ్ ఫారెస్ట్ అధికారి జి.అనీల్ కుమార్ అన్నారు. గురువారం యలమంచిలిలో గల అటవీ శాఖ కార్యాలయంలో రాష్ట్ర అటవీ అమరవీరుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో భూ కబ్జాదారులు, స్మగ్లర్ల చేతిలో ప్రాణాలు కోల్పోయిన అమరువీరుల స్మరించుకుని నివాళులర్పించారు. అటవీ సంరక్షణకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. అనంతరం అటవీశాఖ కార్యాలయం నుంచి ఆర్టీసి కాంప్లెక్స్ వరకు ర్యాలీగా వెళ్లారు. ఈ కార్యక్రమంలో పలువురు అటవీ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు

**యలమంచిలి, నవంబర్ 10 ప్రభాతవార్త**

మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన 9 మందికి యలమంచిలి న్యాయస్థానం జైలు శిక్ష, జరిమానా విధించినట్లు ట్రాఫిక్ ఎస్సై డి.ఈశ్వరరావు తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం డ్రంక్ అండ్ డ్రైవ్‌లో నమోదు చేసిన 9 కేసులకు గురువారం కోర్టు జైలు శిక్ష, జరిమానా విధించిందని తెలియజేశారు. వీటిల్లో 7 కేసుల్లో 1 రోజు, ఒక రోజు జైలు శిక్ష, 2 కేసుల్లో రూ.10,000 చొప్పున మొత్తం రూ. 20000 జరిమానాగా విధించారన్నారు. మద్యం సేవించి వాహనం నడిపితే ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని మద్యం సేవించి వాహనం నడపరాదని ట్రాఫిక్ ఎస్ఐ ఈశ్వరరావు తెలిపారు.

## రహదారులతోనే గ్రామాల అభివృద్ధి : సర్పంచ్

**చింతపల్లి నవంబర్10 ప్రభాతవార్త**



రహదారులే గ్రామాల అభివృద్ధికి దోహదపడతాయనే లక్ష్యంతో వైసీపీ ప్రభుత్వం పనిచేస్తుందని స్థానిక సర్పంచ్ దురియా పుష్పలత అన్నా రు. గురువారం ఆమె ఎంపిపి అను షాదేవితో కలసి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని చుంచుమ్ పూడి గ్రామంలో రూ.4 లక్షల వ్యయంతో సిసి రహదారి నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా మన్యంలోని గ్రామాలకు రహదారుల నిర్మాణాలు చేపట్టకపోవడంతోనే డోలి మోతలు తప్పలేదన్నారు. గ్రామాలలో సిసి రహదారులు లేకపోతే వర్షాకాలంలో రహదారి చిత్తడిగా తయారయ్యి పారిశుద్ధ్యం లోపిస్తుంద న్నారు. తమ ప్రభుత్వం వచ్చిన తరువాత మన్యం గ్రామాలకు రహదారులు, గ్రామాలలో సిసి రహదారులు, త్రాగు నీటికి ప్రాధాన్యత నిచ్చి అధిక నిధులు వెచ్చిస్తుందన్నారు. ఈ కార్య క్రమంలో ఎంపిటిసిలు చింతపల్లి-1 దాసరి దార లక్ష్మి, చింతపల్లి-2 చింతాడ జయ లక్ష్మి, కో ఆప్షన్ మెంబర్ ఎస్ కె నాజర్ వల్లి (బిబిసి బాబు టైలర్), గ్రామస్తులు పాల్గొన్నారు.



## అపరాలకు గిట్టుబాటు ధర కల్పించాలి

### -టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు గుంటబుజ్జి బాబు డిమాండ్

**గూడెంకొత్తవీధి, నవంబర్ 10 ప్రభాతవార్త**

గూడెంకొత్తవీధి మండలంలో గిరిజన రైతుల పండించే పసుపు, అల్లం, అపరాలు, వలిసలు తది తర పంటలకు గిట్టుబాటు ధరలు లేక గిరిజన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని జీకేవిధి మండల టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు గుంట బుజ్జిబాబు అన్నారు. రైతులు పండిస్తున్న పంటకు మద్దతు ధర లేకపోవడం వల్ల గిరిజన రైతులు ఆర్థిక ఇబ్బందులు కారణంగా కొంతమంది రైతులు హైదరాబాదు చెన్నై విజయవాడ విశాఖ పట్నం ప్రాంతాలకు వలస వెళ్లి కూలీలుగా మారుతున్నార న్నారు. గిరిజన రైతుల పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వమే రైతులు పండిస్తున్న పంట లకు గిట్టుబాటుకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. మాజీ టిడిపి కార్యదర్శి మొక్కలి మహేష్ జీకేవిధి మండల తెలుగు యువత అధ్యక్షుడు చెక్క నాగరాజు పాల్గొన్నారు.

## స్పందనకు వందనం

### చిన్న అగ్రహారం గ్రామాన్ని సందర్శించిన శిశు సంక్షేమ శాఖ బృందం

### -ఆయాను నియమించి పౌష్టికాహారం అందిస్తాం: సిడిపిఓ లక్ష్మీదేవి

**గూడెంకొత్తవీధి నవంబర్ 10 ప్రభాతవార్త**

**వార్త ప్రభావం**



గూడెంకొత్తవీధి మండలంలో చిన్న అగ్రహారం గ్రామంలో పౌష్టికాహార లోపంతో బాధితుల గురించి నిన్నటి రోజున వార్తపత్రిక లో ప్రచురితమైన పేరుకే సంక్షేమం తల్లి బిడ్డలకు అందని పౌష్టికాహారం శీర్షికను స్పందిస్తూ వెంటనే శిశు సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీదేవి ఆధ్వర్యంలో వారి బృందం ఆ గ్రామంలో పర్యటించడం జరిగింది. ఆ గ్రామ సమస్యపై ఆరా తీస్తూ వాస్తవ పరిస్థి తులను పరిగణంలోకి తీసుకొని గ్రామస్తులతో మాట్లాడి తల్లిబిడ్డలకు పౌష్టికాహారం అందించేందుకు ఆయాను నియమించి వెంటనే పౌష్టికాహారం అందించేలాగా చర్యలు చేపడతామని అన్నారు. ఎన్నో ఏళ్లుగా సమస్యల వలయంలో చిక్కుకున్నటువంటి శిశు సంక్షేమ శాఖ బృందం పర్యటించి సమస్య పరిష్కరించడంతో గ్రామస్తుల ఆనందానికి అవధులు లేవని గిరిజన ప్రాంతాలలో ఎన్నో సమస్యలు కుంటు పడుతున్నాయని గిరిజన బిడ్డల సమస్యపై చొరవ చూపి పరిష్కారానికి బాటలు వేసిన సిడిపిఓ లక్ష్మీదేవిని పలువురు అభినందిస్తున్నారు. మండలంలో అధికారులందరూ సమగ్రవంతంగా పనిచేసి మండలంలో గిరిజన ప్రాంత సమస్యలపై పరిష్కారం చూపాలని కోరుతున్నారు.

## జీకేవీధి మండలంలో జోరందుకున్న సమగ్ర భూ సర్వే

**గూడెంకొత్తవీధి నవంబర్ 10 ప్రభాతవార్త**



గూడెంకొత్తవీధి మండలంలో భూముల సమస్యల వివాదాల శాశ్వత పరిష్కారం కొరకు ప్రభుత్వం చేపట్టిన జగనన్న భూ హక్కు -భూ రక్ష రీసర్వే కార్యక్రమం మండలంలో వేగంగా సాగుతోంది. షెడ్యూల్ ప్రకారం రీ సర్వే పూర్తి చేయడానికి గూడెంకొత్తవీధి తహాశీల్దార్ రాజ కుమార్ చర్యలు తీసుకుంటున్నారు. దీనిలో భాగంగా దేవరపల్లి పంచాయితీ ఈతరబ్బలు గ్రామంలో రోవర్ల సహాయంతో భూములు కొలతలు తీసి సమగ్ర సర్వేను రీసర్వ్ బృందం వేగవంతం చేశారు. కాకూర్ శేఖర్ విఆర్వోలు చంద్రశేఖర్ బాలరాజు గ్రామ సర్వేయర్లు రాంబాబు చంద్రకళ, వీఆర్పీ సూర్యనారాయణ పాల్గొన్నారు.

## అటవీ హక్కుల చట్టసవరణ బిల్లును వెనక్కు తీసుకోవాలి

**మాడుగుల నవంబర్ 10 ప్రభాతవార్త**



విశాఖలో ఈనెల 11 తేదీన ప్రధాన మంత్రి నరేంద్ర మోడి పర్యటనకు వస్తున్న సందర్భంగా గిరిజనుల సమస్యలు పరిష్కారం చేయాలని వి.మాడుగుల మండలంలో ఆవురువాడ పంచాయితీ కొండవీధి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం కె భవాని గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఇ.నరసింహమూర్తి మాట్లా డుతూ ప్రధాని నరేంద్ర మోడి విశాఖ జిల్లా పర్యటనలో గిరిజన సమస్యలు వెంటనే పరిష్కరిం చాలని అటవీ హక్కుల చట్ట సవరణ బిల్లును తక్షణమే వెనక్కి తీసుకోవాలని అటవీ హక్కుల చట్ట సవరణ బిల్లు అమలు అయితే గిరిజనులకు పెను ప్రమాదం వాటిల్లుతుందని గిరిజనుల మనుగడకు ప్రభుత్వాలు గిరిజన చట్టాలు ప్రతిష్టంగా అమలు చేయాలని అనకాపల్లి జిల్లాలో ఉన్నటువంటి నాన్ షెడ్యూల్ గిరిజన గ్రామాలను 5వ షెడ్యూల్లో చేర్చాలని అనకాపల్లి జిల్లాలో ఉన్నటువంటి గిరిజన గ్రామాలకు మంచినీటి సదుపాయాలు లింకు రోడ్లు సదుపాయాలు విద్యా వైద్య సదుపాయాలు కల్పించాలని పోడు భూముల పట్టాలు అర్హులైన గిరిజనులందరికి ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం అటవీ హక్కుల సంరక్షణ చట్ట సవరణ బిల్లు తెచ్చి ఏజెన్సీ ప్రాంత సహజ వనరులు బడా కంపెనీలకు అడవులను ప్రైవేటుపరం చేసి అప్పజెప్పే ప్రయత్నం విరమించు కోవాలని ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలని రాష్ట్రాల విభజన హామీలను తప్పకుండా నెరవేర్చాలని విశాఖ రైల్వే జోన్ ఇవ్వాలని స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ రద్దు చేయాలని అనకాపల్లి జిల్లాలో మెడికల్ కాలేజ్ ఇవ్వాలని చదువుకున్న నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని గిరిజన యూనివర్సిటీకి నిధులు విడుదల చేయాలని గిరిజన సంఘం డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో గిరిజనులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మహిళా స్వయం సమృద్ధిగా చేయూత మార్ట్

### ఉత్తరాంధ్రలో మొట్టమొదటిగా మాడుగుల్లోని ప్రారంభం : డిఆర్డిఏ పిడి లక్ష్మీపతి

**మాడుగుల, నవంబర్ 10 ప్రభాతవార్త**



మహిళలు స్వయం సమృద్ధి సాధించేందుకు, మహిళను ప్రోత్సహించేందుకు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశాల మేరకు చేయూత మార్టులు ఏర్పాటు చేస్తున్నట్లు డీఆర్డీఏ పీడీ లక్ష్మీపతి చెప్పారు. గురువారం మాడుగుల ఏర్పాటు చేయనున్న చేయూత మార్ట్ పరిశీలనకు వచ్చిన ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ మార్టు పూర్తిగా మహిళ స్వయం సహాయక సంఘాల నిర్వహణపైనే ఆధారపడి ఉంటుందని చెప్పారు. మరి లాభనష్టాలు, సిబ్బంది జీతభత్యాలు పూర్తిగా మార్టు పైన ఆధారపడి ఉంటాయన్నారు. బహిరంగ మార్కెట్ కన్నా ఈ మార్టులో నాణ్యతతో కూడిన వస్తువులు తక్కువ ధరకు లభిస్తాయని చెప్పారు. ముఖ్యంగా మాడుగుల హల్వాను కూడా ఈ మార్ట్ ద్వారా విక్రయిస్తామని ఆయన అన్నారు. ఉత్తరాంధ్రలో మొట్టమొదటిసారిగా మాడుగుల్లోనే ఈ చేయూత మార్ట్ ప్రారంభిస్తున్నట్టు పిడి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు సూచనల మేరకు ఆయన సహకారంతో ఏర్పాటు అవుతున్న ఈ మార్ట్ ప్రజలకు మరికొద్ది రోజుల్లో అందు బాటులోకి వస్తాదని చెప్పారు. ఈ సందర్భంగా వెలుగు సిబ్బందితో కొద్దిసేపు సమీక్షించారు. ఎంపీపీ వీ రామధర్మజ, ఉప సర్పంచ్ ఎస్ శ్రీనివాసరావు, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

**జి.మాడుగుల, నవంబర్ 10 ప్రభాతవార్త**



స్థానిక ఏపీఆర్ బాలుర కళాశాలలో ఇంటర్ ఎంపీసీ రెండవ సంవత్సరం చదువుతున్న రీమలి మణికంఠ రాష్ట్రస్థాయి షటిల్ పోటీలకు ఎంపికయ్యాడు. ఈనెల 8న బుల్లయ్య కళాశాలలో జరిగిన జిల్లాస్థాయి పోటీలలో షటిల్ బ్యాడ్మింటన్‌లో ప్రథమ స్థానం సంపాదించి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యాడు. తమ విద్యార్థి రాష్ట్రస్థాయికి ఎంపికయినందుకు కళాశాల ప్రిన్సిపాల్ పారయ్య, వైస్‌ప్రిన్సిపాల్ కృష్ణారావు పిడి దొన్ను, సిబ్బంది విద్యార్థినిని అభినందించారు.

## అవార్డుగ్రహీత కోడా చిన్నాలమ్మకు ఘన సన్మానం

**పాడేరు, నవంబర్10, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా పెదబయలు మండలం కిముడు పల్లి గ్రామానికి చెందిన ఆదివాసీ వృద్ధ రైతు కోడా చిన్నాలమ్మ (80) ఎన్నో ఏళ్లుగా వందల ఎకరాల పైబడివున్న బీడు భూములను సాగుబడిలోకి తీసుకొని వచ్చేందుకు, సాటి రైతులకు ఉపయోగ పడే విధంగా నిరంతరంగా నీరు అందేలా శాశ్వత పరిష్కారం కోసం తన స్వంత నిధులతో పాటు కొంత అప్పుచేసి ఇరవై లక్షలు వెచ్చించి చెక్ డ్యామ్‌ను నిర్మించి ఆదర్శంగా నిలిచారు. కోడా చిన్నాలమ్మ తను పడిన కష్టాన్ని గుర్తించి సాక్షి మీడియా గ్రూప్ (2021) వ్యవసాయ విభాగంలో ప్రత్యేక గుర్తింపు నిస్తూ సాక్షి ఎక్స్ లెన్స్ అవార్డ్‌ను ఆంధ్రప్రదేశ్ గవర్నర్ విశ్వ భూషణ్ హరి చందన్, సాక్షి మీడియా గ్రూప్ ఎండి వైఎస్ భారతి చేతుల మీదుగా అవార్డ్ కోడా చిన్నలమ్మ తీసుకొన్న విషయం విధితమే. ఉన్న ఊరుకు మంచి పేరు ప్రతిష్టలు తెచ్చినందుకు అవార్డు గ్రహీత కోడా చిన్నాలమ్మను కిముడుపల్లి ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాకురు గోపాల రాజు, పాఠశాలసిబ్బంది, దుశ్శాలువాను కప్పి ఘనంగా సన్మానించారు. ప్రధానోపాధ్యా యులు గోపాల్ రాజు మాట్లాడుతూ వృద్ధాప్యంలో ఉండికూడా వ్యవసాయం చేస్తుండడం గొప్ప విషయం అన్నారు. తను పడిన కష్టానికి ప్రతిఫలం సాక్షి ఎక్స్ లెన్స్ అవార్డు అని గుర్తు చేశారు.

## అటవీశాఖ అమరవీరుల సంస్మరణసభలో రక్తదాన శిబిరం

**పాడేరు, నవంబర్10, ప్రభాతవార్త**



ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ అల్లూరి సీతారామ రాజు జిల్లా శాఖ ప్రెసిడెంట్ సుమిత్ కుమార్, ఐటిడిఎ ప్రాజెక్ట్ ఆఫీసర్ రోణంకి గోపాలకృష్ణ సూచన మేరకు అల్లూరి జిల్లా ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్‌లో రాష్ట్ర అటవీ అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా రక్తదాన కార్యక్రమం గురువారం నిర్వహించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ కె.వినోద్ కుమార్ ఆధ్వర్యంలో ఐటిడిఎ ప్రాజెక్ట్ ఆఫీసర్ రోణంకి గోపాలకృష్ణ ముఖ్య అతిధులుగా పాల్గొని రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. రక్తదానం శిబిరం ప్రారంభానికి ముందే ర్యాలీ నిర్వహించి, విధి నిర్వహణలో అసువులు బాసిన అమరవీరులకు పీఓ, డిఎఫ్ఓ రెడ్‌క్రాస్ వైస్ చైర్మన్ ఎస్.గంగరాజు నివాళులు అర్పించారు. రక్తదానం చేసిన వారందరిని పీఓ ప్రత్యేకంగా అభినందించారు. మూడు నెలల తర్వాత మరొక రక్తదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తామని ఫారెస్ట్ రేంజర్ కె.శ్రీనివాస్ అన్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సెక్రటరీ ఈశ్వరరావు, ట్రెజరర్ టి.అప్పారావు పర్యవేక్షణలో కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, లైఫ్ మెంబెర్స్ గౌరీశంకర్, మర్ల మణి, లోహితాస్, సూర్యారావు, రక్తం దానం చేసిన ఫారెస్ట్ అధికారులు మెడికల్ ఆఫీసర్ రూపకళ, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది రాజ్‌బాబు, అప్పారావు, వెంకట్, శ్రీను, విజయమ్మ, కోఆర్డినేటర్ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## గిరిజనుల అభివృద్ధి జగన్‌తోనే సాధ్యం: శాసనసభ్యులు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి

**పాడేరు, నవంబర్10, ప్రభాతవార్త**



గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డితో సాధ్యమని పాడేరు శాసనసభ్యులు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. గిరిజనుల పక్షాన్న జగన్మోహన్ రెడ్డి పాలన ఉంటుందని ఈ మూడేళ్లలో ప్రతి గిరిజనుడికి సంక్షేమ ఫలాలు అందించిన ఏకైక ప్రభుత్వం వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వమని భాగ్యలక్ష్మి అన్నారు. పాడేరు మండలం తుంపాడ గ్రామ సచివాలయం పరిధిలో తుంపాడ, కంద్రంగిపాడు, గడ్డంపుట్టు, జి.కొత్తూరు, బయలు వీధి, జోడు మామిడి గ్రామాల్లో గురువారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి ముఖ్య అతిథులుగా హాజరై గడపగడపకు తిరుగుతూ ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 487 గడపలను భాగ్యలక్ష్మి సందర్శించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్రంలో గిరిజనుల మనసు గెలుచుకున్న ఏకైక నాయకుడు జగన్మోహన్ రెడ్డి మాత్రమేనని నిత్యం గిరిజన సంక్షేమమే ధ్యేయంగా ఆయన పాలన సాగుతూ ఉండడం మనం చేసుకున్న అదృష్టమని భాగ్యలక్ష్మి తెలిపారు. జగన్మోహన్ రెడ్డి సీఎంగా బాధ్యతలు చేపట్టిన దగ్గర నుంచి ఒకపక్క గిరిజన సంక్షేమానికి, మరోపక్క అభివృద్ధికి సమాన ప్రాధాన్యమిస్తూ పాలను కొనసాగిస్తున్నారని ఆమె తెలిపారు. గిరిజన ప్రాంతంలో ఉన్న ప్రతి గ్రామంలోనూ అభివృద్ధి ఫలాలు అందించాలన్నదే ఈ ప్రభుత్వ లక్ష్యం అని భాగ్యలక్ష్మి స్పష్టం చేశారు. భవిష్యత్తులో మిగిలిన రహదారుల నిర్మాణం ద్వారా ప్రతీ గ్రామాన్నీ అనుసంధానం చేసుకుంటూ ముందుకు వెళ్లడమే తమ ప్రభుత్వం ముందు ఉన్నటువంటి లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గబ్బాడ చిట్టిబాబు, ఎంపిటిసి కుంతూరు నరసింహమూర్తి, మాజీ సర్పంచ్ కోతంగి సూరిబాబు, సీదరి రాంబాబు, గొల్లోరి నీలకంఠం, సోమోలి లక్ష్మణరావు, సీదరి మంగ్లన్న దొర, ఎం. కన్నాపాత్రుడు, గొల్లోరి లోవరాజు, గబ్బాడ రాజారావు, కొట్టగుల్లి నాగేంద్ర, తామర నారాయణరావు, వైస్ ఎంపీపీ కనకాలమ్మ, ఎంపీటీసీ చిట్టమ్మ, సర్పంచ్ లకే పార్వతమ్మ, సీనియర్ నాయకులు కొండాజీ, వ్యవసాయ సలహా పండలి చైర్మన్ సరస్వతి, కన్నా పాత్రుడు, సత్యవతి, వైస్ సర్పంచ్ రామ కొండలరావు, లక్ష్మి, కొండమ్మ, ఊర్వశి రాణి, కురుపా గంగ తల్లి, బోడంగి సూర్యకళ పాల్గొన్నారు.

## బ్యాంక్ సర్వీసెస్‌పై అవగాహన కార్యక్రమం

**అరకులోయ, నవంబర్ 10 ప్రభాతవార్త**



స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మహిళా డిగ్రీ కళాశాలలో ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ఇండక్షన్ ట్రైనింగ్ ప్రోగ్రాంలో భాగంగా ఫైనాన్షియల్ సర్వీసెస్‌పై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కె.పద్మలత, మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.సిహెచ్ రామకృష్ణ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ బ్యాంకులు అందిస్తున్న వివిధ సేవలను గురించి తెలియజేశారు. ముఖ్య అతిధిగా విచ్చేసిన ఎస్‌బిఐ అరకు బ్రాంచి మేనేజర్ తాళ్లపూడి వెంకటనాయుడు మాట్లాడుతూ, ఇంటర్నెట్ బ్యాంకింగ్, ఇన్సూరెన్స్ వివిధ పాలసీల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. అసోసియేట్ మేనేజర్ జె.మణిభూషణ్, సిపిడిసి మెంబర్ సిహెచ్ రామరాజు కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్ర భవిష్యత్తు తరాల కోసం అన్ని పార్టీలు కలిసికట్టుగా ప్రధానికి విజ్ఞప్తి చేయాలి

### రాష్ట్ర ప్రయోజనాల కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అండగా నిలవాలి

### -ఏపీ స్టేట్ కాంగ్రెస్ ఓబీసీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ మూల వెంకటరావు

**మాధవధార, నవంబర్ 10 ప్రభాతవార్త**



కేంద్ర ప్రభుత్వ సంస్థ అయినటువంటి విశాఖ స్టీల్ ప్లాంట్‌ను కేంద్ర ప్రభుత్వం అమ్మేసేందుకు నిర్ణయం తీసుకున్నందున రాష్ట్ర ప్రయోజ నాలకు యువత భవిష్యత్తుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అండగా నిలవాలని ఏపీసీసీ స్టేట్ చైర్మన్ మూల వెంకటరావు అన్నారు. స్టీల్ ప్లాంట్ అమ్మేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయానికి వ్యతిరేకంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేసినప్పటికీ కేంద్ర ప్రభుత్వం నిర్ణయంలో ఎటువంటి మార్పు లేదు. స్టీల్‌ప్లాంట్‌ను అమ్మినా, మూసివేసిన, ఉత్తరాంధ్ర ప్రయోజనాలకు తీవ్ర హాని కలుగుతుందని అన్నారు. కావున ప్రధాని నరేంద్ర మోడీ విశాఖ విచ్చేయుచున్న తరుణంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇది అరుదైన అవకాశంగా భావించి తక్షణమే కేంద్రం తన నిర్ణయాన్ని ఉపసంహరించుకునేలా చేయడం రాష్ట్ర ప్రయోజనాల రీత్యా అత్యవసరమని స్టీల్‌ప్లాంట్‌ని ప్రైవేటీకరణ చేయకుండా, బ్యాంకుల విలీనం మాదిరిగా సెయిల్‌లో కలిపి ప్రభుత్వ రంగ సంస్థగా ఉంచవచ్చు. రాష్ట్ర విభజన చట్టంలో ఏ ఒక్క అంశాన్ని కేంద్ర ప్రభుత్వం సంపూర్ణంగా అమలు చేయలేదు. కడప ఉక్కు ఫ్యాక్టరీ, దుగ్గరాజపట్నం పోర్టు, విశాఖ విజయవాడ మధ్య మెట్రో రైల్ కారిడార్ వంటివి సాధ్యం కాదని కేంద్రం సులువుగా చేతులు దులుపుకుంది. ఉత్తరాంధ్ర, రాయలసీమ అభివృద్ధికి ప్రత్యేక నిధులను నిలిపివేసింది. ఉత్తరాంధ్ర పెట్రో యూనివర్సిటీ, గిరిజన యూనివర్సిటీ యొక్క పనులు ఇప్పటికే ప్రారంభం కాలేదు. ఇటువంటి హామీలన్నీ సాధ్యం కావాలంటే రాష్ట్ర ప్రయోజనాల కోసం అన్ని పార్టీలు కలిసికట్టుగా పని చేయాలి. కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు సమకూరేందుకు ఇతర రాష్ట్రాలలో పార్టీలకు అతీతంగా పనిచేసే ఒరవడి ఉంది. కానీ రాష్ట్రంలో ఆ పద్ధతి లేదు. కావున రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, ఇతర పార్టీ యొక్క అధినేతలు కలిసి రాష్ట్ర ప్రయోజనాలను సాధిస్తారని రాష్ట్ర కాంగ్రెస్ ఓబీసీ డిపార్ట్‌మెంట్ తరఫున అన్ని పార్టీల అధినేతలను నాయకులను వినయంగా అభ్యర్థిస్తున్నానని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఓబిసి డిపార్ట్మెంట్ చైర్మన్ మూల వెంకటరావు కోరారు.

## నేడు ఘనంగా అయ్యప్ప పడిపూజ

**భీమునిపట్నం, నవంబర్ 10, ప్రభాతవార్త**



నేడు శ్రీ మణికంఠ స్వీట్స్ అండ్ ఎం.ఎఫ్.సి. సంస్థల అధినేత ఆదిమూలం బ్రదర్స్ ఆధ్వర్యంలో తగరపు వలస గోస్తనీనది పక్కన శివాలయం దగ్గర ఉన్న స్థలంలో అయ్యప్ప పడిపూజ, సన్నిధానం కార్యక్రమం శుక్రవారం సాయంత్రం 6 గంటలకు నిర్వహించనున్నట్లు ఎం.ఎఫ్.సి. సంస్థ యజమాని ఆదిమూలం నాగరాజు తెలిపారు. గురువారం స్థానిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శబరిమల వెళ్ళినట్లుగా ప్రతీ ఒక్క స్వామికి అనిపించే విధంగా పూజా కార్యక్రమం ఉంటుందని, పూజా కార్యక్ర మాన్ని గురుస్వామి ఆకెళ్ళ నర్సింహమూర్తి ఆధ్వర్యంలో ఘనంగా జరుగుతున్నట్లు చెప్పారు. పడిపూజ కార్యక్రమాన్ని శ్యామల నంద నాథ చే నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పడిపూజ, సన్నిధానం కార్యక్రమంలో 18 మెట్లును ఏర్పాటు చేసి స్వాములు శబరిమల అయ్యప్పమెట్లు ఎక్కే విధంగా ఏర్పాటు చేసి స్వాములకు దర్శనం కల్పించనున్నట్లు తెలిపారు. నిజంగా అయ్య ప్పస్వామి ఆలయంలోకి వచ్చామా అనేవిధంగా ఈ కార్యక్రమం ఉంటుందనీ చెప్పారు. పంచా మృతాలతో అభిషేకాలు స్వామికి జరుగుతాయనీ చెప్పారు. గ్రంధి సురేష్ స్వామి మాట్లాడుతూ సుమారు 5 వేలు మంది స్వాములు, భవానీలు, శివ మాలధారులు వస్తారనీ అన్నారు. అయ్యప్ప స్వామి 18 మెట్లుఏర్పాటు చేసి స్వాములను ఎక్కించడం ఇక్కడ జరగబోయే పడిపూజ కార్యక్ర మంలో ప్రత్యేకత అనీ అన్నారు. గణపతి, లక్ష్మి, శివుడు, కుమారస్వామి మండపాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మధ్యలో అయ్యప్ప స్వామి వారిని ఏర్పాటు చేస్తామనీ అన్నారు. ఈ సన్నిధానం కార్యక్రమంలో రాజమాతంగి ఉప న్యాసకులుగా ప్రసాద్ వ్యవహరిస్తారనీ, గాయకులు గురుస్వామి ప్రయాగ చక్రవర్తి వ్యవహరించనున్నట్లు చెప్పారు. స్వాములు, భవానీలు విచ్చేసి స్వామివారి తీర్థ ప్రసాదం సేకరించాలని కోరారు.

## ఆ వ్యక్తి నుంచి మా గ్రామ ప్రజలను కాపాడండి

### తహాశీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన... చర్యలు తప్పవు -విచారణ చేస్తాం : డిటి


**నక్కపల్లి, నవంబర్ 10 ప్రభాతవార్త**

ఆ వ్యక్తి చేసే సంఘ వ్యతిరేక కార్యకలాపాల కారణంగా గ్రామంలో కొంత మంది ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఆ వ్యక్తి నుంచి మా గ్రామాన్ని కాపాడాలంటూ ఆ గ్రామస్తులు కొంత మంది గురువారం తహాశీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. మండలంలో గుల్లిపాడు శివారు జానకయ్యమ్మపేట గ్రామానికి చెందిన ఆర్.సునీల్‌బాబు, జి.అప్పన్న, ఎం. ములికి జోగినాయుడు, నక్కా అప్పయ్యమ్మ, జి.రాములమ్మ, నక్క మంగయ్యమ్మ, డి. అప్పల నర్సమ్మ, జి.రాములమ్మ, జి.పెదగోవిందు, చిన్న వెంకన్నలతో పాటు కొంతమంది గ్రామానికి చెందిన ఒక యువకుడు నుంచి రక్షించడంటూ బ్యానర్‌తో ఆందోళనకు దిగారు. వ్యక్తి సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడటం, గ్రామస్తులను బెదిరించడం, ఎవరైనా ఎదురు తిరిగితే వారిపై కేసులు పెట్టడం ఇలా చేయడం వల్ల అమాయకులైన వారు ఇబ్బందులు పడుతున్నారని తహాశీల్దార్ ఎదట ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే కాకుండా గ్రామానికి చెందిన భూములకు సంబంధించిన కొంతమంది రైతుల వివరాలను ఆసరాగా చేసుకుని మార్పులు, చేర్పులు పేరుతో గందరగోళం సృష్టిస్తున్నారని ఈ విధంగా గ్రామంలో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తూ, కొంత మంది బెదిరించి వారిని ఇబ్బందులకు గురిచేసే విధంగా ప్రయత్నిస్తున్నాడని ఉప తహాశీల్దార్ ఎదుట వాపోయారు. స్పందించిన ఉప తహాశీల్దార్ నీరభా ఈ ఆరోపణలపై పూర్తిస్థాయిలో స్పందించిన ఉపతహాశీల్దార్ శిరభా ఈ ఆరోపణలపై పూర్తి స్థాయిలో విచారణ చేసి, పోలీసులకు తెలియజేస్తామని, తహాశీలార్దర్ సుబ్రహ్మణ్యం శాస్త్రి వచ్చిన వెంటనే పరిష్కా రానికి కృషి చేస్తామని ఆందోళన కారులకు తెలిపారు. అనంతరం ఉప తహాశీల్దార్ నీరజకు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ ఆందోళన కార్యక్రమంలో డి.అప్పారావు, అప్పలకొండ, ఎం. శ్రీరాములు తదితరులు ఉన్నారు.

11-11Pg5exHMNWJQE:Layout 1 11/11/22 12:42 AM Page 1



# మాల్దీవుల్లో అగ్నిప్రమాదం
## 9 మంది భారతీయులు మృతి!



**మాలె, నవంబరు 10:** మాల్దీవుల రాజధాని మాలెలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. ఇప్పటి వరకూ అందిన సమాచారం ప్రకారం ఈ ఘటనలో 10 మంది మరణించారు. మృతుల్లో తొమ్మిది మంది భారతీయులున్నారని అగ్నిమాపక సిబ్బంది వెల్లడించారు. మరొకరు బంగ్లాదేశ్‌కు చెందిన వ్యక్తని తెలిపారు. మాలెలోని కిక్కిరిసిన భవనంలో ఈ అగ్నిప్రమాదం జరిగింది. వాహనాలు రిపేర్‌చేసే కింది ఫ్లోర్ నుంచి మంటలు పైకి ఎగిసిపడ్డాయని అధికారులు తెలిపారు. పై అంతస్తులో ఇప్పటి వరకూ 10 మృతదేహాలను గుర్తించినట్లు వెల్లడించారు. మంటలు ఆర్పడానికే నాలుగు గంటల సమయం పట్టినట్లు చెప్పారు. మాలె అత్యంత జనసాంద్రత కలిగిన నగరాల్లో ఒకటి. ఉపాధి కోసం వచ్చే విదేశీయులకు ఇక్కడ సరైన సదుపాయాలు ఉండవని తీవ్ర విమర్శలు ఉన్నాయి. ఇక్కడ బంగ్లాదేశ్, భారత్, శ్రీలకం, నేపాల్, పాకిస్థాన్‌కు చెందిన వారు నివసిస్తుంటారు. కొవిడ్ సమయంలో స్థానికులతో పోలిస్తే, విదేశీ కార్మికుల్లో వైరస్ మూడు రెట్లు వేగంగా వ్యాపించినట్లు కథనాలు వెలువడ్డాయి. పార్లమెంటు స్పీకర్ మాజీ అధ్యక్షుడు మహ్మద్‌నషీద్ ఈ దుర్ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తంచేసి మృతుల కుటుంబాలకు సంతాపం ప్రకటించారు. సంఘటనపై సమగ్ర దర్యాప్తుజరిపిస్తామని అంతేకాకుండా కార్మికుల పరిస్థితులపై సమగ్ర చర్యలు తీసుకుంటామని ట్వీట్‌చేసారు. అగ్నిప్రమాదంలో పూర్తిగా ధ్వంసం అయిన భవనం పై అంతస్తులోనుంచి పది మృతదేహాలను రికవరీచేసామని అధికారులు తెలిపారు. వాస్తవానికి భవనంలోని కింది భాగంనుంచే అంటే వాహన రిపేరు గ్యారేజినుంచే ఈ మంటలు ఎగిసిపడినట్లు అధికారులు చెపుతున్నారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 1016, మృతులు 3
## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,63,968

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,నవంబర్10:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 1016 కేసులు నమోదయ్యాయి. ముగ్గురు మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,63,968కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,20,267మంది కోలుకోగా 13,187మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,514కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.78 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,33,403కి చేరగా,79,83,449 మంది వరకు కోలుకున్నారు. 1,48,394 మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,23,222కి చేరింది. అందులో 67,49,131మంది కోలుకున్నారు. 71,422 మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,69,649కి చేరింది.

# మూడేళ్ల నుండి ముద్రణలో లేని రూ.2వేల నోట్లు



**న్యూఢిల్లీ, నవంబరు10:** పెద్ద నోట్ల రద్దు తర్వాత అమలులోకి తీసుకొచ్చిన రూ.2 వేల నోటును ప్రింట్ చేయడం లేదని రిజర్వ్ బ్యాంక్ వెల్లడించింది. గడిచిన మూడేళ్లలో 2 వేల నోటు ఒక్కటి కూడా ప్రింట్ చేయలేదని పేర్కొంది. సమాచార హక్కు చట్టం ద్వారా అడిగిన ప్రశ్నలకు ఆర్బీఐ ఇచ్చిన వివరాలలో ఈ విషయాన్ని వెల్లడించింది. 2019,20 ఆర్థిక సంవత్సరం నుంచి ఇప్పటి వరకు కొత్తగా 2 వేల నోట్లు ప్రింట్ చేయలేదని తెలిపింది. కొంతకాలంగా రూ.2 వేల నోటు చలామణిలో కనిపించడం లేదు. ఎటిఎంలలో కూడా రూ.500 వందలు, రూ.200, రూ.100 నోట్లు మాత్రమే వస్తున్నాయి. మార్కెట్లో రూ.2 వేల నోటు కనిపించడమే అరుదైపోయిందని పలువురు దుకాణదారులు చెబుతున్నారు. పాత నోట్ల రద్దు తర్వాత 2016,17, 2018,19 సంవత్సరాలలో రూ.2 వేల నోట్లను ముద్రించినట్లు ఆర్బీఐ తెలిపింది. ప్రస్తుతం ఈ నోట్లలో ఎక్కువ భాగం బ్యాంకుల వద్దే ఉన్నాయని, మార్కెట్లో అతి తక్కువ సంఖ్యలోనే ఉన్నాయని సమాచారం. రిజర్వ్ బ్యాంక్ నివేదిక ప్రకారం ఆర్థిక వ్యవస్థలో ఉన్న మొత్తం నోట్ల విలువలో 2 వేల నోట్ల విలువ 2021 మార్చిలో 22.6 శాతం. ఇది 2022 మార్చి నాటికి 13.8 శాతానికి తగ్గింది. ఇదే కాలానికి మార్కెట్లో ఉన్న మొత్తం నోట్లలో 2000 నోటు వాటా 1.6 శాతం మాత్రమేనని వెల్లడించింది. పెద్ద నోట్ల వల్ల నష్టమే ఎక్కువని తెలిసిరావడంతోనే ప్రభుత్వం వాటి ముద్రణను నిలిపివేసిందని ప్రచారం జరుగుతోంది. భవిష్యత్తులో 2 వేల నోటు ప్రింట్ చేయడమా? మానడమా? అనే దానిపై ఆర్బీఐ కానీ, కేంద్ర ప్రభుత్వం కానీ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని సమాచారం. గతేడాది నోట్లను ముద్రించకపోవడంపై లోక్‌సభలో కేంద్రం వివరణ ఇచ్చింది. పెద్ద నోట్ల ముద్రణ ఆపేయడం ద్వారా నల్లధనాన్ని అరికట్టవచ్చని, నకిలీ నోట్ల బెడద నుంచి తప్పించుకోవచ్చని పేర్కొంది.

# గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలకు బిజెపి తొలి జాబితా
## 160 మంది అభ్యర్థులు - 38 మంది సిట్టింగ్‌లకు నోఛాన్స్




**అహ్మదాబాద్, నవంబరు 10:** గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల కోసం అధికార బిజెపి 160 మంది అభ్యర్థులతో కూడిన మొదటి జాబితాను గురువారం వెల్లడించింది. తొలిజాబితాలో రాష్ట్ర ముఖ్యమంత్రి భూపేంద్రపటేల్, క్రికెటర్ రవీంద్ర జడేజా భార్య రివాబా జడేజా, కాంగ్రెస్ నుంచి వైదొలగిన హార్దిక్ పటేల్ వంటి ప్రముఖులకు చోటుదక్కింది. 2019లో బిజెపిలో చేరిన రివాబా జడేజాను జామ్‌నగర్ (ఉత్తర) నియోజకవర్గం నుంచి అధికార పార్టీ బరిలోకి దింపింది. ప్రస్తుతం ఈ స్థానానికి చెందిన ఎమ్మెల్యే ధర్మేంద్రసిన్హా ఎం.జడేజాకు టికెట్ దక్కలేదు. అల్లర్లు, విధ్వంసం కేసులో ధర్మేంద్రసిన్హాపై నమోదైన క్రిమినల్ కేసుల విచారణను ఉపసంహరించేందుకు హైకోర్టు బుధవారం తిరస్కరించింది. దాంతో ఆయన్ను బిజెపి పక్కనబెట్టింది. పటీదార్‌నేత హార్ధిక్ పటేల్‌ను బిజెపి విరామ్‌గ్రామ్ నుంచి బరిలోకి దింపింది. ఈ నియోజకవర్గం అహ్మదాబాద్ జిల్లాలో ఉన్నది. హార్థిక్‌పటేల్ పటీదార్‌లకు రిజర్వేషన్ల కోసం ఆందోళన చేపట్టడమే కాకుండా గత ఆగస్టులో అధికార బిజెపిలోకి మారకముందు ఆయన కాంగ్రెస్ పార్టీ గుజరాత్ శాఖ కార్యనిర్వాహక అధ్యక్షుడుగా వ్యవహరించేవారు. వడ్గామ్ నియోజకవర్గం నుంచి మాజీ ఎమ్మెల్యే మణిభాయి వాఘేలా పోటీ పడుతున్నారు. ప్రస్తుతం ఈ స్థానం నుంచి ప్రముఖ దళితనేత జగ్నేష్ మేవాని ప్రాతినిథ్యం వహిస్తున్నారు. కాగా, గత నెల 29న తీగల వంతెన కూలిపోయి 140 మంది అసువులు బాసిన అసెంబ్లీ నియోజకవర్గం మోర్బీ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్యే, మంత్రి బ్రిజేశ్ మీర్జాను పార్టీ తప్పించింది. ఆ స్థానం నుంచి మాజీ ఎమ్మెల్యే కాంతి అమృతియాను ఎంపిక చేశారు. ఆశ్చర్యకరంగా మీర్జా కూడా కాంగ్రెస్ పార్టీ నుంచి బిజెపిలోకి 2020లో వలస వచ్చిన వారే. పార్టీ మారి బిజెపి తీర్థం పుచ్చుకోగానే ఆయనకు 2021లో అధికార బిజెపిలో మంత్రిపదవి వరించింది. అలాగే కాంగ్రెస్ పార్టీ నుంచి బిజెపిలో చేరిన వారిలో ప్రద్యుమ్నసిన్హా, గిరిజన ఎమ్మెల్యే అశ్విన్ కొత్వాల్ ఉన్నారు. గత నెలలోనే హర్షద్ రిబాడియా కూడా కాషాయతీర్థం తీసుకున్నారు. అలాగే భాగబరాద్ బుధవారమే పార్టీలో చేశారు. అలాగే రాజేంద్రసింగ్ రత్వా కూడా గత మంగళవారం బిజెపిలో చేరారు. ఇదిలా ఉండగా అధికార బిజెపి 38 మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలకు టికెట్లు ఇవ్వలేదు. వీరిలో అసెంబ్లీ స్పీకర్ నిమాబెన్ అచార్య, మంత్రులు ప్రదీప్ పర్మార్, రాజేంద్ర త్రివేది తదితరులు ఉన్నారు. పార్టీ ప్రకటించిన మొదటి జాబితాలోని 160 మంది అభ్యర్థుల్లో 14 మందికి మహిళలకు స్థానం దక్కింది. వీరిలో పలువురు ఎమ్మెల్యేలు కూడా ఉన్నారు. తొలి జాబితాలో 38 మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలకు మొండిచేయి చూపినట్టయింది. తద్వారా 43 శాతం మంది అభ్యర్థులను మార్చడం ద్వారా అధికార పార్టీ విప్లవాత్మక చర్యకు దిగింది. పెద్ద ఎత్తున అభ్యర్థులను మార్చడం ద్వారా పార్టీలో కొత్త నీరు తెచ్చారే తప్ప మిగతా అంతా యథాతథంగా ఉన్నదని బిజెపి వర్గాలు తెలిపాయి. అధికార బిజెపిలో చోటుచేసుకుంటున్న అంతర్గగ ప్రక్షాళన అంతా ఈసారి బిజెపిని అధికారంలోకి తేవడానికి యువతరం ఓట్లను దక్కించుకునేందుకు తప్పనిసరి అయిందని బిజెపి పార్టీ వ్యవహారాల సీనియర్ నేత అన్నారు. ఇదిలా ఉండగా తొలి జాబితా అభ్యర్థులను ఖరారు చేసేందుకు పార్టీ అగ్రశ్రేణి నాయకులు ఢిల్లీలో సమావేశం కావడానికి ముందే బుధవారం వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు తమ విముఖతను వ్యక్తం చేస్తూ గుజరాత్‌లోని పార్టీ సీనియర్ నేతలు పార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు సిఆర్ పాటిల్‌కు లేఖ రాశారు. మాజీ ముఖ్యమంత్రి విజయ్, నితిన్‌భాయిపటేల్ పార్టీ సీనియర్ నాయకులు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయడానికి విముఖత వ్యక్తం చేయడమే కాకుండా, పార్టీ కోసం తమ సేవలు అందిస్తామన్నారని భూపేందర్‌యాదవ్ తెలిపారు.

# హిమాచల్‌లో ముగిసిన ప్రచారం
## ఓటుబ్యాంకు పటిష్టంపై అభ్యర్థుల కసరత్తులు



**సిమ్లా, నవంబరు 10:** హిమాచల్‌ప్రదేశ్‌లో ప్రచారాలు ముగిసాయి ఇక అభ్యర్థులంతా తమ తమ పరిధిలో ఓటుబ్యాంకును పదిలం చేసుకునే కసరత్తులు ముమ్మరంచేసారు. ఉన్నతస్థాయిలో కీలక రాజకీయాలుచేసిన నాయకులు,చక్రం తిప్పిన నేతలు కూడా ఇపుడు ఓటరు బాబును చూసి జడుసుకుంటున్నారు. కళాశాల విద్యార్థినులకు స్కూటర్లు, ఉమ్మడి పౌరస్మృతి అమలు వంటి వాగ్దానాలతోపాటు డబుల్‌ఇంజన ప్రభుత్వాలనే ఎన్నుకోండి అంటూ అధికార బిజెపి తన ప్రచారాన్ని ముమ్మరంచేసింది. ప్రధాని నరేంద్రమోడీ రెండుసార్లు రాష్ట్రంలోపర్యటించి పలుచోట్ల ర్యాలీలునిర్వహించారు. ముందురోజే రెండు చోట్ల తన చివరి ఎన్నికల సభలను నిర్వహించారు. జైరామ్‌ఠాకూర్ ఆధ్వర్యంలోని బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి వచ్చేందుకు అనితరసాధ్యమైన ప్రణాళికలను ప్రజలకు వెల్లడించింది. కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ భారత్‌జోడో యాత్రలో బిజీగా ఉండటంతో రాష్ట్రంలో పర్యటనకు ప్రచా రానికి రాలేదు. ప్రియాంక గాంధీ వాద్రా తనవంతుగా రాష్ట్రంలో ప్రచారం నిర్వ హిం చారు. గురు వారం సాయం త్రంతో ప్రచారం గడువు ముగియ డానికి కొద్దిసేపటి క్రితమే ఆమె సిరమౌర్‌లో తన ఎన్నికల ర్యాలీని నిర్వహించారు. కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, పార్టీ ద్యక్షుడు జెపినడ్డాలు కూడా హిమాచల్‌లో చివరిరోజు ప్రచారాల్లో పాల్గొన్నారు. ప్రస్తుత అసెంబ్లీలో బిజెపికి 43 స్థానాలున్నాయి. అయితే రాష్ట్రంలో కాంగ్రెస్ బిజెపిలు ప్రత్యామ్నాయ తరహాలో ప్రభుత్వాలు ఏర్పాటు చేస్తూ వచ్చాయి. 1982నుంచి ఇదే తీరు కొనసాగుతోంది. నిజం చెప్పాలంటే ఇపుడు విపక్షం వంతు వచ్చింది. 2014లో కేంద్రంలో బిజెపి అధికారం లోకి వచ్చినప్పటినుంచి హిమాచల్ ప్రదేశ్‌లో ప్రధాన ప్రతిపక్షానికి గడ్డురోజులే ఎదురయినట్లు చెప్పాలి. హిమాచల్‌ప్రదేశ్‌లో కొనసాగుతున్న ఒక్కొక్కరు ఒక్కోసారి రివాజును తిరగరాయాలని బిజెపి ఈసారి ధీమాగా ఉంది. వాస్తవానికి ప్రభుత్వంపై వ్యతిరేకత ఉంటే విపక్షానికి ఈరాష్ట్రంలో అధికారం అప్పగిస్తారు. బిజెపి ప్రభుత్వం కొత్త పెన్షన్‌స్కీం అమలునే వ్యతిరేకి స్తున్నారు. 52 పేజీల మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ పాత పింఛన్‌విధానాన్ని కొనసాగిస్తామని హామీ ఇచ్చింది. ఆమ్ ఆద్మీపార్టీ పరంగాచూస్తే 300 యూనిట్లు విద్యుత్ ఉచితం అదే కాంగ్రెస్ పార్టీకూడా ఇచ్చింది. మహిళలకు 1500 నెలసరి పింఛన్ ఇస్తామని రెండుపార్టీలుకూడా ప్రక టించాయి. బిజెపి మేనిఫెస్టోను పార్టీ అధ్యక్షుడు జెపి నడ్డా విడుదలచేసిన సంగతి తెలిసిందే. ఉమ్మడి పౌరస్మృతితో పాటు మహిళలకు 33శాతం రిజర్వేషన్‌ను విద్యా సంస్థలు, ఉద్యోగాల్లో అమలుచేస్తామని ఎనిమిది లక్షల ఉద్యోగాలు సృష్టిస్తామని బాలికలకు సైకిళ్లు, కళాశాల విద్యార్థినులకు స్కూటర్లు బహూకరించ నున్నట్లు తెలిపారు. వీటన్నింటికంటే పార్టీ ఎక్కువగా ప్రధానిమోడీ ప్రచారంపైనే ఆధార పడింది. చివరిరోజు సోలన్‌లోజరిగిన ర్యాలీలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ మాట్లా డుతూ మోడీ నాయకత్వంలో భారత వ్యవస్థ ప్రపంచంలోనే ఐదో అతిపెద్ద వ్యవస్థగా అవతరించిందని పేర్కొన్నారు. ఓటర్లు అభ్యర్థుల పేర్లను పట్టించుకోవాల్సిన పనిలేదని, కేవలం కమలం గుర్తును చూసి ఓట్లు వేయాలని ఆయన సూచించారు. కమలం గుర్తు ఉంటే అది బిజెపి పార్టీయేనని అంటే ప్రధాని మోడీ మీవద్దకు వచ్చినట్లే భావించాలని ఆయన ప్రచారంలో హైలైట్‌చేసారు.

## పూరీ జగన్నాథ దర్శనానికి రెండు కిలోమీటర్లు నడిచి వెళ్లిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



**భువనేశ్వర్, నవంబరు 10:** రెండు రోజుల పర్యటన నిమిత్తం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గురువారం భువనేశ్వర్ చేరుకున్నారు. ఈ ఉదయం వాయుసేన ప్రత్యేక విమానంలో బిజు పట్నాయక్ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్న ప్రథమ పౌరురాలికి రాష్ట్ర గవర్నర్ గణేశీ లాల్, ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ సాదర స్వాగతం పలికారు. అనంతరం సాయుధ దళాల నుంచి ఆమె గౌరవవందనం స్వీకరించారు. అక్కడి నుంచి రాష్ట్రపతి ముర్ము హెలికాప్టర్‌లో నేరుగా పూరీ క్షేత్రానికి చేరుకున్నారు. ఆలయానికి కాన్వాయ్‌లో బయల్దేరారు. అయితే కొంత దూరం వెళ్లాక బొడో దండో ప్రాంతంలో కాన్వాయ్‌ని ఆపని రాష్ట్రపతి అక్కడి నుండి కాలినడక ఆలయానికి వెళ్లారు. దాదాపు రెండు కిలోమీటర్లు నడిచి వెళ్లి జగన్నాథుడిని దర్శించుకున్నారు. మార్గ మధ్యంలో ప్రజలకు అభివాదం చేస్తూ ఆమె ముందుకు సాగారు. ఆమెకు స్వాగతం పలికిన చిన్నారులను పలకరించారు. ఆమె వెంట కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ ఉన్నారు. దాదాపు గంట పాటు ఆమె ఆలయ సన్నిధిలో గడిపి ప్రత్యేక పూజలు చేశారు. దేశ ప్రథమ మహిళగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ముర్ము తన సొంత రాష్ట్రానికి రావడం ఇదే తొలిసారి. రాష్ట్రపతి రాక సందర్భంగా నేడు భువనేశ్వర్‌లో స్కూళ్లు, ఆఫీసులు, ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు ప్రకటించారు.

రాష్ట్రపతి రెండు రోజుల పాటు ఒడిశాలో పర్యటించనున్నారు. పర్య టనలో భాగంగా పలు కార్యక్రమాల్లో పాల్గొన నున్నారు. శుక్రవారం భువనేశ్వర్‌లోని మూడు స్కూళ్లు, ఆదివాసీ బాలల ఆశ్రమాన్ని సందర్శి స్తారు. ఆ తర్వాత జయదేవ్ భవన్ వెళ్లి అక్కడ ఓ సాఫ్ట్‌వేర్‌ని ప్రారంభించనున్నారు. అనంతరం మధ్యాహ్నం 12.30 గంటలకు విమానాశ్రయానికి చేరుకుని ఢిల్లీ తిరుగుపయనమవుతారని అధికారులు తెలిపారు.

## గౌతమ్ నవలఖకు సుప్రీంకోర్టులో ఊరట
### గృహ నిర్బంధానికి అనుమతి


**న్యూఢిల్లీ, నవంబరు10:** మానవ హక్కుల కార్యకర్త గౌతమ్‌నవలఖకు సుప్రీంకోర్టులో ఉపశమనం లభించింది. నవలఖకు నెల రోజులపాటు గృహనిర్బంధంలో ఉండేందుకు అనుమతి ఇచ్చింది. తమ ఆదేశాలను 48 గంటల్లోగా అమలు చేయాలని ఆదేశించింది. ఆయన ఆరోగ్యంపై ఇచ్చిన వైద్య నివేదికను తిరస్కరించడానికి ఎలాంటి కారణం కనిపించ లేదని ఈ సందర్భంగా సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. నవలఖ పిటి షన్‌పై గురువారం జస్టిస్ కెఎం జోసెఫ్, జస్టిస్ హృషికేశ్‌రాయ్ ధర్మాసనం విచారణ జరిపింది. గౌతమ్‌నవలఖ నెల రోజులపాటు గృహ నిర్బంధంలో ఉండే సమయంలో ఆయనకు పోలీస్ సిబ్బందిని రక్షణగా ఉంచేందుకు దాదాపు రూ.2 లక్షల 40 వేలు ఖర్చవుతుందని జాతీయ దర్యాప్తు ఏజెన్సీ(ఎన్ఐఎ) అంచనా వేసింది. ఆ మొత్తాన్ని చెల్లించాలని నవలఖను సుప్రీంకోర్టు ఆదేశించింది. అంతేగాక పలు షరతులు విధించింది. మొబైల్‌ఫోన్, కంప్యూటర్, ఇంటర్‌నెట్ వినియోగించొద్దని ఆదేశించింది. రోజుకు ఒకసారి ఫోన్‌లో మాట్లాడే అవకాశం పోలీసులు ఇవ్వవచ్చునని, అది కేవలం 10 నిమిషాలకే పరిమితం చేయాలని ఆదేశించింది. నవీ ముంబయిని విడిచి వెళ్లరాదని ఆదేశించింది. ఇద్దరు కుటుంబసభ్యులు వారానికోసారి మూడు గంటలపాటు మాత్రమే ఆయనతో మాట్లాడవచ్చునని తెలిపింది.



# 63.90 కోట్లకు పెరిగిన వైరస్ బాధితులు
## ప్రపంచదేశాల్లో 66.10 లక్షల కరోనా మృతులు

**జెనీవా, నవంబరు 10:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. చిన్నదేశాలకు ఈ కేసుల పెరుగుదల ఆందోళన కలిగి స్తోంది. ప్రపంచ వ్యాప్తంగా గురువారం నాటికి మొత్తం 63.90 కోట్లమందికి కరోనాసోకి వారిలో 66.10 లక్షలమంది చనిపోయారు. మరో 35,795 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 61.87 వరకూ నమోదుకాగా మరో 1.37 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 23.54 కోట్లమందికికరోనాసోకి వారిలో 19.48 లక్షల మంది చనిపోయారు. మరో 7688మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 22.93 కోట్లకుపైగా నమోదుకాగా మరో 41.39 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.83 కోట్లమందికికరోనాసోకి 15.57 లక్షలమంది చనిపోయారు. మరో 7901 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 11.37 కోట్లకుపైగా నమోదు కాగా మరో 29.84 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం కరోనా కేసులు 19.53 కోట్లకుపైగా నమోదు కాగా వారిలో 14.91 లక్షలమంది చనిపోయారు. మరో 9157 మంది పరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 18.81 కోట్లకుపైగా నమోదు కాగా మరో 56.64 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.45కోట్లమందికిపైగా బాధితులుంటే వారిలో 13.33 లక్షలమంది చనిపోయారు.

మరో 10,110 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.28 కోట్లకుపైగా నమోదుకాగా మరో 33.70 లక్షలమందికి ఇప్పటికీ మృత్యువుతోపోరాటం తప్పడంలేదు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.26 కోట్లకుపైగా కరోనా కేసులుంటే వాటిలో 2,57,953 మరణాలునమోదయ్యాయి. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,17,164 మందిపరిస్థితి ఆందోళనగా మారింది. 19 ద్వీపకల్ప దేశాల పరంగాచూస్తే మొత్తం 1.27 కోట్లకుపైగా కరోనా కేసులుంటే వాటిలో 21,779 మంది చనిపోయారు. రికవరీలు 1.25కోట్లకుపైగా నమోదుకాగా 1,57,615 మంది ఆసుపత్రుల్లోచేరి వైరస్‌తో సతమతం అవుతున్నారు.



## అరుణాచల్‌ప్రదేశ్‌లో భూకంపం
### రిక్టర్‌స్కేలుపై 5.7గా నమోదు

**ఇటానగర్, నవంబరు 10:** భారత్‌ను వరుసభూకంపాలు భయపెడుతున్నాయి. నేపాల్‌తోపాటు ఉత్తరాఖండ్‌లోనూ భూమి కంపించగా గురువారం అరుణాచల్‌ప్రదేశ్‌లో రెండుసార్లు బూమి కంపించింది.ఉదయం 10.31 సమయంలో వెస్ట్ సియాంగ్‌ప్రాంతంలో భూకంపం వచ్చింది. భూమికి పది కిలోమీటర్ల లోతున భూకంపకేంద్రాన్ని గుర్తించారు. రిక్టర్‌స్కేల్‌పై భూకంప తీవ్రత 5.7గా నమోదయింది. తర్వాత కాసేపటికే మరో భూకంపం వచ్చింది. ఉదయం 10.59 సమయంలో అదే వెస్ట్ సియాంగ్‌ప్రాంతంలో మళ్లీ భూమి కంపించింది. ఈ భూకంప కేంద్రం కూడా భూమినుంచి పది కిలోమీటర్ల లోతులో ఉంది. రిక్టర్‌స్కేల్‌పై దాని తీవ్రత 3.5గా నమోదయింది. భూకంపాలు వచ్చిన ప్రాంతం లిపారాడాజిల్లాలోని బాసర్‌పట్టణానికి 50 కిలోమీటర్ల దూరంలో ఉంది.రెండోసారి వచ్చిన భూకంపం వచ్చింది చిన్నదే అయినా ప్రజలు వణికిపోయారు. ఇళ్లన్నీ ఊగినట్లుగా అనిపించడంతో బయటకు పరుగులుతీసారు. అండమాన్ నికోబార్‌దీవుల్లోకూడా గురువారం భూమి కంపించింది. అర్థ రాత్రి తర్వాత 2.29 గంటలకు 4.3 తీవ్రతతో ప్రకంపనలు వచ్చాయి. పోర్టుబ్లయిర్‌సమీపంలో భూకంప కేంద్రాన్ని గుర్తించారు. భూమికి పదికిలోమీటర్ల లోతున ఉన్నట్లు నేషనల్ సీస్మాలజీ సెంటర్ తెలిపింది. ఇప్పటికే నేపాల్‌లో మంగళ, బుధవారాల్లో సంభవించిన భూకంపం కారణంగా ఢిల్లీ ఎన్‌సిఆర్‌సహా ఉత్తరభారత దేశంలోని పలు ప్రాంతాల్లో భూప్రకంపనలు నమోదయ్యాయి. రాత్రి 1.57 గంటలసమయంలో భూమికి పదికిలోమీటర్లలోతున భూకంపం వచ్చింది. తీవ్రత రిక్టర్ స్కేలుపై 6.3గానమోదయింది. నేపాల్‌తోపాటు ఢిల్లీ, ఎన్‌సిఆర్; ఉత్తరప్రదేశ్, బీహార్, మణిపూర్‌లలోకూడా భూమి కంపించింది. భూకంపకేంద్రం ఉత్తరాఖండ్‌లోని భారత్;నేపాల్ సరిహద్దుల్లో ఉంది.

## పతంజలి అయిదు ఔషధాలు నిలిపివేయాలి
### ఉత్తరాఖండ్ ప్రభుత్వం ఆదేశం

**డెహ్రాడూన్, నవంబరు 10:** ప్రముఖ ఆయుర్వేద ఔషధ సంస్థ, బాబా రామ్‌దేవ్‌కు చెందిన పతంజలి దివ్య ఫార్మసీకి ఉత్తరాఖండ్ రాష్ట్ర ఆయుర్వేద, యునానీ నియంత్రణ మండలి షాక్ ఇచ్చింది. అయిదు ఔషధాల తయారీని నిలిపివేయాలంటూ ఆదేశాలు జారీ చేసింది. మధుగ్రిట్, ఐగ్రిట్, థైరోగ్రిట్, బిపిగ్రిట్, లిపిడామ్ వీటిల్లో ఉన్నాయి. తమ అనుమతులు పొందిన తర్వాతే వీటి తయారీని తిరిగి ప్రారంభించాలని ఆదేశించింది. మధుమేహం, గ్లకోమా, థైరాయిడ్, రక్తపోటు, కొలెస్ట్రాల్ అధిక రక్త పోటుకు ఈఔషధాలు ఫలితమిస్తాయంటూ పతంజలి దివ్య ఫార్మసీ ప్రచారం చేస్తున్నది.ఇటువంటి ప్రకటలను వెంటనే నిలిపివేయాలని ఉత్తరాఖండ్ రాష్ట్ర ఆయుర్వేద, యునానీ ఔషధ మండలి ఆదేశించింది.



## బాణాసంచా కర్మాగారంలో భారీ పేలుడు - ఐదుగురు మృతి

**చెన్నై, నవంబరు 10:** తమిళనాడులోని చెన్నైలో ఘోర అగ్నిప్రమాదం సంభవించింది. మధురైలోని ఓ క్రాకర్స్ తయారీ కేంద్రంలో పేలుడు జరిగింది. ఈ ఘనటలో ఐదుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఇద్దరి మృతదేహాలు లభ్యమయ్యాయి. మరో 10 మందికి తీవ్ర గాయాలయ్యాయి. వీరిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉంది. మధురైలోని తిరుమంగళంలో ఈ ప్రమాదం జరిగింది. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఫైర్ ఇంజిన్ సహాయంతో మంటలు ఆర్పారు. బాధితులను ఆసుపత్రికి తరలించారు. ప్రమాద స్థలి వద్ద సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఈగు జైలు గ్రామంలో నిర్వహిస్తున్న ప్రైవేట్ బాణాసంచా తయారీ కర్మాగారంలో కార్మికులు రోజువారీగా కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. 15 మందికిపైగా కార్మికులు పనిలో ఉన్నారు. అయితే ఒక్కసారిగి ఊహించిన ప్రమాదం జరిగింది. మంటలు చెలరేగి భవనం కుప్పకూలింది. 10 మందికిపైగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న తిరుమంగళరం ప్రాంతాల నుంచి అగ్నిమాపక సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. ఘటనా స్థలంలో భవనం నేలమట్టమైంది. కొన్ని మృతదేహాలు చెల్లాచెదురుగా పడ్డాయి. ఇప్పటి వరకు ఇద్దరి మృతదేహాలు లభ్యమయ్యాయి.

## ఆస్ట్రేలియా బీమా కంపెనీపై హ్యాకర్ల దాడి!
### కోటిమంది సమాచారం బహిర్గతం

**కాన్‌బెర్రా, నవంబర్ 10:** ఆస్ట్రేలియాలోనే అతిపెద్ద హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీపై హ్యాకర్లు దాడిచేసి వినియోగదారుల సమాచారాన్ని తస్కరించారు. ఆ వివరాలను బహిర్గతం చేయకుండా ఉండాలంటే తాము అడిగినంత డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అందుకు సదరు కంపెనీ నిరాకరించడంతో వాటిలోని కొంత సమాచారాన్ని డార్క్‌వెబ్‌లో బహిర్గతం చేశారు. వీటిని బీమా సంస్థ ధృవీకరించింది. ఆ కంపెనీకి చెందిన కోటి మంది ప్రస్తుత, పూర్వ వినియోగదారుల వ్యక్తిగత సమాచారం హ్యాకర్ల చేతుల్లో చిక్కుకుపోయినట్లు అంచనా వేస్తున్నారు. ఆస్ట్రేలియాకు చెందిన మెడిబ్యాంక్ హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీపై గత నెల హ్యాకర్ల దాడి జరిగింది. ఆ సమయంలోనే పూర్తి సమాచారాన్ని హ్యాకర్లు తస్కరించినట్లు సంస్థ భావిస్తోంది. అయితే ఆ వివరాలు బహిర్గతం కాకుండా ఉండేందుకు భారీ స్థాయిలో నగదు డిమాండ్ చేశారు. వాటిని ఇన్సూరెన్స్ సంస్థ చెల్లించలేదు. దీంతో వందమందికిపైగా సమాచారాన్ని నాటీ లిస్ట్ పేరుతో డార్క్‌నెట్‌లో విడుదల చేసిన ఓ హ్యాకర్ ఇది శాంపిల్ మాత్రమేనని పేర్కొన్నాడు. అందులో హెచ్ఐవి నిర్ధారణ అయినవారితో పాటు మద్యం, డ్రగ్స్‌కు బానిసలైన వారు, మానసిక ఆరోగ్య సమస్యలతో చికిత్స పొందుతోన్న వారి వివరాలు ఉన్నాయి. దీంతో మరింత మంది వినియోగదారుల సమాచారాన్ని బహిర్గతం చేసే ప్రమాదం ఉందని ఆ సంస్థ అనుమానిస్తోంది. తమ ఇన్సూరెన్స్ కంపెనీకి చెందిన సున్నితమైన వివరాలు బహిర్గతం కావడంపై మెడిబ్యాంక్ సిఇఓ డేవిడ్ కాక్జ్‌కర్ ఆందోళన వ్యక్తం చేశారు. ఇందుకు బాధ్యతగా కస్టమర్లకు క్షమాపణలు చెప్పిన ఆయన మరోసారి ఇటువంటి ఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటామన్నారు. మరోవైపు ఈ వివరాలు సామాజిక మాధ్యమాల్లో వ్యాప్తి కాకుండా సదరు సంస్థలు చర్యలు చేపట్టాలని ఆస్ట్రేలియా సైబర్ సెక్యూరిటీ మంత్రి క్లేర్ ఓనీల్ స్పష్టం చేశారు. ఈయన కూడా మెడిబ్యాంక్ కస్టమర్ కావడం, హ్యాకింగ్‌కు గురైన జాబితాలో ఆయన ఆరోగ్య సమాచారం కూడా ఉంది.




## మస్క్ విదేశీ సంబంధాలపై అమెరికా డేగ కన్ను!

**న్యూఢిల్లీ, నవంబరు10:** టెస్లా, ట్విట్టర్ అధినేత ఎలాన్ మస్క్‌కు ఇతర దేశాలతో ఉన్న వ్యాపార సంబంధాలపై డేగ కన్ను వేయాల్సిన అవసరం ఉందని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ అన్నారు. ఇతర దేశాలతో మస్క్ సంబంధాలు అమెరికా జాతీయ భద్రతా సమస్యలు తెచ్చిపెడతాయా? అనే కోణంలో పరిశీలించాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. సౌదీ అరేబియాకు చెందిన వ్యక్తులతో కలిసి మస్క్ ట్విటర్‌ను కొనుగోలు చేసినట్లు వార్తలు వస్తున్నాయి. దీనిపై అమెరికా ప్రభుత్వం దర్యాప్తు చేయవలసి ఉందా? అని మీడియా ప్రశ్నకు బైడెన్ స్పందించారు. ఎలాన్ మస్క్ సహకారం, ఇతర దేశాలతో సాంకేతిక సంబంధాల విషయంలో ఆయన ఏవైనా అనుచిత పనులు చేస్తున్నారా? లేదా? దానిని పరిశీలించాల్సిన అవసరం ఉందని నేను భావిస్తున్నాను అని అన్నారు. మస్క్ గత నెలలో సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్ ట్విట్టర్‌ను 44 బిలియన్ డాలర్లకు కొనుగోలు చేశారు.

# జాన్ అబ్రహం మాత్రమే మా ఛాయిస్



## సిద్ధార్థ్ ఆనంద్

షారూక్‌ఖాన్ టైటిల్ పాత్రలోనటిస్తున్న భారీయాక్షన్ థ్రిల్లర్ పఠాన్.. రీసెంట్‌గా ఈ సినిమా టీజర్‌ను యూనిట్ విడుదల చేసింది.. టీజర్‌లో గమనిస్తే పఠాన్‌చిత్రంలో జాన అబ్రహం షారూక్‌ఖాన్ బద్ద శత్రువు పాత్రలో నటించారు.. తన లుక్ కూడ కూల్‌గా కన్పిస్తుంది.. అయితే అతను తన శత్రువు పూర్తి నాశనం చేయాలనుకునే సైనికుడు.. ఎలాన్‌తో కలిసి జాన్ మాత్రమే అలాంటి పాత్రలో నటించగలని భావించారు. నిజంగానే ఆయనతన నటనతో మమ్మల్ని థ్రిల్ చేశారని డైరెక్టర్ సిద్ధార్థ్ ఆనంద్ అన్నారు. పఠాన్ చిత్రం లార్జర్ దేన్ లైఫ్ మూవీ అన్నారు. అలాంటి సినిమాలో ధీటైన విలన్ ఉండాలని మేం భావించామని, స్క్రీన్‌పై అతని ప్రజెన్స్ ఓ కరెంట్ లాగా ఉండాలని , క్రూరత్వంతో కూడినట్టు ఉండాలని మేం ఆశించా మన్నారు. అందుకనే జాన్ అబ్ర హంను దృష్టిలో పెట్టుకునే ఆ పాత్రను రాసుకున్నాను అని అన్నారు.. తను ఇంకా మాట్లాడు తూ, జాన్ ఈసినిమాకు మా మొదటి ప్రాధాన్యతే కాదు. అతను మాత్రమే ఆ పాత్రకు న్యాయం చేస్తాడని, అతన్నే తీసుకోవాల నుకున్నానని అన్నారు. ఎందుకంటే సినిమాలో ఓ పవర్‌ఫుల్ ప్రతినా యకుడు ఉన్నపుడు ప్రేక్షకులు దాన్ని ఎంజాయ్ చేస్తారని, అందుకు తగ్గట్టే టీజర్‌లో ప్రతి సన్నివేశానికి ప్రేక్షకుల నుంచిఅమేజింగ్‌స్పందన వచ్చింద న్నారు.. షారూక్‌ఖాన్ కు పాత్ర ఢీకొట్టే నరరూప రాక్షసుడి లాంటి జాన్‌తనదైన నటనతో ప్రాణం పోశాడని అన్నారు. షారూక్,జాన్ అబ్రహం మధ్య సన్నివేశాలు సీట్ ఎడ్జ్‌గా ఉంటూ ప్రేక్షకులను థ్రిల్ చేస్తాయన్నారు. కాగా ఈచిత్రం జనవరి 25, 2023 న హిందీ, తెలుగు,తమిళ భాషల్లో విడుదల కానుంది.

### ఇంటివాడు కాబోతున్న యంగ్ హీరో నాగశౌర్య
## 20న అనూషతో బెంగళూరులో వివాహం

యంగ్ హీరో నాగశౌర్య ఓఇంటి వాడు కాబో తున్నారు.. ఈనెల 20న అనూషతో ఆయన వివాహం జరగనుంది.



బెంగళూరు జెవివి మారియట్ వివాహ వేడుకకు వేదిక కానుంది.. ఆరోజు ఉదయం 11.25 గంటలకు పెళ్లి ముహూర్తం ఖరారుచేశారు. కాగా నవంబర్ 19న మెహందీ వేడుకతో ప్రీ వెడ్డింగ్ వేడుకలు ప్రారంభంకానున్నాయి.. బెంగళూరులో రెండు రోజులపాటు ఈ వివాహ వేడుక అంగరంగ వైభవంగా జరగనుంది.

# 'ఇట్లు మారేడుమిల్లి ప్రజానీకం'

వెర్సటైల్ హీరో అల్లరి నరేష్ నటించిన తాజా చిత్రం ఇట్లు మారేడుమిల్లి ప్రజానీకం ఈనెల 25న థియేటర్లలో విడుదల కాబోతోంది.. ఏఆర్ మోహన్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రాన్ని జీస్టూడియోస్‌తో కలిసి హాస్య మూవీస్‌పై రాజేష్ దండా నిర్మిస్తున్నారు. ట్రైలర్‌తో టీమ్ ప్రమోషన్ వర్క్‌ను స్టార్ట్ చేయబోతోంది.. ట్రైలర్‌కు సంబంధించి థియేట్రికల్ , డిజిటల్ రిలీజ్ కోసం మేకర్స్ వేర్వేరు తేదీలను లాక్ చేశారు.. నవంబర్ 11న థియేట్రికల్ ట్రైలర్‌విడుదల కానుండగా, డిజిటల్ వెర్షన్ నవంబర్ 12న విడుదల చేస్తున్నారు. ఈచిత్రం ట్రైలర్‌ను సమంత నటించిన యశోద,



హాలీవుడ్ యాక్షన్ అడ్వెంచర్ బ్లాక్ పాంథర్, వాకండ ఫరెవర్ చిత్రాలను ప్రదర్శించే అన్ని థియేటర్లలో విడుదల చేయ నున్నారు. ట్రైలర్ రిలీజ్ పోస్టర్‌లో అల్లరి నరేష్ అడవిలో గిరిజనులతో కలిసి నడుస్తూ సీరియస్‌గా కన్పిస్తున్నారు.. అతని పక్కనే ఒక వ్యక్తి నరేష్ చేయిపట్టుకుని రావటం కన్పిస్తోంది.. పోస్టర్ విడుదల తేదీని చూపిస్తోంది.. ఈచిత్రంలో అల్లరి నరేష్ గిరిజన ప్రాంతమైన మారేడుమిల్లిలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొని ఎన్నికల విదులు నిర్వహించే ప్రభుత్వ అధికారిగా ఇంటెన్స్ పాత్రలో కన్పించనున్నారు.. ఆనంది హీరోయిన్‌గా నటిస్తున్న ఈచిత్రంలో వెన్నెల కిశోర్, ప్రవీణ్, సంతప్ రాజ్ ముఖ్యపాత్రల్లో కన్పించనున్నారు. బాలాజీ గుత్తా సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈచిత్రానికి శ్రీచరణ్ పాకాల సంగీతం అందిస్తున్నారు..

# ధనుష్ 'సార్' మాస్టారు ..మాస్టారు

ప్రముఖ నిర్మాత సూర్యదేవర నాగవంశీ నేతృత్వంలో పలు చిత్రాల నిర్మాణంతో దూసుకుపోతున్న ప్రసిద్ధ చిత్ర నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ స్టార్ యాక్టర్ ధనుష్‌తో జతకడుతూ సార్. చిత్రాన్ని శ్రీమతి సౌజన్య '(ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ సంస్థ)తో కలిసి



నిర్మిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ చిత్ర నిర్మాణ సంస్థ సార్ కు సమర్పకులుగా వ్యవహరిస్తున్నారు. సార్ ధనుష్‌తో సంయుక్తమీనన్ హీరోయిన్‌గా నటిస్తోంది.. వెంకీ అట్లూరి దర్శకత్వంలో తెలుగు, తమిళంలో నిర్మిస్తున్న ఈ ద్విభాషాచిత్రం సార్ (తెలుగు),వాతి(తమిళం) నిర్మాణ కార్యక్రమాలు ముగింపు దశలో ఉన్నాయి. మరోవైపు చిత్రం పాటల ప్రచార పర్వం వైపు మేకర్స్ అడుగులువేశారు. ఇందులో భాగంగా చిత్రానికి సంబంధించిన తొలి గీతాన్ని గురువారం విడుదలచేశారు.. మాస్టారు.మాస్టారు. నా మనసును గెలిచారు.. అంటూ సాగే ఈ గీతానికి తమిళంలో ధనుష్, తెలుగులో రామజోగయ్యశాస్త్రి సాహిత్యం అందించటం విశేషం.. జివి ప్రకాష్ స్వరాలు , శ్వేతా మోహన్ గళం పోటీపడ్డాయని అన్పిస్తోంది. పాట చిత్రీకరణ కూడ అంతే నాయక, నాయికల భావోద్వేగాలు, కన్పించే దృశ్యాలు, వారి అభినయం ప్రేక్షకుల మనసుకు హత్తుకునేలా ఉన్నాయి.. కళాశాల నేపథ్యలో శేఖర్ మాస్టర్ నేతృత్వంలో చిత్రీకరించనున్న ఈ గీతం చిత్ర కథానుసారం హీరో ప్రవర్త, అతని మంచి మనస్తత్వం, గొప్పతనం గుర్తెరిగిన హీరోయిన్ సంయుక్త మీనన్ మనసు ప్రేమైక భావనకు గురైన సందర్భం.. ఆ ఊహల్లో. అలాంటి నేపథ్యంలో వచ్చే గీతమిది.. కాగా ఇటీవలవిడుదలైన ప్రచార చిత్రాలు సార్ చిత్రంపైమంచి అంచనాలు పెంచేశాయి.. విద్యావ్యవస్థ తీరుతెన్నుల మీదుగాహీరో సాగించే ప్రయాణం అందులోని సమస్యలు,సంఘటనలు సార్ జీవితాన్ని ఏ తీరానికి చేర్చాయన్నది ఆసక్తి కల్గిస్తుందని నిర్మాతలు తెలిపారు.

## సహస్ర ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రొడక్షన్ నెం1 ప్రారంభం



సహస్ర ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రొడక్షన్ నెం1 చిత్రం పూజాకార్యక్రమాలు హైదరాబాద్‌లో లాంఛనంగా ప్రారంభం అయ్యాయి. విశ్వంత్ హీరోగా, శిల్పా మంజునాథ్ , రియా సచ్‌దేవ్ ప్రధాన పాత్రలుగా తెరకెక్కుతున్న ఈచిత్రం ద్వారా బసిరెడ్డి రానా దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. బొమ్మరిల్లు భాస్కర్, సుద్దాల అశోక్ తేజ ఈచిత్రం ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. క్రైమ్ థ్రిల్లర్ నేపథ్యంలో తెరకెక్కు తున్న ఈసినిమాకు రామ్ సినిమాటో గ్రఫీ అందిస్తున్నారు. హైదరాబాద్, కర్నూలు పరిసర ప్రాంతాల్లో ఈసినిమా షూటింగ్ జరుపుకోనుది.. నాగేంద్ర బుచ్చిరెడ్డి నిర్మిస్తున్న ఈచిత్రం రెగ్యులర్ షూటింగ్ ఈనెల14 నుంచి ప్రారంభం కానుంది.. సీనియర్ నటుడు సాక్షి రంగారావు తనయుడు సాక్షి శివ, శ్రీధర్‌రెడ్డి ముఖ్యపాత్రల్లో నటిస్తున్నారు. ఈచిత్రం టైటిల్‌ఫస్ట్‌లుక్‌ను త్వరలో విడుదల కానుందని మేకర్స్ తెలిపారు.. సీట్‌ఎడ్జ్ క్రైమ్‌థ్రిల్లర్‌గా ఈచిత్రం రూపొందనుంది.

# 'నేను స్టూడెంట్ సార్'..



యంగ్ హీరో బెల్లంకొండ గణేష్ యాక్షన్‌థ్రిల్లర్ నేను స్టూడెంట్ సార్. ఎస్వీ2 ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌లో ప్రొడక్షన్ నెం2గా వస్తున్నఈచిత్రాన్ని 'నాంది' సతీష్ వర్మ నిర్మిస్తున్నారు. నూతన దర్శకుడు రాకేష్ ఉప్పలపాటి దర్శకత్వం వహిస్తున్నారు. దర్శకుడు కృష్ణచైతన్య కథను అందించారు.ఫస్ట్ లుక్ పోస్టర్ల ద్వారా ప్రధాన పాత్రలం దరినీ పరిచయంచేసిన మేకర్స్ తాజాగా ఓ ఫన్నీ వీడి యో ద్వారా సినిమా టీజర్ రిలీజ్ డేట్‌ను ప్రకటించారు. ఈవీడియోలో గణేష్‌ను నేను స్టూడెంట్ సార్ టీజర్ గురించి వేర్వేరువ్యక్తులు అడగటం, ఫైనల్‌గా అతను తేదీని రివీల్ చేయటం ఆసక్తిగా ఉంది.. నేను స్టూడెంట్ సార్ టీజర్ నవంబర్ 12న విడుదలకానుంది.. పోస్టర్‌లో గణేష్ సీరియస్ లుక్‌లోకన్పిస్తున్నారు.అలాగే గణేష్ పై ఎటాక్ చేసేందుకు బస్‌లు చుట్టుముట్టటం గమనించ వచ్చు.. ఈచిత్రంతో అలనాటి నటి భాగ్యశ్రీ కూతురు అవంతిక దస్సాని హీరోయిన్‌గా పరిచయం కాబోతోంది.. సముద్రఖని, సునీల్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు. ఈచిత్రానికి మహతిస్వరసాగర్ సంగీతం అందిస్తున్నారు..

# 'నచ్చింది గాళ్ ఫ్రెండూ'.. ఆకట్టుకుంటుంది..



ఉదయ్ శంకర్ హీరోగా నటించిన రొమాంటిక్ థ్రిల్లర్ మూవీ నచ్చింది గాళ్ ఫ్రెండూ.. జెన్నీఫర్ ఇమ్మాన్యుయేల్ నాయిక గా నటించింది. ఈచిత్రాన్ని శ్రీరామ్ మూవీస్ బ్యానర్‌పై అట్లూరి ఆర్.సౌజన్య సమర్పణలో అట్లూరి నారాయణరావు నిర్మించారు. గురుపవన్ దర్శకత్వం వహించారు. ఈనెల 11న ఈచిత్రం రిలీజ్ కానుంది.. ఈ సందర్భంగా చిత్ర విశేషాలను నిర్మాత అట్లూరి నారాయణరావు తెలిపారు.. ఆయన మాటల్లోనే.. హీరో నారా రోహిత్ నాకు మంచి మిత్రుడు. నిర్మాతగా ఫిల్మ్ ఇండస్ట్రీలోకి రావాలని అనుకున్న పుడు ఆయనకు చెబితే ముందు డిస్ట్రిబ్యూషన్ సైడ్ ఇన్వాల్వ్ అవటం, బిజినెస్ తెలుసుకున్నాక ప్రొడ్యూసింగ్ చేస్తే బాగుంటుందని సలహా ఇచ్చారు.. అలా నారా రోహిత్ నటించిన సావిత్రి సినిమాను కొన్ని ఏరియాలు పంపిణీ చేశాం.. తర్వాత శ్రీవిష్ణు హీరోగా నీదీ నాదీ ఒకే కథ చిత్రాన్ని నిర్మించాం.. ఈసినిమా మంచి విజయాన్ని అందుకుంది.. మా సంస్థకు కమర్షియల్ సక్సెస్‌తోపాటు విమర్శకుల ప్రశంసలుకూడ దక్కాయి.. ఉదయ్ శంకర్‌నాన్న శ్రీరామ్ గారు మా గురువుగారు. ఉదయ్ నటించిన ఆటగదరా శివా... మిస్ మ్యాచ్ , క్షణ క్షణం వంటిచిత్రాలు చూశాక..ఆయన హీరోగా మంచిథ్రిల్లర్ హ్యూమర్ సినిమాలు చేయొచ్చు అన్పించింది.. చెన్నైలో కొందరు దర్శకులు, రచయితలు చెప్పిన కథలు విన్నా అవి ఆకట్టుకోలేదు.. గురుపవన్ తనకుచెప్పిన కథ గురించి ఉదయ్ మాతో డిస్కస్ చేశారు.. ఆ కథను మేమూ విన్నాం. బాగా నచ్చటంతో ఈసినిమాను సెట్స్‌మీదకు తీసుకెళ్లాం.. ఉదయ్ కామెడీబాగా డీల్ చేయగలడు.. అందుకే ఈచిత్రాన్ని కేవలం థ్రిల్లర్ ఎలిమెంట్స్‌తో కాకుండా కామెడీ, రొమాన్స్ చేర్చాం. .లవ్‌స్టోరీ అంటేకేవలం ఒకఅబ్బాయి అమ్మాయి వెంట పడటం , బాధ్యత లేకుండా తిరగటం చూపిస్తుంటారు. ఈసినిమా అలా ఉండదు.. మన యువతకూ కొన్ని లక్ష్యాలు, బాధ్యతలు, దేశంపట్ల ప్రేమ ఉన్నాయని చెబుతున్నాం..అదే ఈ మూవీలో ప్రత్యేకత.. ఉదయ్ రాజారాం పాత్రలో ఆకట్టుకునేలా నటించాడు.. హీరో యిన్‌క్యారెక్టర్ కూడ బాగుంటుంది.. మధునందన్ ఫ్రెండ్ రోల్ చేశాడు.. ఈ మూడు పాత్రల మధ్యే మేజర్ సినిమా సాగుతుంది.. ఇది రోడ్ జర్నీ మూవీ కాదు. కొన్ని సీన్స్ ఉంటాయి. సినిమాషూటింగ్‌లోమేం ఎక్కడా ఇబ్బంది పడలేదు. సొంతంగా సినిమాను డిస్ట్రిబ్యూట్ చేస్తున్నాం.. దర్శకుడు గురుపవన్ కత ఎలా చెప్పాడో అలాగే బాగా తెరకెక్కించాడు..చెప్పిన షెడ్యూల్స్ చెప్పినట్టు కంప్లీట్ చేశాడు..ఒక టీంలా కష్టపడ్డాం..సినిమా బాగా వచ్చింది. మంచి విజయం సాధిస్తుందని ఆశిస్తున్నాం..త్వరలో ఉదయ్‌తో మరోసినిమా చేస్తున్నాం..అలాగే నారా రోహిత్ హీరోగా ఓచిత్రాన్ని, ఓ పెద్ద హీరోతో ఇంకో సినిమా ప్లాన్ చేస్తున్నాం.. ఇవన్నీ నెక్స్ట్ ఇయర్ సెట్స్ మీదకు వస్తాయి.

# లవ్,సస్పెన్స్ థ్రిల్లర్‌గా 'నేనెవరు'



కౌశల్ క్రియేషన్స్ పతాకంపై భీమినేని శివప్రసాద్-తన్నీరు రాంబాబు నిర్మాతలుగా, నిర్ణయ్ పల్నాటి దర్శకత్వం వహించిన చిత్రం 'నేనెవరు'.. పూనమ్ చంద్-కుమావత్ కిరణ్‌కుమార్ మోటూరి సహ నిర్మాతలు. ప్రముఖ ఎడిటర్ దివంగత కోలా భాస్కర్ తనయుడు కోలా బాలకృష్ణ హీరోగా నటిస్తున్నారు. ఈచిత్రంలో సాక్షిచౌదరి హీరో యిన్. తనిష్క రాజన్, గీత్‌షా సహాయపాత్రల్లో నటిస్తున్నారు. బాహుబలి ప్రభాకర్ విలన్‌గా నటిస్తున్నారు. రాధ గోపి తనయుడు ఆర్‌జి సారధి ఈచిత్రం ద్వారా సంగీత దర్శకుడిగా పరిచయం అవు తున్నారు. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకున్న ఈచిత్రాన్ని ఈనెల 25నప్రేక్షకులముందుకు తీసుకొస్తు న్నారు. ఇటీవల విడుదలైన టీజర్‌కు అనూహ్య స్పందన లభిస్తోందని, లవ్, సస్పెన్స్ అండ్ క్రైమ్ థ్రిల్లరగా రూపందిన ఈచిత్రం కచ్చితగా ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని పంచుతుందని దర్శకుడు నిర్ణయ్ పల్నాటి తెలిపారు. హీరో కోలా బాలకృష్ణ , దర్శకుడు నిర్ణయ్, సంగీత దర్శకుడు అర్‌జి సారధిలకు చాలామంచి పేరు తెస్తుందని నిర్మాతలు భీమినేని శివప్రసాద్, తన్నీరు రాంబాబు పేర్కొన్నారు. ఈచిత్రంలో రాజా రవీంద్ర, దిల్ రమేష్, డిఎల్ రావు, తాగుబోతు రమేష్, వేణు, సుదర్శన్‌రెడ్డి,నీరజ ఇతర ముఖ్యపాత్రల్లో నటిస్తున్నారు.



11-11Pg6exHMNWJQE:Layout 1 11/11/22 12:43 AM Page 1



# పల్లకిపై శ్రీ స్వామి అమ్మవార్ల ఊరేగింపు



**ఇంద్రకీలాద్రి, నవంబర్ 10, ప్రభాతవార్త:** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో గురువారం రుద్రహోమం, కుంకుమ పూజ, శ్రీచక్ర నవావరణార్చన, సహస్ర దీపాలంకరణ, సహస్ర లింగార్చన తదితర పూజాధికాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అలాగే సహస్ర దీపాలంకరణ అనంతరం శ్రీ స్వామి అమ్మవార్లు పల్లకిపై ఊరేగింపుగా ఆలయ వీక్షణ గావించారు. - నిత్యన్నదాన విరాళం :- శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో నిత్యము నిర్వహించే అన్నదాన కార్యక్రమమునకు విజయవాడకు చెందిన ఆకుల శ్రీనివాస్ మరియు కుటుంబ సభ్యులు ఆలయ అధికారులకు రూ.1,01,111/-లు, విరాళాన్ని ఆలయ ఇవోకు, విశాఖపట్నంకు చెందిన ఆకెళ్ల సాయి రాధా ఐశ్వర్య మరియు కుటుంబ సభ్యులు రూ.1,08,000/-లు విరాళముగా ఆలయ అధికారులకు అందచేశారు. వారికి స్వామిఅమ్మవార్ల దర్శనానంతరం వేద పండితులు ఆశీర్వచనం అందచేయగా, శేష వస్త్రము, ప్రసాదము అందచేశారు.

# దోపిడి దొంగల నుండి 31.72 లక్షల నగదు తుపాకీ, బుల్లెట్లు, కత్తులు స్వాధీనం

## పరారీలో ఎంపిటిసి భర్త, మరో ముగ్గురు నిందితులు

**తిరుపతి క్రైం, నవంబర్ 10, ప్రభాతవార్త:** కళ్లలో కారం కొట్టి 35 లక్షలు దోపిడి చేసిన దొంగల ముఠాను ఎంఆర్ పల్లి పోలీసులు గురువారం అరెస్ట్ చేశారు. నిందితుల వివరాలను తిరుపతి జిల్లా ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి మీడియాకు వెల్లడించారు. ఈ నెల 3న హైదరాబాద్, యాదాద్రి జిల్లా, చౌటుప్పల్ మండలం చెందిన శంకర్ అనే రియల్ ఎస్టేట్ వ్యాపారిని, మంజుల, నాగమణి లక్ష్మీకాంతం, నాగరాజు మరి కొంతమంది 35 లక్షల రూపాయిలు ఇస్తే ఆన్‌లైన్ ద్వారా 75 లక్షల రూపాయిలు ఆన్‌లైన్ ద్వారా అకౌంట్‌కి బదలీ చేస్తామని నమ్మించారు. శంకర్ తన స్నేహితుల ప్రభాకర్, రాజ్ కుమార్, జయపాల్‌తో కలిసి తిరుపతికి వచ్చాడు. రేణిగుంట చంద్రగిరి 150 బైపాస్ రోడ్డుకి దగ్గర్లో ఉన్న మోతి మహల్, ద్వారక హోటల్ వద్దకు రమ్మని చెప్పారు. శంకర్ 35 లక్షల నగదుతో కారులో అక్కడికి చేరుకున్నాడు. దోపిడి దొంగల ముఠాలో ఒకరు వీరబ్రహ్మం అలియాస్ మురగేశ్ పథకం ప్రకారం శంకర్ కార్లో కూర్చొని వారి మొబైల్ ఫోన్లు తీసి పెట్టుకున్నాడు. కృష్ణమూర్తి మరో ఏడు మంది కారు వద్దకు చేరుకుని శంకర్ అతని స్నేహితుల కల్లలో కారం కొట్టి, తుపాకీతో కత్తులతో డబ్బులను తీసుకుని పరారయ్యారు. బాధితులు పోలీసుల సమాచారం ఇవ్వడంతో ఎంఆర్ పల్లి సిఐ సురేంద్ర నాథ్ రెడ్డి, ఎస్ఐ వినోద్ కుమార్, తన సిబ్బందితో కారును వెంబడించి అద్దంకి టోల్ ప్లాజా వద్ద కారుతో పాటు ఏడు మందిని అదుపులోకి తీసుకున్నారు. అయితే నగదు ఉన్న బ్యాగ్ మాయం అవడంతో ఇంకా కొంత మంది ఉన్నట్లు పోలీసులు అనుమానం, అనుమానించారు. బాధితుడు ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసారు. ప్రతిష్టాత్మకంగా తీసుకున్న జిల్లా ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి కేసును చేదించాలని అధికారులను ఆదేశించారు. క్రైంను ఎస్పి విమల కుమారి ఆధ్వర్యంలో వెస్ట్ డిఎస్‌పి నర్సప్ప తన బృందం దర్యాప్తు చేపట్టారు. నిందితులు చిత్తూరు జిల్లా శివరాఘవపురం గ్రామానికి చెందిన వెంకటాద్రి కుమారుడు వెంకటాద్రి రాకేష్ కిరణ్ రెడ్డి (35), బెంగళూరు హుబ్లీఅత్తిబెల్లి చెందిన మునికృష్ణ భార్య మంజుల (40), కడప జిల్లా కోట వీధి చెందిన చెన్ను నాగమణి (33), తమిళనాడు వేలూరు జిల్లా అబ్బూరు చెందిన లక్ష్మీకాంతం అలియాస్ లక్ష్మి (38), ఎన్టీఆర్ జిల్లా కొత్తపల్లి గ్రామానికి చెందిన వెంకట నాగరాజు 28), చిత్తూరు జిల్లా విజులాపురం గ్రామానికి చెందిన మోహన్ హేమంత్ అలియాస్ టింగు (20), అన్నమయ్య జిల్లా చిన్న జనగంపల్లి గ్రామానికి చెందిన కొండ్రుసాయి చరణ్(22), చిత్తూరు జిల్లా శాంతి పురం మండలం కొడతపల్లి మెట్టకు చెందిన మహమ్మద్ జావిద్ అలియాస్ శమ్ము (25), చిత్తూరు జిల్లా శాంతిపురం నుంచి చెందిన కార్తీక్ (23), చిత్తూరు జిల్లా వడ్డమడి గ్రామానికి చెందిన నందకుమార్ అలియాస్ ప్రభు (22) చిత్తూరు జిల్లా జీడికుంట్ల గ్రామం చెందిన హేమంత్ (20), రామకుప్పం మండలం రాజపేట చెందిన షేక్ అమీన్(22)లను గురువారం ఉదయం చంద్రగిరి మండలం తిరుపతి పీలేరు రోడ్డు వద్ద ఎంఆర్‌పల్లి సిఐ సురేంద్రనాథ్ రెడ్డి, ఎస్ఐ వినోద్ కుమార్ అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి 31.72 లక్షల



నగదు, తుపాకీ 5 బుల్లెట్స్, నాలుగు మొబైల్ ఫోన్స్, రెండు కారులు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను రిమాండుకు తరలించుతున్నట్లు ఎస్పీ తెలిపారు.

కేసు చేధించడంలో ప్రతిభ కనబరిచిన వెస్ట్ డిఎస్పి నర్సప్ప, సిఐలు సురేంద్రనాథ్ రెడ్డి, శివప్రసాద్, ఎస్ఐ వినోద్ కుమార్ పోలీస్ సిబ్బంది ఎస్పీ అభినందించి రివార్డులు అందజేసారు. పరారీలో ఎంపిటిసి భర్త, మరో ముగ్గురు.. దోపిడి దొంగలు ముఠాలో కుప్పం శాంతిపురంకి చెందిన ఎంపిటిసి భర్త ప్రధాన నిందితుడు రమేష్, వీరబ్రహ్మం అలియాస్ మురుగేష్, భాస్కర్, వినయ్‌లు ఉన్నారు. త్వరలోనే నిందితులను పట్టుకుంటామని ఎస్పీ తెలిపారు.



# గడపగడపకు మన ప్రభుత్వం ప్రజలకు వరం

## రాజ్యసభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి

**కోవూరు(నెల్లూరు), నవంబరు10 ప్రభాతవార్త :** .రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఆశించిన మేర లేనప్పటికీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలను అద్భుతంగా అమలు చేస్తున్నారని, గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ప్రజలకు ఒక వరం లాంటిదని, దీనిని వారు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుంటున్నారని రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కొనియాడారు. పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని కోవూరు మండలం వేగూరు గ్రామ పంచాయతీలో గురువారం గపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి మేదస్సు నుంచి వెలువడిన ఈ పథకం ఎంతో అద్భుతమన్నారు. ఇంటింటికీ ఎమ్మెల్యేలు వెళ్లి ప్రజల బాగోగులను స్వయంగా పరిశీలించడమే కాకుండా అర్హత కలిగిన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా అని స్వయంగా తెలుసుకునేందుఏకు ఎంతగానో ఉపయోగపడు తున్నాయన్నారు. ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన ఈ పథకం ఎమ్మెల్యేలకు ఇబ్బందికరంగా ఉన్నా దీని దా ్వరా ప్రజలకు ప్రభుత్వం అందించే పథకాలు ఏ మేరకు అందుతున్నాయో స్వయంగా తెలుసుకునేందుకు వీలు కలు గు తుం దన్నారు. ఈ రాష్ట్రానికి ఇటువంటి ముఖ్యమంత్రి దొరకడం రాష్ట్ర ప్రజలు చేసుకున్న అదృష్టమన్నారు. చిన్న గ్రామమైన ఈ వేగూరు పంచాయతీకి ఈ మూడు సంవత్సరాల కాలవ్యవధిలో 22 కోట్ల మేర ప్రభుత్వ పథకాలు అందడం అద్భుతమని కొనియాడారు. అదేవిధంగా ఈ పథకం ద్వారా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకుని అప్పటికప్పుడే వాటిని పరిష్కరించే వీలు కూఆ కలిగిందన్నారు. ఇప్పటికే ఈ గ్రామంలోని స్మశాన అభివృద్ధికి 40 లక్షల మేర తన నిధుల నుంచి విడుదల చేయడం జరిగిందని ఈ పనులు కూడా శరవేగంగా జరుగుతున్నాయన్నారు. ఇటువంటి మంచి కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడంపట్ల ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేస్తున్నామన్నారు. కోవూరు మండలం వేగూరు గ్రామ పంచాయతీని దత్తత తీసుకోవడం జరిగిందని రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రజల హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. తొలివిడతగా ఈ గ్రామ అభివృద్ధికి తన నిధులు నుంచి 25 లక్షల మేర విడుదల చేస్తున్నానని, వాటి ద్వారా డ్రైన్‌లు, సీసీ రోడ్లు నిర్మించుకోవాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డిని, కోవూరు ఎమ్మెల్యేగా ప్రసన్నకుమార్‌రెడ్డిని గతం కంటే అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ నిరంజన్‌బాబురెడ్డి, ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, పడుగుపాడు సొసైటీ చైర్మన్ ఆర్. మల్లికార్జున్‌రెడ్డి, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ప్రసాద్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, ఎంపీపీ టి. పార్వతి, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి,

ఆత్మ చైర్మన్ శ్యామ్ సుందర్‌రెడ్డి, సీసీఎస్ క్యాటరింగ్ అధినేత చంద్రశేఖర్, వైసీపీ నేతలు మహేష్ యాదవ్, సుధీర్, విజయసేనారెడ్డి, అమర్, సొసైటీ డైరెక్టర్ జనార్ధన్, మండల కన్వీనర్ సుబ్బారెడ్డి, ప్రధాన కార్యదర్శి పి. సుధాకర్, వైసీపీ నేతలు శివకుమార్‌రెడ్డి,

చిరంజీవి, తహసీల్దార్ ఎం. పద్మజ, ఎంపీడీవో శ్రీహరి, ', వివిధ శాఖల ఏఈలు వెంకటేశ్వర్లు, పరమేశ్వరలింగం జగదీష్, భాస్కర్‌రెడ్డి, , జలజీవన్ మిషన్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు విజయసేనారెడ్డి, శ్రీహరి గ్రామ సచివాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులు, వలంటీర్లుతదితరులు ఉన్నారు.

# గురుధామ్ ధర్మక్షేత్రంలో సూర్యచంద్ర గ్రహణ దోష పరిహారార్థం విశేషంగా రుద్రహోమం

**జగ్గయ్యపేట, నవంబర్ 10, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం బలుసుపాడు శ్రీగురుధామ్ ధర్మక్షేత్రంలో గురువారం సూర్యచంద్ర గ్రహణ దోష పరిహారార్థం విశేషంగా అన్నాభిషేకం, రుద్రహోమం, పూర్ణాహుతి, శాంతి కళ్యాణం, పుష్పాభిషేక కార్యక్రమాలను గురువారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఇటీవల సంభవించిన సూర్యగ్రహణం, చంద్రగ్రహణ కాలంలోని దోషాలు నివృత్తికావాలని, సమాజానికి, దేశానికి క్షేమం కలుగాలని ఆకాంక్షిస్తూ శాస్త్రోక్తంగా ఈ వైదిక కార్యక్రమాలను నిర్వహించినట్లు శ్రీశివానందగురు ఎడ్యుకేషనల్, కల్చరల్ ట్రస్టు ప్రతినిధులు తెలిపారు. పపంచంలో ఎన్ని దేశాలు, ఎన్ని మతాలు, ఎన్ని ఆచార సంప్రదాయాలు ఉన్నా ఎన్నో ఆటుపోట్లను అడ్డుకుని విలువలకు, సౌభ్రాతృత్వానికి కట్టుబడి ఉన్నది సనాతన ధర్మమేనని ప్రముఖ తాత్వికులు, ధర్మప్రచారకులు శ్రీగెంటేల వెంకటరమణ ప్రవచించారు. బలుసుపాడు శ్రీగురుధామ్‌లోని సద్గురు శ్రీశివానందుల సన్నిధానంలో నిర్వహించిన సూర్యచంద్ర గ్రహణ దోష పరిహారార్థ కార్యక్రమాలను వెంకటరమణ-వసంతలక్ష్మి గురు దంపతులు నిర్వహించారు. ఈసందర్భంగా వెంకటరమణ భక్తులకు అనుగ్రహభాషణచేస్తూ ధర్మాన్ని నమ్ముకునివున్న వారిని సమస్యలు, దుఃఖం బాధించవన్నారు. సమస్యలపట్ల అవగాహన, దుఃఖ ఉపశమనాలను కలిగివుండటం ద్వారా కుటుంబాలు వేదనకు దూరం అవుతారన్నారు. వేల సంవత్సరాల చరిత్ర కూడా ఇదే సత్యాన్ని రుజువుచేస్తుందన్నారు. జీవన అవసరాలను తీర్చుకునే హక్కు ప్రతి ఒక్కరికి ఉంటుందని, మనోశాంతిలేని సంపాదన, అధికారం నిరర్థదాయకమని, అవి శాశ్వతంగా నిలిచివుండేవి కావని అన్నారు. దురాగతమైన ఆలోచనలే మనిషిని మనుష్యత్వం నుండి దూరంచేస్తాయన్నారు.

# కొమ్మినేనికి ఏపియుడబ్ల్యుజె అభినందనలు

**విజయవాడ, నవంబరు 10, ప్రభాతవార్త :** సి రాఘవాచారి ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావును ఏపియుడబ్ల్యుజె ప్రతినిధుల బృందం గురువారం మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియచేశారు. ఈ సందర్భంగా కొమ్మినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ జర్నలిస్టులకు అవసరమైన శిక్షణా తరగతులను నిర్వహిస్తూ అందుకు తగిన విధంగా పుస్తకాలను ముద్రించి జర్నలిస్టులకు పంపిణీ చేస్తామన్నారు. అనంతరం ఏపియుడబ్ల్యుజె రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చందు జనార్ధన్, విజయవాడ అర్బన్ అధ్యక్ష, కార్యదర్శులు చావా రవి, కొండా రాజేశ్వరరావు, ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు నిమ్మరాజు చలపతిరావు, ఆర్ వసంత్, ఐజెయు కౌన్సిల్ సభ్యులు ఎస్కె బాబు, ఏపియుడబ్ల్యుజె రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దారం వెంకటేశ్వరరావు, దాసరి నాగరాజు, ప్రెస్ అకాడమి కార్యదర్శి తిలక్ తదితరులు కొమ్మినేని శ్రీనివాసరావును శాలువతో సత్కరించారు.

# భారీ విస్ఫోటనం

>> లేకపోవడంతో సహాయ చర్యలకు అంతరాయం కలుగుతోంది. ప్రమాద సమాచారం తెలియగానే అగ్నిమాపక, పోలీసు, రెవెన్యూ సిబ్బంది హుటాహుటిన అక్కడికి చేరుకున్నారు.

**ఘటనా స్థలాన్ని సందర్శించిన ఉప ముఖ్యమంత్రి కొట్టు**

కడియద్ద గ్రామంలో భారీ విస్ఫోటనం సంభవించిన ప్రదేశాన్ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, దేవాదాయ,ధర్మాదాయ శాఖా మంత్రి కొట్టు సత్యనారాయణ గురువారం రాత్రి సందర్శించారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఉన్న ఆయన సమాచారం తెలియగానే హుటాహుటిన అక్కడకు చేరుకున్నారు. ఈ ఘటనను తీవ్రంగా పరిగణిస్తున్నామని, కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మృతుల కుటుంబాలను ఆదుకోవడంతో పాటు గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందిస్తామని చెప్పారు.

**మృతులకు రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియో**

కడియద్ద భారీ విస్ఫోటనంలో మృతి చెందిన వారి కుటుంబాలకు 10 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియో ను ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి ప్రకటించినట్లు ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ వెల్లడించారు. ఈ పేలుడుకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

**హుటాహుటిన కలెక్టర్ రాక**

కడియద్ద లో భారీ విస్ఫోటనం సంభవించిన ప్రదేశాన్ని జిల్లా కలెక్టర్ వి.ప్రశాంతి హుటాహుటిన వచ్చి పరిశీలించారు. ప్రమాదం వివరాలను అడిగి తెలుసుకున్నారు. సహాయ చర్యలను పర్యవేక్షించి సమీక్షించారు.

**భారీ పేలుడు పదార్థాల వలనే ఈ విస్ఫోటనం ?**

సహజంగా మతాబులు, చిచ్చుబడ్లు మాత్రమే తయారు చేస్తామని చెప్పే కడియద్ద లోని అన్నవరానికి చెందిన బాణసంచా తయారీ కేంద్రంలో సంభవించిన భారీ విస్ఫోటనంతో అంతా ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. ఇంత భారీ విస్ఫోటనం సంభవించడం, ఘటన స్థలంలో మృతుల అవయవాలు మాంసం ముద్దలుగా చెల్లా చెదురుగా పడి ఉండడం, పలువురికి తీవ్రంగా కాలిన గాయాలు కావడంతో ప్రభుత్వ యంత్రాంగం చాలా సీరియస్‌గా తీసుకుంది. స్థానిక శాసనసభ్యులు, ఉప ముఖ్యమంత్రి, దేవాదాయ ధర్మాదాయ శాఖా మంత్రి కొట్టు సత్యనారాయణ కూడా ఈ ఘటనను చాలా తీవ్రంగా పరిగణించారు. హుటాహుటిన గ్రామానికి చేరుకుని ఘటనా స్థలాన్ని పరిశీలించడంతో పాటు వెంటనే విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. జిల్లా కలెక్టర్ వి.ప్రశాంతి కూడా హుటాహుటిన రాత్రి 10.45 గంటలకు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మరోవైపు పలు శాఖలకు చెందిన ఉన్నతాధికారులు శుక్రవారం కడియద్ద గ్రామానికి వచ్చి భారీ విస్ఫోటనం సంభవించిన ప్రాంతాన్ని పరిశీలించనున్నట్లు సమాచారం. అత్యంత ప్రమాదకరమైన పేలుడు పదార్థాలు ఇక్కడ ఉన్నట్లు భావిస్తున్నారు. శుక్రవారానికి మరిన్ని వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది. రాత్రి 11 గంటల సమయంలో ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ ఏరియా ఆసుపత్రికి వెళ్లి చికిత్స పొందుతున్న వారిని పరిశీలించి వారికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యాధికారులను ఆదేశించారు.

## సామాజిక, కళా సేవలకు పునరంకితమైన వారే

# నిజమైన నాయకులు

- హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ
- పలువురు ప్రఖ్యాతులకు ఇట్‌క్లా జీవనసాఫల్య పురస్కారాలు, ప్రముఖ సేవలకు ఇట్‌క్లా రజతోత్సవ అవార్డుల ప్రదానం

**హైదరాబాద్ (నాంపల్లి), నవంబరు 10, ప్రభాతవార్త:** సమాజమంటే కేవలం రాజకీయమే కాదు, ప్రతీరోజు రాజకీయంలో కనబడేవారే నాయకులు కాదని, తమ జీవితాలను నిస్వార్ధ నిష్ఠాత, ఆరాధనతో ఏవిధమైన లాభాపేక్ష లేకుండా కీర్తికోసం వెంపర్లాడకుండా ప్రజా, సామాజిక, సాంస్కృతిక, సాహిత్య కళాసేవలకే ధారపోస్తున్న కళాకారులు, సాంస్కృతిక, సాహితీమూర్తులు,



ఇట్‌క్లా జీవన సాఫల్య, రజతోత్సవ పురస్కార గ్రహీతలతో బండారు దత్తాత్రేయ, కొలకలూరి ఇనాక్, కె.ధర్మారావు తదితరులు

సామాజిక సేవామూర్తులు అసలైన నిజమైన నాయకులని మనస్ఫూర్తిగా నమ్ముతున్నానని, ఇలాంటి వారే దేశానికి గర్వకారణమని హర్యాన రాష్ట్ర గవర్నరు బండారు దత్తాత్రేయ అన్నారు. ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొన్న నిజమైన నాయకులను ఎంపికచేసి ఈరోజు ఇట్‌క్లా జీవిత సాఫల్య పురస్కారాలు, ఇట్‌క్లా రజతోత్సవ అవార్డులతో ఘనంగా సత్కరించడం అభినందనీయమని, పురస్కార గ్రహీతలను ఎంతగానో అభినందించి ఇంతటి గొప్పకార్యాన్ని స్వీకరించి, వేదికమీదికి తీసుకొచ్చి గౌరవించిన వీరి సేవలు విశ్వవ్యాప్తం చేస్తున్న కె.ధర్మారావు సేవలు అనితరసాధ్యమని కొనియాడారు. సాహిత్య, సంప్రదాయ, సాంస్కృతిక వారసత్వాలను పుణికిపుచ్చుకొని అహర్నిశలు కాపాడుతున్న వీరిని సన్మానిస్తున్నామంటే భారతీయతను సన్మానిస్తున్నట్లేనని స్పష్టం చేశారు. సమీకృత (అంతర్జాతీయ) తెలుగు సాంస్కృతిక-సారస్వత సంఘం-ఇట్‌క్లా ఆధ్వర్యంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సాంస్కృతికరత్న డా. కె.ధర్మారావు నిర్వహణలో బొగ్గులకుంట, తిలక్‌రోడ్‌లోని తెలంగాణ సారస్వత పరిషత్తు ప్రాంగణంలోని డా. దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో పలువురు ప్రముఖులకు ఇట్‌క్లా జీనవ సాఫల్య పురస్కారాలు, ఇట్‌క్లా రజతోత్సవ అవార్డుల ప్రదానోత్సవం అంగరంగ వైభవంగా జరిగాయి.

ముందుగా పద్మశ్రీ డా. కొలుకలూరి ఇనాక్ సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన హర్యాన రాష్ట్ర గరవ్నరు బండారు దత్తాత్రేయ విశిష్ట అతిథులుగా డా. ఆనందశంకర్ జయంత్, సి.రామకృష్ణ, కామేశ్వరి, బండారు విజయలక్ష్మి, సీల్‌వెల్ కార్పొరేషన్ సీఎండి, ఇట్‌క్లా చైర్మన్ బండారు సుబ్బారావు, పివిఎస్.ప్రసాదరావు, పి.యుగంధర్, భుజంగరావు తదితరులతో కలిసి అన్నమయ్య పదకోకిల పద్మశ్రీ డా. శోభారాజు, సహస్రాధిక లలితగీతాల గేయకవి డా. ఎం.కె.రాము, నాట్యగురువు డా. రాజేశ్వరి సాయినాథ్, హస్తకళా శిరోమణి డా. పివిఎస్.కమల ప్రసాదరావు, డా. చోడవరపు శంకరరావు, గాంధేయవాది డి.దోగిపర్తి శంకరరావులను ఘనంగా సత్కరించి ఇట్‌క్లా జీవన సాఫల్య పురస్కారాలు, వివిధరంగాల్లో విశేష సేవలందించిన ప్రముఖులు డా. మహ్మద్‌రఫీ, సుమధురగాయని ఆమని, ఎల్.లక్ష్మీ నారాయణ, ఎ.మల్లికార్జునరావు, రాజ్యలక్ష్మి తదితరులను ఘనంగా సత్కరించి ఇట్‌క్లా రజతోత్సవ అవార్డులను ప్రదానం చేశారు. అనంతరం పురస్కార గ్రహీతల విషయాలను దృశ్యశ్రవణ పరిచయం కావించగా, పురస్కార గ్రహీతలను తమ స్పందనలను తెలియజేశారు.



# తెలంగాణ డెయిరీ డెవలప్‌మెంట్ ఫెడరేషన్ చైర్మన్‌గా సోమ భరత్‌కుమార్

**హైదరాబాద్ (తార్నాక), నవంబరు 10, ప్రభాతవార్త:** తెలంగాణ డైరీ డెవలప్ మెంట్ ఫెడరేషన్ చైర్మన్‌గా సోమ భరత్‌కుమార్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. లాలాపేట్‌లోని విజయా డెయిరీలో నూతన చైర్మన్‌గా బాధ్య తలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి మంత్రులు కెటిఆర్, తలసాని శ్రీని వాస్‌యాదవ్, హాజరై భరత్‌కుమార్‌ను శాలువాకప్పి, పుష్పగుచ్ఛం అందించి అభినందించారు. ఈ సందర్భంగా భరత్‌కుమార్ మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో బాధ్యతలను అప్పగించిన సిఎం కెసిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. రోజురోజుకు పెరుగుతున్న ప్రజల అవసరాలకు అనుగుణంగా పాల ఉత్పత్తి చేసేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు హరీష్‌రావు, జగదీశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, ఎమ్మెల్సీ పల్ల రాజే శ్వర్‌రెడ్డి, పశుసంవర్ధక శాఖ కార్యదర్శి అదర్‌సిన్హా, నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్‌రెడ్డి, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్త తదితరులు పాల్గొన్నారు.

# గ్రానైట్ కంపెనీలపై జరిపిన దాడుల్లో కీలకపత్రాలు స్వాధీనం చేసుకున్న ఇడి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 10:** తెలంగాణలోని గ్రానైట్ కంపెనీలపై ఈడీ అధికారులు జరిపిన దాడుల్లో పలు కీలక పత్రాలు స్వాధీనం చేసుకున్నారు. హైదరాబాద్,కరీంనగర్‌లోని పలు గ్రానైట్ కంపెనీలకు చెందిన యజమానుల ఇళ్లు, కార్యాలయాల్లో అధికారులు సోదాలు నిర్వహించారు. బుధవారం ఉదయం నుంచి అర్ధరాత్రి వరకు సోదాలు జరిపిన అధికారులు పలు డాక్యుమెంట్లు,ల్యాప్‌టాప్‌లు,హార్డ్ డిస్క్‌లు స్వాధీనం చేసుకున్నట్టు తెలిసింది. వీటన్నింటినీ హైదరాబాద్‌లోని ఈడీ కార్యాలయానికి తరలించారు. వాటిని విశ్లేషించిన తర్వాత ఈడీ అధికారులు సంబంధిత గ్రానైట్ కంపెనీల యజమానులకు నోటీసులు జారీ చేసి విచారణకు పిలిచే అవకాశం ఉంది.హవాలా, మనీలాండరింగ్, నిబంధనలకు విరుద్ధంగా ఎగుమతులు చేసినట్లు ఈడీ అధికారులు ప్రాథమికంగా గుర్తించారు. ఈ మేరకు పూర్తి ఆధారాలు సేకరించిన తర్వాత సదరు గ్రానైట్ కంపెనీల యజమానులకు బాధ్యులు చేసే అవకాశం ఉంది.

**టిఆర్ఎస్ ఎంపి రవిచంద్ర ఇంట్లో ఇడి సోదాలు** టిఆర్ఎస్ రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర నివాసంలో ఈడీ సోదాలు నిర్వహించింది. హైదరాబాద్ శ్రీనగర్ కాలనీలోని ఆయన ఇంట్లో గురువారం ఉదయం నుంచీ ఈడీ అధికారులు తనిఖీలు నిర్వహించారు. గ్రానైట్ వ్యాపారాలతో ఎంపీ రవిచంద్రకు సంబంధం ఉన్న నేపథ్యంలో ఈ సోదాలు జరిగినట్లు తెలుస్తోంది. బుధవారం తెలంగాణ మంత్రి గంగుల కమలాకర్‌తో పాటు మరికొందరు గ్రానైట్ వ్యాపారుల ఇళ్లలో ఈడీ సోదాలు నిర్వహించిన సంగతి తెలిసిందే.

**ఇడి, ఐటి దాడులను తీవ్రంగా ఖండిస్తున్నా: ఎంపి రవిచంద్ర**

గ్రానైట్ కంపెనీల కార్యాలయాలపై ఈడీ,ఐటీ దాడులను రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తీవ్రంగా ఖండించారు. తన కుటుంబ సభ్యులు,దగ్గరి బంధువు గంగుల కుటుంబానికి సంబంధించిన గాయత్రి,శ్వేత గ్రానైట్ కంపెనీలపై ఈడీ,ఐటీలు దాడులకు దిగడం శోచనీయమన్నారు. వాస్తవంగా ఈ పరిశ్రమలతో కేంద్ర ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదని, తమకు ఎటువంటి రాయితీలు ఇవ్వలేదని, ఇది పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వం పరిదిలోకి మాత్రమే వస్తుందని వివరించారు. కరోనా మహమ్మారి కారణంగా మార్కెట్ దారుణంగా దెబ్బతిని గ్రానైట్ పరిశ్రమ తీవ్ర కష్టాలలో ఉందన్నారు.

## తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాకే

# రాష్ట్రంలో అడుగుపెట్టాలి

### కాంగ్రెస్ సీనియర్ నేత పొన్నం ప్రభాకర్

### ప్రధానమంత్రి నరేంద్రమోడీకి బహిరంగ లేఖ

**హైదరాబాద్, నవంబరు 10, ప్రభాతవార్త:** పార్లమెంటు తలుపులు మూసి రాష్ట్ర ఏర్పాటు బిల్లు ఆమోదించుకున్నారని తెలంగాణ ప్రజలను అగౌరవపరిచే విధంగా ప్రధాని నరేంద్రమోడి చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పిన తరువాతే తెలంగాణలో అడుగుపెట్టాలని కాంగ్రెస్ సీనియర్ నేత పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈ మేరకు ప్రధానమంత్రి నరేంద్రమోడికి బహిరంగ లేఖ రాసారు. తెలంగాణలోకి వచ్చే ముందు తెలంగాణ ప్రజలకు, అమరవీరులకు క్షమాపణలు చెప్పాలన్నారు.

ఆరు దశాబ్దాల ఆకాంక్ష, ఎందరో ప్రాణాల్పించిన ఎన్నో సంవత్సరాల పోరాటం చేశారని, దీనినన కాంగ్రెస్ పార్టీ, ఆ నాటి ప్రతిపక్షనాయకురాలు బిజెపి నాయకురాలు సుష్మస్వరాజ్ లోకసభలో మద్దతు ఇచ్చిన తరువాత పార్లమెంటులో బిల్ పాస్ అయిందన్నారు. తెలంగాణ బిల్లును కించపరిచే విధంగా పార్లమెంటులో తలుపులు మూసి దొంగతనంగా తెలంగాణ బిల్లుఉ ప్రవేశపెట్టారన్నారు. తెలంగాణ బిల్లులపై అవమానపరిచారని దానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా తెలంగాణ విభజన హామీలు ఆనాడు ప్రభుత్వం ఇచ్చిన హామీలు కాదని, రాజకీయ పార్టీలుగా ఇచ్చిన హామీలుకాదని, ఆ విభజన హామీలను తప్పకుండా అమలుపరిచే విధంగా ప్రక్రియ ప్రారంభించాలన్నారు.

# చందానగర్‌లో మానేపల్లి జ్యుయెలర్స్ ప్రారంభం

**హైదరాబాద్, నవంబరు 10, ప్రభాతవార్త:** తెలంగాణలో ఎక్కువ మంది అభిమానించే అభరణాల బ్రాండ్ మానేపల్లి జ్యువెలర్స్ తమ ఐదవ ప్రత్యేక ఆభరణాల స్టోర్‌ను హైదరాబాద్‌లో ప్రారంభించింది. దీంతో పాటుగా తమ ప్రత్యేక వివాహ, వధువుల ఆభరణాలను సైతం విడుదల చేసింది. మానేపల్లి జ్యువెలర్స్ సిఎండి మానేపల్లి రామారావు సతీ సమేతంగా హైదరాబాద్ చందానగర్‌లో గురువారం అతి పెద్ద వివాహ ఆభరణాల షోరూమ్‌ను ప్రారంభించారు. నటి, మానేపల్లి జ్యువెలర్స్ బ్రాండ్ అంబాసిడర్ మెహ్రీన్ కౌర్ ఈ స్టోర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. స్టోర్ ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేక ఆభరణాల కలెక్షన్‌తో పాటు వివాహాభరణాలను మోడల్స్‌తో కలిసి మెహ్రీన్ కౌర్ ప్రత్యేకంగా ప్రదర్శించారు.

11-11Pg10ExGM:Layout 1 11/11/22 12:44 AM Page 1



# సెమీస్‌లో బోల్తాపడిన భారత్

ఆట

## పది వికెట్ల తేడాతో ఇంగ్లండ్ అద్భుత విజయం

## బ్యాటింగ్, బౌలింగ్‌లో గతితప్పిన టీమిండియా



**అడిలైడ్:** టి20 ప్రపంచకప్ సెమీస్‌పోరులో భారత జట్టు ఘోరంగా తడబడి ఓటమి పాలయింది. ఇంగ్లండ్‌చేతిలో చిత్తుగా ఓడి ఘోరపరాభవం ఎదుర్కొంది. భారత్ నిర్దేశించిన 169 పరుగులను ఇంగ్లండ్ ఒక్క వికెట్‌కూడా నష్టపోకుండా గెలిచింది. నాలుగు ఓవర్లు మిగిలి ఉండగానే లక్ష్యం ఛేదించింది. ఓపెనర్లు అలెక్స్ హేల్‌స 86 పరుగులు, కెప్టెన్ జోస్ బట్లర్‌లు 80 పరుగులతో చెలరేగి ఆడారు. ఇంగ్లండ్ ముందు టీమిండియా బౌలింగ్ తేలిపోయింది. పేసర్లు, స్పిన్నర్లు ఏ ఒక్కరు కూడా ప్రభావంచూపించలేకపోయారు. పవర్‌ప్లేలో భారత్‌కేవలం 38 పరుగులు మాత్రమేచేసింది.చివరిలో విరాట్‌కోహ్లీ, పాండ్యా ఆదుకోవడంతో ఆమాత్రం స్కోరయినా దక్కింది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌చేసిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 168 పరుగులుచేసింది. ఓపెనర్లు కెఎల్‌రాహుల్ రోహిత్‌శర్మ మరోసారి నిరాశపరిచారు. ఓపెనింగ్‌జోడీ కేవలం తొమ్మిది పరుగులుమాత్రమేచేసింది. క్రిస్‌వోక్స్ వేసిన రెండో ఓవర్ నాలుగో బంతికే రాహుల్ ఐదు పరుగులుచేసాడు. నిర్లక్ష్యంగా ఆడి ఔట్ అయ్యాడు. రోహిత్‌శర్మ ఒర్పుతో ఉన్నట్లే కనిపించినా జోర్డాన్ వేసిన 8వ ఓవర్‌లో భారీషాట్ కొట్టబోయి బోల్తాపడ్డాడు. ఈ టోర్నీలో ఒక్కమ్యాచ్‌లోకూడా బోణి ఇవ్వని రాహుల్ రోహిత్ జోడీపై నెటిజన్లు విమర్శలు కురిపిస్తున్నారు. ఆడిన ఆరుమ్యాచ్‌ల్లో ఓపెనింగ్ అధ్వాన్నంగా ఉంది. ఈ టోర్నీలో రోహిత్ నెదర్లాండ్స్‌పై తప్ప మరే మ్యాచ్‌లోను చెప్పుకోదగ్గస్కోరు చేయలేదు. ఆరు మ్యాచ్‌లు కలిపి రోహిత్‌చేసిన పరుగులు 116 మాత్రమే. కీలకమైన సెమీఫైనల్‌లోనైనా చెలరేగుతారనుకుంటే తీవ్ర నిరాశపరిచారు.

ఇక చిన్న జట్లపైనే ఆడతాడనే అపవాదున్న కెఎల్‌రాహుల్ కీలకమైన సెమీస్‌లో మరోసారి తక్కువ స్కోరుకే పెవిలియన్‌చేరాడు. రాహుల్ కెరీర్‌లో ఇది రెండో టి20 ప్రపంచకప్ సెమీఫైనల్. 2019లో కివీస్‌పై జరిగినప్రపంచకప్ సెమీఫైనల్‌లోనూ కేవలం ఒకపరుగుమాత్రమే చేసాడు. టీమిండియా ఓటమి పాలయినా కోహ్లీ మాత్రం మరో రికార్డు సాధించాడు. అంతర్జాతీయ టి20ల్లో నాలుగువేల పరుగులుసాధించిన తొలి ఆటగాడిగా కోహ్లీ ఘనత సాధించాడు. అంతర్జాతీయ టి20ల్లో మొత్తం 115 మ్యాచ్‌ల్లో 4008 పరుగులతో కోహ్లీ నంబర్‌వన్‌గా ఉన్నాడు. ఒక సెంచరీ, 36 అర్ధసెంచరీలుకూడా ఉన్నాయి. ప్రస్తుత సిరీస్‌లోనూ అత్యధిక పరుగుల రికార్డు విరాట్‌దే కావడం విశేషం. ఆరుమ్యాచ్‌ల్లో 296 పరుగులుచేసి అగ్రస్థానంలోనిలిచాడు. టి20 ప్రపంచకప్‌పోటీల్లో 100 బౌండరీలుసాధించిన ఆటగాడిగా కోహ్లీ మరో రికార్డుసాధించాడు.

ఈమ్యాచ్‌లో భారత్‌తరపున హార్ధిక్‌పాండ్యా, కోహ్లీ మాత్రమే ప్రతిభను చూపారు. చివరి ఓవర్లలో చెలరేగి ఆడిన పాండ్యా 33 బంతుల్లోనే నాలుగుఫోర్లు ఐదు సిక్సుల సాయంతో 63 పరుగులుచేసాడు. కోహ్లీ 50 పరుగులుచేసాడు. రోహిత్‌శర్మ 27పరుగులు, సూర్యకుమార్ యాదవ్14, పరుగులుమాత్రమేచేసారు. ఇంగ్లండ్ బౌలర్లలో జోర్డాన్ మూడు వికెట్లు, వోక్స్,రషీద్ తలో వికెట్‌తీసారు.



# టీమిండియాను వెంటాడిన వైఫల్యాలు

## ఓపెనర్ల వైఫల్యమే సెమీస్ ఓటమికి కారణం

**అడిలైడ్:** వరుసవిజయాలతో జోరుమీదున్న టీమిండియాకు ఇంగ్లీష్‌జట్టు బ్రేకులు వేసింది. ఓపెనర్లు ఇద్దరే వికెట్‌నష్టపోకుండా మ్యాచ్‌గెలిచి ఇంగ్లీష్ సత్తాచూపించారు.ఇంగ్లండ్‌ను ఓడించి ఫైనల్‌కు చేరి పాక్‌ను కూడా ఓడించి టైటిల్ గెలవాలన్న లక్ష్యంతోఉన్న టీమిండియాకు సెమీస్ మ్యాచ్ తీవ్రంగా నిరాశపరిచింది. టీమిండియా పది వికెట్లతేడాతో ఓటమి పాలయి టోర్నీనుంచి నిష్క్రమించింది. ఓపెనింగ్‌జోడీ కెఎల్‌రాహుల్, రోహిత్‌లు ఆకట్టుకోలేకపోయారు. ఒకరురాణిస్తే మరొకరు విఫలం అయ్యారు. పాకిస్థాన్, నెదర్లాండ్స్, దక్షిణాఫ్రికా, బంగ్లాదేశ్, జింబాబ్వే, ఇంగ్లండ్‌లపై ఆశించినస్థాయిలో వీరు రాణించలేదు. పవర్‌ప్లేలో ఇద్దరూ నిర్లక్ష్యంచూపించారు. పెద్దగా స్కోరు కూడా జట్టుకు రాలేదు. ఓపెనర్లు విఫలం కావడంతో వన్‌డౌన్ బ్యాటర్ కోహ్లీ, మిడిలార్డర్ బ్యాటర్ సూర్యకుమార్‌పైనే భారం పడింది. వీరికి ఆల్‌రౌండర్ హార్ధిక్ పాండ్యకూడా తోడయ్యాడు. పాక్‌తోమ్యాచ్‌లో కోహ్లీ 82 పరుగులతో అజేయంగా నిలిస్తే పాండ్యా 40 పరుగులతో రాణించాడు. దక్షిణాఫ్రికా చేతిలో టీమిండియా ఓటమి చెందినా సూర్య 68 పరుగులతోరాణించాడు. నెదర్లాండ్స్‌పై 51, కోహ్లీ 62 పరుగులుచేసారు. బంగ్లాదేశ్‌తో కోహ్లీ 64 పరుగులచేసి నాటౌట్‌గా నిలిస్తే సూర్య 30 పరుగులుచేసి ఇన్నింగ్స్‌లోరాణించాడు. ఇక ఇంగ్లండ్ మ్యాచ్‌లో కోహ్లీ అర్ధశతకం బాదినా భారీ అంచనాల నడుమ బరిలోకి దిగినసూర్య 14 పరుగులకే పెవిలియన్‌చేరడం తీవ్ర ప్రభావంచూపింది. హార్ధిక్ పాండ్యా 33 బంతుల్లో 63 పరుగులుచేసాడు. టీమిండియా అతికష్టం మీద 168 పరుగులుచేసింది. పేసర్ లేకుండానే టీమిండియా ప్రపంచకప్ బరిలోకి దిగింది. సీనియర్‌పేసర్ షమీ జట్టులోకి వచ్చాడు. డెత్ ఓవర్ల స్పెషలిస్టు భువనేశ్వర్‌కుమార్, యువ ఫాస్ట్‌బౌలర్ అర్ష్‌దీప్‌సింగ్, సీనియర్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్, స్పిన్ ఆల్‌రౌండర్ అక్షర్‌పటేల్; పేస్ ఆల్‌రౌండర్ హార్ధిక్ పాండ్యాలతో బలంగానే ఉన్నా బౌలింగ్ విభాగం విఫలం అయింది. లెగ్‌స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్‌ను బెంచ్‌కేపరిమితంచేసారు. ఫైనల్‌కు చేరాల్సిన సెమీస్‌లో ఇంగ్లండ్‌తోజరిగిన మ్యాచ్‌లో బౌలర్ల తీరు ఎంత తక్కువ చెప్పితే అంత మంచిది. టోర్నీ ఆసాంతం పవర్‌ప్లేలో దూకుడు చూపించలేకపోయింది. ఫీల్డింగ్‌కూడా చెత్తగా ఉంది. ఒకటిరెండు మ్యాచ్‌ల్లో కొన్ని సూపర్‌క్యాచ్‌లు మినహా అద్భుతాలేమీ జరగలేదు. ఇంగ్లండ్‌తోసెమీస్‌లో ఆడుతుంది టీమిండియాయేనా అన్న సందేహం వచ్చింది. పవర్‌ప్లేలో అయితే వికెట్‌నష్టపోయి 38 పరుగులేచేసింది. పాండ్యా మెరుపులు ఒక్కటే ఈమ్యాచ్‌లో టీమిండియా ఫ్యాన్స్‌కు కాస్త ఊరటనిచ్చింది. ఈ పరిణామాలతో ఓవైపు దాయాది పాక్ ఫైనల్‌కు చేరడం, టీమిండియా సెమీస్‌లోనే ఇంటిబాట పట్టడంతో రోహిత్‌శర్మ కెప్టెన్సీ పై తీవ్రస్థాయిలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గత ఏడాది కోహ్లీసేన సెమీస్ చేరకుండానే వెనుదిరిగిన అంశం తెలిసిందే. ఈసారైనా ట్రోఫీ సాధిస్తారన్న ఆశలను టీమిండియా రోహిత్‌సేన ఆవిరిచేసింది. ఆశలన్నీ అడియాసలుగానే మిగిలిపోయాయి.




# ఒత్తిడిని జయించలేకపోవడం వల్లే ఓటమి

## పోస్ట్‌మ్యాచ్ ఇంటర్వ్యూలో కెప్టెన్ రోహిత్

**అడిలైడ్:** ఇంగ్లండ్‌తో సెమీస్ గెలవలేకపోవడం ఘోర వైఫల్యం అని రోహిత్‌శర్మ అంగీకరించాడు. బంతితో ఏమాత్రం రాణించలేకపోయామని రోహిత్‌శర్మ అంగీకరించాడు. నాకౌట్ దశలోకి వచ్చేసరికి ఒత్తిడిని జయించాల్సిన అవసరం ప్లేయర్లకు ఉంటుందని, ఇక్కడ అది ఫలించలేదని విశ్లేషించాడు. ఒత్తిడిని ఎలా జయించాలనే అంశంపై ఇంకా పాఠాలనునేర్పించాల్సిన అవసరం లేదనీ గుర్తుచేసాడు. ఐపిఎల్ ప్లే ఆఫ్స్ వంటి ఒత్తిడి మ్యాచ్‌లు ఆడిన అనుభవం తమ జట్టుప్లేయర్లకు ఉందని ఒత్తిడిని అధిగమించే సామర్థ్యం వారికి ఉందని అన్నాడు. కొత్త బంతితో ఇన్నింగ్స్ ప్రారంభించిన విధానంకూడా సరిగ్గాలేదని రోహిత్ అన్నాడు. కొంత నెర్వస్ ఫీలయ్యారన్నాడు. అదేసమయంలో ఇంగ్లండ్ ఓపెనర్లు అద్భుతంగా ఆడారని ప్రశంసించాడు. భువనేశ్వర్ సంధించిన తొలి ఓవర్ స్వింగ్ అయినా బంతిని సరైన చోట ల్యాండ్‌చేయలేకపోయినట్లు అంగీకరించాడు. బ్యాటర్లు ఎలాంటి షాట్లు ఆడకుండా కట్టిపడేసేలా ప్రణాళికలు రూపొందించుకున్నామని అయితే అమలుచేయలేకపోయామన్నాడు. స్క్వేర్‌లెగ్ దిశగా భారీ పరుగులను ఇంగ్లండ్‌ఓపెనర్లురాబట్టుకున్నారని, అక్కడ కట్టడిచేయలేకపోయామని అన్నాడు. తాము ముందుగానే పసిగట్టినా బ్యాటర్ల దూకుడును నిలువరించలేకపోయినట్లు చెప్పాడు. బంగ్లా మ్యాచ్‌లో ఈ విషయంపై సక్సెస్ అయ్యామని, ఎక్కువ నెర్వస్ ఫీలవడంకూడా మ్యాచ్ ఓటమికి దారితీసిందని రోహిత్‌శర్మ అన్నాడు.




# ఐసిసి నంబర్‌వన్ ఎస్కేవై!

## 869 పాయింట్లతో టి20 ఫస్ట్‌ర్యాంక్

**న్యూఢిల్లీ:** టీమిండియా ఆటగాళ్లు సూర్యకుమార్ యాదవ్, అర్ష్‌దీప్‌సింగ్‌లు మంచి ర్యాంకులతో కొనసాగుతున్నారు. ఐసిసి విడుదలచేసిన టి20 బ్యాటింగ్ ర్యాంకుల్లో సూర్యకుమార్ అగ్రస్థానం సుస్థిరంచేసుకున్నాడు. ఆసీస్‌వేదికగా జరుగుతున్న టి20 ప్రపంచకప్‌లోనూ కేవలం ఐదు మ్యాచ్‌ల్లో 200కిపైగా స్ట్రైక్‌రేట్‌తో 225 పరుగులుచేసాడు. ఐసిసి ర్యాంకుల్లో 869 పాయింట్లుసాధించి తన తొలిర్యాంక్‌ను సూర్య నిలబెట్టుకోగలిగాడు. సూర్య తర్వాత మహ్మద్‌రిజ్వాన్ 830, డేవాన్ కాన్వే 779, బాబర్ ఆజమ్ 762, ఐడెన్ మార్క్రమ్ 748, టాప్ ఐదుగురి జాబితాలో ఉన్నారు. టి20 ప్రపంచకప్‌లో శ్రీలంక గ్రూప్‌స్టేజ్‌నుంచే వెనుదిరిగింది. ఆజట్టు టాప్ స్పిన్నర్ వనిందు హసరంగా మాత్రం ఐసిసి ర్యాంకుల్లో దూసుకుపోయాడు. బౌలింగ్ విభాగంలో అగ్రస్థానంలో ఉన్న రషీద్‌ఖాన్ 698 పాయింట్లను అధిగమించి హసరంగ 704 పాయింట్లుసాధించాడు. భారత యువబౌలర్ అర్ష్‌దీప్‌సింగ్ తన కెరీర్‌లోనే ఉత్తమ 23వ ర్యాంక్‌కు చేరాడు. ఇక ఆల్‌రౌండర్ల జాబితాలో హార్ధిక్ పాండ్య 187పాయిట్లతో మూడో ర్యాంక్‌తో టాప్‌ఐదులో ఉన్నాడు. బంగ్లాదేశ్ కెప్టెన్ షకీబ్ అల్‌హసన్ 252 పాయింట్లతో అగ్రస్థానంలో ఉన్నాడు.

# వాణిజ్యం

# డిపాజిట్ల రూల్స్ మార్చిన ఆర్‌బిఐ

**న్యూఢిల్లీ, నవంబరు 10:** ఆర్‌బిఐ కొంతకాలం క్రితం ఎఫ్‌డికి సంబంధించిన నిబంధనలను మార్చింది. రెపోరేటును పెంచుతూ ఆర్‌బిఐ నిర్ణయం తీసుకున్న తర్వాత అనేక ప్రభుత్వ, ప్రభుత్వేతర బ్యాంకులు కూడా ఎఫ్‌డిలపై వడ్డీరేట్లను పెంచడం ప్రారంభించాయి. ఆర్‌బిఐ ఫిక్స్‌డ్ డిపాజిట్ నిబంధనలలో పెద్ద మార్పు చేసింది. ఇప్పుడు మెచ్యూరిటీ పూర్తయిన తర్వాత మీరు మొత్తాన్ని క్లెయిమ్ చేయకపోతే, మీరు దానిపై తక్కువ వడ్డీని పొందుతారు. ఈ వడ్డీ సేవింగ్స్ ఖాతాపై వచ్చే వడ్డీకి సమానంగా ఉంటుంది. ప్రస్తుతం బ్యాంకులు సాధారణంగా 5 నుంచి 10 సంవత్సరాల సుదీర్ఘకాల వ్యవధి కలిగిన ఫిక్స్‌డ్ డిపాజిట్లపై 5శాతం కంటే ఎక్కువ వడ్డీని అందిస్తాయి. పొదుపు ఖాతాపై వడ్డీరేట్లు 3శాతం నుంచి 4శాతం వరకు ఉంటాయి. ఈ మేరకు ఆర్‌బిఐ ఉత్తర్వులు జారీచేసింది. ఆర్‌బిఐ ఇచ్చిన సమాచారం ప్రకారం, ఫిక్స్‌డ్ డిపాజిట్ మెచ్యూర్ అయి ఆ మొత్తాన్ని చెల్లించకపోయినా లేదా క్లెయిమ్ చేయకపోయినా పొదుపు ఖాతా ప్రకారం దానిపై వడ్డీ రేటు లేదా మెచ్యూర్డ్ ఎఫ్‌డిపై నిర్ణయించిన వడ్డీరేటు, ఏది తక్కువ అయితే అది ఇవ్వబడుతుంది. ఈ కొత్త నిబంధనలు అన్ని వాణిజ్య బ్యాంకులు, చిన్న ఆర్థిక బ్యాంకులు, సహకార బ్యాంకులు, స్థానిక ప్రాంతీయ బ్యాంకుల్లో డిపాజిట్లపై వర్తిస్తాయి. ఇంతకు ముందు మీ ఎఫ్‌డి మెచ్యూర్ అయినప్పుడు, మీరు దానిని ఉపసంహరించుకోకపోతే లేదా క్లెయిమ్ చేయకపోతే, మీరు ఇంతకుముందు ఎఫ్‌డిచేసిన అదే కాలానికి బ్యాంకు మీ ఎఫ్‌డిని పొడిగించేది. కానీ ఇప్పుడు మెచ్యూరిటీలో డబ్బును విత్‌డ్రా చేయకపోతే దానిపై ఎఫ్‌డి వడ్డీ లభించదు.



# ఇండిగో పెయింట్స్‌లో 'ఐసిఐసిఐ ప్రు' వాటా పెంపు

**ముంబై, నవంబరు 10:** ఇటీవల భారత కంపెనీల్లో అనేక అంతర్జాతీయ సంస్థలు పెట్టుబడులు పెడుతున్నాయి. ఇదే క్రమంలో ప్రముఖ గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకింగ్, సెక్యూరిటీస్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ మేనేజ్‌మెంట్ కంపెనీ గోల్డ్‌మన్ శాచ్స్ ఇండిగో పెయింట్స్ లిమిటెడ్ షేర్లను కొనుగోలు చేసింది. గోల్డ్‌మన్ శాచ్స్ కన్ను ఇండిగో పెయింట్స్‌పై పడింది. తాజాగా కంపెనీకి సంబంధించిన 2,67,000 షేర్లను ఒక్కొక్కటి 1,343 రూపాయలు చెల్లించి కొనుగోలు చేసింది. దీంతో మొత్తం




పెట్టుబడి విలువ 35.85 కోట్ల రూపాయలకు చేరింది. ప్రముఖ ఇన్సూరెన్స్ సంస్థ ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ కూడా ఇండిగో పెయింట్స్‌లో తన వాటాను పెంచుకుంది. ఒక్కో షేరును రూ.1,343 చొప్పున బ్లాక్ డీల్‌లో కొనుగోలు చేసింది. ఈ క్రమంలో ఐసిఐసిఐ ఏకంగా 2,50,000 షేర్లను కొనుగోలుచేసింది. దీంతో ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీ వాటాల విలువ రూ.33.57 కోట్లకు చేరుకుంది. జులై-సెప్టెంబర్ 2022 కాలంలో ఇండిగో పెయింట్స్ కంపెనీలో బీమా కంపెనీ 6,75,906 షేర్లు లేదా 1.42 శాతం వాటాను కలిగి ఉంది. తాజా కొనుగోలుతో మరో 0.53 శాతం వాటా పెరగనుంది. అబుదాబి ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీ, అశోక ఇండియా ఆపర్చునిటీస్ ఫండ్, స్మాల్-క్యాప్ వరల్డ్ ఫండ్, ఇండిగో పెయింట్స్‌లో వాటాను కలిగి ఉన్న ఇతర ప్రముఖ విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు. జులై-సెప్టెంబర్ 2022 త్రైమాసికంలో ఇండిగో పెయింట్స్ కంపెనీలో అబుదాబి ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీ 6,41,953 షేర్లు లేదా 1.35 శాతం కలిగి ఉంది. ఇండిగో పెయింట్స్ జనవరి 2021లో ఐపిఓగా మార్కెట్లోకి ఎంట్రీ ఇచ్చింది. అప్పట్లో షేర్ ధర బ్యాండ్ రూ.1488-రూ.1490 మధ్య కంపెనీ నిర్ణయించింది.

# మార్కెట్లను వీడని నష్టాలు




**ముంబై, నవంబరు 10:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం నష్టాల్లో ముగిసాయి. ఉదయమే ప్రతికూలంగా ప్రారంభమైన సూచీలు రోజంతా అదే ధోరణిని కనబరచాయి. అమెరికాలో ద్రవ్యోల్బణం గణాంకాలు వెలువడనున్న నేపథ్యంలో ప్రపంచవ్యాప్తంగా ఈక్విటీ మార్కెట్లు అప్రమత్తమయ్యాయి. ఆసియా-పిసిఫిక్ సూచీలు అదే దారిలో కొనసాగాయి. ప్రస్తుతం ఐరోపా మార్కెట్లు కూడా అప్రమత్తత పాటిస్తున్నాయి. చివరికి సెన్సెక్స్ 419.85 పాయింట్లు నష్టపోయి 60,613.70 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 128.80 పాయింట్లు క్షీణించి 18,028.20 పాయింట్ల వద్ద స్థిరపడింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ 81.76 రూపాయల వద్ద నిలిచింది. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, భారతీ ఎయిర్ టెల్, డాక్టర్ రెడ్డీస్, హిందుస్థాన్ యూనిలీవర్, హెచ్‌డిఎఫ్‌సి వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. యాక్సిస్‌బ్యాంకు, బజాజ్ ఫిన్‌సర్వ్, టైటాన్ కంపెనీ, మహీంద్రా అండ్ మహీంద్రా, బజాజ్ ఫైనాన్స్, ఇండస్ ఇండ్ బ్యాంకు, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, అల్ట్రాటెక్ సిమెంట్స్, మారుతి సుజుకి, టాటా స్టీల్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.

**ముంబై, నవంబరు 10:** యాక్సిస్ బ్యాంకు షేర్లు భారీగా నష్టపోయాయి. గురువారం బ్యాంకు షేరు దాదాపు 3శాతం క్షీణించి, 848.20 రూపాయల వద్ద ఉంది. అయితే మార్కెట్లో స్టాక్ నష్టాలకు కేంద్ర ప్రభుత్వం తన వాటాలను విక్రయించాలని ఆలోచనలో ఉండడమేనని వెల్లడైంది.


# యాక్సిస్ బ్యాంకు షేర్లు డల్

యాక్సిస్‌లో ప్రభుత్వం స్పెసిఫైడ్ అండర్‌టేకింగ్ ఆఫ్ ద యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా కింద దాదాపు 1.55శాతం వాటాను కలిగి ఉంది. అంటే మొత్తం 4.65 కోట్ల షేర్లను కలిగి ఉంది. ఈ పెట్టుబడుల విలువ దాదాపు రూ.4 వేల కోట్ల కంటే పైనే. ఒకవేళ ఇదే గనుక జరిగితే ప్రభుత్వం పూర్తిగా యాక్సిస్‌బ్యాంకు నుంచి వైదొలిగినట్లుఅవుతుంది. అమెరికాలోని బోస్టర్ ఆధారితబైన్ కేపిటల్ ఈ రోజు మార్కెట్లో బ్లాక్ డీల్ ద్వారా యాక్సిస్ బ్యాంకులో 1.24శాతం వాటాను విక్రయించింది. ఈ షేర్ల విక్రయ విలువ దాదాపు రూ.3,400 కోట్లుగా ఉంది. వరుసగా కంపెనీ షేర్ల ధర పతనం కావడంపై ఇన్వెస్టర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చాలా మంది రిటైల్ ఇన్వెస్టర్లు భారీగా తమ సంపదను కోల్పోయారు. పదిరోజులకాలంలో యాక్సిస్‌బ్యాంకు పెట్టుబడిదారుల్లో కలవరం మొదలైంది. ప్రస్తుతం యాక్సిస్ బ్యాంకు మార్కెట్ విలువ రూ.2.61 లక్షల కోట్లుగా ఉంది.




**ముంబై, నవంబరు 10:** దేశంలో పంట రక్షణలో బేయర్ అగ్రో కెమికల్స్ పరిశ్రమలో అగ్రగామిగా ఉంది. పంట సంరక్షణ, విత్తనాలు, పర్యావరణ శాస్త్రాల్లో కంపెనీకి మంచిగుర్తింపు ఉంది. తాజాగా ఫలితాలు విడుదల చేసిన కంపెనీ ఒక్కో షేరుకు రూ.100 మధ్యంతర డివిడెండ్‌ను ప్రకటించింది. దీనికి సంబంధించి కంపెనీ బోర్డు డైరెక్టర్లు సెబీకి తెలిపారు. దీనికి ఈ నెల 19ని రికార్డు తేదీగా కంపెనీ నిర్ణయించింది. షేర్‌హోల్డర్లకు డిసెంబర్ 8న డివిడెండ్ బదలీ చేయబడుతుందని కంపెనీ తెలిపింది. ప్రస్తుతం కంపెనీ మార్కెట్ విలువ 21,344.80 కోట్ల రూపాయలుగా ఉంది. ఈ ఆర్థిక సంవత్సరం రెండవ త్రైమాసికంలో కంపెనీ లాభం 162.6 కోట్ల రూపాయలుగా నమోదైంది. గత సంవత్సరం ఇదే కాలానికి కంపెనీ లాభం రూ.154.1 కోట్లుగా ఉంది. ఈ కాలంలో లాభాల్లో 5.51 శాతం వృద్ధి నమోదైంది. గురువారం ఎన్ఎస్ఇలో ఈ షేరు రూ.4,735 వద్ద ట్రేడయింది. షేర్ యేడాది గరిష్ట ధర రూ.5,667.75 వద్ద ఉండగా, యేడాది కనిష్ట ధర రూ.4,218.05గా ఉంది.

# బేయర్ షేరుకు రూ.100 డివిడెండ్



**వాషింగ్టన్, నవంబరు 10:** ట్విట్టర్‌ను కొనుగోలు చేసిన అపర కుబేరుడు ఎలాన్ మస్క్, ఇప్పటికే ఈ మాధ్యమంలో అనేకమార్పులకు శ్రీకారం చుట్టారు. ట్విట్టర్ ఖాతాల బ్లూ టిక్ కోసం నెలకు 8 డాలర్లు వసూలు చేస్తామని వెల్లడించారు. అయితే దీని వల్ల నకిలీ ఖాతాలు కూడా బ్లూ టిక్‌ను పొందే ప్రమాదముందని ఆందోళనలు వ్యక్తమయ్యాయి. దీంతో ట్విట్టర్ 'అధికారిక' ట్యాగ్ అనే ఫీచర్‌ను తీసుకొచ్చింది. ప్రభుత్వ అధికారిక ఖాతాలు, ప్రముఖ వ్యాపార ప్రొఫైళ్లకు ఈ ట్యాగ్‌ను జత చేయనున్నట్లు సంస్థ ప్రకటించింది. అన్నట్లుగానే బుధవారం సాయంత్రం నుంచి కొన్ని ఖాతాలకు ఈ అధికారిక ట్యాగ్‌ను జత చేశారు. భారత్‌లో ప్రధానమంత్రి నరేంద్రమోడీతో పాటు పలువురు కేంద్ర మంత్రులు, రాజకీయ, క్రీడా ప్రముఖులు పలు మీడియా సంస్థల ఖాతాలకు ఈ ట్యాగ్ కనిపించింది. అయితే వీరితో పాటు కొందరు ప్రభుత్వేతర వ్యక్తుల ఖాతాలకు కూడా ఈ బ్యాడ్జ్ జతచేయడం గందరగోళానికి దారితీసింది. దీంతో గంటల వ్యవధిలోనే ఈ ఫీచర్‌ను ట్విట్టర్ తొలగించింది. ఈ మార్పును గుర్తిస్తూ అమెరికన్ యూట్యూబర్ మార్కస్ బ్రౌన్‌లీ ట్వీట్ చేశారు. తొలుత తన ఖాతాకు అధికారిక ట్యాగ్ వచ్చిందని పేర్కొన్న బ్రౌన్‌లీ ఆ తర్వాత అది కనిపించకుండా పోయిందని తెలిపారు. దీనికి ఎలాన్ మస్క్ కూడా స్పందించారు.ఇప్పుడే దాన్ని తొలగించామని రాసుకొచ్చారు.

# ట్విట్టర్ ఖాతాలకు 'అధికారిక' ట్యాగ్..మళ్లీ వెనక్కి



## రూ.55,575 కోట్ల జిఎస్‌టి ఎగవేత

**న్యూఢిల్లీ, నవంబరు 10:** రెండేళ్లలో 55,575 కోట్ల రూపాయలు విలువ చేసే జిఎస్‌టి మోసాలను గుర్తించినట్లు సంబంధిత అధికారులు వెల్లడించారు. ఖాజానాకు ఈ రకంగా నష్టం కలిగించిన దాదాపు 700 మందిని అరెస్టు చేసినట్లు పేర్కొన్నారు. జిఎస్‌టి ఇంటెలిజెన్స్‌కు చెందిన డైరెక్టరేట్ జనరల్ (డిజిజిఐ) అధికారులు 22,300 నకిలీ జిఎస్‌టి ఐడి నంబర్లను గుర్తించినట్లు వెల్లడించారు. జిఎస్‌టి సంబంధిత మోసాలను గుర్తించేందుకు 2020 నవంబరు 9న ప్రభుత్వం ప్రత్యేక డ్రైవ్‌ను ప్రారంభించింది. నాటి నుంచి ఇప్పటి వరకు ఈ మోసాలను గుర్తించినట్లు తెలిపారు. ఈ కేసుల్లో ఎంత మొత్తం రికవరీ చేశారనే అంశాన్ని జిఎస్‌టి అధికారులు వెల్లడించలేదు. విశ్వసనీయ సమాచారం, డిజిజిఐ, డిఆర్ఐ, ఆదాయ పన్ను, ఇడి, సిబిఐ మధ్య సమన్వయం వల్లే నిందితుల గుర్తింపు సాధ్యమైందని తెలిపారు. జిఎస్‌టి ఎగవేతను అరికట్టేందుకు అధికారులు పలు చర్యలు చేపట్టిన విషయం విదితమే. రిజిస్ట్రేషన్ తనిఖీ, ఇ-వే బిల్లులు, జిఎస్‌టి రిటర్నుల ధ్రువీకరణ, ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ క్లెయింపై పరిమితి వంటి చర్యలతో ఎగవేతను అరికడుతున్నారు. ఫలితంగానే నెల వారీ జిఎస్‌టి వసూళ్ల రికార్డుస్థాయిలో పెరుగుతున్నాయని అధికారులు తెలిపారు.




## క్షీణించిన టాటా మోటార్స్!

**న్యూఢిల్లీ, నవంబరు 10:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో టాటా మోటార్స్ ఫలితాలు అనుకున్నస్థాయిలో లేకపోవడంతో గురువారం సంస్థ షేరు 5శాతం పతనమైంది. జాగ్వార్ ల్యాండ్ ఓవర్ అమ్మకాలు ఆశ్చర్యపరిచినా, దేశీయ లాభాలు ఈ అంచనాలను అందుకోలేక మార్కెట్‌ను నిరాశపరిచాయి. కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన జులై-సెప్టెంబర్‌లో నికర నష్టాలు భారీగా తగ్గి రూ.945 కోట్లకు పరిమితమయ్యాయి. గతేడాది ఇదే సమయంలో ఏకంగా రూ.4,442 కోట్ల నష్టం వచ్చింది. ఆదాయం కూడా రూ.62,246 కోట్ల నుంచి 80,650 కోట్ల రూపాయలకు చేరింది. ఇక స్టాండెలోన్ నికర నష్టాలు కూడా రూ.659 కోట్ల నుంచి తగ్గి రూ.293 కోట్లకు పరిమితయ్యాయి. మొత్తం ఆదాయం 11,197 కోట్ల రూపాయల నుంచి 15,142 కోట్ల రూపాయలకు చేరింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.